మెయిన్ గత వారం రోజుల్లో పుస్తకాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-6-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 144 పేజీలు: 16 వెల: 6.50

విమానం బ్లాక్‌బాక్స్ పరిశీలనలో ఉంది: కేంద్రం
టివికె విజయ్‌తో పొత్తుకు అన్నా డిఎంకె తహతహ
5లో

# అమరావతికి మరో 44వేల ఎకరాలు

## భూసేకరణకు మంత్రిమండలి నిర్ణయం

### బనకచర్లపై ప్రజలకు అవగాహన కలిగించాలి

### కూటమి యేడాది విజయయాత్రను ఎమ్మెల్యేలు ఇంటింటికి తీసుకువెళ్లాలి

### రూ. 1.82 లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం



**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్‌పై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కలిగించాలని సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసి పోతూ వృధా అవుతున్న గోదావరి నీటిని మనం ఒడిసి పట్టుకుని మొత్తం రాష్ట్రమంతటకి రాయల సీమకు సాగు, మంచినీరు అందిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రజలకు వాస్తవాలు వివరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ మంగళవారం సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో అజెండా అంశాలతో పాటుగా పలు కీలక అంశాలపై సిఎం చంద్రబాబు చర్చించారు. 42 అజెండా అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కూటమి ఏడాది విజయాలు ఎమ్మెల్యేలు జూలై 1నుంచి ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామని చెప్పారు. మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఒకే చెప్పింది. పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరు మాట్లాడుతున్నారని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని సిఎం అన్నారు. ఎపికూడా మన వాదనలు వినిపించాలని సూచించారు సిఎం చంద్రబాబు. అమరావతిలో 2 వేల 733 కోట్ల పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌ను మంత్రిమండలి ఆమోదించింది. భవన నిర్మాణాలు, లేఔట్లఅనుమతుల జారీ అధి కారంపై నిర్ణయం తీసుకున్నారు. అనుమ >>2

# ఆగిన సమరం



## ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య అమలులోకి కాల్పుల విరమణ

### 12 రోజుల పోరుకు తెర పడిందన్న ట్రంప్

### కొంత సేపు కాల్పులు జరిగినా ఉభయదేశాలు శాంతించినట్లే కనిపించిన వాతావరణం

**టెహ్రాన్/టెల్ అవీవ్, జూన్ 24:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఎట్టకేలకు తగ్గుముఖం పట్టాయి. పదిరోజుల పాటు జరిగిన భీకర కాల్పులు ఒక్కసారిగా నిలిచిపోయాయి. కేవలం అణుముప్పును తొలగించుకోవడం కోసమే దాడులు ప్రారంభించిన ఇజ్రాయెల్‌కు ధీటుగా ఇరాన్ కూడా ధీటుగా దాడులుచేయడం ఆపై అమెరికా జోక్యంచేసుకుని మరింతగా బంకర్ బస్టర్ బాంబులనుప్రయోగించి అణుకేంద్రాలను ధ్వంసంచేయడం వంటి సంఘటనలతో ప్రపంచదేశాల భయాందోళనలు ఒక్కసారిగా తగ్గాయి. ఇరాన్ ఇజ్రాయెల్ దేశాలమధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించిన తర్వాత కూడా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ఆరంభం అయిందని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. కాల్పులవిరమణ ఒప్పందం అమలుకు వచ్చిందని, దయ >>2

## అసైన్డ్, దేవాదాయ భూములపై

# జెసి దర్యాప్తు

### -మంత్రి పార్థసారధి



**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ప్రభుత్వం స్థిరమైన కార్యచరణతో అభివృద్ధిపథంలో ముందడుగు వేస్తోందని రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథితెలిపారు మంగళవారం సమాచార శాఖ ప్రచార కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు అత్యంత దూక దృష్టితో నిర్ణయాలను తీసుకుంటూ ముందుకు సాగుతున్నా రన్నారు. సర్ణాంధ్ర విజన్-2047ను ప్రజల ముందుకు తీసుకుని వచ్చి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇది గత అయిదేళ్ల రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన శక్తులు సహించలేని స్థితిలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో మాజీ సిఎం జగన్ కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రచారం కోసం పరామర్శ యాత్రలు పెట్టి అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో సంక్షేమ కోసం ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుందన్నారు. వీటన్నింటి సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఆమోదించడం జరిగిందన్నారు. రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకేరకమైన రూల్స్‌తో ల్యాండ్‌పూలింగ్ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఎపిమంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి >>2

# తిరుమలలో నకిలీ టిక్కెట్ల బెడద

## సుప్రభాతసేవ, ఎస్ఇడి దర్శన టిక్కెట్లలోనూ ఇదే తలనొప్పి

### మోసపోయాక పట్టుకుంటున్న టిటిడి విజిలెన్స్

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని నకిలీ దర్శన టిక్కెట్లు సామాన్యభక్తులను భయపెడుతున్నాయి. నకిలీటిక్కెట్ల గోల్‌మాల్ వ్యవహారం టిటిడి విజిలెన్స్ వింగ్‌కు కూడా తలనొప్పిగా తయారైంది. అసలు నకిలీ టిక్కెట్లు సృష్టించి భక్తులను సులభంగా మోసం చేస్తున్న మోసగాళ్లకు చెక్‌పెట్టాల్సిన టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసులు మరింత కఠినంగా దర్శన టిక్కెట్లు ఎక్కడ సృష్టిస్తున్నారు, ఎవరు ఈ బాగోతానికి పాల్పడుతున్నారనేది ఆరాతీయాల్సి ఉంది. భక్తులు తమతో తీసుకువచ్చిన దర్శన టిక్కెట్లు నిజమైనవా, నకిలీవా అనేది తెలుసుకోలేకపోతుండటంతో తిరుమలకు వచ్చి వైకుంఠమ్ క్యూలైన్లోకిప్రవేశిస్తేగానీ తెలియడం లేదు. భక్తులు మాత్రం తలలు పట్టుకునే పరిస్థితి వస్తోంది.

రోజురోజుకూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతుండటంతో అందుకు తగ్గట్లు భక్తులు కూడా చాలా సులభంగా స్వామివారిని దర్శనం చేసుకోవాలని భావిస్తున్నారు. ఇలా భావిస్తున్న వారికి మోసగాళ్లు, దళారులు సులభంగా దర్శన టిక్కెట్లు ఇప్పిస్తామని నమ్మించి భక్తులను నకిలీ టిక్కెట్లతో దగాచేస్తున్నారు., ఈ నకిలీ టిక్కెట్ల దందా తిరుమలలో తరచూ వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఒకటేమిటీ వేకువజామున శ్రీవారికి జరిగే సుప్రభాతసేవ, 300 రూపాయలు ఎస్ఇడి దర్శన టిక్కెట్లు అధికంగా నకిలీవి తీసుకుని భక్తులు దర్శనానికి వస్తున్నట్లు గుర్తించారు. ఇటీవల గత మార్చినెలలో విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాల వైద్యవిద్యార్థిని డి.సంగమిత్రకు శ్రీవారిసుప్రభాతసేవ, ప్రోటోకాల్ దర్శనం, వసతి టిక్కెట్లు ఇప్పిస్తామని మదనదీపుబాబు అనే సందీప్, పవన్‌కుమార్ 2.60లక్షలు రూపాయలు వసూలు చేశారని, బాధితురాలి ఫిర్యాదు మేరకు తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొంతమంది దళారులు తిరుమలేశుని దర్శనం టిక్కెట్లు తాము ఇప్పిస్తామని భక్తుల నుండి ఎక్కువ మొత్తం వసూలుచేస్తున్నట్లు టిటిడి విజిలెన్స్ వింగ్‌కు ఫిర్యాదులు వస్తున్నాయి.



సామాన్యభక్తుల, భక్తుల అవసరాలను ఆసరాగా తీసుకుంటున్న కొందరు కేటుగాళ్ళు నకిలీ దర్శన టిక్కెట్ల వ్యాపారానికి తెరలేపారనేది విజిలెన్స్ అధికారుల అనుమానాలు.

సుప్రభాతం, ప్రోటోకాల్ దర్శనం టిక్కెట్లు, ఎస్ఇడి టిక్కెట్లు, చివరకు వసతికూడా ఇప్పిస్తామని లక్షల్లో వసూళ్ళకు పాల్పడుతున్నారు. ఇప్పుడు టిటిడిని నకిలీ టిక్కెట్లు వణికిస్తున్నాయి. రోజుకు లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో 20వేలమంది వరకు భక్తులు ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా నేరుగా తిరుమలకు చేరుకుని వైకుంఠం క్యూ2 కాంప్లెక్స్ నుండి దర్శనానికి వస్తున్నారు. వీరికి సాధారణ సర్వదర్శనమ్‌లో 20గంటలు సమయం పడుతోంది. తమ మొక్కుబడులు తీర్చుకునేందుకు తిరు మలకు వస్తున్న సామాన్యభక్తులకు వేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం కోసం ఇబ్బం దులు తప్పడంలేదు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు దళారులు ఏమాత్రం భయం లేకుండా నకిలీ టిక్కెట్లుతో ఆధార్‌నంబర్ మార్ఫింగ్‌చేసి టిక్కెట్లు ఇస్తున్నారనేది ఉన్న సమాచారం. నకిలీ దర్శన టిక్కెట్లతో ఇప్పుడు విజిలెన్స్ వింగ్ అధికారులుగాక టిటిడి ఐటి విభాగం ప్రతినిధులు విస్తుపోయేపరిస్థితి వుంది. కొందరు భక్తుల ఆధార్‌కార్డు నంబర్లు, ఫోటోలు నేరస్తులు మార్ఫింగ్ చేసి యధేచ్ఛగా దర్శనానికి పంపుతుండటం విశేషం.

**నిశిత పరిశీలనతోనే వెలుగులోకి:**

గత మార్చినెలలో విజయవాడకు చెందిన వైద్య విద్యార్థినిని దర్శనాల పేరుతో ఇద్దరు దళారులు నకిలీ టిక్కెట్లు ఇవ్వడంతో బాగోతం వెలుగుచూసింది. కర్ణాటక, విజయవాడ, తమిళనాడులలో నకిలీ దర్శన టిక్కెట్లు కొందరు దళారులు తయారుచేస్తున్నారనేది టిటిడికి సమాచారం.

ఆన్‌లైన్‌లో మరొకరి ఆధార్ నెంబర్‌తో మార్ఫింగ్‌చేసి టిక్కెట్లు పొందిన అక్రమార్కులు వాటిని అధికధరలకు విక్రయిస్తూ సొమ్ముచేసుకుం టున్నారని టిటిడి విజిలెన్స్ వింగ్ విఎస్ఓ ఎన్టీవి రామ్‌కుమార్ సిబ్బంది గుర్తించారు. ఆన్‌లైన్ టిక్కెట్ల అక్రమాలకు పాల్పతున్న నేరస్తులను పట్టుకునేందుకు టిటిడి విజిలెన్స్ కూడా రంగం సిద్ధంచేసుకుంటోంది.

# జులై 1నుంచి రైల్వే ఛార్జీలు పెంపు!



**విజయవాడ, జూన్24, ప్రభాతవార్తప్రతినిధి:** రైల్వే ప్రయాణికులపై చార్జీల రూపంలో ఆర్థిక భారం పడనుంది. టిక్కెట్ ధరలు పెరగనున్నట్లు సంబంధిత రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. పెరిగిన ధరలు సుదూరం ప్రయాణించే నాన్ ఎసి, ఎసి ప్రయాణికులపై స్వల్ప ప్రభావం చూపనున్నాయని పేర్కొ న్నాయి. పెరిగిన ధరలు జులై 1 నుండి అమల్లోకి రానున్నాయని ఆ వర్గాలు తెలి పాయి. కొవిడ్ మహమ్మారి తర్వాత మొదటి సారి రేట్లను పెంపు ఉంటుందని పేర్కొ న్నాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్, నాన్ ఏసి రైళ్లకు కిలోమీటరుకు 1 పైసా, ఏసి తరగ తులకు కిలో మీటరుకు 2 పైసలు పెరగనున్నాయి. అయితే 500 కి.మీ వరకు ప్రయాణాలకు సబర్బన్ టిక్కెట్లు, సెకండ్ క్లాస్ ప్రయాణాలకు చార్జీల పెంపు వర్తించదు. 500కి.మీ దాటితే సెకండ్ క్లాస్‌కు కిలో మీటరుకు అరపైసా పెంపు >>2

# రైల్వేలో నిఘా వైఫల్యం

## మరో మారు పంజా విసిరిన దోపిడీ దొంగలు

### సున్నిత ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఎక్కడ?

**గుంతకల్లు రైల్వే, జూన్ 24,ప్రభాతవార్త:** రైలు భద్రతాపై రాజీపడే ప్రసక్తే లేదని..రైలు ప్రయాణికులరక్షణే తమ ధ్యేయమని రైల్వే అధికార యంత్రాంగం చెబుతున్న మాటలు.. కేవలం వట్టి మాటలు గానే మిగిలిపోతున్నాయి అనడానికి సాక్షాత్తు నిదర్శనం సోమవారం రాత్రి జరిగిన రెండు రైలు దోపిడీలే అని మరోసారి రుజువు అయ్యింది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో గతంలో జరిగిన రైలు దోపిడీల తీరు, ప్రస్తుతం జరిగిన దోపిడీలతీరు ఒకే విధంగా ఉండటం గమనార్హం. ఈ విషయంలో రైల్వే నిఘా విభాగం పనితీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు దుండగులు స్టేషన్ల శివారు ప్రాంతాల్లో కాపుకాచి రైళ్లు వస్తున్న సమయంలో సిగ్నల్ వ్యవస్థకు చెందిన కేబుల్‌ను కట్ చేయడంతో సిగ్నల్స్ పనిచేయకపోవడంతో రైళ్లను లోకో పైలట్లు నిలిపివేయడంతోదొంగలు రైళ్లలో చొరబడి ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేసి వారి నుంచి బంగారు ఆభరణాలు, నగదు, మొబైల్ ఫోన్లు దొరికినకాటికి దొంగతనంగా దోచుకోవడంలాంటి సంఘటనలు డివిజన్ పరిధిలో అడపాదడపా జరుగుతూనే ఉన్నాయి.

## నకిలీ ఇ-స్టాంపుల వ్యవహారం

# కేసు దర్యాప్తు ముమ్మరం

### • పోలీసుల అదుపులో 'మీసేవ బాబు' • బ్యాంకులకు లేఖలు రాసిన 'అనంత' డీఎస్పీ



**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో:** ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీకే నకిలీ ఈ స్టాంపులు సృష్టించి మోసంచేసిన బోయఎర్రప్ప అలియాస్ మీసేవ బాబును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ ముమ్మరం చేశారు. ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్ కంపెనీ, దాని అనుబంధ సంస్థలకు అవసరమైన ఈ స్టాంపుల కోసం ఎర్రప్ప కుటుంబానికి చెందిన స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్‌కు ఎంత మొత్తాలు, ఎప్పుడెప్పుడు బ్యాంకు ద్వారా ఇచ్చారన్నది తమకు తెలియజేయాలని అనంతపురం డీఎస్పీ పలు బ్యాంకులకు లేఖలు రాసినట్లుసమాచారం. బ్యాంకుల ద్వారానే నాన్ జుడిషియల్ స్టాంపులు, ఈ స్టాంపులను ఎస్ఆర్‌సి వారు కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించి ఈ స్టాంప్‌లకు కొనుగోలుకు సంబంధించి ఎంత మొత్తం ఎస్ఆర్‌సి, దాని అనుబంధ సంస్థలు సూరజ్ ఇన్‌ఫ్రా, నియో కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ తదితర వాటికి ఈ స్టాంప్‌లు జారీ చేసేందుకు ఎంత మొత్తంఇచ్చారు అన్నది స్పష్టంగా తెలపాలన్నది పోలీసులు బ్యాంకులకు లేఖ రాసినట్లు తెలిసింది. అదే సమయంలో ఈ స్టాంప్‌లకు సంబంధించి బ్యాంకుల దగ్గర ఉన్న వివరాలను తెలియజేయాలని కూడా ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది. అదే విధంగా మీసేవా బాబు సతీమణి కట్టా భార్గవి ఏజెంటుగా ఉండి అందుకు సంబంధించి స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరుపున ఈస్టాంప్‌లు ఎవరెవరికి ఇచ్చారు, అందులో నకిలీవి ఏఉన్నాయన్న విషయం కూడా పోలీసు అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఒక్క ఎస్ఆర్‌సి కంపెనీ వారికే కాకుండా ఇతరులకు కూడా నకిలీ ఈ స్టాంప్‌లను ఏమేరకు ఇచ్చారు అన్న కోనంలో దర్యాప్తును ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డిఐజి విజయలక్ష్మి నేతృత్వంలో కూడా నకిలీ ఈ స్టాంప్‌ల వ్యవహారంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు ఇప్పటికే ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీ వారు కూడా ఇప్పటికే మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు. మళ్లీ ఒకటి రెండు రోజుల్లో మీడియా ముందుకు వచ్చి వాస్తవ విషయాలు చెప్పాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అమిలినేని సురేంద్రబాబు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే కావడంతో ఈస్టాంపుల వ్యవహారం ఇంకా ఎక్కువ ప్రాధాన్యత సంతరించుకుంది. మీసేవ బాబు కుటుంబానికి చెందిన స్టాక్ హోల్డింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారితో ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ సంస్థకు, దాని అనుబంధ సంస్థలకు మేము కొన్నది దాదాపు 21 లక్షల నాన్ జుడీషియల్ స్టాంపులను మాత్రమే కొనుగోలు చేశామని, అందులో కొన్ని ఒరిజినల్ ఈ స్టాంపులు కూడా ఉండవచ్చని ఎస్ఆర్‌సి డెవలపర్స్ వారు చెబుతున్నట్లు సమాచారం. 100 రూపాయలు విలువ చేసే ఈ స్టాంపులను లక్ష రూపాయలుగా మార్పులు చేసి స్టాక్ హోల్డింగ్ కార్పోరేషన్ ఇండియా తరుపున మా సంస్థకు ఈ స్టాంపులను సరఫరా చేసినట్లు తమ సంస్త ఆడిట్ రిపోర్టులో వెల్లడైందని ఏడాదికోసారి ఆడిట్ జరుగుతుందని, అందులోభాగంగా ఇటీవల కాలీంలో ఆడిట్ జరిగినప్పుడు ఈ అవినీతి తమ దృష్టికి వచ్చిందని, అందులో భాగంగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఆర్‌సి వారు చెబుతున్నారు.

# మాజీ సిఎం జగన్‌పై మరో కేసు



**విజయవాడ, జూన్24, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరో కేసు నమోదైంది. గుంటూరు మిర్చియార్డు పర్యటనపై పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు వైఎస్సార్సీ నేతలకు నల్లపాడు పోలీసులు నోటీసులిచ్చారు. ఫిబ్రవరి 19న మిర్చి రైతుల పరామర్శ కోసం జగన్ యార్డుకువచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నా సరే లెక్కచేయకుండా వైఎస్సార్సీ నేతలు అనుమతి లేకుండా వచ్చి మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారు. ఈ క్రమంలో జగన్‌తో పాటు నేతలు అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై కేసు నమోదైంది. ఇప్పటికే పోలీసులు వారికి 41ఏ నోటీసులు ఇచ్చారు. పిలిచినప్పుడు నల్లపాడు పీఎస్‌కు విచా రణకు రావాలని సూచించారు. రెంటపాళ్ల పర్య టనలో సింగయ్య అనే వ్యక్తి మృతిపై ఇప్పటికే జగన్‌పై కేసు నమోదైంది.

**సింగయ్య మృతి కేసులో జగన్‌కు నోటీసులు**

పల్నాడు జిల్లాలో సింగయ్య మృతి కేసులో మాజీ సిఎం వైఎస్ జగన్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. పల్నాడు జిల్లా రెంటపాళ్లలో జగన్ పర్యటన >>2

# ధర్నాలకు బడి పిల్లలా?

### మాజీ ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి లోకేష్


**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతిధి:** వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై శ్యామ్ అనే వ్యక్తి సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనేరుగా మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు చేసారు. ఆయన ట్వీట్‌కు మంత్రి లోకేశ్ స్పందించారు. రాష్ట్రంలో సోమవారం జరిగిన వైఎస్సార్సీ యువత పోరుకు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పెదపెంకి ఎంపీపీ స్కూల్ విద్యార్థులను బలవంతంగా ధర్నాకు తీసుకెళ్లారని శ్యామ్ మంత్రిదృష్టికి తీసుకుని వచ్చారు. స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న విద్యార్థులతో కలెక్టరేట్ వద్ద నిరసన చేయించారు. తిరిగి వస్తుండగా జరిగిన ఒక దుర్ఘటనలో ఏడుగురు విద్యార్థులు గాయపడి ఆసుపత్రిలో చేరారు. వీరిలో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఎంఇవో మరియు హెచ్‌ఎంబాధ్యతారహిత ప్రవర్తనపై తీవ్ర ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. విద్యార్థుల భద్రతను పణంగా పెట్టి, స్కూల్ సమయంలో రాజకీయ నిరసనకు అనుమతించడం చట్ట విరుద్ధం. ఈ సంఘటనను వెంటనే విచారణ జరిపి బాధ్యులైన లీనివీ మరియు బీలీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. విద్యార్థుల భద్రతతో రాజీ పడే ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించలేము. త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు తిరిగి వస్తుండగా ప్రమాదంలో గాయపడి ఇద్దరిపరిస్థితి సీరియస్‌గా ఉందని శ్యామ్ తెలిపారు. పిల్లలను ధర్నాకు తీసుకెళ్తుంటే అనుమతించిన ఎంఈవో, హెచ్‌ఎంలపై చర్యలు తీసుకోవాలని లోకేశ్‌ను ట్యాగ్ చేస్తూ శ్యామ్ ట్వీట్ చేశారు.

# విరమణకు ముందుదాకా ఇజ్రాయెల్‌పై ఇరాన్ కాల్పులు

**టెహ్రాన్,జూన్ 24:** ఇర్దాన్ కీలక ప్రకటన చేసింది. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినట్లు ప్రకటించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చే ముందు ఇజ్రాయెల్‌పై చివరి క్షిపణి ప్రయోగించినట్లు వెల్లడించింది. ఇరాన్ ప్రకటనతో ఇజ్రాయెల్‌తో 12 రోజులుగా సాగిన యుద్ధం ముగిసింది. మరోవైపు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. యుద్ధం ముగిసిందంటూ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 12 రోజుల యుద్ధానికి ముగింపు అని పేర్కొన్నారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభిస్తుంది. ఇజ్రాయెల్ దానిని అనుసరిస్తుంది. దీంతో 12 రోజుల యుద్ధం ముగియనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాలి. అన్నీ సరిగానే జరుగుతాయని భావిస్తున్నా. ఈ యద్ధం ఏండ్ల తరబడి కొనసాగితే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది' అని ట్రంప్ అన్నారు. అయితే ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ చేసిన ప్రకటనను ముందు టెహ్రాన్ ఖండించిన విషయం తెలిసిందే. కాల్పుల విరమణపై గానీ, సైనిక కార్యకలాపాలను ఆపేందుకుగానీ ఇప్పటివరకు తమ మధ్య ఎలాంటి ఒప్పందం కుదరలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చి వెల్లడించారు. అయితే యుద్ధం కొనసాగించాలన్న ఆలోచన తమకు లేదని తెలిపారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించింది. వాళ్లు దాడులు ఆపితే తాము ఆపేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతానికి కాల్పుల విరమణపై ఎలాంటి ఒప్పందం జరుగలేదు.

25-6pg2exHMNWJQEFinal.qxd:25-6pg2exHMNWJQEFinal.qxd 1/1/02 9:38 AM Page 1





మంగళవారం సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దృశ్యం

# జూలై 18న గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 24,ప్రభాతవార్త :** రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలోని గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలక మండలికి రానున్న రెండేళ్ల కాలవ్యవధికి గాను పాలక మండలికి సంబంధించిన ఎన్నికలు జూలై 18న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్స్‌టిట్యూట్‌ల పాలకమండలిలకు జూలై 1 నుంచి ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. గుంతకల్లు రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ,కోశాధికారి పదవులతో పాటు మరో ఆరుగురు కమిటీ సభ్యులను ఇన్స్‌టిట్యూట్ సభ్యులు ఈ ఎన్నికల్లో ఎన్నుకోనున్నారు. పోలింగ్ ప్రక్రియ జూలై 18న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుంది. అనంతరం సాయంత్రం 5గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. తుది ఫలితాలు వెలువడే వరకు కౌంటింగ్ కొనసాగుతోందని రైల్వే వర్గాలు తెలిపాయి.

# అమరావతికి మరో 44వేల ఎకరాలు

>> తుల జారీ అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా కేబినెట్ చట్టసవరణ చేసింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఇఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచడంతో పాటు గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఇఎస్ఐ ఆస్పత్రి నిర్మాణాన్ని ఆమోదించింది. ఎస్ఐపీబీలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సిఎం చంద్రబాబు అన్నారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లు కడుతున్నారని గుర్తుచేశారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను కదా ఎపి వాడుకునేదని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని అన్నారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని ఆదేశించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రం ఏం చెబుతుందో దానిని బట్టి మనం నిర్ణయం తీసుకుందామని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. సిఆర్డీఎ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వం భూములు 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్ట పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని.. ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని సూచించారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. జూలై 1 నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని వెళ్లాలని కోరారు. రెవెన్యూ సమస్యలు అన్ని ఏడాదిలోపు సమస్యలు అన్ని పరిష్కరించాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఎక్కువగా రెవెన్యూపై సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్న క్యాంటీన్ ప్రతి నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. అన్న క్యాంటీన్లు మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సిఎం చంద్రబాబు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే ప్రవేశించి కొంటున్నామని స్పష్ట చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు మనం మార్కెట్‌లో ప్రవేశించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వాణిజ్య పంటలకు డిమాండ్ ఎక్కువ ఉన్న పంటలు వేసే విధంగా రైతులను మోటివేట్ చేయాలని సిఎం చంద్రబాబు సూచించారు. అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ రైతుల్లో అవగాహన తీసుకురావాలని సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఎస్ఐపిబి ఆమోదించిన లక్షా 82 వేల 162 కోట్ల పెట్టుబడులను మంత్రి మండలిలో కుడా ఆమోదించింది.అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన 11 వందల 74 కోట్ల పెట్టుబడులకు అంగీకారం తెలిపింది.ఎస్ఐపీబీ సమావేశంలో ఇటీవల రేమండ్ రూ.1,201 కోట్లు, 6,571 మందికి ఉద్యోగాలు(వివిధ ప్రాంతాల్లో), జి.ఇన్ఫ్రా ప్రెసీజియన్స్ లిమిటెడ్ రూ.1150 కోట్లు, 299 మంది ఉద్యోగాలు(అనంతపురం) సంగం డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.130 కోట్లు, 400 మంది ఉద్యోగ, ఉపాధి(తిరుపతి), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1583 కోట్లు, 8000 ఉద్యోగాలు , 3 దశల్లో(విశాఖపట్నం) 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.224 కోట్లు, 750 మందికి ఉద్యోగాలు (తూర్పు గోదావరి) .ఏబీఐఎస్ ప్రొటీన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.350 కోట్లు, 790 మందికి ఉద్యోగాలు (చిత్తూరు) .. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 1622 కోట్లు, 1200 మందికి ఉద్యోగాలు (ఓర్వకల్లు) , మెల్గాన్ లైజర్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పీ రూ.225 కోట్లు, 350 మందికి ఉద్యోగాలు (ఏలూరు) ,పావని హోటల్స్ లెమన్ ట్రీ ప్రీమియర్ రూ.80 కోట్లు, 300 మందికి ఉద్యోగాలు (తిరుపతి) గ్రీన్ పార్క్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ రూ.145కోట్లు, 250 మందికి ఉద్యోగాలు (అమరావతి), బెర్రీఅల్లోస్ లిమిటెడ్ రూ.573కోట్లు, 320 మందికి ఉద్యోగాలు. (శ్రీసత్యసాయిజిల్లా) చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,323 కోట్లు, 540 మందికి ఉద్యోగాలు. (కడప) .. అదానీ రెన్యువబుల్ ఎనర్జీ ఫిఫ్టీ వన్ లిమిటెడ్ రూ.8,010 కోట్లు, 3,500 మందికి ఉద్యోగాలు(కడప) ,చానల్ ప్లే రూ.80 కోట్లు, 1100 మందికి ఉద్యోగాలు(కొప్పర్తి) ,అదానీ హైడ్రో ఎనర్జీ ఫోర్ లిమిటెడ్ అండ్ అదానీ హైడ్రో ఎనర్జీ వన్ లిమిటెడ్ రూ.10,900 కోట్లు, 7,000 మందికి ఉద్యోగాలు.(రాష్ట్రంలోని వివిధ జిల్లాలు) , బిపిసిఎల్ అండ్ కేఎస్ఎస్ఎల్, ఎల్టీ ఎలక్ట్రానిక్స్,కృష్ణపట్నం పవర్ కార్పొరేషన్‌లో అదనపు పెట్టుబడులు, మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదించారు. వాటికి మంత్రి మండలి ఒకే చెప్పింది. అజెండా అంశాలచర్చ ఆమోదం అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. రాజధాని అమరావతిలో చేపడు తున్న మలివిడత భూ సమీకరణ పై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలు ఇన్‌చార్జ్ మంత్రి నేతృత్వంలో జిల్లా స్థాయిలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఏడాదిలోగా అన్ని రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి తేల్చి చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఉంటే ఎన్నిసార్లైనా తనతో మాట్లాడొచ్చు అని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యల సాకుతో సమస్య దాటవేత ధోరణి సరికాదన్నారు.

# చంచల్‌గూడ జైలుకు ఇఇ శ్రీధర్

## ముగిసిన ఎసిబి కస్టడీ

## బ్యాంకు లాకర్‌లో భారీగా ఆస్తుల గుర్తింపు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో అరెస్టయిన నీటి పారుదల శాఖ మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ఎసిబి ఐదు రోజుల కస్టడీ మంగళవారం ముగిసింది. ఈ నెల 11వ తేదీన శ్రీధర్‌ను ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో ఎసిబి అధికారులు అరెస్టు చే యడం విదితమే. ఎసిబి కోర్టు ఆదేశాల మేరకు శ్రీధర్‌ను ఎసిబి అధికారులు గత శుక్రవారం నుంచి కస్టడీలోకి తీసుకుని విచారిస్తుండడం విదితమే. ఈక్రమంలో శ్రీధర్ వద్ద 250కోట్ల రూపాయల మేరకు అక్రమాస్తులను గుర్తించిన ఎసిబి ఆయన బ్యాంకు లాకర్లలోనూ ఐదు కోట్ల రూపాయలకు పైగా స్థిర, చరాస్తులను గుర్తించి వాటిని జప్తు చేశారు. నీటి పారుదల శాఖలో ఇంజనీర్ల సంఘానికి అధ్యక్షుడుగా కూడా వున్న శ్రీధర్‌పై చాలా కాలంగా అవినీతి ఆరోపణలు వున్నాయి. కాగా శ్రీధర్ వద్ద వున్న ఆస్తులన్నీ అతని బంధువుల పేరిట వున్నాయని తేలింది. కస్టడీ ముగియడంతో శ్రీధర్‌ను ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# ఛార్జీలు పెంపు!

>> ఉండనుంది. రోజువారీ, నెలవారీ సీజన్ టిక్కెట్ల ధరల్లో కూడా మార్పు ఉండదని ఆ వర్గాలు తెలిపాయి. తత్కాల్ బుకింగ్‌లో కూడా నిబంధనలను మారనున్నట్లు ఆ వర్గాలు ప్రకటించాయి. 2025 జులై1 నుండి ఆధార్ ధ్రువీకరణ పూర్తి చేసిన ప్రయాణికులు మాత్రమే ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకునే అవకాశం ఉండనుంది.

# ఆగిన సమరం

>> చేసి దాన్ని ఉల్లంఘించవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విజ్ఞప్తిచేసారు.తన ప్రకటన వెలువడిన ఆరుగంటల తర్వాత ఇరాన్ ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులుపూర్తిచేసుకని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణ ప్రారంభించాలి. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలనుంచి ఇజ్రాయెల్‌కాల్పుల విరమణ ఆరంభిస్తుందని, అలా 12 గంటలు తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారికంగా ముగింపు వస్తుందని ట్రంప్ తన ట్రూత్‌పోస్టులో వెల్లడించారు. ఒప్పందం అమలులో ఉన్నవేళ ఇరుదేశాలు శాంతియుతంగా గౌరవ ప్రదంగా వ్యవహరించాలన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఆ తర్వాత అమెరికా కాలమానం ప్రకారం 12 గంటల తర్వాత ఇజ్రాయెల్‌కూడా కాల్పుల విరమణను పాటిస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. ఇరాన్‌మాత్రం ఒప్పందం అమలుచేసే చివరిక్షణం వరకూ కూడా దాడులుచేసింది. పలుదఫాలుగా ఇజ్రాయెల్‌పైకి క్షిపణులుప్రయోగించింది. ఈ కారణంగా బీర్‌షెబాలోని ఒక భవనం తీవ్రంగా దెబ్బతిన్నది. నలుగురు మృతిచెందగా డజన్లకొద్దీ గాయపడినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ వెల్లడించింది. కాల్పుల విరమణపై తాము ఎలాంటి ఒప్పందానికి రాలేదని ముందు ఇరాన్‌ప్రకటించడంతో కొంత గందరగోళానికి దారితీసింది. ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తాము ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగమంత్రి తన సోషల్‌మీడియాపోస్టులో వెల్లడించారు. కొద్ది సేపటికే ఇజ్రాయెల్‌పై ఇరాన్‌సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా వెల్లడించారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకూ శక్తివంతమైన పోరాటంచేసాయని చెపుతూ కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

కాల్పుల విరమణ ఒప్పందానికివచ్చినతర్వాత కూడా ఒకరిపై ఒకరు పరస్పరం దాడులుచేసుకోవడం ఏమిటని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇజ్రాయెల్ ఆ బాంబులు వేయకూడదని అలాచేస్తే అది తీవ్రమైన ఉల్లంఘనేనని, మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించాలని డొనాల్డ్‌ట్రంప్ వెల్లడించారు. ఇజ్రాయెల్ తరపున ఇరాన్‌పై దాడులుచేసిన ట్రంప్ రెండువారాల్లో మిత్రదేశానికి ఇలా తీవ్ర హెచ్చరికలుచేయడం ఇదే తొలిసారి. నాటో సదస్సుకు బయలుదేరేముందు మాట్లాడిన ట్రంప్ కాల్పుల విరమణ తర్వాత ఇరుదేశాలు పరస్పరం కాల్పులవిరమణ అంశాన్ని ధృవీకరించారు. ఇరాన్‌తోపాటు ఇజ్రాయెల్‌కూడా కాల్పుల విరమణను ఉల్లంఘించింది. ఇజ్రాయెల్ చర్యపట్ల సంతోషంగాలేననిఅన్నారు. ఇజ్రాయెల్ శాంతించాలన్నదే కోరుకుంటున్నానన్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే మళ్లీ ఇరాన్‌పై దాడులు చేయదని, అన్ని విమానాలు వెనక్కివచ్చేస్తాయని కాల్పుల విరమణ కొనసాగుతోందని, ఎవ్వరికీ గాయాలు కాలేదన్నారు.

**కాల్పుల విరమణను అంగీకరిస్తున్నాం...నెతన్యాహు**

ఇరాన్‌పై యుద్ధవిరమణను తాముసైతం అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్‌ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. అణుముప్పు తొలగిపోయిందని నెతన్యాహు అన్నారు. ఇందుకు సహకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. అపరేషన్ రైజింగ్ లయన్ అన్ని లక్ష్యాలుసాధించిందని, ఇరాన్‌నుంచి పొంచిఉన్న రెండు ప్రధానముప్పులు అంటే అణు, బాలిస్టిక్ క్షిపణులను తొలగించామని ఆనరేషన్‌లోభాగంగా టెహ్రాన్ గగనతలాన్ని ఐడిఎఫ్ తన అధీనంలోకే తీసుకుందని ఇజ్రాయెల్‌ప్రధాని అభినందించారు.

# జెసి దర్యాప్తు

>> మీడియాకు వివరించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిబంధనలు సవరించాం. ఎన్‌జిటి సుప్రీంకోర్టుఆదేశాల ప్రకారం జలవనరులను రక్షిస్తామన్నారు. అసైన్డ్, దేవాదాయ లంక భూములపై జేసీతో దర్యాప్తు చేయిస్తాం. సర్వే సమయంలో సరిహద్దుల వద్ద సమస్యలు రాకుండా చూస్తాం. స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్య, యికిత్స అందిస్తాం. గతంలో పునాదులు పూర్తయిన భవనాలు తొలుత పూర్తి చేస్తాం. టెండర్లు దక్కించుకున్న జిఎడి, హెచ్‌వోడీ టవర్లను ఎన్‌సిసి, ఎల్ అండ్ టీ షాపూర్ పల్లోంజీ సంస్థకు అప్పగిస్తాం.

సిఆర్‌డిఎ సమావేశ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది అని పార్థసారథి తెలిపారు. మంత్రిమండలిలో ఆమోదించిన పలు విషయాలు వివరించారు. రాష్ట్రంలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పురపాలకశాఖలో 40బిల్డింగ్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టుల అప్‌గ్రేడ్ ఆమోదించిందన్నారు.. మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాట్లుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.భవన నిర్మాణ చట్టంలో నిబంధనల సవరిస్తూ సులువుగా అనుమతులు వచ్చేలా కొన్ని సవరణలు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.. టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. తిరుపతి జిల్లా పడమాలపేటలో 12.07 ఎకరాలను పర్యాటకశాఖకు బదిలీకి అనుమతి యువజన, సాహసోపేత పర్యాటక కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్, రెన్యువల్, ఆపరేషనల్ మార్గదర్శకాలు, 2025 ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ యొక్క వైవిధ్యమైన సహజ ప్రకృతి దృశ్యం దాని పొడవైన తీర ప్రాంతం, నదులు, బ్యాక్ వాటర్స్ మరియు వైవిధ్యమైన భూభాగాలతో సహా జల క్రీడలు, ట్రెక్కింగ్, పారాగ్లైడింగ్ మరియు రివర్ రాఫ్టింగ్ వంటి సాహస పర్యాటక కార్యకలాపాలకు అపారమైన అవకాశాలను అందిస్తుంది. ఈ అవకాశాలను నిర్మాణాత్మక మరియు స్థిరమైన పద్ధతిలో ఉపయోగించుకోవడానికి, ప్రభుత్వం ఈ అధికారిక మార్గదర్శకాలను రూపొందించింది. సాహస పర్యాటక రంగం గ్రామీణ సమాజాలు, మహిళలు మరియు యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించగలదు, అదే సమయంలో చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు మద్దతు ఇవ్వడం ద్వారా వ్యవస్థాపకతను కూడా ప్రోత్సహిస్తుంది. ఈ మార్గదర్శకాలు సాహస పర్యాటక కార్యకలాపాలను సురక్షితంగా, పర్యావరణ అనుకూలంగా మరియు సామాజికఆర్థిక లాభాలను గరిష్టంగా అందించేలా నిర్వహించడానికి నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తాయి. ఈ నిర్ణయం రాష్ట్రంలో సాహస పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి మరియు ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ అడ్వెంచర్ టూరిజం గమ్యస్థానంగా స్థాపించడానికి ప్రభుత్వం యొక్క నిబద్ధతను సూచిస్తుంది.

అమరావతిలో 4స్టార్ లగ్జరీ హోటల్ అభివృద్ధి కోసం గ్రీన్ పార్క్ హోటల్స్ రిసార్ట్స్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలు అందించడానికి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించే ప్రతిపాద నకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీని ద్వారా రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఈ నిర్ణయంవలన కొత్తగా 250మందికి ఉపాధి కలగనున్నాయి.. యువజన, పర్యాట కసాంస్కృతిక శాఖ పరిధిలో పోలవరంలో 5స్టార్ లగ్జరీ రిసార్ట్ అభివృద్ధి కోసం భూమి కేటాయింపు మరియు ప్రోత్సాహకాలు అందించడానికి మెగ్లాన్ లెజర్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ .19జూన్2025 జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి జరగడంతో పాటు కొత్తగా 350 కొత్త ఉద్యోగావకాశాలు కలగనున్నాయి.

తిరుపతిలో 5స్టార్ హోటల్ అభివృద్ధి కోసం పావని హోటల్స్‌కు ప్రోత్సాహకాలు అందించడానికి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికై నిర్దేశించిన టూరిజం పాలసీ వేగవంతంగా అమలు జరపడంతో పాటు ఈ ప్రాంతంలో కొత్తగా 300 టూరిజం శాఖ ద్వారా కొత్త ఉద్యోగావకాశాలు కలగనున్నాయి. మహిళా శిశుసంక్షే మదివ్యాంగుల శాఖ పరిధిలో 6497మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధానఅంగన్‌వాడీ కేంద్రాలుగా చేసే ప్రతిపాదనకు రాష్ట్రమంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో అద్భుతాలు చేసారన్నారు.పేదరిక నిర్మూలన ఆయన కీలక లక్ష్యం అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 25-06-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు,
అమావాస్య సా. 4.05
మృగశిర ఉ. 10.42
వర్జ్యం సా. 6.26-7.55
దు. ఉ. 11.44-మ. 12.36
రాహుకాలం - మ. 12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** మిత్రులనుండి సహాయ సహకారాలు అందుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృషభం :** సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. రుణాలనుండి బయటపడతారు.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కర్కాటకం :** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది. ధనలాభం.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :**మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. నూతన వస్తు-వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.


**ధనుస్సు:** పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమవుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**మకరం:** పనులు అనుకున్నవిధంగా పూర్తిచేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. స్థిరాస్తి వివాదాలు తీరును.

**మీనం :** నూతన ప్రయత్నాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం సత్య కుమార్ యాదవ్ సమక్షంలో సిఎం చంద్రబాబును కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

## - సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెడ్ క్రాస్ చేస్తున్న సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసిస్తూ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. వైద్య శాఖా మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ సమక్షంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ వైడీ రామారావు, రాష్ట్ర కోశాధికారి పి. రామ చంద్రరాజులు ముఖ్యమంత్రిని కలిసి అమరావతి రాజధాని ప్రాంతంలో రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ కోసం ప్రాధాన్యత గల ప్రాంతంలో భూమిని కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాల గురించి వారు వివరించారు. రాష్ట్రంలో రెడ్ క్రాస్ వాహనాలపై రహదారి పన్ను మినహాయింపు ఇవ్వాలని ముఖ్యమంత్రిని వారు అభ్యర్థించారు. ముఖ్యమంత్రిగా గత ప్రభుత్వ కాలంలో ఈ విషయంలో ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు.

# ట్రిపుల్ ఐటిల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 94.78% సీట్లు

## ఆర్జీయూకేటీ ఎంపిక జాబితా విడుదల చేసిన మంత్రి లోకేష్

## జూన్ 30 నుంచి జులై 5 వరకు ధృవపత్రాల పరిశీలన

**విజయవాడ, జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక,సాంకేతిక విశ్వవిద్యాలయం అధ్వర్యంలోని ట్రిపుల్ ఐటీల్లో 94.78% సీట్లను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు సాధించినట్లు ప్రవేశాల కమిటీ చైర్మన్,కులపతి మధుమూర్తి ఒ ప్రకటనలో తెలిపారు. ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థుల జాబితాను మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా సోమవారం విడుదల చేశారు. రాష్ట్రంలో ఇడుపులపాయ, ఒంగోలు,నూజివీడు,శ్రీకాకుళంలలో నాలుగు క్యాంపస్‌లు ఉన్నాయి. వీటిల్లో ఆరేళ్ళ సమీకృత ఇంజనీరింగ్ కోర్సు నిర్వహిస్తున్నారు. మొదటి రెండేళ్ళు ప్రీ యూనివర్సిటీ కోర్సుగా (యూపీసీ) పరిగణిస్తారు.మిగతా నాలుగేళ్ళు బిటెక్ చదువుతారు. ఒక్కో క్యాంపస్‌లో ఈ డబ్ల్యూఎస్ కోటాతో కలిపి 1,100 సీట్లు చొప్పున ఉన్నాయి. ఆర్జీయూ కేటీలో ప్రవేశాలకు మొత్తం 50,541 ధరఖాస్తులు రాగా..వాటిల్లో నుంచి నాలుగు క్యాంపస్‌లకు కలిపి 4,040 మందితో ఎంపిక జాబితా ప్రకటించారు. క్రీడలు,ఎన్‌సీసీ,మాజీ సైనికోద్యోగుల కోటాలకు సంబంధించి మరో 360 కోట్లకు సంబంధించిన జాబితాను విడుదల చేయాల్సి ఉంది. మొత్తం సీట్లలో ప్రభుత్వ బడుల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు 94.78%,ప్రైవేటు పాఠశాలల్లో చదివిన వారు 5.22% సీట్లు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 4% అదనపు స్కోర్ కలిపారు.సీట్లు పొందిన వారిలో అత్యధికంగా 69.01% మంది బాలికలు ఉండగా...బాలురు 30.99% మంది ఉన్నారు. విద్యార్థులు కాల్ లెటర్లను వెబ్‌సైట్ నుంచి,డౌన్‌లోడ్ చేసుకోవాలని, మనమిత్ర వాట్సప్ యాప్‌లోనూ పొందొచ్చని సూచించారు. నూజివీడు క్యాంపస్‌కు సంబంధించి నూజివీడులో ధృవపత్రాల పరిశీలన జూన్ 30,జులై 1న నిర్వహించనున్నారు.

శ్రీకాకుళం,ఒంగోలు క్యాంపస్‌లకు సంబంధించి నూజివీడులో జులై 2 నుంచి 5 వరకు ఈ ప్రక్రియ చేపడతారు.న ఇడుపులపాయకు (ఆర్కేవ్యాలీ) సంబంధించి ఆర్కే వ్యాలీలో జూన్ 30 నుంచి జులై 1 వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుంది.ట్రిపుల్ ఐటీల్లో శ్రీకాకుళం జిల్లా నుంచి అత్యధికంగా 8.69% మంది విద్యార్థులు సీట్లు సాధించగా...అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 0.17% మంది సీట్లు పొందారు.ఎంపిక జాబితాలో మొదటి 20 స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల్లో 17 మంది నూజివీడు క్యాంపస్‌నే ఎంచుకున్నారు.

ముగ్గురు ఆర్కేవ్యాలీ తీసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా కొడిగేహళ్ళి లోని ఏపీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి కె.లక్ష్మీనరసి ంహారెడ్డి మొదటి ర్యాంకు సాధించగా...పల్నాడు జిల్లా ఒప్పిచెర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్తు పాఠశాలకు చెందిన అంగడి పావని చంద్రిక,శ్రీకాకుళం జిల్లా హరిపురం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన జ్యోషిత రెండు,మూడు ర్యాంకులు సాధించారు. మొత్తం సీట్లలో 5% సూపర్ న్యూమరరీ సీట్లు ఉన్నాయి. వీటిని ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయించారు. వీరు ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.1.50 లక్షలు చెల్లించాలి. సూపర్ న్యూమరరీ కింద 200 సీట్లు కేటాయించారు.

# రాజధాని నిర్మాణానికి బంగారు గాజులు విరాళం ఇచ్చిన మహిళ



రాజధాని నిర్మాణానికి సిఎం చంద్రబాబుకు బంగారు గాజులు విరాళం ఇచ్చిన మహిళ

## 36 గ్రాముల బంగారు గాజులు, రూ.1 లక్ష నగదును సిఎంకు అందజేసిన నన్నపనేని ఉదయలక్ష్మీ

## రూ.50 వేలు విరాళం ఇచ్చిన వెలగపూడి చంద్రావతి

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణానికి ఇద్దరు మహిళలు విరాళం ఇచ్చి తమ ఔదార్యం చాటారు. రాష్ట్ర రాజధాని నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలనే మంచి ఆలోచనతో తమవంతు సాయం అందించారు. సచివాలయంలో మంగళవారం సిఎం చంద్రబాబును కలిసిన తెనాలి, విజయవాడకు చెందిన ఇద్దరు మహిళలు 4 చేతి గాజులు, నగదును విరాళంగా ఇచ్చారు. తెనాలికి చెందిన నన్నపనేని ఉదయలక్ష్మి 36 గ్రాముల 546 మిల్లీగ్రాముల బంగారు గాజులను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. నాలుగు బంగారు గాజులతో పాటు మరో రూ.1 లక్ష చెక్కును విరాళంగా అందించారు. రాజధాని నిర్మాణానికి ఈ మొత్తాన్ని వెచ్చించాలని కోరారు. అదేవిధంగా విజయవాడకు చెందిన వెలగపూడి చంద్రావతి రూ.50 వేలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా వృద్ధులైన ఆ ఇద్దరు మహిళలు రాష్ట్రానికి మంచి రాజధాని ఉండాలని ఆకాంక్షతో విరాళం ఇవ్వడం గొప్ప విషయమని ముఖ్యమంత్రి అభినందించారు. వీరి ఔదార్యం, ఉదారత ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందని సిఎం చంద్రబాబు అన్నారు.

# మాజీ సిఎం జగన్‌పై మరో కేసు

>> సందర్భంగా సింగయ్య ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ కేసులో పోలీసులు జగన్‌ను ఎ2 నిందితుడిగా చేర్చారు. ఈ మేరకు నోటీసులు ఇచ్చేందుకు తాడేపల్లిలోని వైఎస్సార్సీ కార్యాలయానికి నల్లపాడు పోలీసులు వెళ్లారు. కార్యాలయ కార్యదర్శి అప్పిరెడ్డి నోటీసులు అందుకున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని నల్లపాడు పోలీసులు తమ వెంట తీసుకెళ్లారు.ఈ కేసులో ఎ1గా కారు డ్రైవర్ రమణారెడ్డి, ఎ2గా జగన్, ఎ3గా కారు యజమానిని పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఫార్చ్యూనర్ ఏపీ 40 డీఎస్ 2349గా గుర్తించారు. కారును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరు మీద కొనుగోలు చేసి ప్రతినిధిగా జగన్ ఓఎస్‌డీగా పనిచేసిన కృష్ణ మోహన్ రెడ్డి పేరు పెట్టినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలుస్తోంది. సింగయ్య మృతికి జగన్ వాహనమే కారణమని ఆధారాలతో తేలడంతో ఈ విషయాన్ని నల్లపాడు పోలీసులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన రోజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ విలేకరుల సమావేశంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ర్యాలీలో ఉన్న వాహనం సింగయ్యను ఢీకొందని చెప్పి దాని నంబర్‌ను ప్రస్తావించారు. అప్పటికి పూర్తిస్థాయిలో స్పష్టత లేకపోవడంతో ఎఫ్ఐఆర్‌లో మాత్రం గుర్తుతెలియని వాహనం ఢీకొందని పేర్కొంటూ కేసు నమోదు చేశారు. తరువాత అందుబాటులోకి వచ్చిన ఒకవీడియోలో సింగయ్య జగన్ వాహనం కింద పడిన దృశ్యాలు స్పష్టంగా ఉండటంతో సిసి కెమెరాలు, వీడియో ఫుటేజీలు, డ్రోన్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి ఆధారాలతో నిర్ధారణకు వచ్చారు.

25-06Pg3exHMNWJQEPL.qxd:25-06Pg3exHMNWJQEPL.qxd 1/1/02 8:19 AM Page 1



## ఎంజెపి ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు: మంత్రి సవిత



**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంజేపీ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలురాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 13 ఉమ్మడి జిల్లాల్లో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పోస్టులు కూడా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు టీజీటీ స్కేల్ వర్తింప జేయనున్నామన్నారు. మంత్రి సవిత అధ్యక్షతన ఆమె కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివ రాలను మంత్రి కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో తెలియజేసింది. ఈ సమావేశంలో ఆర్థిక, ఆర్థికేతర సంబంధమైన 36 అంశాలపై చర్చించి, కీలక నిర్ణ యాలు తీసుకున్నారు. కొన్ని అం శాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించగా, మరి కొన్ని అంశాలపై ఆమోదం తెలి పారు. ముందుగా టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై సిబ్బందిని మంత్రి సవిత ప్రశంసించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనూ మరింత పర్సంటేజీ సాధించేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఎంజేపీ స్కూల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు కూటమి ప్రభుత్వ పరంగా మంచి కబురు చెబుతున్నామన్నాని మంత్రి సవిత అన్నారు.ఆమె ప్రతిపాదన మేరకు. స్టాఫ్ నర్స్, ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు దశలవారీగా టీజీటీ స్కేల్ అందజేయాలని ఎంజేపీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నెర్స్ సమావేశంలో ఆమోదం తెలిపారు. బాధిత విద్యార్థుల కుటుంబాలకు అండగా.. ఏంజేపీ విద్యా సంస్థల్లో చదువుతూ ప్రమాదవశాత్తు ఎవరైనా విద్యార్థి మరణిస్తే బాధిత కుటుంబానికి అండగా నిలవాలని బోర్డు ఆఫ్ గవర్నెన్స్ సమావేశంలో నిర్ణ యించారు. రూ.3 లక్షల నష్ట పరిహారంతో పాటు దహన సంస్కా రాలకు రూ.10 వేలు అందించాలని సమావేశంలో చర్చించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అనుమతులు తీసుకుంటామని మంత్రి సవిత తెలి పారు. ఎంజేపీ కళాశాలల్లో చదివే బీసీ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, షూస్ అంద జేయాలని సమావేశంలో నిర్ణ యించారు. కళాశాల, పాఠశాల విద్యార్థులకు నైట్ డ్రెస్ లు కూడా అందజేయనున్నారు. స్పోర్ట్స్ కిట్లు కూడా ఇవ్వడానికి గల సాధ్యా సాధ్యాలపై చర్చించారు.

బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల చదువు కోసం వ్యక్తిగతంగా ఆర్థికభారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా మంత్రి సవిత అన్నారు.

2014- 19 మధ్య ఏర్పాటు చేసిన 65 ఎంజేపీ విద్యా సంస్థల్లో గెస్ట్ పోస్టుల భర్తీకి బోర్డు సమావేశం నిర్ణయించింది.

### తెలుగమ్మాయి జాహ్నవికి అంతరిక్షయాన అవకాశం



**విజయవాడ. జూన్24, ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు అమ్మాయి దంగేటి జాహ్నవి అంతరిక్షంలోకి అడుగుపెట్టే అద్భుతమైన అవ కాశాన్ని దక్కించుకున్నారు. ఎలక్ట్రా నిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీ రింగ్‌లో జాహ్నవి గ్రాడ్యుయేట్ నాసా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌ను విజయ వంతంగా పూర్తి చేసింది. ఈ క్రమం లోనే అమెరికాకు చెందిన ప్రైవేటు అంతరిక్ష పరిశోధన సంస్థ టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ 2029లో చేపట్టనున్న టైటాన్ స్పేస్ మిషన్ కోసం వ్యోమ గామి అభ్యర్థిగా జాహ్నవి ఎంపిక య్యారు. ఈ ఘనత సాధించిన మొదటి భారతీయురాలుగా జహ్నవి నిలిచారు. దంగేటి జాహ్నవి(23) స్వస్థ లం ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు. జహ్నవి తల్లిదండ్రులు శ్రీనివాస్, పద్మశ్రీలు కువైట్‌లో ఉద్యో గం చేస్తున్నారు. తల్లిదండ్రులు విదే శాల్లో ఉద్యోగం చేస్తున్నప్పటికీ జాహ్నవి పాలకొల్లులో అమ్మమ్మ దగ్గరే పెరిగారు. పాలకొల్లులోనే ఇంటర్మీడి యట్ విద్యను పూర్తి చేశారు. అనం తరం పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యను పూర్తి చేసుకున్నారు. అయితే జహ్నవికి అంతరిక్షయానం పట్ల ఆసక్తి ఉంది. సైన్సు, టెక్నాలజీ, ఇంజినీ రింగ్, మాథమేటిక్స్ విద్యపై చైతన్యాన్ని కలిగించే కార్యక్రమాల్లో జహ్నవి యాక్టివ్‌గా పాల్గొన్నారు. ఇస్రో విద్యా కార్యక్రమాలలో కూడా జహ్నవి ప్రసం గాలు ఇచ్చారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలు సహా ప్రముఖ సంస్థలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగాలు చేశారు. అంతర్జాతీయ ఖగోళ శోధన సహకారానికి జహ్నవి చేసిన కృషి... పనోరమిక్ సర్వే టెలిస్కోప్ రాపిడ్ రెస్పాన్స్ సిస్టమ్ నుంచి వచ్చిన డేటా ఆధారంగా తాత్కాలిక ఉల్క ఆవిష్కరణకు దారి తీసింది. ఆమె అతి పిన్న వయస్కు రాలైన విదేశీ అనలాగ్ వ్యోమగామిగా నిలవడమే కాకుండా...

స్పేస్ ఐస్లాండ్ జియోలజీ ట్రైనింగ్‌కు ఎంపికైన మొదటి భారతీయురాలు కూడా నిలిచారు. అలాగే, జాహ్నవి... నాసా స్పేస్ యాప్స్ ఛాలెంజ్‌లో పీపుల్స్ ఛాయిస్ అవార్డు, ఇస్రో వరల్డ్ స్పేస్ వీక్ యంగ్ అచీవర్ అవార్డుతో సహా అనేక ప్రశంసలను అందు కున్నారు.

## ఆర్చరీ క్రీడాకారులకు శాప్ చైర్మన్ అభినందన



ఇండివిజ్యువల్, మిక్స్‌డ్, టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్స్ సాధించిన ఆర్చరీ క్రీడాకారిణి బి.షణ్ముఖి నాగసాయి

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్త ప్రతినిధి:** విలు క్రీడలో అద్భుతాలు చేయగల ఆటగాళ్ళు ఎపీలో ఎక్కువగా ఉన్నారని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు.వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం శాప్ ద్వారా అండగా ఉంటుందన్నారు.వారికి క్రీడా శిక్షణలో సహకారం అందిస్తుందన్నారు.ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ సింగపూర్ లో జరిగిన ఆర్చరీ ఏషియా కప్ లెగ్ 2 పోటీల్లో కాంపౌండ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారుడు టి.గణేష్ మణిరత్నం, అలాగే ఇండివిద్యువల్, మిక్సిడ్, టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడ ల్స్ సాధించిన క్రీడాకారిణి బి.షణ్ముఖి నాగసాయి విజ యవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడుని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్చరీలో వారు సాధించిన పతకాలు, విజయాలు గురించి వివరించారు. సంద ర్భంగా శాప్ చైర్మన్ అభినందించడంతోపాటు భవిష్య త్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర, దేశ ఖ్యాతిని విస్తృతం చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వోల్గా ఆర్చరీ అకాడమీ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ కోచ్ చిరంజీవి, పాల్గొన్నారు.

## అమరావతి అభివృద్ధి విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వండి : సిఆర్డీఏ

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి అభివృద్ధి విషయంలో ప్రజల నుంచి సీఆర్డీఏ సలహాలు, సూచనలు కోరింది. ఏపీ సీఆర్డీఏ విజన్ 2047 పేరుతో ఆన్‌లైన్‌లో ప్రశ్నావళి రూపొందించింది సీఆర్డీఏ. విజన్‌లో అమరావతి ప్రాంత ప్రజలు భాగస్వామ్యులై తమ ఆలోచనలు, సూచనలు ప్రాధాన్యతలు, అభిప్రాయాలు చెప్పాలని విజ్ఞప్తి చేసింది. 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దేశంలోనే అతి పెద్ద ప్రణాళిక ప్రాంతంగా అమరావతి ఉందని సీఆర్డీఏ వెల్లడించింది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాల పరిధిలో విస్తరించినట్లు తెలిపింది. మంగళగిరి, తాడేపల్లిపట్టణాలతో పాటు 900 గ్రామాలున్న ప్రాంతమని, సీఆర్డీఏ విజన్ 2047పై పలు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా సీఆర్డీఏ అభ్యర్థించింది. అమరావతి రాజధాని నిర్మాణాన్ని సీఆర్డీఏ ద్వారా నోడెల్ ఏజెన్సీగా నిర్మిస్తోంది. నిర్మాణంలో జాగ్రత్తలు, ఇతర అంశాలకు సలహాలు కోరింది.

## బిఎస్సీ కంప్యూటర్స్ విద్యార్థులకు క్వాంటం టెక్నాలజీ తప్పనిసరి

### - ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి సాధారణ డిగ్రీ విద్యార్థులు సైతం మైనర్ సబ్జెక్టులుగా క్వాంటం టెక్నాలజీ,కృత్రిమ మేధ(ఏఐ) చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నందున...అందుకవరసమైన నిపుణులను సిద్ధం చేసేందుకు ఇంజనీరింగ్‌లో మైనర్ డిగ్రీగా,సాధారణ డిగ్రీలో మైనర్ సబ్జెక్టుగా క్వాంటం టెక్నాలజీని తీసుకొచ్చింది. సిలబస్ రూపకల్పనకు ప్రత్యేకంగా కమిటీని సైతం ఏర్పాటు చేసింది. ఈ ప్రక్రియ తుది దశకు చేరింది. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు క్వాంటం టెక్నాలజీని తప్పనిసరి చేసింది. వీరు మైనర్ సబ్జెక్టుగా దాన్ని తప్పనిసరిగా చదవాలి. ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ,భౌతికశాస్త్రం చదివిన వారు మైనర్ సబ్జెక్టులుగా క్వాంటం టెక్నాలజీ,ఏఐని ఎంపిక చేసుకోవచ్చు. వీటిని చదివినందుకు 16 క్రెడిట్లు ఇస్తారు. డబుల్ మేజర్ విధానం అమలు చేస్తే ఈ క్రెడిట్లు ఉంటాయి. ఇతర బీఎస్సీ కోర్సులు చదివే వారికి క్వాంటం టెక్నాలజీ,ఏఐలు ఐచ్ఛికంగానే ఉంటాయి. ఇంటర్మీడియట్‌లో గణితం,భౌతిక శాస్త్రం చదవని వారికి క్వాంటం, ఏఐ మైనర్ సబ్జెక్టులను ఎంపిక చేసుకునే అవకాశం లేదు. నైపుణ్యా భివృద్ధి కోర్సుల క్రింద ఏఐని అందుబాటులోకి తీసుకువచ్చారు.

## హాస్టల్‌లో అల్పాహారం తిన్న విద్యార్థులకు అస్వస్థత



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

**శ్రీకాళహస్తి,జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని బిసి హాస్టల్‌లో మంగళవారం ఉదయం పాఠశాలలకు వెళ్లటానికి అల్పా హారం తీసుకున్న విద్యార్థులకు హఠాత్తుగా వాంతులు,కడుపు నొప్పి చోటు చేసుకుంది. వీరిలో 16 మంది ఆసుపత్రి పాలయ్యారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజు లాగే మంగళవారం ఉద యం బిసి హాస్టల్‌లోని 60 మంది విద్యా ర్థులు, వార్డెన్ సిబ్బంది ఇక్కడే తయారు చేసిన ఇడ్లి సాంబార్ తిన్నారు. అల్పాహారం తీసుకొని పాఠశాలకు సిద్ధం అయ్యేలోపల అస్వస్థతకు గురయ్యారు. అయితే కొందరు వాంతులు చేసుకోగా మరి కొందరు కడుపు నొప్పితో తల్లడిల్లారు. విషయం తెలుసుకున్న విద్యా ర్థులను వెంటనే హాస్టల్‌లో ఉన్న ప్రాథమిక చికిత్సగా గుళికలు అందించారు. అయి తే ప్రయోజనం లేకపో వటంతో వారిని వెంటనే ముందు జాగ్రత్తగా శ్రీకాళహస్తిలోని ప్రభుత్వా సుపత్రికి తరలించి చికిత్స అందించారు.వారిలో నలుగురి పరిస్థితి కొంత ఆందోళన కరంగా ఉందని తెలిసింది. సంఘటన తెలిసిన వెంటనే జిల్లా బిసి అధికారి భరత్‌కుమార్‌రెడ్డి హాస్టల్‌కు చేరుకొని వార్డెన్ పల్లా వెంకటేశ్వర్లును విచారించారు. జిల్లా అధికారికి వార్డెన్ వివరణ ఇస్తూ హాస్టల్‌లో శని,మంగళవారాల్లో ఇడ్లి సాంబార్‌మెనుగా అందిస్తున్నారని వివరణ ఇచ్చారు. హాస్టల్‌లో ఉన్న 60 మంది విద్యార్థులతో పాటు, వార్డెన్ తానుకూడా అదే అల్పాహారాన్ని తీసుకున్నా మని వివరణ ఇచ్చారు. కానీ 16 మందికి మాత్రమే అస్వస్థతకు గురయ్యారని వివరణ ఇచ్చారు.మరి ఎందుకు ఇలా జరిగిందో తమను అర్థం కావటం లేదని జిల్లా అధికా రులకు వివరణ ఇచ్చారు. శ్రీకాళహస్తిలోని పానగల్‌లో బిసి హాస్టల్‌లో సకల సదు పాయాలు కల్పిస్తూ ఇటీవల ప్రారంభించారు. హాస్టల్‌ను అందంగా తీర్చి దిద్దారు. ప్రశాంత ఆహ్లాద వాతావరణాన్ని కల్పించారు. శ్రీకాళహస్తిలోని సాంఘీక సంక్షేమ హాస్టళ్ళపై ప్రత్యేక చొరవ చూపారు. గతంలో సాంఘీక సంక్షేమ హాస్టళ్ళలో పిల్లను వదలటానికి ఇష్టపడని తల్లిదండ్రులు ఈ ఏడాది ముందుకు వచ్చారు. మంగళవారం బిసి హాస్టల్‌లో చోటు చేసుకున్న సంఘటనతో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి జిల్లా ఉన్నతా ధికారులతో సమీక్షించారు. సంఘట నకు సంబంధించి సమగ్ర నివేదికను అందించాలని కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు సంబంధించి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి జిల్లా బి.సి అధికారి భరత్‌కుమార్‌రెడ్డి, శ్రీకాళహస్తి డివిజన్ అధికారి మునీంద్రయ్యతో కలసి పరిశీలించారు.

డాక్టర్లతో చర్చించారు. డాక్టర్లు 'ఏదో ఫుడ్ పాయిజన్ అయ్యిందని ప్రమాదమేమి లేదని' వివరణ ఇచ్చారు.ఈ సంఘటన తెలిసిన వెంటనే హాస్టల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు పరుగులు తీసారు.

## అలిపిరి తనిఖీ కేంద్రంలో లైన్లు పెంపు!

### అదనంగా మరో మూడులేన్లు - క్రాస్‌ఓవర్లు నివారణకు చర్యలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు సరాసరి 10వేలవరకు యాత్రికుల వాహనాలు...6వేలకుపైగా ట్యాక్సీలు, స్థానికుల వాహనాలు, కొండపై వ్యాపారుల వాహనాలు ఇలా 20వేలవరకు తిరుమలకు చేరుతున్నాయి. ఇవిగాక భక్తులను సులభంగా తిరుమలకు చేరవేసేందుకు 450వరకు ఆర్టీసి బస్సులు ,వెయ్యివరకు ద్విచక్రవాహనాలు రోజువారీగా తిరుమలకు అలిపిరి తనిఖీ కేంద్రం నుండి దాటుకుని రావలసి ఉంది. ఈ వాహనాలను తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బంది నిశితంగా లగేజీలను, వాహనాలను తనిఖీ చేసిన తరువాత తిరుమలకు అనుమతిస్తారు. ప్రస్తుతం సప్తగిరి తనిఖీ కేంద్రంలో 12 లేన్లువరకు వాహనాలకు నిర్వహిస్తుండగా ఇందులో మొదటి లేన్ పూర్తిగా అత్యవసర విభాగానికి చెందిన వాహనాల రాకపోకలు, తనిఖీ కేంద్రంలో విధులు నిర్వహించే విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, సెక్యూరిటీ, టిటిడి సెక్యూరిటీ సిబ్బంది సులభంగా వచ్చేందుకు ఉంది. ఆ తరువాత పక్కనే మొదటి లేన్ విఐపిల వాహనాలను అనుమతినిస్తారు. ఆ తరువాత యాత్రికుల వాహనాలకు వరుసగా 8లేన్లు కేటాయించారు. 9,10లేన్లు ద్విచక్రవాహనాల కోసమే నిర్వహిస్తున్నారు. 11,12లేన్లలో ఆర్టీసి బస్సులు, టిటిడికి చెందిన లగేజీ వాహనాలు, తిరుమలకు వస్తువులు తరలించే, ఆహారపదార్థాలు తరలించే అనుమతిపొందిన వాహనాలు తనిఖీ చేసి పంపుతారు. యాత్రికుల సంఖ్యతో బాటు వాహనాలు కూడా పెరగడంతో వేకువజామున 3గంటల నుండి అర్థరాత్రి 12గంటల వరకు నిరంతరాయంగా చేపట్టే తనిఖీలు రద్దీసమయంలో మరింత ఆలస్యమై కిలోమీటర్లువరకు వాహనాలు మొదటిఆర్చివరకు బారులు తీరుతున్నాయి. దీనివల్ల యాత్రికులు దర్శనానికి చేరుకునే సమయం కూడా ఆలస్యమవుతోంది. ఈ విషయాలను టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ పరిస్థితిని అధ్యయనం చేశారు.

## అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధతపై సామర్థ్యశిక్షణ



అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధతపై సామర్థ్య శిక్షణలో విపత్తుల సంస్థ అధికారి

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని మంగళగిరి ఎయిమ్స్ డాక్టర్లు ఇవాళ సందర్శించారు. కేంద్ర ఆరోగ్య. కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిజాస్టర్ మేనేజ్మెంట్ సెల్ దేశవ్యాప్తంగా ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధత"పై సామర్థ్య శిక్షణ పెంపుదల్లో భాగంగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్‌లో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, ఛత్తీస్‌గఢ్ కు చెందిన ముప్పై మంది డాక్టర్లు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విపత్తుల ముందు, ఆ తరువాత అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్స్, డాక్టర్లు విపత్తుల ప్రమాద తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలను విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట్ దీపక్ తెలియజేశారు. మంగళగిరి ఎయిమ్స్ లోని నిర్మాణాత్మక పరికరాలు, స్పెషలైజ్డ్ డాక్టర్లు, బెడ్లు, మెడిసిన్, టెస్టింగ్ పరికరాలు, బ్లడ్ బ్యాంకు వంటి ఇతర వివరాలను అందజేయాలని తద్వారా భారీ ప్రమాదాలు, విపత్తులు, కోవిడ్19 వంటివి సంభవించినపుడు వెంటనే స్పందించి ప్రాణ నష్టాన్ని తగ్గించగలమన్నారు. ఇందులో విపత్తు నిర్వహణకు సంబంధించి హాస్పిటల్ ప్రణాళిక, హాస్పిటల్స్ ముందస్తు సంరక్షణ చర్యలు, అగ్నిప్రమా దాలు, ఇతర విపత్తుల సంసిద్ధత వివరించారు.



ప్రభుత్వ సలహాదారు డా.నోరి దత్తాత్రేయ వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు క్యాన్సర్ పరిస్థితులు వివరిస్తున్న దృశ్యం

## రాష్ట్రంలో కేన్సర్ అనుమానితుల్లో 8.55శాతం మందికి రోగనిర్ధారణ

### మరో 4శాతం మందికి కేన్సర్ ముందస్తు దశ

### కేన్సర్ నివారణ, చికిత్సలపై ఆరోగ్య మంత్రి, ఉన్నతాధికారులతో డా.నోరి దత్తాత్రేయ విస్తృత చర్చలు

**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కేన్సర్ వ్యాధి అనుమానితుల్లో 8.55% మందికి ఈ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. మరో 3.88 మంది కేన్సర్ ముందస్తు దశలో ఉన్నారు. గత నవంబర్ నుంచి నేటి వరకు వైద్యారోగ్యశాఖ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కేన్సర్ సర్వేలో ఈ ఫలితాలు వెల్లడయినాయి. క్షేత్రస్థాయి సిబ్బంది కేన్సర్ అనుమానితులుగా గుర్తించిన 1367 మందిక నిర్ధారణ పరీక్షలు చేయగా 170 మందికి వివిధ స్థాయిల్లో ఈ వ్యాధి సోకినట్లు వెల్లడయింది.వీరిలో 117 మందికి కేన్సర్ ప్రాణాంతక దశలో ఉండగా మరో 53 మందికి ఈ స్థాయికి ముందు దశలో ఉన్నట్లు సర్వేలో వెల్లడయింది. రాష్ట్రంలో కేన్సర్ నివారణ చికిత్సలకు సంబంధించి వివిధ అంశాలపై అంతర్జాతీయ కేన్సర్ నిపుణులకు రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు డా.నోరి దత్తాత్రేయ రెండు గంటలపాటు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. కేన్సర్ వ్యాధినివారణ ప్రాధాన్యత దృష్ట్యా రాష్ట్రంలో ఈ వ్యాధికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త సర్వేను డా.దత్తాత్రేయ అభినందించారు. సర్వే జరిగిన తీరును, వెల్లడయిన ఫలితాలను ఆయన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు ఇతర ఉన్నతాధికారులతో వివరంగా చర్చించారు. సర్వేలో వెల్లడయిని ఫలితాలు కేన్సర్ వ్యాప్తికి సంబంధించి దేశ ప్రమాణాల కంటే తక్కువగా ఉన్నాయని వీటిని మరోసారి సరిచూసుకోవాలని ఆయన సూచించారు. కేన్సర్ వ్యాధిముందుగానే గుర్తించి తగు సమయంలో చికిత్సను అందిస్తే ఈ వ్యాధి అరికట్టవచ్చన్న విషయం ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు.

# తిరుమల సమాచారం

## జులైలో శ్రీవారికి రెండు గరుడసేవలు

### -10న గురుపౌర్ణమి, 29న గరుడపంచమి



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో మలయప్పస్వామికి గరుడసేవ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కొన్నేళ్ళక్రిందట వరకు ఏడాదిలో తొమ్మిదిరోజులు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల రోజుమాత్రం గరుడసేవ నిర్వహించేవారు. ఆ తరువాత భక్తుల నుండి వస్తున్న విశేష స్పందనతో ప్రతినెలా పౌర్ణమిన గరుడసేవ జరుగుతుంది. ఈ నేపధ్యంలో జులైలో రెండు దఫాలు తిరుమలలో గరుడవాహనసేవ కన్నులపండువగా జరగనున్నాయి. 10వతేదీ గురుపౌర్ణమి సందర్భంగా గరుడసేవ,ఆ తరువాత 29వతేదీ గరుడపంచమిరోజు గరుడసేవ జరగడం ఆనవాయితీ. ఆయా రోజుల్లో రాత్రి 7గంటలకు మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. 108 వైష్ణవ దివ్యదేశాలలో గరుడవాహనసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది.

## జులై 16న ఆణివార ఆస్థానం

### -15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం జులై 16వతేదీ బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆలయం లోపల ఈ వేడుక జరిపిస్తారు. ఈ సందర్భంగా 15వతేదీ మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేయనున్నారు. ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రం చేయ నున్నారు. అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు, కాగా జులై 16వతేదీ ఆలయంలో ఆణివార ఆస్థానం జరగనుంది. గతంలో వార్షిక లెక్కలు చూసేరోజుగా పరిగణించేవారు. ఈ ఉత్సవాన విశేష కార్యక్రమాలు ఉంటాయి.

## తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### - తెలంగాణ మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాలు పరిపాలన సౌలభ్యం కోసం విడిపోయినా ప్రజలందరూ కలసిమెలసి సోదరభావంతో మెలగాలని, సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని కోరు కున్నట్లు తెలంగాణా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణా నుండి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు టిటిడి సౌకర్యాలు మెరుగుపరిచిందని, అన్ని విధాలా దర్శనాలు చేయిస్తుండటం సంతోషకరమని అన్నారు. వేంకటేశ్వరస్వామి కృప, దయ ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్న గుత్తా విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ధ్వజస్తంభానికి మొక్కి అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు.

ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నూతన చిత్రాల ప్రాజెక్టులకు శ్రీవారి ఆశీస్సులుండాలి

### - స్వామి దర్శనంతో ఆధ్యాత్మిక ప్రశాంతత, ఆనందం:చిత్ర నిర్మాత లోహిత్



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తన రాబోయే నూతన చిత్రాల ప్రాజెక్ట్‌లు విజయవంతంగా చేపట్టేలా అవసరమైన ఆశీస్సులు వేంకటేశ్వరస్వామి అందజేయాలని వేడుకున్నట్లు సినీనిర్మాత, కెవిఎన్ ప్రొడక్షన్స్ అధినేత ఎన్‌కె లోహిత్ తెలిపారు. తిరుమల యాత్ర, స్వామివారి దర్శనం తన జీవితంలో మరపురాని క్షణంగా నిలిచిపోతుందని భాగోద్వేగంతో విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తనకు అపార ఆధ్యాత్మిక ప్రశాంతత, ఆనందాన్ని కలిగించిందని లోహిత్ తెలిపారు. ప్రస్తుతం దళపతి, జననాయగన్ చిత్రాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు.ఈ సినిమాలపై అభిమానుల్లో ఎన్నో భారీ అంచనాలు నెలకొన్నాయన్నారు. తన సినీప్రస్థానంలో శ్రీవారి కృపతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ దర్శనం ఆధ్యాత్మిక, వ్యక్తిగతంగా ఎంతో అనుభవంగా మిగిలి పోయిందని అన్నారు. మంగళవారం ఉదయం ఆయన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయఅధికారు లు రంగ నాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం వద్ద**

**O.A. NO. 500 OF 2025**

**చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు. డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని సబ్-రూల్(2ఎ) తో చదవండి.**

వీరి మధ్య: కెనరా బ్యాంక్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు అధీకృత సంతకందారు/బ్రాంచ్ మేనేజర్ కల్లేపల్లి వాసుదేవ్ కుమార్, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం, ఫోన్ : 94409 05122, ఇ-మెయిల్ : cb3596@canarabank.com ... దరఖాస్తుదారు

మరియు

పలుకుర్తి విజయ లక్ష్మి మరియు ఇతరులు ... ప్రతివాదులు

టు:

1. పలుకుర్తి విజయ లక్ష్మి, భర్త : (లేటు) సుబ్బారావు, హిందూ, వయస్సు: సుమారు 38 సంవత్సరాలు, డోర్ నెం.43-8-3, చంద్ర టవర్స్, సుబ్బలక్ష్మినగర్, ఎదురుగా. KNM స్కూల్, విశాఖపట్నం Ph.No: 9248876208, PAN No: ALTPP8159K.
2. శీలం కృష్ణ కుమారి, భర్త : వసంతరావు, హిందూ, వయస్సు : సుమారు 56 సంవత్సరాలు, డోర్ నెం.43-8-3, చంద్ర టవర్స్, సుబ్బలక్ష్మినగర్, KNM స్కూల్ ఎదురుగా, విశాఖపట్నం. Ph.No: 9306666265, PAN No: AZBPS4009B ...ప్రతివాదులు

**పత్రికా ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

OA/500/2025, గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి/రిజిస్ట్రార్ ముందు తేది.09.07.2025 న లిస్ట్ చేయబడినది. గౌరవనీయ ట్రిబ్యునల్ సెక్షన్ 19(4) క్రింద పేర్కొన్న దరఖాస్తుపై సమన్లు/నోటీసులు జారీచేయబడ్డాయి. (OA) క్రింద రూ.48,29,634.58 పై (అక్షరాల నలభై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై నాలుగు రూపాయల యాభై ఎనిమిది పైసలు మాత్రమే) బకాయిల రికవరీ కొరకు దావా మీకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. (పత్రాల కాపీలతో పాటు దరఖాస్తు మొదలైనవి జతచేయబడ్డాయి).

చట్టంలోని సెక్షన్ 19, సబ్ సెక్షన్ (4) ప్రకారం మీరు, ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు:

(i) సమన్లు దంపిణీ చేసిన ముప్పై రోజులలోగా ప్రతిపాదించిన చర్య ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి;

(ii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలు కాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం;

(iii) అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కోసం దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది.

(iv) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తుల మరియు ఆస్తులపై ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులను విక్రయించరాదు, లీజు లేదా ఇతరాత్ర ద్వారా బదలాయించకూడదు.

(v) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో జమ చేయాలి.

మీకు దరఖాస్తుదారు అందించిన దావా యొక్క కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయాలని మరియు తేది.09.07.2025 న ఉదయం 10:30 ని॥లకు ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా మీరు నిర్దేశించబడ్డారు. మీరు దరఖాస్తు చేయుటలో విఫలమైతే మీ గైర్హాజరు సమయంలో నిర్ణయం తీసుకోబడుతుంది.

నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 13 జూన్ 2025 న జారీచేయబడినది.

సమన్లు జారీ చేసిన అధీకృత అధికారి వారి సంతకం

వార్త


పేరు ప్రతిష్టలు ఒకే చోట కూచుంటే,
చెడ్డపేరు ప్రపంచమంతా పరుగు తీస్తుంది.

-హరివంశరాయ్ బచన్

# యుద్ధ కాలమేఘం ఎటు వైపో!

ఏమయితేనేం, అనూహ్యంగా వాళ్లిద్దరి మధ్య సంధి కుదిరింది. ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధానికి తాత్కాలిక ముగింపు పలికి కాల్పుల విరమణ ఒప్పందం జరగడం ప్రపంచానికే ఎంతో మంచి రోజులు వచ్చినట్లు లెక్క.ఒప్పందం ఏ స్థాయిలో జరిగినా, ఎందుకు జరిగినా ఏపాటి జరిగినా శుభకరమైన పరిణామమే! ఇరాన్ అణ్వస్త్ర తయారీ ఆపకపోతే ఖోమెనీ అంత తప్పదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తొలుత ప్రకటించినప్పటి నుంచి ఇజ్రాయెల్ ఎంతోదూకుడు ప్రదర్శించింది. ఇరాన్ కూడా అమెరికా అనుచిత ఆకాంక్షలకు తామెంత మాత్రం తొంగేదిలేదని బీష్మించుకు కూర్చుంది. యుద్ధం ఎవరు మొదలెట్టినా అంతిమ విజయం తమదేనని నమ్మకంతో ముందుకు సాగింది.ఇరాన్ అణుకేంద్రాలు నంతాజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలపై అమెరికన్ వైమానిక దాడుల తర్వాత తాము లక్ష్యాలకు చేరువలో ఉన్నామని ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు ఎంతో గొప్పగా ప్రకటిస్తే, 'ఇజ్రాయెల్ పెద్ద తప్పుచేసింది. శిక్షిస్తున్నాం' అని ఇరాన్ సుప్రీం అయతొల్లా అలీ ఖమెనీ స్పందించారు ఈలోగా కొండమాళిగలో ఉండి అత్యంత దుర్భేద్యమైన ఫోర్డో భస్మీపటలమయ్యాక కూడా ఎంతో ఆవేశంతో ఇజ్రాయెల్ 'చచ్చేదాకా చావకొట్టాలి' అన్న రీతిలో అవే అణ్వాయుధ కేంద్రాలపై తమ వంతుగా క్షిపణి మరోసారి దాడులు చేసి ప్రతీకారం సంపూర్ణమైనట్లు సంతోషించిన వేళ.. ఖోమెనీ ప్రకటనకు కొనసాగింపుగా మరో వైపరీత్యానికి దారితీస్తుందని ప్రపంచమంతా భావించింది. అగ్రరాజ్య దురాక్రమణ 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్'కుప్రతిస్పందనగా ఇరాన్ పర్షియాగల్ఫ్‌లోని అమెరికా వైమానిక స్థావరాలపై 'బె షారత్ ఫతాహ్'ను ప్రారంభించింది. ఇవన్నీ చూశాక ఇరాన్ విజృంభించగల ఏకైక మార్గం గురించే ప్రపంచమంతా చర్చించుకుంటున్నారు. 'అదే జరిగితే' అనే చర్చమొదలైంది. ప్రధానంగా భారతీయులు ఎంతో గాభారపడ్డారు. ఎవరనుకన్న లక్ష్యాలు వాళ్లు చేరుకోవడంలో ఈపాటికే వారి యుద్ధకాంక్షకు తెరబడినట్లే భావించాలి. ఇరాన్ పరిస్థితి కాస్త ఇటుఅటుగా దెబ్బతిన్న పాము అనే అనుకోవాలి. ఇరాన్ ఆగ్రహించి జలసంధి మూసేస్తే ..భారత్ రకరకాల చమురు, చమురు ఉత్పత్తుల కోసం ఇతర చమురు దేశాలను దేబిరించాల్సిందే. అదేమీ అనుకున్నంత సులభం కాకపోవచ్చు. బాగా మూల్యం చెల్లించుకోవాలి. చమురు వినియోగదారులకు మోయలేనంత భారం పడనుంది. నిజానికి తాజా పరిస్థితుల్లో ఇరాన్‌కు హార్మోజ్ జలసంధి మార్గాన్ని మూసివేయడం ఒక్కటే గత్యంతరం. అందరూ అనుకున్నట్లు రష్యా, చైనా దేశాలు నేరుగా ఇరాన్ తరపున పోరాడేందుకు ముందుకురాలేని పరిస్థితి. ఇజ్రాయేల్‌లో అత్యధికులు రష్యన్‌లు ఉన్నందునే తాము తటస్థంగా ఉంటున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ ప్రకటించారు. ఈ సమయంలో ఇరాన్‌కు ఒకటేదారి కనపడుతోంది. అదేమిటంటే హార్మూజ్ జలసంధి చమురు ఉత్పత్తులకుఅత్యంత కీలక సముద్ర రవాణా మార్గం. భారత్ ఇరాన్ వంటి దేశాల నుంచి నిత్యం 5.5మిలియన్ బ్యారెళ్ల ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది.అందులో హార్మూజ్ జలమార్గం గుండా దాదాపు 2మిలియన్ బ్యారెళ్ల ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. ఈ జలమార్గం మూసివేసేందుకు ఇరాన్ పార్లమెంటు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇదే జరిగితే ఇరాక్, జోర్డాన్, లెబనాన్, సిరియా,యెమెన్, సహా పశ్చిమాసియా దేశాలతో భారత్ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళనవ్యక్తమౌతున్నతరుణం. సౌదీ, ఇరాక్,యూఏఇ, ఖతార్,ఇరాన్,కువైట్, బహ్రెయిన్ దేశాలు ఈ మార్గం ద్వారా ముడిచమురును ఎగుమతి చేస్తుంటారు. ఈజలసంధి 33కి.మీ ఉంటుంది. దాదాపు రోజూ సగటునా బారెళ్ల చమురును 29కోట్ల క్యూబిక్ మీటర్ల ఎల్ఎన్‌జి ద్రవరూపం సహజవాయువును రవాణా చేస్తుంటారు.ప్రపంచ ఆయిల్ సరఫరాల్లో 20శాతంఇక్కడి నుంచే రవాణా జరుగుతుంది. ఒకపక్క ఇరాన్ అణు నిరాయుధీకరణ తాత్కాలికంగా అమెరికా అపగలిగినా అదంతా విఫలయత్నమే. నిజానికి ఈ దాడులు తర్వాత కూడా ఇరాన్ ఆటమిక్ ఎనర్జీ ఆర్గనైజేషన్ తమ అణు కార్యక్రమం ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆగదని స్పష్టం చేసింది. పైగా ఇరాన్‌కు అణ్వస్త్రాలు సమకూర్చేందుకు చాలా దేశాలు సిద్ధంగా ఉన్నాయని ఒక సందర్భంలో రష్యా మాజీ అధ్యక్షుడు, సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ దిమిత్రిమెద్వదేవ్ చెప్పడాన్ని చూస్తే ఇకపై ఇరాన్‌కు వ్యూహాత్మక సహాయం కొన్ని మిత్ర దేశాల నుంచి లభించేటట్లుగానే ఉంది. అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా ట్రంప్ ఇరాన్‌పైదాడికి దిగడం దుస్సాహసమేనని,ఇది అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన కిందికే వస్తుందని ఇరాన్ ఆరోపిస్తోంది.హార్మోజ్ జలసంధి మూసివేయడానికి ఒక అడుగు దగ్గరలోనే ఉంది. సుప్రీం నేషనల్ సెక్యూరిటీ తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ఈ జలసంధి నుండి రవాణా అయ్యే 84 శాతం చమురు, 83 శాతం ఎల్ఎన్‌జి ఆసియా మార్కెట్లకే వెళ్తుందని అమెరికాఇంధన సమాచార సంస్థ పేర్కొంది. ఇందులోనూ 69 శాతం చమురు భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా దేశాలకు వెళ్తుంది. ఇరాన్ ఏమాత్రం ముందడుగు వేసినా ఆయా దేశాలు చమురు కోసం గిలగిలలాడతాయి. ప్రపంచానికి చమురు సంక్షోభంవచ్చే అవకాశం ఉందని తెలిసినాట్రంప్ దూకుడు ప్రదర్శించి ఇరాన్‌ను తీవ్రంగారెచ్చగొట్టారు.పైగా 'ఇరాన్ హార్మోజ్ జలసంధిని మూయకుండా చూడాల్సిన బాధ్యత రష్యాదేనని ప్రవచించారు. అలా పేర్కొంటూ చేతులెత్తేసారు. చివరకు ఎవరిపుణ్యమోకానీ యుద్ధకాల మేఘాల పయనానికి తాత్కాలికంగానైనా విరామం దొరకడం ప్రపంచ దేశాల అదృష్టమే మరి.

ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు కష్టపడకపోవచ్చు. కానీ సంతోష పెట్టేటప్పుడు మాత్రం నువ్వు తప్పక సంతోషంగా ఉంటావు.



సిసిరో

ఉద్వేగం, ఆవేశం ప్రబలమైనప్పుడు వివేకం, విజ్ఞత మరుగునపడతాయి.



జార్జ్ వాషింగ్టన్

# ప్రజావాక్కు



## సత్వర చర్యలు చేపట్టాలి

ఇరాన్, ఇజ్రాయెల్‌మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో,అక్కడఉన్న అనేకమంది భారతీయులు తీవ్రమైన అనిశ్చితి పరిస్థితుల్లో చిక్కుకుపోయారు. విద్యార్థులు, యాత్రికులు,కార్మికులు వంటివర్గాలు ప్రధానంగా ప్రభావితమవుతున్నాయి. ఈ పరిణామాలు జీవితాలకు ప్రత్యక్ష ప్రమాదాన్ని కలిగిస్తున్నాయి. ఆపదలో ఉన్న వారిని సురక్షితంగా తరలించేందుకు సమగ్ర చర్యలుఅవసరం. గతంలో విపత్కర పరిస్థితులలో చేపట్టినఉద్ధరణ చర్యల అనుభవాన్ని అనుసరించి, ప్రత్యేక విమానాలు, రాయబార కార్యాలయాల సహకారం,స్థానిక అధికారులతో సమన్వయం వంటి చర్యలు చేపట్టవచ్చు. 247 హెల్ప్‌లైన్‌లు, సమాచార కేంద్రాలు, వేగవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థలు ఏర్పా టు చేయడం ద్వారా పరిస్థితిని మరింత సమర్థవంతంగా సమాధానపరిచే వీలుంటుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సుహృద్భావ చర్చలు అవసరం

తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల రివర్ వాటర్ పాజెక్ట్ వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో ముఖాముఖి చర్చించి పరిష్కారమార్గాలను చేపట్టగలమని చేసిన ప్రకటన ఆహ్వానించదగ్గదే. సుహృద్భావ చర్చల ద్వారా పరిష్కరించలేని సమస్య అంటూ ఏదీ ఉండదు. చంద్రబాబు నాయుడు కూడా రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధినే కోరుకుంటున్నానని పదేపదే అనేక సభలలో చెబుతున్నారు. పోలవరం, బనకచర్ల ఆనకట్టల ద్వారా గోదావరి నదీ జలాలను సముద్రంలో వృధాగా పోకుండా కట్టడి చేసి కాలువల ద్వారా అవసరమైన ప్రదేశాలకు ప్రవహింపజేస్తే తాగునీటికి సాగునీటికి అన్ని కాలాలకు ఉపయోగపడుతుంది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మాదకద్రవ్యాలను నిషేధించాలి

మద్యం, మాదకద్రవ్యాలు ఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి. వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదం మోపాలి. మద్యం, మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘాఏర్పాటు చేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠిన శిక్షలు విధించాలి.

- పి.నాగేంద్ర, హైదరాబాద్

## అగ్రరాజ్యపు అ'శాంతిదూత'

నేనింత కష్టపడి భారత్ పాకిస్థాన్ నడుమ యుద్ధ విరమణ చేయిస్తే నాకుమాత్రంనోబెల్ శాంతిబహుమతి ఇవ్వరేం 'అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌సన్నాయినొక్కులు నొక్కడం,'అసలు ట్రంప్ కన్నా ఆ బహుమతి కి అర్హులెవరు 'అంటూ పాకిస్తాన్ మిలిటరీ బాస్ భక్తిపూర్వకంగా మాట్లాడడం నిన్నా మొన్నా ప్రపంచం చూసిన కామెడీ షో. ఒక వైపు భారత ప్రధాని, ట్రంప్‌తో నేరుగానే' తమరి పాత్ర ఏంలేదు బాస్, యుద్ధం ఆపడం మా స్వంత నిర్ణయం' అని తెగేసి చెప్పినా ఆయనది అదే పాట. చివరకి ఆ స్టేట్మెంట్ వరకూతగ్గినా,నోబెల్ శాంతి బహుమతి విషయంలో తగ్గేదేలే అంటూనే ఉన్నారు. ఆయన భూగోళం మీద జరిగిన యుద్ధాలన్నీ ఆపేస్తాను అంటూ పదవిలోకి వచ్చినా, వచ్చాక ఏవో ప్రయత్నాలు చేసినా ఏ ఘర్షణనీ ఆపలేకపోయాడు. ఆపలేరు కూడా. కాకపోతే ఇప్పుడు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి యుద్ధాన్ని ఎగదోయడం తాజా విషయం.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## సైనిక్ స్కూల్‌లో సామాజిక శాస్త్రాలు!

సైనిక్ స్కూల్‌లు తెలంగాణ రాష్ట్రంలో 2 చోట్ల ఉన్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ సైనిక్ స్కూల్ వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్ నగర్‌లో ఉంది. రెండవది సోషల్ వెల్ఫేర్ సైనిక్ స్కూల్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలో రుక్మాపూర్‌లో ఉంది. ఈ రెండు చోట్ల ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కోసం సామాజిక శాస్త్రాలు అయిన ఆర్ట్స్ గ్రూపులు సబ్జెక్టులు ఎకనామిక్స్, సివిక్స్,కామర్స్, హిస్టరీ, కోర్సులను ప్రవేశపెట్టాలి. ఈ పాఠశాలల చుట్టూ ప్రక్కల ప్రాంతాలు జిల్లాలలో అతి తక్కువ సంఖ్యలో విద్యార్థులు ప్రవేశం పొందిన విద్యార్థులకు ఈ పాఠశాలలో తగిన వసతి కల్పించాలి.

- రాపాక రవీందర్, జనగాం

## కనీస సదుపాయాలు కల్పించాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధి సైకిల్ ముందుకు వెళుతుంది. ఇసుక, సిమెంట్, ఐరన్ వంటి సామాగ్రికి డిమాండ్ పెరిగి ఉత్పత్తి పెరుగుతుంది. అంతమాత్రమే కాదు గ్రామాలలో కూలీలకు డిమాండ్ పెరుగుతుంది. ఇది చాలా గొప్ప ఆలోచన. మరోవైపు గ్రామీణ స్వయం సహాయక బృందాలు ద్వారా పెట్టుబడికి సాయంచేయడం ద్వారా కూడా అభివృద్ధి కుంటుపడదు. కనీస అవసరం అయిన ఇల్లును సమకూర్చవచ్చు.

-భారత అవినాష్, జనగామ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తాజా పరిణామాలతో ఒడిదుడుకుల్లో ఆర్థిక వ్యవస్థ!

*భారత దేశం ఆర్థికంగా బలోపేతమోతున్నట్టు కనిపించినా, తలసరి ఆదాయం ఇప్పుడున్న స్థాయిని దాటి రెట్టింపు కాగలిగితేనే దేశం వాస్తవంగా అభివృద్ధి చెందినట్టుగా పరిగణించాలి. పేదరికాన్ని రూపుమాపలేని ఆర్థికగణాంకాల పెరుగుదల వలన ప్రయోజనం శూన్యం. కొంతమంది వ్యక్తులు ఆర్థికంగా బలపడినంత మాత్రాన అది అభివృద్ధికాబోదు. భారత్ ప్రపంచంలోని ధనిక దేశాల ఆర్థిక తీరుతెన్నులను సమీక్షించుకుని, ప్రజల కొనుగోలు శక్తినిపెంచి,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రయత్నించాలి. ప్రజలపై భారం పడకుండా, దేశాభివృద్ధికి తోడ్పడే ఆర్థికవిధానాలపై దృష్టిపెట్టాలి. ప్రపంచంలో జరిగే యుద్ధాలవలన భారతదేశానికి నష్టం జరిగే అవకాశం ఉన్నందున దేశాలతో శాంతి సంభాషణలు జరపడానికి చొరవతీసుకోవాలి.*



సుంకవల్లి సత్తిరాజు

ప్రస్తుతం యుద్ధాలు జరిగే దేశాలన్నింటితోను భారత్‌కు సన్నిహిత సాంకేతిక,రక్షణ, వాణిజ్య ద్వైపాక్షిక సంబంధాలున్నాయి. ఈ యుద్ధాల వలన భారత ఆర్థికవ్యవస్థ ఒడిదుడుకులకు లోనయ్యే అవకాశముంది. ఈ పరిణామాల నుంచి భారత్ బయటపడి,ఆర్థికంగా బలపడే అవకాశాలను పరిశీలించాలి. ఇటీవల జి7దేశాల శిఖరాగ్ర సమావేశం కెనడాలోని కననాస్కిస్‌లో జరిగింది. అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యు.కె.లు జి7 సభ్యదేశాలు. బలమైన ఆర్థిక వ్యవస్థలు గల దేశాలు జి7లో సభ్యదేశాలుగా కొనసాగుతున్నాయి. ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థలు గల దేశాల్లో 4వ స్థానం సాధించిన భారత్ జి7 శిఖరాగ్ర సదస్సుకు కేవలం అతిథి దేశంగా మాత్రమే ఆహ్వానింపబడింది. ప్రపంచంలోని పలు సమస్యలతో పాటు ఆర్థికపరమైన విషయాలను చర్చించడం జి7 దేశాలఎజెండా. అయితే ప్రస్తుతం ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం తారా స్థాయికి చేరుకోవడంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ సదస్సునుండి అర్థాంతరంగా నిష్క్రమించడం వలన జి7 దేశాల అత్యున్నత స్థాయి సమావేశంకీలక నిర్ణయాలు తీసుకోకుండానే ముగిసిందని చెప్పక తప్పదు. బలమైన ఆర్థిక వ్యవస్థగా ఇతర దేశాలతో పోటీపడడానికి సిద్ధపడుతున్న భారత్‌కు ఇటీవల జరుగుతున్న పరిణామాలు నిరాశను కలిగిస్తున్నాయి. మోడీ హాజరైన జి7 దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత్ ఆయా దేశాలతో ద్వైపాక్షిక,వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి ఉపకరించడం స్వాగతించదగ్గ పరిణామమే.ఇక నుంచి జరిగే ఏ ప్రపంచ సదస్సులోనైనా అన్నిదేశాలతో వ్యాపార సంబంధాలను నెలకొల్పడానికి భారత్ ప్రయత్నించాలి. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రపంచ దేశాలతో సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవాలి.రవాణా సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉండేవి. స్వాతంత్ర్యానంతరం కూడా భారతదేశం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నది. గతంలో కంటే భారతదేశ జి.డి.పి పెరిగింది. తలసరి ఆదాయం కూడా పెరిగింది. భారతదేశం ప్రపంచంలో బలమైన ఆర్థికవ్యవస్థల్లో ఒకటిగా పరివర్తన చెందింది. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐ.ఎమ్.ఎఫ్) భారతదేశం 4.187 ట్రిలియన్ డాలర్లతో జపాన్‌ను అధిగమించి, ప్రపంచంలో నాల్గవ ఆర్థిక వ్యవస్థగామారి, గణనీయమైన ఆర్థిక ప్రగతిని సాధించినట్టు పేర్కొనడం విశేషం. అమెరికా 30.5 ట్రిలియన్ డాలర్లతో, చైనా 19.23 ట్రిలియన్ డాలర్లతో జర్మనీ 4.74 ట్రిలియన్ డాలర్లతో మొదటి మూడు స్థానాల్లో నిలబడి ప్రపంచంలో ఆర్థికంగా అగ్రగామి దేశాలుగా కొనసాగుతున్నాయి.శాస్త్ర,సాంకేతిక రంగాల్లో ప్రగతిసాధించి, ఎగుమతులను పెంచి, భారతదేశం ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారింది. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం శుభ పరిణామం. అయితే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడం వలన భారత్ ఆర్థికవ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని పలువురు మేధావులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా రెసిప్రోకల్ టారిఫ్‌ల వలన భారత్ పై ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆర్థిక విశ్లేషకులు గణాంకాలతో సహా వివరిస్తున్నారు.భారత్‌కు ఆర్థిక సహాయం చేయబోమని ట్రంప్ నిర్ద్వంద్వంగా ప్రకటించారు. వలసవాదుల విషయంలోను, టారిఫ్‌ల విషయంలోను ట్రంప్ ప్రదర్శిస్తున్న ధోరణి దిగజారిపోతున్న అమెరికా ఆర్థికరంగ పరిస్థితికి దర్పణం పడుతున్నది. విదేశీ వలసదారులు ఒక్కొక్కరు 44 కోట్లు చెల్లిస్తే అమెరికా పౌరులుగా సభ్యత్వం కల్పిస్తామని



అగ్రదేశం ప్రకటించడం ఆశ్చర్యకరం.కోటి మంది లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రహసనం అమెరికా ఎదుర్కొంటున్న దారుణమైన ఆర్థికపతనానికి నిదర్శనం. ప్రపంచదేశాలపై ఆధిపత్యం చెలాయించాలనుకుంటున్న అన్ని అగ్రరాజ్యాల ఆర్థిక పరిస్థితి ఇలాగే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక మందగమనం వలన అనేక దేశాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత్ కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ప్రపంచ దేశాలు ఆర్థికసంక్షోభం చవిచూస్తున్నతరుణంలో భారత్ ఆర్థికంగా ఎదగడం ఎలా సాధ్యమయిందో, ఏయే రంగాలు అత్యధికంగా ప్రజలకు ఉపాధి కలిగిస్తున్నాయో, భవిష్యత్తులో భారత్‌ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో కూలంకషంగా చర్చించాలి. భారతదేశంలో అపారమైన సహజవనరులున్నాయి. ఖనిజ సంపదకు లోటు లేదు. అపారమైన జలసంపద ఉంది. ఎన్నో నదులకు భారతదేశం పుట్టినిల్లు.భారత దేశంలో ఎన్నోపర్యాటక ప్రాంతాలున్నాయి. ఆదాయ వనరులున్నాయి. మానవ వనరులకు కొదవ లేదు. విద్యావంతులకు కొరత లేదు. యువతరం భారత దేశానికి పెద్ద వరం. భిన్నమైన భౌగోళిక స్వరూపాలతో, పచ్చని వ్యవసాయక్షేత్రాలతో, దాదాపుగా ప్రపంచంలోపండే పంటలన్నీ మన దేశంలో పండుతాయి. అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూలాంశాలు భారత దేశంలో ఉన్నాయి. అణుశక్తిలోను, అంతరిక్షంలోను భారత్ ముందంజలోఉంది. మన ఆర్థికవ్యవస్థ విలక్షణమైన శైలిని, మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగిఉంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో కేంద్రప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ సంస్థల కన్నా, ప్రైవేటు సంస్థలే పటిష్ఠమైన చర్యలతో లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశం స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం, పరిశ్రమలు, తయారీ రంగం, వ్యవసాయం కీలక భూమిక పోషిస్తున్నాయి. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా తగ్గుతున్నప్పటికీ, నేటికీ భారత దేశంలోని సుమారు సగం మంది జనాభాకు వ్యవసాయమే ఆధారంగా నిలవడం గమనార్హం. సరళీకృత ఆర్థిక విధానాల వలన భారత్‌లో పారిశ్రామిక రంగం పురోగతి సాధిస్తున్నది. భారతదేశ ఆదాయంలో అత్యధిక వాటా సేవా రంగానిదే కావడం విశేషం. వ్యవసాయ రంగం నుండి ఆదాయం తగ్గుతున్నప్పటికీ, భారత్‌లో వ్యవసాయ రంగం పాత్రను మరవరాదు. భారత ఆర్థికవ్యవస్థలో 13 నుండి 14 శాతం వాటాతో తయారీ రంగం గణనీయమైన భూమిక పోషిస్తున్నది. వచ్చే పది సంవత్సరాల్లో భారత్ జి.డి.పిలో తయారీ రంగం భాగస్వామ్యం 21 శాతానికి చేరుకుంటుందని ఒక అంచనా.ప్రపంచ దేశాలన్నీ ఆర్థికంగా కుదేలైపోతున్న సందర్భంలో భారత్ ఆర్థికవ్యవస్థబలోపేతం కావడం విశేషం. స్థూల జాతీయోత్పత్తి గణనీయంగా పెరిగి, సమీప భవిష్యత్తులో భారత్ ఎకానమీ 5ట్రిలియన్ల డాలర్లకు చేరడం కష్టసాధ్యం కాదని ఆర్థిక పండితుల అంచనా.దశాబ్ద కాలం క్రితం వరకు 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠవంతమై, త్వరలో 5ట్రిలియన్ల డాలర్లమార్కును చేరుకుని మూడవ ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందుతుందని, 2030 నాటికి ఏడుట్రిలియన్ల డాలర్లతో అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు ధీటుగా మారుతుందనే అంచనాలున్నాయి. భారతదేశం ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ,జపాన్ దేశాలతో పోటీ పడుతూ, ప్రపంచంలో బలమైన ఆర్థికవ్యవస్థగా ఏర్పడడం ముదావహం. జి.డి.పివృద్ధి రేటు దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నది. అమెరికా తలసరి ఆదాయం 89వేల డాలర్లు కాగా, భారత్ తలసరి ఆదాయం కేవలం2936 యు.స్ డాలర్లుగా అంచనా వేయబడింది.రూపాయి విలువలో క్షీణత ఆందోళనకలిగిస్తున్నది. బ్రిక్స్‌దేశాలన్నీ కలసి సొంతకరెన్సీ రూపకల్పన చేయాలనుకున్నా,ట్రంప్ ఈదేశాలపై టారిఫ్ పెంచుతూ, తన అక్కసును వెళ్ళగక్కడం ద్వారా బ్రిక్స్‌కూటమి ప్రస్తుతానికి తమ ప్రతిపాదనను విరమించుకున్నట్టే కనిపిస్తున్నది. భారత దేశం ఆర్థికంగా బలోపేతమోతున్నట్టు కనిపించినా, తలసరి ఆదాయం ఇప్పుడున్న స్థాయిని దాటి రెట్టింపు కాగలిగితేనే దేశం వాస్తవంగా అభివృద్ధి చెందినట్టుగా పరిగణించాలి. పేదరికాన్ని రూపుమాపలేని ఆర్థికగణాంకాల పెరుగుదల వలన ప్రయోజనం శూన్యం.కొంతమంది వ్యక్తులు ఆర్థికంగా బలపడినంత మాత్రాన అది అభివృద్ధికాబోదు.ఈ విషయంలో భారత్ ప్రపంచంలోని ధనిక దేశాల ఆర్థిక తీరుతెన్నులను సమీక్షించుకుని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచి,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రయత్నించాలి. ప్రజలపై భారం పడకుండా,దేశాభివృద్ధికి తోడ్పడేఆర్థిక విధానాలపై దృష్టి పెట్టాలి.ప్రపంచంలో జరిగే యుద్ధాల వలన భారతదేశానికి నష్టం జరిగే అవకాశం ఉన్నందున దేశాలతో శాంతి సంభాషణలు జరపడానికి చొరవతీసుకోవాలి. ●

# అవయవదానాలపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

సమకాలీన వైద్యశాస్త్రం సాధించిన అద్భుతమైన ఆవిష్కరణ అవయవ మార్పిడి పద్ధతి. అవయవ మార్పిడి ద్వారా దాతల శరీరం నుంచి సేకరించిన అవయవాలను అవయవ లోపాలతో బాధపడుతున్న రోగులకు అమర్చి, వారికి స్వస్థత కలిగించే విధానం నానాటికీ పురోగతి సాధిస్తున్నది. అవయవ దాతల సంఖ్య కూడా అవసరాలకు తగినంతగా కాకపోయినా, నెమ్మదిగా అధికం అవుతున్నది. అన్ని దానాల కన్నా అవయవ దానం గొప్పదనే నగ్నసత్యాన్ని దాతలు అర్థం చేసుకుంటున్నారు. మానవుడు మృతి చెందాకే శరీరం నుంచి అవయవాలు సేకరిస్తారు కనుక, చనిపోయాక కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే సదావకాశాన్ని అవయవదానం కల్పిస్తున్నదన్న వాస్తవం గురించి అవగాహన దాతలకు ఏర్పడుతున్నది. దాతల మరణంతో వారివారి శరీరాలతో పాటే శరీర అవయవాలు కనుమరుగు కాకుండా, వారి అవయవాలు ఇతరులకు ఉపయోగపడడంలో, అంతకు మించిన తృప్తి మరొకటిఉండదు. ఈ పరమ సత్యాన్నిగ్రహించి, ప్రస్తుతం ఎందరో తమ అవయవాలను దానం చేయడానికి ముందుకొస్తున్నారు.ఈ అవగాహన పెంచేందుకే జూన్ 25న ప్రపంచ అవయవదాన మార్పిడి దినోత్సవం జరుపుకొంటారు. అవయవ మార్పిడితో ఎవ్వరైనా కొత్త జీవితాన్ని తిరిగిపొందే అవకాశం ఉంటుంది. మరణించిన వ్యక్తి జీవితం అక్కడితో ఆగకుండా, మరణించిన వ్యక్తి మరికొంత మందికి ప్రాణమిచ్చి జీవిస్తూనే ఉన్నాడు. ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తులకు అవయవ దానాలను అమర్చివారి ప్రాణాలను కాపాడుతున్నారు. అవయవ మార్పిడి వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడటం సాధ్యం అవుతుంది. కళ్లు, మూత్ర పిండాలు, ఊపిరితిత్తులు, చర్మం, ఎముక, గుండె కవాటాలు, కార్నియో, సిరలు ఇలా ఎన్నో అవయవ దానాల వల్ల మార్పిడి చేయవచ్చు. బ్రెయిన్‌డెడ్ అయ్యేవారి శరీరాలను వెంటనే దానం చేస్తే ఇతరులకు అమర్చవచ్చు. ఒక్కదాతతో 8మంది ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం 5 లక్షలకుపైగా ప్రజలు వారి ముఖ్య అవయవాల వైఫల్యం కారణంగా మరణిస్తున్నట్లు ఓ నివేదిక తెలుపుతున్నది.



కాలేయవ్యాధి కారణంగా 2లక్షల మంది మరణిస్తున్నారు. గుండె జబ్బుల కారణంగా 50,000 మంది గుండెలు ఆగిపోతున్నాయి. అంతేకాకుండా,1.5లక్షల మంది కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు. కాని వారిలో 5,000 మందికి మాత్రమే దాతల సహకారం లభిస్తున్నది. బతికున్నప్పుడు కూడా కొన్నింటిని దానం చేయొచ్చు. కిడ్నీ, ఎముకమజ్జ, రక్తం, కాలేయంలో కొంత భాగం, ఊపిరితిత్తుల్లో కొంతభాగం, పాంక్రియాస్‌లో కొంతభాగం ఇవ్వొచ్చు. అయితే ఇందులో ఎవరెవరికి ఏవేవీ అమరుతాయో వాటిని మాత్రమే వైద్యులు అమర్చడానికి నిర్ణయిస్తారు. రక్తం గురించి అది వారి గ్రూపులను బట్టి ఏ వ్యక్తికి సరిపోతుందో వారికే దానం చేస్తారు. ఎముకమజ్జ, కాలేయం, ఊపిరితిత్తులు వంటివి కొన్ని రక్త సంబంధీకులకు చాలా పనికొస్తాయి. సహజ మరణం చెందిన వ్యక్తిలో పనికొచ్చే అవయవాలు కళ్లు, గుండె వాల్వ్‌లు, చర్మం,ఎముకలు, కార్టిలాజ్, నరాలు. అదే బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తిలో పనికొచ్చే అవయవాలు కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, చిన్నపేగు, స్వరపేటిక, చేతులు, యుటెరస్,అండాలు, కళ్లు, చర్మం, ఎముకలు, కార్టిలాజ్, నరాలు, కాలివేళ్లు,చేతివేళ్లు, మధ్య చెవి ఎముకలు. అవయవాలు అమర్చేందుకు ఎంత సమయం పడుతుందంటే ఊపిరితిత్తులు,గుండె 6 గంటల లోపు, మూత్రపిండాలు 48గంటల లోపు, నేత్రాలు 4 గంటలలోపు, కాలేయం 12 గంటల లోపు, క్లోమం 24 గంటల లోపల సమయం కావాలి. ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతిఒక్కరూ అవయవ దానాలు చేయొచ్చు. వయస్సు, ఆరోగ్యం, జాతితో సంబంధం లేకుండా అందరూ తమను తాము అవయవ కణజాల దాతలుగా భావించవచ్చు.దాతగా ఉండటానికి వయసు ఏదైనా కొత్తగా పుట్టినవారు, సీనియర్ సిటిజన్లు కూడా అవయవ దాతలు కావచ్చు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తి కూడా మరణం తరువాత అవయవాలను లేదా కణ జాలాలను దానం చేయగలుగుతారు. వైద్యులు అవయవాలను పరిశీలించి, దానం చేయడానికి తగినదా కాదా అని నిర్ణయిస్తారు. స్వచ్ఛంద సంస్థలు, కొంత మంది అభ్యుదయ వాదులు మాత్రమే అవయవాలను దానంచేసేందుకు ముందుకు వస్తున్నారు.ప్రజల్లో ఇంకాచైతన్యం, అవగాహన పెరగాలి. అవయవమార్పిడిలపై ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ఇంకా అవగాహన కల్పించాలి. ●

# పన్నుల మోతతో సామాన్యులు బేజారు!

బుగ్గన మధుసూదనరెడ్డి

గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం దాదాపు ప్రతివస్తువుపై పన్నుల మోత మోగిస్తుండటంతో సామాన్య ప్రజలు బేజారెత్తిపోతున్నారు. ముఖ్యంగా ప్యాక్ చేయని వస్తువులను మినహాయిస్తే ప్యాకింగ్ అయిన ప్రతి వస్తువుపై కేంద్ర ప్రభుత్వం వారు ఎడాపెడా జిఎస్టీవిధిస్తూ సామాన్య ప్రజల అరకొర ఆదాయంపై చాలా తీవ్రస్థాయిలో కొరడా ఝళిపిస్తుండటంతో వారు దిక్కుతోచని పరిస్థితులలోకి నెట్టివేయబడుతున్నారు. ఒక విడ్డూరమైన, విచిత్రమైన విషయం ఏమంటే విదేశాలలో సంపన్నులు, ధనవంతులు చెల్లించే పన్నులతో సామాన్యులు అభివృద్ధి సాధిస్తుంటే, మనదేశంలో ఏమో సామాన్యుల నుంచి వసూలు అయిన పన్నులతో ధనికులు మరింత సంపన్నులుగా అభివృద్ధి చెందుతుండటం కడు శోచనీయం. అంటే మనదేశంలోని సామాన్యుల స్థితిగతులు ఇతర దేశాలతో పోలిస్తే చాలా అధ్వాన్నంగా, కడు దయనీయంగా ఉంటున్నాయి అన్న మాట. చివరకు మన దేశంలో బ్యాంక్ పాస్‌బుక్ తీసుకోవాలన్న 18శాతం జిఎస్టీ వడ్డన తప్పదు అన్నమాట. ఇక హాస్పిటల్‌లో రెంట్స్ రూములపై కూడా జిఎస్టీల దెబ్బ తప్పడం లేదు. ఇలా ఏవిధంగా చూసిన ఈ జిఎస్టీ పన్నులు సామాన్య ప్రజలకు ఒక గుదిబండలాగా పరిణమించి వారి ఆర్థిక పరిస్థితులను చిన్నాభిన్నం చేస్తున్నాయి. వారిని అధోగతి పాలు చేస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు. ఇది ఇలావుంటే మన ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వం మన దేశ ప్రజలకు జనరంజక పాలన అందిస్తున్నది అని,వారి హయాంలో మన దేశంలోని అన్ని మతాల,వర్గాలవారికి మేలు జరుగుతున్నది అని చెప్పుకోవడం వరకు బాగానే వుంది. వాస్తవానికి మన దేశంలో సామాన్యుల జీవన స్థితిగతులు కొన్ని జనాకర్షణ పథకాల మూలాన గతంకంటే కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో మాత్రం వారి జీవితాలు సంతృప్తికరంగా, ఏమంత ఆశాజనకంగా సాగిపోడం లేదని అనేక వాస్తవాలతో, నిజనిర్ధారణతో కూడిన రిపోర్టులు,సర్వేలు తెలియజేస్తున్నాయి అనే మాట ఎవరు




కాదనలేని వాస్తవం. ఎలా చూసినా మన దేశంలో ధనవంతుల జీవితాలు మూడు పువ్వులు, ఆరు కాయలతో వర్ధిల్లుతుంటే,సామాన్యుల జీవితాలు దిన,దిన గండంగా ఏరోజుకారోజు తమ కుటుంబాలు అభివృద్ధి చెందడం మాట దేవుడెరుగు పస్తులు ఉండకుండా తమ అరకొర సంపాదనతో తమకు ఇంత ఉండటానికి ఇల్లు, తినడానికి ఇంత తిండి, కట్టుకోవడానికి ఇంత బట్ట తమ కుటుంబాలకు లభిస్తేచాలు అదే పది వేలు అనే దుస్థితి వారికి సంప్రాప్తించింది. ధనవంతులకు, పారిశ్రామిక దిగ్గజాలకు జైకొట్టే నేటి పాలకుల పక్షపాత,నిరంకుశ, నియంత పాలన మూలాన అనే మాట అక్షర సత్యం. ఏదిఏమైనా గత ఎన్నికల ముందు మన ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన హామీలు ప్రతి సామాన్యుని అకౌంట్‌లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పడం, విదేశాలలోని బ్యాంకులలో మన దేశానికి చెందిన అత్యంత గొప్ప సంపన్న వర్గాలు దాచిపెట్టిన సొమ్మును తిరిగి తెస్తామని, ఆ డబ్బును సామాన్య ప్రజల అభివృద్ధికి వినియోగిస్తానని ఇచ్చిన హామీలు బుట్ట దాఖలు కావడం, వాటితో పాటు మరికొన్ని ఆయన ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడానికి తోడు (డిమానిటైజేషన్ ఆఫ్‌నోట్స్)నోట్లమార్పిడి, కరోనా మహమ్మారి వంటి అత్యంత నిరాశాజనకమైన పరిస్థితులు మూలిగే నక్కపై తాటిపండు పడిన చందన సామాన్య ప్రజల నడ్డి విరిచాయి.వారిని ఏమాత్రం కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి అనే మాట అక్షరసత్యం. ఇప్పుడు కొత్తగా మళ్ళీ ఏర్పాటు అయిన నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటివరకు పన్నుల తగ్గింపు విషయంలో ఎలాంటి కసరత్తు చేసిన దాఖలాలైతే ప్రస్తుతానికి మనకు ఏమికనబడుట లేదు అనేమాట జగమెరిగిన సత్యం. ఏమైనా వీటన్నింటికి తోడు ఇతరదేశాలలో మరెక్కడాలేని విధంగా దాదాపు మనంవాడే ప్రతి వస్తువుపై జిఎస్టీ వీరబాదుడికి మనదేశంలో పట్టపగ్గాలు లేకపోవడంతోసామాన్యుల జీవన స్థితిగతులు రోజురోజుకు,నానాటికీ తీసికట్టుగా మారుతూ వారి జీవితాలు కడుదుర్భరంగామారే లా, వారు మూడు పూటలా కడుపు నిండా తిండికి కూడా నోచుకోలేని దారుణపరిస్థితులు మన భారతదేశంలో రాజ్యమేలుతున్నాయనేమాట అక్షరసత్యం. కనీసం రాబోయే కాలంలోనైనా సామాన్య ప్రజల జీవనస్థితిగతులు,వారిజీవన ప్రమాణాలు కాస్తంతా అయిన మెరుగుపడి వారు ఉన్నంతలోసుఖ,సంతోషాలతో జీవించే మంచి రోజులు రావాలని మనమంతా ఒక ఆశావాద దృక్పథంతో హృదయపూర్వకంగా కోరుకుందాం! ●

# అడగండి.. వివరణ ఇస్తాం




## రాహుల్ గాంధీ బహిరంగలేఖకు సిఇసి స్పందన

## మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు అవాస్తవం

### ఎన్నికల ప్రక్రియ అంతా నిబంధనలకు అనుగుణంగానే: ఇసి

**న్యూఢిల్లీ,జూన్ 24:** మహారాష్ట్రలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందన్న ఆరోపణలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఎన్నికల కమిషన్ అధికారికంగా లేఖ రాసింది. పార్లమెంట్ ఆమోదించిన చట్టాలు, రూల్స్‌కు అనుగుణంగానే అన్ని ఎన్నికలు ఖచ్చితంగా జరుగుతాయని పేర్కొంది. రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో సహా మొత్తం ఎన్నికల ప్రక్రియలో వేలాది మంది పాల్గొంటారని ఎన్నికల కమిషన్ గుర్తు చేసింది. ఓ ప్రముఖ దినపత్రికలో రాహుల్ గాంధీ రాసిన కథనానికి ప్రతిస్పందన ఎన్నికల కమిషన్ లేఖను కాంగ్రెస్ నేతకు పంపింది. మొత్తం ఎన్నికల ప్రక్రియ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో వికేంద్రీకృత పద్ధతిలో జరుగుతుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల్లో 1,00,186 మంది బూత్ స్థాయి అధికారులు, 288 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 139 మంది జనరల్ అబ్జర్వర్లు, 41 మంది పోలీస్ అబ్జర్వర్లు, 71 మంది ఎక్స్‌పెండేచర్ పరిశీలకులు, కమిషన్ నియమించిన 288 మంది రిటర్నింగ్ అధికారులు ఉన్నారని.. మహారాష్ట్రలోని 28,421 కాంగ్రెస్ పార్టీలతో సహా జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు 1,08,026 బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాయని తెలిపారు. ఎన్నికలకు నిర్వహణకు సంబంధించి అంశాలను కాంగ్రెస్ అభ్యర్థులు సమర్థ కోర్టు (హైకోర్టు)లో దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ల ద్వారా లేవనెత్తినట్లుగా విశ్వసిస్తున్నట్లు ఈసీ పేర్కొంది. 'మీకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే.. లేఖ మాకు రాయొచ్చని.. అన్ని అంశాలను చర్చించేందుకు వ్యక్తిగతంగా కలిసేందుకు కూడా కమిషన్ సిద్ధంగా ఉందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఓట్ల దొంగతనం జరిగిందని కాంగ్రెస్ నేత రాహుల్ ఆరోపించారు.

మెషిన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ రోల్స్, అలాగే సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య ఆరు నెలల్లోనే నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ బీజేపీ నేత దేవేంద్ర సింగ్ ఫడ్నవీస్ నియోజకవర్గంలో కొత్తగా 29,219 మంది కొత్త ఓటర్లు చేశారని ఆరోపించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఓటర్లు కేవలం ఐదు నెలల్లోనే 8శాతం పెరిగిందని కొన్ని బూత్‌లలో 2050శాతం పెరుగుదల కనిపించిందని మంగళవారం రాహుల్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

## రాజస్థాన్‌లో బయటపడిన ప్రాచీనకాలం నాటి నదీప్రవాహమార్గం!

**జైపూర్,జూన్ 24:** రాజస్థాన్‌లోని దీగ్ జిల్లా బహజ్ గ్రామంలో భారత పురావస్తు సర్వేక్షణ సంస్థ జరిపిన తవ్వకాల్లో భూమికి 23 మీటర్ల లోతున ఒక ప్రాచీన నదీ ప్రవాహ మార్గం బయటపడింది. ఇది వేదాల్లో ప్రస్తావించిన సరస్వతీ నది జాడలు కావచ్చని, భారత పురావస్తు చరిత్రలోనే ఇది అపూర్వమైన ఆవిష్కరణ అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్ 2024 నుంచి ఈ ఏడాది మే వరకు సాగిన ఈ తవ్వకాల్లో క్రీస్తుపూర్వం 3500 నుంచి 1000 మధ్య కాలంలో ఇక్కడ నాగరికత విలసిల్లినట్లు స్పష్టమైన ఆధారాలులభించాయి. "ఈ ప్రాచీన నదీ వ్యవస్థ ఆనాటి మానవ ఆవాసాలకు జీవనాధారంగా నిలిచి, బహజ్ గ్రామాన్ని విస్తృతమైన సరస్వతీ నది పరీవాహక సంస్కృతితో కలుపుతుందని ఏఎస్ఐ జైపూర్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ వినయ్ గుప్తా తెలిపారు. కుషానులు, మగధ, శుంగ వంశాల కాలంనాటి అవశేషాలు కూడా ఇక్కడ లభ్యమయ్యాయి. తవ్వకాల్లో మట్టి స్తంభాల నివాస గృహాలు, పొరలుపొరలుగా ఉన్న గోడల కందకాలు, కొలిమిలు, వివిధ ఇనుప, రాగి వస్తువులు బయల్పడ్డాయి. సూక్ష్మ శిలా పరికరాలు హోలోసీన్ పూర్వ కాలం నుంచే ఇక్కడ మానవ ఉనికిని సూచిస్తున్నాయి. క్రీ.పూ. 1000 నాటి 15 యజ్ఞకుండాలు, శక్తి ఆరాధన మొక్కుబడి చెరువులు, శివపార్వతుల మట్టి విగ్రహాలు ఆధ్యాత్మిక జీవనానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా, బ్రాహ్మీ లిపి అక్షరాలున్న నాలుగు కాల్చని ముద్రికలు (సీలింగ్స్) లభించాయి. ఇవి భారత ఉపఖండంలో బ్రాహ్మీ లిపికి సంబంధించిన అత్యంత పురాతన, కాలాన్ని నిర్ధారించదగిన ఆధారాలు కావచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. మహాజనపదాల కాలంనాటి యజ్ఞకుండాలలో అక్షరాలు లేని రాగి నాణేలు దొరకడం, నాణేల ఆవిర్భావ చరిత్రపై కొత్త వెలుగునిచ్చే అవకాశముంది. ఈ తవ్వకాలు భారతదేశచరిత్రలోని కీలక అధ్యాయా లను తిరగరాయగలవని వినయ్‌గుప్తా పేర్కొన్నారు.

## ఫ్రెంచ్ పర్యాటకురాలిపై ఈవెంట్ మేనేజర్ లైంగికదాడి

**జైపూర్,జూన్ 24:** రాజస్థాన్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఉదయ్‌పూర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి, ఫ్రాన్స్‌కు చెందిన ఒక పర్యాటకురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నగరంచూపిస్తానని నమ్మబలికి, ఆమెను తన గదికి తీసుకెళ్లి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. బాధితురాలైన ఫ్రెంచ్ మహిళ, మరో ఇద్దరు మహిళా స్నేహితురాళ్లతో కలిసి ఉదయ్‌పూర్‌కు వచ్చారు. వీరు ఒక యాడ్ షూట్ నిమిత్తం ఇక్కడకు వచ్చినట్లు సమాచారం. ఈ యాడ్ షూట్‌ను ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ నిర్వహిస్తోంది. బాధితురాలు ఒక సంవత్సరం వీసాపై గత నవంబర్ నుంచి భారతదేశంలో ఉంటున్నారు. గత ఆదివారం సాయంత్రం, బాధితురాలు, ఆమె స్నేహితులు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థకు చెందిన కొందరు ఉద్యోగులు కలిసి ఉదయ్‌పూర్‌లోని బడ్‌గావ్ ప్రాంతంలోని టైగర్ హిల్స్‌లో ఉన్న గ్రీక్ ఫామ్ అనే రెస్టారెంట్‌కు వెళ్లారు. అక్కడ అందరూ కలిసి భోజనం చేసి, మద్యం కూడా సేవించినట్లు తెలిసింది. ఈ ఘటనపై ఉదయ్‌పూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) యోగేష్ గోయల్ మాట్లాడుతూ, కొంతమంది ఫ్రెంచ్ పర్యాటకులు, ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఉద్యోగులతో కలిసి గ్రీక్ ఫామ్ రెస్టారెంట్‌లో ఉన్నారు. అనంతరం, బాధితురాలు సిద్ధార్థ్ అనే వ్యక్తితో కారులో వెళ్లిందని, అతను ఆమెను తన హోటల్ గదికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆమె తెలిపిందని వివరించారు. ఘటన అనంతరం బాధితురాలికి వైద్యపరీక్షలు నిర్వహించి, ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్పీ యోగేష్ గోయల్ తెలిపారు.

## టివికె విజయ్‌తో పొత్తుకు అనాడిఎంకె తహతహ

### డిప్యూటీ సిఎం ఆఫరిస్తున్న రెండాకుల పార్టీ



**చెన్నై:** డీఎంకె ప్రభుత్వాన్ని తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్న అన్నాడీఎంకె విజయ్ విషయంలో ఒక మెట్టు దిగిందని తెలుస్తోంది. కలిసివుంటేనే కలదు సుఖం' అన్న నానుడి చందాన ప్రతిపక్ష ఓట్లు చీలకుండా ఉండేందుకు టివికెతో పొత్తుకు అన్ని ప్రయత్నాలు మొదలు పెట్టిందనిపిస్తోంది, ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తే విజయ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసినట్లు ప్రచార దుమారం లేచింది. ప్రస్తుతం శాసనసభ ఎన్నికలకు పది నెలలే సమయం ఉండటంతో ప్రధాన పార్టీలు బలమైన కూటములను ఏర్పాటు చేసుకునే సన్నాహాల్లో తలమునకలైవున్నాయి. డీఎంకె కూటమిలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, డిపిఐ, ఎండిఎంకె ముస్లింలీగ్, కొంగు మక్కల్ దేశీయ కట్చి, మనిదనేయమక్కల్ కట్చి ఫార్వర్డ్ బ్లాక్, తమిళగ వాళ్వురిమై కట్చి, మక్కల్ విడుదలై కట్చి, ఆది తమిళర్‌పేరవై, ఎంఎన్ఎం పార్టీలున్నాయి. ఆకూటమిలో చేరేందుకు పిఎంకె లోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం బిజెపితో పొత్తు ఖరారు చేసుకున్న అన్నాడీఎంకె రాష్ట్రంలో ఎన్డీయేకు నాయకత్వం వహించబోతోంది. ఈ నేపథ్యంలో విజయ్ నేతృత్వంలోని టివికేను తమ కూటమిలోకి చేర్చుకునేందుకు అన్నాడిఎంకె అధినేత ఇపిఎస్ తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. అన్నాడీఎంకేకు, విజయ్‌కు గణనీయంగా ఓటు బ్యాంకు సమకూరే అవకాశముందని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అయితే రెండు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తే మాత్రం ప్రతిపక్ష ఓట్లు చీలిపోయే అవకాశముందని సూచిస్తున్నాయి. దీంతో ఆ ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు టివికెను తమ కూటమిలో చేర్చుకోవడమే మంచిదని అన్నాడీఎంకె, బిజెపి భావిస్తున్నాయి. నిజానికి ఆదిలోనే అన్నాడీఎంకెటీవీకె కలిసి సాగినట్లుగా కనిపించింది. ఆ తరువాత విజయ్ పార్టీ నుంచి వచ్చిన గొంతెమ్మ కోర్కెలతో బేజారెత్తిపోయిన అన్నాడీఎంకె దూరంగా జరిగింది. కానీ మళ్లీ అధికారం చేపట్టాలంటే ఆయనతో రాజీ చేసుకోవడమే మంచిదన్న కోణంలో ఈపీఎస్ భావిస్తున్నట్లు తెలిసింది.

బిజెపి నేతలుకూడా ఇదే ఆలోచనతో ఉండడంతో విజయ్‌ను తమ దరిచేర్చుకునే సన్నాహాలు ముమ్మరమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా తమకూటమి గెలిస్తే విజయ్‌కి ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు గణనీయ స్థాయిలో మంత్రి పదవులు కూడా ఇస్తామని ఆఫర్ చేసినట్లు సమాచారం. బలహీనవర్గాల ఓటు బ్యాంక్ ఉన్న డిపిఐనికూడా తమకూటమిలోకి లాగేందుకు ఈపీఎస్ బృందం గట్టిగా ప్రయత్నిస్తోంది. అయితే అటునుంచి అంతగా స్పందన వస్తున్నట్లు కనిపించడం లేదు.

## వీసా అభ్యర్థులు సోషల్‌సైట్ల ప్రైవసీ సెట్టింగ్‌లు పబ్లిక్ చేయాలి

### భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మార్గదర్శకాలు జారీ

**న్యూఢిల్లీ,జూన్ 24:** అమెరికాలో విద్య, వృత్తి విద్య లేదా సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాల్లో పాల్గొనాలని భావించే భారతీయ విద్యార్థులు, ఇతరులకు ఒక ముఖ్యమైన అప్‌డేట్. ఎఫ్, ఎం, జె నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు ఇకపై తమ సోషల్ మీడియా ఖాతాల ప్రైవసీ సెట్టింగ్‌లను పబ్లిక్‌కు మార్చాల్సి ఉంటుంది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నిబంధన తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అమెరికా వీసా దరఖాస్తుదారుల గుర్తింపు, అర్హతలను నిర్ధారించే భద్రతా తనిఖీ ప్రక్రియను సులభతరం చేయడమే ఈ కొత్త మార్పు ఉద్దేశమని అమెరికా ఎంబసీ తెలిపింది. ఎఫ్, ఎం, లేదా జె నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తులందరూ తమ గుర్తింపును మరియు అమెరికా చట్టం ప్రకారం దేశంలోకి ప్రవేశానికి వారి అర్హతను నిర్ధారించడానికి అవసరమైన పరిశీలనను సులభతరం చేయడానికి వీలుగా



తమ అన్ని సోషల్ మీడియా ఖాతాలలోని ప్రైవసీ సెట్టింగ్‌లను పబ్లిక్‌గా మార్చాలని స్పష్టంచేయడమైనదని ఎంబసీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. సాధారణంగా ఎఫ్ వీసా అకడమిక్ విద్యార్థులకు, ఎం వీసా వృత్తి విద్యా కోర్సులు చేసేవారికి, జే వీసా పరిశోధకులు, స్కాలర్లు, ఇంటర్న్‌లతో సహా ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్‌లలో పాల్గొనేవారికి జారీ చేస్తారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం, అమెరికాలో చదువుకోవాలనుకునే లేదా ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లలో పాలుపంచుకోవాలనుకునే భారతీయ విద్యార్థులు తమ వీసాదరఖాస్తులను సమర్పించడానికి ముందే వారి సోషల్ మీడియా ప్రొఫైల్స్ ప్రజలకు కనిపించేలా చూసుకోవాలి. గతంలో వీసా దరఖాస్తు ప్రక్రియలో భాగంగా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను జాబితా చేయమని అమెరికా ప్రభుత్వం కోరినప్పటికీ, ఈ కొత్త చర్య మరింత ముందుకు వెళ్లింది. ఇప్పుడు దరఖాస్తుదారులు తమ ఆన్‌లైన్ కంటెంట్‌ను అధికారులు సులభంగా వీక్షించేందుకు వీలుగా ప్రైవసీ పరిమితులను తొలగించాలని కోరుతోంది.

అయితే, దరఖాస్తుదారులు తమ ప్రొఫైల్స్‌ను ఎంతకాలం పబ్లిక్‌గా ఉంచాలనే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు. కానీ, వీసా పరిశీలనలో భాగంగా ఆన్‌లైన్ ప్రవర్తనపై నిఘా పెరుగుతోందనడానికి ఈ చర్య ఒక సంకేతంగా పరిగణించవచ్చు. ఈ మార్పు వీసా ప్రక్రియపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, దరఖాస్తుదారులు అప్రమత్తంగా ఉండి, సంబంధిత మార్గదర్శకాలను జాగ్రత్తగా పాటించడం ముఖ్యం.

## బాంబులు పెట్టామని బెదిరించిన మహిళను అరెస్టుచేసిన పోలీసులు

**చెన్నై,జూన్ 24:** నరేంద్రమోడీ స్టేడియంలో బాంబులు పెట్టాం, బిజె మెడికల్ కాలేజీలో బాంబులు పెట్టాం అంటూ గుజరాత్‌కు ఇలా వరుసగా 21 బాంబు బెదిరింపులకు పాల్పడి అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమేగాక, భద్రతా సిబ్బందిని ఉరుకులు పరుగులు పెట్టించిన మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. అహ్మదాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు తమిళనాడు రాజధాని చెన్నైలోని ఆమె నివాసంలోనే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. చెన్నైలోని ఓ మల్టీనేషనల్ కంపెనీలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న మహిళా ఇంజనీర్ రెనె జోషిడానే వరుస బాంబు బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించిన పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. ఎందుకు బాంబు బెదిరింపులకు పాల్పడ్డావని ప్రశ్నించిన పోలీసులకు జోషిడా చెప్పిన సమాధానం షాక్‌కు గురిచేసింది. తాను ప్రేమించిన విజయ్ ప్రభాకర్ అనే వ్యక్తి తనను కాకుండా మరో అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడని, అతడిపై కక్ష సాధించేందుకే అతడి పేరుతో మెయిల్ ఐడీలు సృష్టించి బాంబు బెదిరింపు మెయిల్స్ పంపానని జోషిడా తెలిపింది. బెదిరింపు మెయిల్స్ కేసులో అతడు ఇరుక్కుంటాడని భావించినట్లు చెప్పింది. అయితే తనను గుర్తించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్న జోషిడా ఒక చిన్న మిస్టేక్ చేసి దొరికిపోయిందని పోలీసులు వెల్లడించారు. సదరు మహిళ గుజరాత్‌తోపాటు మొత్తం 12 రాష్ట్రాలకు బెదిరింపు మెయిల్స్ చేసిందని తెలిపారు. ఆమె తాను పెళ్లి చేసుకోవాలనుకున్న వ్యక్తిపై కక్ష సాధిస్తున్నానని మాత్రమే అనుకుంది తప్ప, తనచర్యలవల్ల వేల మంది అమాయకులు భయభ్రాంతులకు గురవుతున్నా రనే విషయాన్ని మర్చిపోయిందని అన్నారు. ఆమెపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలి పారు. జోషిడా ఒక్క గుజరాత్‌కే 21 బెదిరింపు మెయిల్స్ పంపిందని, అందులో ఒక్క నరేంద్ర మోడీ స్టేడియానికే 13 మెయిల్స్ చేసిందని సైబర్ క్రైమ్ పోలీసులు వెల్లడించారు.

అదే విధంగా జెనీవా లిబరల్ స్కూల్‌కు నాలుగు మెయిల్స్, దివ్యజ్యోతిస్కూల్‌కు మూడు మెయిల్‌లు, బీజే మెడికల్ కాలేజీకి ఒక మెయిల్ చేసిందని తెలిపారు. గుజరాత్‌తోపాటు మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, ఢిల్లీ, కర్ణాటక, కేరళ, బీహార్, తెలంగాణ, పంజాబ్, మధ్య ప్రదేశ్, హర్యానా రాష్ట్రాలు జోషిడా నుంచి బెదిరింపు మెయిల్స్ అందుకున్న రాష్ట్రాల జాబితాలో ఉన్నాయని పోలీసులు చెప్పారు.

## కుమారుడి మరణ వార్త విని బైక్‌పై వస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన తండ్రి

### యుపిలో విషాదం

**లక్నో, జూన్ 24:** ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో విషాదం చోటుచేసు కుంది. కరెంట్ షాక్‌తో చనిపోయిన మూడేళ్ల కుమారుడిని చూసేందుకు వస్తున్న తండ్రి రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. నిమిషాల వ్యవధిలో చోటుచేసుకున్న ఈ ఘటన ఒక కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. ఉన్నావ్ జిల్లాలోని రసూలాబాద్ గ్రామంలో విష్ణుకుమార్ జైస్వాల్ ఓ ప్రైవేటు ఉద్యోగి. అతని కుమారుడు మూడేళ్ల అయాన్ష్ జైస్వాల్ సోమవారం ఉదయం ఇంట్లో ఆడుకుంటూ వుండగా కరెంటు షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆ బాలుడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడు. అయితే ఈ దుర్ఘటన జరిగిన సమయంలో విష్ణుకుమార్ జైస్వాల్ వేరే చోట పనిచేస్తున్నాడు. కుమారుడి మరణ వార్త తెలిసి బైక్‌పై వేగంగా ఇంటికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ విష్ణుకుమార్ జైస్వాల్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. గంటల వ్యవధిలో తండ్రి, కొడుకులు మరణించడంతో విష్ణుకుమార్ జైస్వాల్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కాగా విష్ణుకుమార్ జైస్వాల్ బైక్‌ను ఢీకొన్న వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు యత్నిస్తున్నారు.



## కాల్పుల విరమణ గంటల్లోనే ఉల్లంఘన

### ఇజ్రాయెల్‌పై ఇరాన్ మళ్లీ బాలిస్టిక్ క్షిపణులతో దాడి

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఇరాన్‌ఇజ్రాయెల్ ఘర్షణలకు తెరదించుతూ కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గంటల్లోనే ఉల్లంఘనకు గురైంది. ఒప్పందం అమల్లోకి వచ్చిన రెండు గంటలకే ఇరాన్ తమపై బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసిందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ చర్యకు గట్టిగా బదులిస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ సైనిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్దిసేపటికే ఇరాన్ నుంచి రెండు బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్ గగనతలంలోకి దూసుకువచ్చాయి. ఈ నేపథ్యంలో ఉత్తర ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక సైరన్‌లు మోగించారు. తదుపరి ఆదేశాలు జారీచేసే వరకు ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని అధికారులు సూచనలు జారీచేశారు.

ఈ ఘటనపై ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లం ఘించిన ఇరాన్‌పై కఠినంగా స్పందించాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్)కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. టెహ్రాన్‌లోని అత్యంత కీలకమైన ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేయాలని స్పష్టం చేసినట్లు కాట్జ్ తెలిపారు.

కాల్పుల విరమణకు అంగీకరించినప్పటికీ, ఇరాన్ నుంచి సైనిక ముప్పు పొంచి ఉందని ఇజ్రాయెల్ రక్షణ శాఖ అధికారి ఒకరు ఈ దాడులకు ముందే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తమ వైమానిక దళాన్ని, సైన్యాన్ని పూర్తి అప్రమత్తంగా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరనుందని తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

ఆ తర్వాత ఇరాన్ దీనిపై స్పందిం చిన తీరు కొంత గందరగోళానికి దారితీసింది. తాము ఇంకా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోలేదని చెబుతూనే, సైనిక చర్యలు ముగిశాయనే సంకేతాలు ఇచ్చింది. వెనువెంటనే ఇరుదేశాల మధ్య దాడులు చోటుచేసుకున్నాయి. ఆ తర్వాత కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిం దని ఇరాన్ అధికారికంగా ప్రకటించగా, ట్రంప్ ప్రతిపాదించిన ఒప్పందాన్ని తాము కూడా అంగీకరించినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. అయితే, ఈ ఒప్పందం కొన్ని గంటలకే నీరుగారిపోవడం గమనార్హం.

## బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది.. పరిశీలన జరుగుతోంది

### కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ,జూన్ 24:** అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపారంటూ వస్తున్న వార్తలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఖండించారు. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఫిక్కీ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్ క్రాఫ్ట్ సమ్మిట్ 2025 సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపారనేవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎఎఐబి విచారిస్తోందని ఆయన స్పష్టం చేశారు. జూన్ 12న లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ విమానం, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక ప్రయాణికుడు మాత్రమే అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారు.

ప్రమాదస్థలం నుంచి జూన్ 13న బ్లాక్ బాక్స్‌ను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. బ్లాక్ బాక్స్ నుంచి సమాచారాన్ని వెలికితీయడానికి ఎంత సమయం పడుతుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇది సాంకేతిక అంశమని, ఎఎఐబి సరైన పద్ధతులను అనుసరించి విచారణ జరుపుతోందని తెలిపారు. ఎఎఐబిని దర్యాప్తు చేయనివ్వండి, పూర్తి ప్రక్రియను అనుసరించ నివ్వండని ఆయన సూచించారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే, ప్రమాద కారణాలను దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసినట్లు ప్రకటించింది. ప్రమాదానికి ముందుక్షణాల్లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి బ్లాక్ బాక్స్ డీకోడింగ్ చాలా కీలకమని మంత్రి గతంలోనే పేర్కొన్నారు. ప్రస్తుతం ఎఎఐబీ నిపుణులు బ్లాక్ బాక్స్‌లోని డేటాను విశ్లేషించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

## చేతబడి నిషేధ చట్టాన్ని ఏదీ తీసుకురాలేదు

### కేరళ హైకోర్టుకు స్పష్టంచేసిన పినరయి సర్కార్

**తిరువనంతపురం, జూన్ 24:** చేతబడి, క్షుద్ర పూజలు వంటి అమానవీయ కార్యకలాపాలను నిషేధించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక చట్టాన్ని రూపొందించే ప్రతిపాదనపై కేరళలోని వామపక్ష ప్రభుత్వం వెనక్కితగ్గింది. ఈ తరహా కార్యకలాపాలను నిషేధిస్తూ చట్టాన్ని తీసుకురావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం కేరళ హైకోర్టుకు మంగళవారం స్పష్టం చేసింది. తమ విధానపరమైన నిర్ణయంలో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం ఈ మేరకు తీర్మానించినట్లు ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. బ్లాక్ మ్యాజిక్‌ను నిషేధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని రూపొందిస్తోందా లేదా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంగా ప్రభుత్వం ఈ వివరాలను వెల్లడించింది. చీఫ్ జస్టిస్ నితిన్ జామ్‌దార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిల్‌ను విచారించింది. బ్లాక్‌మ్యాజిక్ వంటి చర్యలను నిషేధించడానికి ఒక వ చట్టాన్ని రూపొందించినట్లు పిటిషనర్ తన పిల్‌లో ప్రస్తావించారు. అయితే, ఈ ముసాయిదాపై మంత్రివర్గంలో విస్తృతంగా చర్చించిన అనంతరం, 2023 జూలై 5వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో దీనికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. పిటిషనర్ లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ముసాయిదాను చట్టంగా మార్చాలని శాసనసభ సభ్యులపై ఒత్తిడి తీసుకురాలేమని వ్యాఖ్యానించింది. ఒకవేళ ప్రత్యేక చట్టం తీసుకురాని పక్షంలో, చేతబడి, క్షుద్రపూజల వంటి అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని ప్రభు త్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల తరహాలో చేతబడిని నిషేధిస్తూ కఠినమైన చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తూ కేరళ యుక్తివాది సంఘం ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలుచేసింది. రాష్ట్రంలో ఇలాంటి మూఢనమ్మకాలు, అమానవీయ చర్యలను అరికట్టాలని వారు కోరారు.

## రాహుల్ లండన్ ప్రయాణంపై దుమారం!

**న్యూఢిల్లీ,జూన్ 24:** కాంగ్రెస్ అగ్రనేత, రాయ్ బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ విదేశీ పర్యటన మరోసారి రాజకీయ దుమారానికి దారితీసింది. ఆయన ప్రస్తుతం లండన్‌లో ఉన్నారని, తన మేనకోడలి గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్లారని కాంగ్రెస్ పార్టీ మంగళవారం వెల్లడించింది. అయితే, రాహుల్ గాంధీ తరచూ విదేశాలకు వెళ్లడంపై, ఆ వివరాలు గోప్యంగా ఉంచడంపై బిజెపి తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ పరిణామంతో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. బిజెపి ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల తీరును తప్పుబడుతూ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. "రాహుల్ గాంధీ గత వారమే ఓ రహస్య విదేశీ పర్యటన ముగించుకువచ్చారు. ఇప్పుడు మళ్లీ మరో అజ్ఞాత ప్రదేశానికి విదేశాలకు వెళ్లారని మాలవీయ తన పోస్ట్‌లో ఆరోపించారు. ఈ తరచూ అదృశ్యమవ్వడాలు ఎందుకు? దేశానికి దూరంగా ఆయనను అంతగా ఆకర్షిస్తున్న విషయం ఏమిటి? లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా, భారత ప్రజలకు ఆయన ఈ విషయాలపై సమాధానం చెప్పితీరాలని అమిత్ మాలవీయ డిమాండ్ చేశారు. మాలవీయ చేసిన విమర్శలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా, బీజేపీ ఆరోపణలను ఖండిస్తూ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)పై ఎదురుదాడికి దిగారు. ప్రధానమంత్రి కార్యాలయం ఎప్పటిలాగే తన నీచమైన కుయుక్తులకు పాల్పడుతోంది. వారికి అంతకు మించి ఏమీ తెలియదని పవన్ ఖేరా ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

25-6Pg6exHMNWJQE.qxd:25-6Pg6exHMNWJQE.qxd 1/1/02 8:34 AM Page 1



# మరో కొత్త తరహా సైబర్ నేరం

## - ఆస్తి పన్ను చెల్లించాలని కమిషనర్ పేరిట ఫేక్ కాల్స్
## - స్కానర్ పంపి డబ్బు వసూలుకు ప్రయత్నం

**చిత్తూరు, జూన్ 24 ప్రభాతవార్త:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరో కొత్త సైబర్ నేరం పురుడు పోసుకుంది. ఇప్పటికే సైబర్ నేరగాళ్ళు ప్రజలను ఎలాగోలా బుట్టలో వేసుకుని వారి నుండి డబ్బులు దండుకుంటుండగా చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో మున్సిపల్ కమీషనర్ పేరిట ప్రజలకు ఫోన్ చేసి ఆస్తి పన్ను చెల్లించాలని సైబర్ నేరగాళ్ళు పరేషాన్‌లో పడేస్తున్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు, ట్రేడ్ వర్తకులు ఆస్తి, ట్రేడ్ లైసెన్స్ పన్నులను చెల్లించాల్సి వుంటుంది. అయితే ఈ మధ్య నేరుగా ప్రజలు, ట్రేడ్ లైసెన్స్ దారులకు సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి ఎందుకు ఇంకా మీరు ఆస్తి, ట్రేడ్ లైసెన్స్ పన్ను చెల్లించలేదు. ఇప్పటికిప్పుడు చెల్లిస్తే మీకు అపరాధ రుసుం వుండదు. ఆలస్యం చేస్తే పెద్ద మొత్తంలో అపరాధ రుసుం చెల్లించాల్సి వుంటుందని ఫోన్ చేసి తారేత్తిస్తున్నారు. మీ ఫోన్‌కు ఒక స్కానర్ పంపుతున్నాము. ఆ స్కానర్ ద్వారా డబ్బులు చెల్లించాలని ట్రేడ్ లైసెన్స్ దారులు, ఆస్తి పన్ను చెల్లింపు దారులను బెదిరిస్తున్నారు. ఇలా అనునిత్యం ఆస్తి, ట్రేడ్ లైసెన్స్ పన్నులు చెల్లించాలని ఎవరెవరో ఫోన్ చేసి వాట్సాప్‌లో స్కానర్ ద్వారా పన్ను చెల్లించి ఆపరేటర్‌ను కలవాల్సిందిగా చెప్తుండటంతో కొంతమంది ఈ విషయంను మున్సిపల్ కమీషనర్ నరసింహాప్రసాద్ దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమీషనర్ తాను పన్నులు చెల్లించాలని ఎందుకు ఫోన్ చేస్తానని, ఇదెదో సైబర్ నేరగాళ్ళ పనులని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పన్ను చెల్లింపు దారులు అప్రమత్తంగా వుండాలి: కమీషనర్ నరసిహాప్రసాద్ చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి, ట్రేడ్ లైసెన్సు పన్నులు చెల్లించే వారు సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా వుండాలని మున్సిపల్ కమీషనర్ నరసింహాప్రసాద్ అన్నారు. తన పేరుతో ఫేక్ ఫోన్ కాల్స్ చేసి కొంతమంది స్కానర్ ద్వారా డబ్బులు చెల్లించాలని మోసాలకు పాల్పడుతున్నారన్నారు. పన్నులు చెల్లించాలని కమీషనర్ నేరుగా ఎవరికి ఫోన్ చేయరని, అలాగే స్కానర్‌కు డబ్బులు పంపమని చెప్పే అవకాశం లేదన్నారు. అయితే నగర పాలక సంస్థ పరిధిలోని పలువురు ఆస్తి, ట్రేడ్ లైసెన్స్‌దారులకు సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి కమీషనర్ మాట్లాడుతున్నా! పన్నులు ఎందుకు చెల్లించలేదు! టాక్స్ కట్టాలని మీకు తెలియదా! స్కానర్‌లో డబ్బులు చెల్లించి ఆపరేటర్‌ను కలవండి! అంటూ హడావుడి చేస్తూ స్కానర్ కోడ్‌ను వాట్సాప్ ద్వారా పంపుతున్నారన్నారు. పలు రకాల నెంబర్ల నుండి ఈ ఫోన్ కాల్స్ వస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.



# బిజెపిని ప్రశ్నించే దమ్ము ధైర్యం ఎవరికీ లేదా : వైఎస్ షర్మిల

**నెల్లూరు రూరల్, జూన్ 24, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అప్పులు ఇస్తుంది గాని విభజన హామీలను అందించడం లేదని వైఎస్ షర్మిల చెప్పారు. నెల్లూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా నెల్లూరు ఇందిరా భవన్‌లో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అభివృద్ధి మొత్తం కేంద్రం ప్రభుత్వదే అయినా వివిధ సంస్థల ద్వారా అప్పులు ఇస్తున్నారే గాని ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్క మేలు చేసింది ఏమీ లేదని ఆమె అన్నారు. ఢిల్లీని తలపించి రాజధానిని నిర్మిస్తామని చెప్పిన కేంద్రం మాటలు నీటి మీద బుడగల్లా మారాయి అన్నారు. విశాఖ స్టీల్ విషయంలో కూడా కేంద్రం ఎప్పుడు ప్రైవేటీకరణ చేస్తుందో అని భయంతో కార్మికులు ఉన్నారని ఆమె అన్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారితో స్నేహం చేయడం విడురంగా ఉందన్నారు. ఏడాది పాలన పూర్తయిన వారి సొంత డబ్బు కొట్టుకునేందుకు మీటింగులు పెడుతున్నారే కానీ ప్రజలకు ఈ ఏడాది పాలనలో ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది డబల్ ఇంజన్ అన్నారు కానీ ఇప్పుడు ట్రబుల్ ఇంజన్ల మారిందని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏడాది కాలంలో నెరవేర్చిన పరిస్థితి లేదన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఎలా నెరవేరుస్తారో ప్రజలకు బదులు ఇవ్వాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఆ ఊసే లేదన్నారు. తల్లికి వందనం ఎప్పటికీ ఎవరికీ అంత లేదని ఆమె చెప్పారు. నిరుద్యోగ భృతి గత ప్రభుత్వంలో చంద్రబాబు హామీ ఇచ్చి ఎగ్గొట్టారని ఇప్పుడు కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను చెల్లించే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా అని ఆమె ప్రశ్నించారు. మరోవైపు కరెంటు బిల్లులు పెంచి ప్రజల నెత్తిపై మరో భారం మోపారని చెప్పారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏ విధంగా మేలు చేస్తుందో చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని కాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు.

# కావలి రైల్వేస్టేషన్‌లో గంజాయి స్వాధీనం : ఇద్దరు అరెస్ట్

**కావలిరూరల్, జూన్24 ప్రభాతవార్త** కావలి రైల్వేస్టేషన్‌లో గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులనుండి 15.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగిందని జిఆర్‌పి గుంతకల్ జిల్లా ఎన్‌డిపిఎస్ కేసుల నూడల్ అధికారి, నెల్లూరు డిఎస్ఆర్‌పి జి.మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా కావలి జిఆర్‌పి స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఆర్‌పి గుంతకల్, విజయవాడ రైల్వే డిఐజి సత్యఏసుబాబు ఆదేశాల మేరకు నెల్లూరు రైల్వే సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎ.సుధాకర్ ఆధ్వర్యంలో నెల్లూరు, కావలి, గూడూరు రైల్వేస్టేషన్‌లలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో జూన్ 23వ తేది మధ్యాహ్నం 12:30 గంటలకు నెల్లూరు, కావలి, గూడూరు రైల్వేస్టేషన్‌లలో ఒకేసారి తనిఖీలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఒరిస్సా వైపు నుండి వచ్చే రైళ్లలో, ప్లాట్‌ఫామ్‌లపై తనిఖీలు ముమ్మరం చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కావలి రైల్వేస్టేషన్ ఉత్తరదిశలో తనిఖీలు చేస్తుండగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. తమిళనాడు రాష్ట్ర తిరుచ్చిరాపల్లి, రామ్‌జినగర్, మిల్ కాలనీలో నివాసముంటున్న తవా మణిని, బీహార్ రాష్ట్రానికి చెందిన పాట్నా, బైకట్‌పూర్, గోవిందపూర్ టోలాలో నివాసముంటున్న సూరజ్‌కుమార్‌ల నుండి నెల్లూరు రైల్వే సి.ఐ ఎ.సుధాకర్ 15.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్‌చేసి కేసు నమోదు చేయునిమిత్తం కావలి ఆర్‌పిఎస్‌ఐకి ఇవ్వగా కావలి జిఆర్‌పిఎస్ సబ్‌ఇన్స్‌పెక్టర్ రమాదేవి కేసు నమోదు చేయడం జరిగింది. నెల్లూరు రైల్వే సి.ఐ ఎ.సుధాకర్ తదుపరి దర్యాప్తు చేపడుతున్నారని తెలిపారు. ప్రయాణికుల భద్రత, అక్రమ రవాణాలు నిరోధించుటకు రైల్వేపరిధిలో నిరంతరం తనిఖీలలో డాగ్‌స్క్వాడ్, బాంబ్ డిస్పోజర్ టీమ్‌లను వినియోగిస్తుండడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్‌ల సహాయంతో నిఘా కొనసాగిస్తుండడం, స్థానిక పోలీసుబలగాలను నిరవధికంగా వినియోగిస్తుండడం జరుగుతుందని తెలిపారు. అక్రమ రవాణా,



నిషిద్ధ వస్తువల తరలింపును నిరోధించేందుకు రైల్వే పోలీసుశాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ప్రయాణికుల ప్రాపర్టీ, భద్రత అవేర్‌నెస్ క్యాంపులు నిర్వహిస్తుండడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో నెల్లూరు రైల్వే సి.ఐ ఎ.సుధాకర్, నెల్లూరు ఆర్‌పిఎస్ఐ హరిచందన, ఆర్‌పిసి-606 రవి, ఆర్‌పిసి-67 వెంకటేశ్వర్లు, ఎఆర్‌పిసి-1413 మణికంత, ఆర్‌పిసి-992 మనోహర్‌లను ఎస్ఆర్‌పి గుంతకల్, నెల్లూరు డిఎస్ఆర్‌పి జి.మురళీధర్ అభినందించడం జరిగింది.

# దుర్గమ్మ ఆలయంలో ఇఓ చర్యలతో మారిన పనితీరు

**ఇంద్రకీలాద్రి, జూన్ 24, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ప్రతిరోజూ ఉదయాన్నే విధులు ప్రారంభించే ముందు, ముగిసేటప్పుడు గూగుల్‌జిపిఎస్ కెమేరా లోకేషన్, టైంతో కలిసి వున్న ఫోటో నిర్ధారణ పంపాలని ఇఓ వికె శీనా నాయక్ ఇచ్చిన ఆదేశాల మేరకు పనితీరు మెరుగు పడింది. సెక్యూరిటీ, శానిటేషన్ కోసం నియమించిన సిబ్బంది అంటెండెన్స్ కోసం ప్రయోగాత్మకంగా పదిరోజుల నుండి తాము చేపట్టిన విధానాలతో మంచి ఫలితాలు వచ్చాయని ఇకపై ఇదేవిధానం కొనసాగిస్తామని ఇఓ తెలిపారు. 300 మంది పారిశుద్ధ్య, దేవస్థానంభద్రత సిబ్బంది ని కాంట్రాక్టర్ ద్వారా పనిచేయిస్తున్నామన్నారు . అలాగే దుర్గాఘాట్లో కూడా పరిశుభ్రతమెరుగుపడిందన్నారు.

# ఊటూరు వద్ద ట్రాక్టర్ బోల్తా : 10మందికి గాయాలు - ఇద్దరి పరిస్థితి విషమం



**చౌడేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త** ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడి 10మందికిగా గాయాలు కాగా వారిలో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. చిత్తూరు జిల్లా సోమల మండలం బోనమందకు చెందిన 11మంది శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ దర్శనానికి ట్రాక్టర్‌పై వచ్చారు. దర్శనాంతరం ఇంటికి తిరుగుముఖం పట్టారు. చౌడేపల్లి-బోయకొండ ప్రధాన రహదారిలో ఊటూరు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే వున్న పొలాల్లోకి వెళ్ళింది. దీంతో ట్రాలీ బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న గంగాదేవి(44), నందిని(35), భవానీ(30), కీర్తన(4), ఖుషీ(5) మరో 5గురికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారందరినీ స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడ గంగాదేవి, నందినిల ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చిన్నారులతో సహా క్షతగాత్రులను 108సేవల ద్వారా మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న వెంటనే ఎస్ఐ నాగేశ్వరరావు సిబ్బందితో తరలివెళ్ళి సహాయక చర్యలు చేపట్టారు.

# అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 24, ప్రభాతవార్త** మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆమె ఇటీవల ఇందుకూరుపేట మండలం, కుడితిపాలెం కాకర్ల దిబ్బలో పది సంవత్సరాల బాలిక చెంచమ్మ పై అమానుషంగా వాతలు పెట్టడం జరిగింది. అలాగే కనుపర్తిపాడు వద్ద ఎనిమిది సంవత్సరాల బాలికపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిమిత్తం స్థానిక అపోలో హాస్పిటల్, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉన్న వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 10 సంవత్సరంలో చంచమ్మను వారి తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తమై దూర ప్రదేశానికి వెళుతూ తెలిసిన వారి దగ్గర ఉంచడం జరిగిందని, అయితే వారి పక్కింట్లో సెల్ ఫోన్ దొంగతనం జరిగిందనే నేపథ్యంలో మూఢనమ్మకాలకు పోయి జ్యోతిష్యులు (అంజనం వంటి వాటిని) మాట విని పక్కింట్లోని చిన్న పాప దొంగిలించిందని అభూత కల్పనని సృష్టించి ఆ అమ్మాయిని చిత్రహింసలు గురి చేయడం జరిగిందన్నారు. దీనిపై ఐదుగురు నిందితుల్లో నలుగురిని గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా కనుపర్తిపాడులో జరిగిన అగాయిత్యానికి సంబంధించి నిందితుడిని తక్షణమే పోలీసులు అరెస్టు జరిగిందని, ఈ విషయంలో చిన్నారి బాలిక చూపిన తెగువ అభినందనీయమని తెలిపారు. చిన్నప్పటినుండే చిన్నపిల్లలకు బాడ్ టచ్, గుడ్ టచ్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తండ్రి ,తాత వయసున్న వాళ్లు కూడా నేరుగా మాట్లాడక చిన్నపిల్లలతో కిందకి చూసి మాట్లాడడం ఆనవాయితీ అయిపోయిందని ఇటువంటి పరిస్థితులు మారాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఫోక్సో చట్టం చాలా కఠినమైనదని ఆమె అన్నారు. నిందితులను శిక్షించే విషయంలో రాజకీయాలకతీతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ మరియు అవగాహన ఇప్పించడం జరుగుతుందన్నారు.

# ప్రచార ఆర్భాటం తప్ప డబుల్ ఇంజన్ ప్రభుత్వం సాధించిందేమీ లేదు - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**విజయవాడ,జూన్24,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలపై భారాలు, కార్పొరేట్లకు వరాలు ఇస్తూ ఏడాది కూటమి పాలన తలకిందులుగా నడుస్తోందని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. సూపర్ సిక్స్ సహా హామీల వైఫల్యం, ప్రజలపై విద్యుత్, పన్నుల భారాలు, గిట్టుబాటు ధరలు, కనీస వేతనాలు అమలు చేయకపోవడవంతో ప్రజలు అసంతృప్తి పెరుగుతుందని చెప్పారు. మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా చంద్రబాబు ప్రజెంటేషన్‌పై ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ గత మూడు మాసాల్లో మూడు సార్లు రాష్ట్రాన్ని సందర్శించారని ఏ ఒక్క సభలో కూడా రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునేలా ఒక్క మాట కూడా చెప్పలేదని ఎత్తి చూపారు. ఈ సభల్లో ఒకరినొకరు పోటీలుపడి పొగుడుకోడానికే సరిపోయిందన్నారు. ప్రచార ఆర్భాటం తప్ప డబుల్ ఇంజన్ సర్కారు సాధించిందేమీ లేదని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజలను ఒప్పించాల్సింది పోయి వారిని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి మహానాడులో కార్యకర్తలే ముఖ్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరి పాలనపై జరిగిన సమావేశంలో అధికారులే ముఖ్యమంటూ ప్రకటించారని, ఇలాంటి గందర గోళ ప్రకటనలతో ప్రజలను భ్రమిం పజేసేందుకు ప్రయత్ని స్తున్నా రని అన్నారు. తొలి అడుగు 4.1 అని ప్రచారం చేస్తున్నారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడికి ఇది 15వ సంవత్సరమని, 2014 తరువాత సవంర్థతా, అనుభవం ఉన్న చంద్రబాబులో కాలానుగుణ మార్పు ఆగిపోయిందని తెలిపారు. 2015లో ఐక్యరాజ్యసమితి రూపొందించిన సుస్థిరాభివృద్ధి సూచికలను (ఎస్‌డిజి) ఆయన పరిగణలోకి తీసుకోకుండా జిడిపి అంటూ పాత పాటే పాడుతున్నారన్నారు. అభివృద్ధి అంటే జిడిపిలు కాదని, ఎస్‌డిజి(సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు)లని ఐక్యరాజ్యసమితి 17 అంశాలను ప్రస్తావించిందని సుదూరంలో ఉన్నామని పేర్కొన్నారు.

అభివృద్ధికి సుస్థిర అభివృద్ధికి చాలా తేడా ఉందని వివరించారు.

ఎస్‌డిజిలో దేశం 109వ స్థానంలో ఉండగా రాష్ట్రం 10వ స్థానంలో ఉందన్నారు. అలాగే డీప్‌టెక్, క్వాంటమ్‌వ్యాలీ, ఎఐ అంటున్నారని, ఈ విషయంలోనూ చైనా, అమెరికాతోపాటు ప్రపంచంలో చాలా దేశాలను అందుకోలేనంత దూరంలో ఉన్నామని పేర్కొన్నారు.

# నేడు లాసెట్ ఫలితాలు విడుదల

## పరీక్షకు79శాతం మంది హాజరు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో యుజి, పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2025, పిజి లాసెట్-2025 పరీక్ష ఫలితాలను నేడు(బుధవారం) విడుదల చేయనున్నారు. నేడు మధ్యాహ్నం 3,30 గంటలకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. ప్రశాంతంగా జరిగింది. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఉస్మానియా విసి ప్రొఫెసర్ ఎం కుమార్ ఫలితాలను విడుదల చేయనున్నారు. పరీక్షకి 79.02 శాతం మంది హాజరయ్యారు. పరీక్షకి 57,715 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 45,609 మంది హాజరయ్యారు. మూడు సెషన్‌లలో పరీక్షను నిర్వ హించారు. ఈ నెల 6న ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు మూడు సంవత్సరాల లా కోర్సులో ప్రవేశ పరీక్షను నిర్వహించగా.. దరఖాస్తు చేసుకున్న 20,719 మందిలో 16,109 మంది(77.75శాతం) పరీక్షలకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు 5 వరకు నిర్వహించిన పరీక్షకు 20,491 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 16,009 మంది(78.13 శాతం) మంది హాజరయ్యారు. 5 సంవ త్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సుతోపాటు పిజిలా కోర్సులో ప్రవేశాల పరీక్షను సాయం త్రం 4నుంచి 5.30గంటల వరకు నిర్వహించగా ఇందుకు 16,505 మంది దరఖాస్తుచేసుకోగా వారిలో 13,491మంది(81.74శాతం) హాజరయ్యారు.

# డ్రగ్స్ అమ్మకాలతో ఊడిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగం

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** బిటెక్ పూర్తి చేసికుని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ జీవితాన్ని సార్థకత చేసుకుని ఎదగాల్సిన ఒక సాఫ్ట్‌వేర్‌ఉద్యోగి డ్రగ్స్‌కు అలవాటుపడి అమ్మకాలకుదిగి కటకటాల పాలయ్యాడు. ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశంజిల్లా దర్శి ప్రాంతానికి చెందిన వి.వెంకట జగదీశ్వర్‌రెడ్డి (25)సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాజేంద్రనగర్ మండలం మైలార్‌దేవులపల్లి ప్రాంతం మైఫిల్ హోటల్ సమీపంలో డ్రగ్స్‌ను తీసుకు వెళ్తుండగా డిటిఎఫ్ సీఐ ప్రవీణ్‌కుమార్ ఆయన సిబ్బంది కలిసి మంగళవారం పట్టుకున్నారు. నిందితుడి వద్ద 23.3 ఎండిఎంఏ డ్రగ్స్,సెల్ ఫోను, నిందితుడు వద్ద ఉన్న టువంటి బైకును కూడా స్వాధీనం చేసుకున్నారు. బీటెక్ చదివి బెంగళూరులో కాట్నీవెల్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ బెంగళూరులో డ్రగ్స్‌కి అలవాటు పడ్డాడు. బెంగళూరుకు చెందిన సైఫ్ షరీఫ్ అనే వ్యక్తి వద్ద రూ.1500 ఒక గ్రాము చొప్పున ఎండిఎంఏ డ్రగ్స్‌ను కొనుగోలు చేసి హైద రాబాదులో రూ.5వేల నుంచి8 వేలవరకు గ్రామ చొప్పున అమ్మకాలు జరుపు కుంటున్నాడు. ఈ మధ్యనే ఎండిఎం డ్రగ్స్‌అమ్మకాలు జరుపుతూ ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చి కండిషన్ మెయిల్ పై జీవి స్తున్నాడు. మళ్లీ ఎండిఎం డ్రగ్స్‌తో మంగళవారం డిటిఎఫ్ శంషాబాద్ టీంకు పట్టుబడి మరో మారు కటకటాలకు వెళ్లాల్సి వచ్చింది. డ్రగ్స్ అమ్మకాలతో మొదటగా ఉప్పల్లో పట్టుబడడంతో చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పోయింది. జైలుకు వెళ్లి వచ్చి కండిషన్ బెయిల్‌పై జీవితంలో పరివర్తనతో జీవించాల్సి ఉండగా తిరిగి మళ్లీ అదే డ్రగ్స్‌ను తీసుకొని వచ్చి హైదరాబాదులో అమ్మకాలు జరుపుతున్న జగదీశ్వర్‌రెడ్డిని డిటిఎఫ్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బంది కలిసి పట్టుకున్నారు. కేసు పూర్వపరాలను శంషాబాద్ ఎస్సై శ్రీనివాసరెడ్డి, శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో పోలీస్ వివరించారు. డ్రగ్స్‌ను పట్టుకున్న ప్రవీణ్ కుమార్ బృందాన్ని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణప్రియలను అభినందించారు.

# కోలీవుడ్ నటుడు శ్రీరాంకు రిమాండ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** డ్రగ్స్ కేసులో అరెస్టయిన కోలీవుడ్ నటుడు శ్రీకాంత్ అలియాస్ శ్రీరాంకు చెన్నైలోని ఎగ్మోర్ 14వ మెట్రోపాలిటన్ కోర్టు రెండు వారాల రిమాండు విధించింది. సోమవారం శ్రీరాంను డ్రగ్స్ కేసులో చెన్నై నార్కోటిక్ విభాగం పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. ఎఐడిఎంకె నేత ప్రసాద్ నుంచి శ్రీరాం పలుమార్లు కొకైన్ ఖరీదు చేయడంతో పాటు తరచూ వాడేవాడని పోలీసులకు అందిన సమాచారం మేరకు నార్కోటిక్ విభాగం అధి కారులు దాడి చేయడం విదితమే. ఈ కేసులో నటుడు శ్రీరాంతో పాటు ప్రసాద్, మరో ముగ్గురు రౌడీషీటర్లను నార్కోటిక్ విభాగం పోలీసులు అరెస్టు చేశారు. శ్రీరాంను వైద్య పరీక్షలకు తరలించి అతను డ్రగ్స్ వాడినట్లు తేలిన తరువాత అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రసాద్‌తో పాటు రౌడీల అరెస్టు కంటే నటుడు శ్రీరాం అరెస్టు సంచలనం రేపింది. కోలీవుడ్‌తో పాటు దక్షిణాది చిత్రాల్లో నటుడుగా పేరుగాంచిన శ్రీరాం పలు విజయవంతమైన చిత్రాల్లో నటించాడు. వీరిని సోమవారం రాత్రి ఎగ్మోర్ 14వ మెట్రోపాలిటన్ కోర్టులో హాజరు పరచగా వీరికి రెండు వారాల రిమాండు విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. అనంతరం వీరిని చెన్నై సెంట్రల్ జైలుకు తరలించారు.

**నేడు డ్రగ్స్ అమ్మలేదు,వాడాను తప్పే: శ్రీరాం వెల్లడి:** ఇదిలావుండగా డ్రగ్స్ కేసులో అరెస్టయిన కోలీవుడ్ నటుడు శ్రీరాం మీడియాతో మాట్లాడుతూ ఒక సెల బ్రటీగా తాను మాదకద్రవ్యాలను వాడడం తప్పేనని అంగీకరించారు.

అయితే తాను డ్రగ్స్ స్మగ్లర్‌ను కాదని, ఎవరికీ అమ్మలేదని, కేవలం కొందరి వద్ద కొని వాడానని, ఇలా చేయడం కూడా తప్పేనని అతను తెలిపాడు.

# శంకరయ్య కుటుంబానికి రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

## రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**హైదరాబాద్ జూన్ 24 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి పెండింగ్ బిల్లులు అందక మాజీసర్పంచులు పడుతున్న బాధలు వర్ణనాతీతమని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని వాపోయారు. జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలం, బి బి రాజు పల్లి మాజీ సర్పంచ్ తన గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి సుమారు 10 లక్షల వరకు అప్పుల పాలయ్యాడన్నారు. పెండింగ్ బిల్లుల విడుదలకు అధికారుల,ప్రభుత్వ పెద్దలచుట్టూ ఎన్నిప్రదక్షిణలు చేసిన ఫలితం దక్కకపోవడంతో తీవ్రమనస్థాపానికి గురై పురుగులమందు తాగిఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సర్పంచులు చేసిన పనులకు మాత్రమే బిల్లులు అడుగుతున్నారని, ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా నేటికీ బిల్లులు అందక ఎందరో సర్పంచులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దాసరి శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మృతుడి కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి :మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్:** దాసరి శంకరయ్య సర్పంచ్ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమై వారి ఆత్మహ త్యలకు పరోక్షంగా కారణమైందని ఆయన ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బీబీరాజ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య(55), రూ.10లక్షలు అప్పు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేశాడని, దాదాపు రెండేళ్లు గడుస్తున్నా అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు విడుదల చేయక పోవడంతోఅప్పు ఇచ్చిన వారి ఒత్తిడి తట్టుకోలేక, తన మామిడి తోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్యచేసుకున్నాడని ఆయన ఆరోపించారు.

# రాష్ట్రంలో పెరిగిన వ్యవసాయ రుణాలు

## కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ లో వ్యవసాయ రుణాలు భారీగా పెరిగాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోం దన్నారు. 2014లో వ్యవసాయ రుణాల మొత్తం రూ.27,676 కోట్లు కాగా, ఇప్పుడది 2024-25 నాటికి రూ.1,37,346 కోట్లకు పెరిగిందన్నారు. ఈ మేరకు బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ 11 ఏళ్లలో వ్యవసాయ రుణాలు 5 రెట్లు పెరిగాయన్నారు. రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ ప్రక్రియ ఇప్పటికీ ఇంకా పూర్తిగా అమలుకాలేదని చెప్పారు. ఈవిధంగానే తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సుమారు 15 వేల మంది అర్హులైన రైతులు ఉన్నప్పటికీ, వారి ఖాతాల్లో నిధులు జమచేయలేదని వివరించారు. రూ.లక్ష లోపు వ్యవసాయ రుణాలు తీసుకున్న లక్షలాది మందికి ఇప్పటికీ రుణమాఫీ అమలు కాలేదని చెప్పారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆయా బ్యాంకుల నుండి స్పష్టమైన సమాచారం సేకరించి, రైతులందరికీ రుణమాఫీ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రుణమాఫీ అమలు అంశాన్ని వేగవంతం చేయాలని బ్యాంకర్లకు దిశానిర్దేశం చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో బ్యాంకింగ్ సేవల విస్తరణ వేగంగా జరిగిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

# పాస్‌పోర్టు దరఖాస్తుల పరిశీలనలో తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానం

## ఢిల్లీలో అవార్డు అందుకున్న శివధర్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** పాస్‌పోర్టుల దరఖాస్తుల పోలీసు ధృవీకరణ ప్రక్రియలో 2024-2025 ఏడాదికిగానూ అగ్రస్థానంలో నిలిచిన తెలంగా ణ పోలీసుశాఖ తరపున నిఘా విభాగం బాస్ శివధర్ రెడ్డి మంగళవారం కేంద్రం నుంచి సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్ అవార్డును అందుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాస్‌పోర్టు సేవా దివస్ పురస్కరించుకుని విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరెటా నుంచి ఈ అవార్డును అం దుకున్నారు. 2024-2025 ఏడాదికిగానూ తెలంగాణలో ఎనిమిది లక్షల ఆరు వేల 684పాస్‌పోర్టు దరఖాస్తుల ధృవీకరణను పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. సగటున పాస్‌పోర్టు దరఖాస్తుల పరిశీలనకు వారం రోజుల తక్కువ సమయం తీసుకోవడం ద్వారా తెలంగాణ పోలీసుశాఖ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. ఇందుకోసం పోలీసుశాఖ రూపొందించిన సత్యాపన్, వెరిఫాస్ట్ సాఫ్ట్‌వేర్‌లు కీలకపాత్ర వహించాయి.

ఈ సాఫ్ట్‌వేర్ వల్ల దరఖాసు ్తదారుల్లో ఎవరైనా నేరగాళ్లు వుంటే గుర్తించేందుకు వీలుంటుంది. 2014 నుంచి ఇప్పటివరకు పాస్‌పోర్టుల దరఖాస్తుల పరిశీలన విషయంలో ఆరుసార్లు ఉత్తమ అవార్డులను అందుకుంది. కాగా పాస్‌పోర్టుల దరఖాస్తుల పరిశీలన విషయంలో రాష్ట్ర పోలీసు శాఖ ఉత్తమ అవార్డుడు అందుకోవడం పట్ల డిజిపి జితేందర్ సంతోషం వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా నిఘా విభాగం సిబ్బందితో పాటు ఆయా జిల్లాల స్పెషల్ బ్రాంచి సిబ్బందిని ఆయన అభినందించారు.



## అడవి పంది దాడిలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించిన స్పీకర్ అయ్యన్న

వివరాలు 8లో..



# జగన్‌కు రాజకీయ బహిష్కరణ

### భీమిలి ఎమ్మెల్యే గంటా డిమాండ్



**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 24, ప్రభాత వార్త :** నేర పూరిత ఆలోచనలు చేసే జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తిని రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరించే అవకాశాలను రాజ్యాంగ నిపుణులు పరిశీలించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. మానవత్వం.. జాలి.. దయ.. లేని జగన్మోహన్ రెడ్డి ప్రజా జీవితంలో ఉండడానికి తగరని పేర్కొన్నారు. ఎం.వి.పి.కాలనీలోని నివాసంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ వ్యవహారశైలిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడతారని జగన్ ను అసెంబ్లీకి పంపిస్తే.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే ంహాజరవుతానన్నట్టు వ్యక్తిగత ప్రాపకం కోసం పాకులాడుతున్నారని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం నిర్దిష్ట ఎమ్మెల్యే సీట్లు గెలిస్తేనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యపడుతుందని తెలిపారు. బెట్టింగ్ బ్యాచ్.. బ్లేడ్ బ్యాచ్.. సభ్యుల పరామర్శకు భారీ ఏర్పాట్లతో హాజరవుతున్న జగన్మోహన్ రెడ్డి గుంటూరులో తన వాహనం కింద పడి మరణించిన సింగయ్య కుటుంబాన్ని పరామర్శించక పోవడం అన్యాయమన్నారు. చనిపోయిన సింగయ్య వైసీపీ కార్యకర్తని.. వేరే పార్టీలకు సింగయ్య మరణంతో సంబంధం ఏముందని ప్రశ్నించడం ఇంకా ఘోరమని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించే ప్రజా వేదికను

మిగిలింది 8లో..

# విశాఖలో విషాదం..!

- ఇద్దరు పిల్లలతో సహా బావిలో దూకిన తల్లి
- తల్లి కొడుకులు మృతి ..
- పాపను కాపాడిన గ్రామస్తులు
- భర్త వేధింపులే ఆత్మహత్యకు కారణం
- పెందుర్తిలో ఘటన.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)** విశాఖపట్నం జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో సహా బావిలో దూకింది. ఈ దుర్ఘటనలో తల్లీకొడుకులు మృతి చెందగా, అదృష్టవశాత్తూ కుమార్తె ప్రాణాలతో బయటపడింది. ఈ ఘటన పెందుర్తి మండలం సత్యవాణిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు సత్యవాణిపాలెం గ్రామానికి చెందిన కొల్లి గీత(29), కొల్లి పవన్ కుమార్(33) దంపతులు.. వారికి ఇద్దరు పిల్లలు మణికంఠ (7), మోక్షశ్రీ (9) ఉన్నారు. భర్త పవన్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు..ఈ నేపథ్యంలో పవన్ తరచూ మద్యం సేవించి, డబ్బుల కోసం గీతను వేధించడంతో పాటు శారీరకంగా, మానసికంగా హింసిస్తూ ఉండేవాడు..దీంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి . ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం డబ్బు విషయంలో భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మరుసటి రోజు అర్ధరాత్రి సుమారు 2 నుంచి 2:30 గంటల మధ్య, కొల్లి గీత తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటికి సమీపంలోని నూతిలో దూకింది.ఆ సమయంలో ఆమె అత్త కొల్లి అప్పల నరసమ్మ (55) యూరినల్ నిమిత్తం బయటకు వచ్చి చూడగా, పిల్లలు కనిపించలేదు. నూతిలోంచి పాప యోక్షాశ్రీ అరుపులు వినిపించడంతో ఆమె చుట్టుపక్కల వారిని పిలిచి నూతిలోంచి పాపను బయటకు తీసి రక్షించారు. అయితే అప్పటికే తల్లి కొడుకులు గీత , భవనేష్ మనికంఠ మృతిచెందినట్లు నిర్ధారించారు.ఈ విషాదకర ఘటనపై బాధితురాలి తల్లి ఉరుకుటి వెంకట లక్ష్మి పెందుర్తి

మిగిలింది 8లో..



## నగర మేయర్‌ను కలిసిన జీవీఎంసీ కమిషనర్

వివరాలు 8లో..

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన సమాచార శాఖ డీడీ

**విశాఖపట్టణం ప్రతినిధి, జూన్ 24, ప్రభాత వార్త :** సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్టణం కార్యాలయ ఉప సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన కె. సదారావు మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా తన ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు, అక్రిడిటేషన్ల వ్యవహారాలు, ఇతర అంశాల్లో అనుసరించాల్సిన విధానాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమన్వయంతో వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో పని చేసుకోవాలని సూచించారు.



## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు..

**ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:** విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేదపండిలతో ఆశీర్వాదం స్వీకరించి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.



## సోలార్ ప్యానెల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



8 లో..

# పోలీసులకు పట్టుబడిన గంజాయి మూటలు..!

### సుమారు 20 లక్షలు విలువ.. బరి తెగించిన గంజాయి వ్యాపారులు.. ఒకనికి తీవ్ర గాయాలు.. ప్రాణాలతో బయటపడ్డ పోలీసులు.!




**(నక్కపల్లి ,ప్రభాతవార్త)** బరితెగించిన గంజాయి వ్యాపారులు మండలంలోని పెద్ద ఎత్తున తరలింపు విషయంలో విధ్వంసం సృష్టించిన విషయం.! నక్కపల్లి మండలం వెదుళ్ళ పాలెం వద్ద సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో చోటుచేసుకుంది.. ఆ బీభత్సం సృష్టించిన సమయంలో గంజాయి మూటలు తరలిస్తున్న కారు పారిపోయే

మిగిలింది 8లో..

### లంకెలపాలెం రహదారిపై

# లారీ బీభత్సం

### కార్లు, బైకులపై దూసుకెళ్లిన లారీ ముగ్గురు మృతి ... 16 మందికి గాయాలు

రాత్రి వేళ ఆ జంక్షన్ వద్ద రెడ్ సిగ్నల్ పడింది. దీంతో వాహనాలు ఆగిపోయాయి. ఈ క్రమంలో అక్కడ ఆగి ఉన్నవారిపైకి లారీ దూసుకొచ్చింది. ఒక్కసారిగా వాహనాలను తొక్కుకుంటూ లారీ దూసుకెళ్తుంటే ఏం జరుగుతుందో తెలియక వాహనదారులు హాహాకారాలు చేశారు. క్షణాల వ్యవధిలో అది బీభత్సం సృష్టించింది. ఆ కూడలిని రక్తపు మడుగులా మార్చేసింది. వాహనదారుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా భీతావహ దృశ్యాలే కనిపించాయి. ఈ ఘటన అనకాపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా,పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.



**( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)** అనకాపల్లి జిల్లా,పరవాడ మండలం, లంకెలపాలెం కూడలి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నాలుగు వైపులా భారీగా వాహనాలు బారులు తీరి ఉంటాయి. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో గాజువాక

మిగిలింది 8లో..

## నగర మేయర్‌ను కలిసిన జీవీఎంసీ కమిషనర్

**విశాఖపట్టణం, జూన్ 24 ప్రభాతవార్త**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కేతన్ గార్గ్ మంగళవారం నగర మేయర్ పీలా శ్రీనివాసరావును ను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ జిపిఎంసికి వచ్చిన కమిషనర్ కు దుశ్శాలువను కప్పి పుష్ప గుచ్చాన్ని అందించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారిరువురూ జీవీఎంసీ కార్యకలాపాలు, పరిపాలనాపరమైన అంశాలు, విశాఖ నగర అభివృద్ధి కి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని మరింత అందంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ప్రధానంగా పారిశుధ్యం , నగర పరిశుభ్రత , రోడ్ల అభివృద్ధి, విద్యుత్ దీపాల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపడతానన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ కో ఆర్డినేషన్ సమావేశం




**విశాఖపట్నం, జూన్ 24 ప్రభాతవార్త**

జాతీయ లోక్ అదాలత్ కో ఆర్డినేషన్ సమావేశం మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విశాఖ అధ్యక్షులు చిన్నంశెట్టి రాజు అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ జులై 5వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అదాలత్ కు సంబంధించి వాదులు ప్రతివాదులు, కక్షి దారులు, బ్యాంకింగ్ సెక్టార్ వారు, ప్రభుత్వ అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ లోకాదళం జిల్లాలోని అన్ని కోర్టులను కూడా నిర్వహించబడుతుందని రాజీపడ తగ్గ క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్ కేసులు , రాజీ చేసుకోవాలని సూచించారు. ఈ లోక దళతులో ఎక్కువ కేసులు పరిష్కరించుకోవడానికి అందరూ సహరించాలని చెప్పారు. ఈ కార్యక్రమమునకు ఫ్యామిలీ కోట్ న్యాయమూర్తి రాధారత్నం, రెండవ వాదనపు జిల్లా న్యాయమూర్తి గాయత్రీ దేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఆర్ సన్యాసి నాయుడు, డీసీపీ క్రైమ్ మాధవి లత, బార్ ప్రెసిడెంట్ ఎం కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలి



**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 24, ప్రభాత వార్త :**

పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలని 267రోజులు గా నిరసన దీక్ష కొనసాగిస్తున్నామని సీఐటీయూ కార్యదర్శి కె. సత్యనారాయణ అన్నారు. ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలు లాభాలు సంపాదిస్తున్న పోర్టు ఉద్యోగులకు ఆరోగ్యాన్ని వ్యాపారం చేయటం సమంజసం కాదని అన్నారు. ఈ సంవత్సరం సుమారు 824 కోట్లు లాభాలు వచ్చాయని, దాంట్లో నాలుగో వాటా ఖర్చుపెట్టిన హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బందిని నియమించవచ్చని, ఈ రకంగా ఆలోచించకుండా ప్రైవేట్ వాళ్ళకి ధారాధాతత్వం చేయాలని ఆలోచించడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.సత్యనారయణ, కె.ఎస్ కుమార్, గణేష్ , శంకర్, లక్ష్మణ్ జి.చి.హెచ్.నాయడు, రాఘువులు, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్యానెల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 24, ప్రభాత వార్త :**

సెయింట్ జోసఫ్ ఓల్డేజ్ హోమ్ లో 8 కేవీ సోలార్ ప్యానెల్ ను విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. జిల్లా పరిషత్ కూడలిలో సెయింట్ జోసఫ్ ఓల్డేజ్ హోమ్, అమెరికన్ హాస్పిటల్ కు వేదాంత ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ను ప్రారంభించారు. ముందుగా శిలాపలకాన్ని ఆవిష్కరించిన అనంతరం హోం మేడపై ఏర్పాటు చేసిన ప్యానల్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో విస్తృతంగా ప్రజాసేవ చేస్తున్న వేదాంత ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. అనాదలను చేరదీసే ఆశ్రమాలకు, వృద్దులను ఆదరించే ఓల్డేజి హోములకు సేవ చేయడం భగవంతునికి నేరుగా సేవచేయడమేనని అన్నారు. అలాగే దక్షిణ నియోజకవర్గంలో కాలుష్యనివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, ఇబ్బందిగా ఉన్న రెండుమూడు సంస్థలతో చర్చించి ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కాలుష్యకోరల నుండి నగరాన్ని కాపాడే భాధ్యత తనపై కూడా ఉందని అన్నారు. కార్యక్రమంలో వేదాంత ప్రతినిధులు గోపాల్, లక్ష్మీ తో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎండాడ చెరువు సుందరీకరణ

### జీవీఎంసీ అధికారులకు ఎమ్మెల్యే గంటా ఆదేశం



**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 24, ప్రభాత వార్త :**

ఎండాడ చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎండాడ చెరువును సందర్శించిన ఆయన పరిసర ప్రాంతాల వారికి ఆహ్లాదం కలిగించేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. చెరువులో నిరంతరం నీరు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్ పునరుద్ధరణ.. మిగిలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి.. చిన్న పిల్లల ఆట సామాగ్రి, జిమ్ పరికరాలు ఏర్పాటు.. డెబ్రీస్, ఇతర చెత్తాచెదారాలు తొలగించి, జాతీయ రహదారిపై ఉన్న డ్రెయిన్ శుభ్రం చేయాలన్నారు. అలాగే ఎండాడ లా కాలేజీ సమీపంలోని స్థలంలో జీవీఎంసీ జోనల్ ఆఫీస్ నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని కోరారు. వైశాఖి స్కై పార్క్ దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్మశానం నిర్మాణానికి త్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు శాఖారి శ్రీనివాస్, మొల్లి లక్ష్మణరావు, చెట్టిపల్లి సన్యాసిరావు, సారిపల్లి శ్రీనివాస్, బోడెపూడి దొరబాబు, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అడవి పంది దాడిలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించిన స్పీకర్ అయ్యన్న

**నర్సీపట్నం, జూన్ 24, ప్రభాత వార్త :**

నాతవరం మండలం శృంగవరం గ్రామానికి చెందిన నీలి నాగేశ్వరరావు 2024 నవంబర్ 26వ తేదీన గ్రామంలోని తన పొలానికి వెళ్లిన సమయంలో అడవి పంది దాడికి గురై దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటనపై స్పందించిన అటవీ శాఖ అధికారులు వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మంగళవారం నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఈ నష్టపరిహారాన్ని నాగేశ్వరరావు కుమారులు వీర సత్యనారాయణ, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్ లకు అందజేశారు. మొత్తం సహాయాన్ని 50 శాతం ఫిక్స్‌డ్ డిపాజిట్, మిగిలిన 50 శాతం నగదు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ ఎం. శామ్యూల్, ఎఫ్.ఆర్.ఓ పి. లక్ష్మీనరసు, గ్రామ టిడిపి నాయకులు, తాండవ నీటి సంఘం-2 ప్రెసిడెంట్ ఉలబాల బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు రాజకీయ బహిష్కరణ

కూల్చిన జగన్మోహన్ రెడ్డి.. వైసీపీ అధికారంలోకి రావడానికి కష్టపడిన సోదరి షర్మిలను ఆస్తి కోసం దూరం పెట్టారని, ఆ పార్టీ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న తల్లి విజయమ్మను అత్యంత అవమానకరమైన రీతిలో పదవి నుంచి దించేశారన్నారు.

**వైసీపీ హయంలో ప్రతిపక్ష నాయకులకు తీవ్ర ఆంక్షలు**

అధికారంలో ఉండగా ప్రతిపక్ష నాయకులకు జగన్మోహన్ రెడ్డి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిన సంగతి ప్రజలెవరూ ఇంకా మర్చిపోలేదని గంటా శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీ హయంలో చంద్రబాబును తన ఇంటి నుంచి 12 గంటలు బయటకు కదలనివ్వలేదని.. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబును పరామర్శించడానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కు, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటనలకు అనేక ఆటంకాలు సృష్టించారన్నారు. ఈ దాష్టీకాలన్నీ మర్చిపోయినట్టు నటిస్తూ.. తాను అధికారంలో ఉండగా ఎవరి పర్యటనలు అడ్డుకోలేదని జగన్మోహన్ రెడ్డి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఆయన చెప్పారు. కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు శాఖారి శ్రీనివాస్, కసిరెడ్డి దామోదరరావు, గంటా నూకరాజు, కాకరపూడి శ్రీకాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు పట్టుబడిన గంజాయి మూటలు..!




క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తిని తీవ్రంగా గాయపరిచే క్రమంలో వారిని పట్టుకునేందుకు ప్రయత్నించడం పోలీసులను ఆ వాహనాలతో భయభ్రాంతులకు గురి చేశారు. నిందితులు తప్పించుకోకూడదనే ప్రయత్నంలో సీఐకే. కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు, కానిస్టేబుల్ డి. రమేష్ ,జి. బంగారి, పి. చంద్రమౌళి, హెడ్ కానిస్టేబుల్, కే. కిషోర్, తిరుపతిరావు లు ప్రాణాలకు లెక్కచేయకుండా వారిని పట్టుకున్న ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నంలో గంజాయి నిందితులు ఎదురుగా వెళ్తున్న లారీని ఢీకొట్టారు. వారు సృష్టించిన బీభత్సానికి పోలీసులు తోపాటు జాతీయ రహదారిపై ఉన్నవారు ఆశ్చర్య గురయ్యారు. ఏది ఏమైనప్పటికీ ప్రాణాలను తెగించి పోలీసులు గంజాయి తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న ప్రయత్నంలో ఒక వ్యక్తి తప్పించుకోగా మరో వ్యక్తిని పట్టుకున్నారు .ఇందుకు సంబంధించిన వివరాలను నర్సీపట్నం డిఎస్ పి పోతిరెడ్డి శ్రీనివాసరావు మంగళవారం ఉదయం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముందుగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భారీ గంజాయి పట్టుకునేందుకు ప్రయత్నించిన నక్కపల్లి సిఐ కె. కుమారస్వామి తో పాటు ఎస్ఐ సన్ని బాబు, మిగతా సిబ్బందిని అభినందించారు. ఆ క్రమంలో ధైర్యం చెప్పారు విశాఖపట్నం నుంచి ఢిల్లీకి సుమారు 20 లక్షల రూపాయలు విలువచేసే 360 కేజీలతో గంజాయిని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ఎత్తుర జిల్లా, భర్త సేన మండలం, గోవింద్ నగర్ కు చెందిన నరేంద్ర తోపాటు మరో వ్యక్తి కలసి ఏపీ 03 బీడీ 57 39 వోక్స్వ్యాగన్, ఏపీ డీ 9 సీఈ 18 68 ఎట్టిక కారులో రొయ్యల మేతకు సంబంధించిన సంచుల్లో గంజాయి ప్యాకెట్లను పెట్టి బయలుదేరారని చెప్పారు. ముందస్తు సమాచారం ప్రకారం మండలంలోని వేంపాడు కాగిత టోల్ ప్లాజా వద్దకు వచ్చేసరికి పోలీసుల గస్తీ గమనించి తప్పించుకునే ప్రయత్నం చేశారని చెప్పారు. ఆ ప్రయత్నంలో 18 68 కారు మండలంలోని వెదుళ్ళ పాలెం వద్దకు వచ్చేసరికి ఎదురుగా బైక్పై వస్తున్న మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన వైబోయిన శ్రీనివాసరావును అదుపుతప్పి ఢీకొట్టింది. ఆ ప్రయత్నంలో పక్కనున్న తోటలోకి దూసుకు పోయిందని, ఆ క్రమంలో ఒక వ్యక్తి పరారవుగా మరో వ్యక్తి పట్టుబడ్డారని చెప్పారు. పట్టుబడిన వ్యక్తిని పై కేసు నమోదు చేయడమే కాకుండా పరారైన వ్యక్తిని ఇంత పెద్ద మొత్తంలో గంజాయిని తరలిస్తున్న ఆ వ్యాపారి పైన కేసు నమోదు చేశామని చెప్పారు. పట్టుబడిన వ్యక్తి పూర్తిస్థాయిలో విచారించి రిమాండ్ కి తరలించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రాణాల సైతం తెగించి భారీ మొత్తంలో గంజాయిని పట్టుకుని ప్రయత్నం చేసిన నక్కపల్లి సిఐకే. కుమారస్వామి, ఎస్సై సన్నీ బాబు లతోపాటు మిగతా సిబ్బందిని అభినందించారు.

## విశాఖలో విషాదం..!




పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు..భర్త కొల్లి పవన్ కుమార్ పై వేధింపుల ఆరోపణలతో సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు..పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో, ఎస్సై సిహెచ్. స్వామి నాయుడు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

## నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



**ఎలమంచిలి ,జూన్ 24, ప్రభాతవార్త:**

ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలంటూ మంత్రులు పయ్యావుల కేశవ్ గొట్టిపాటి రవి కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా సచివాలయం పేషీలో పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యే విజయ్ కుమార్ కలిసి ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయాలని కోరగా దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధి సహకరిస్తానంటూ హామీ ఇచ్చారు. మంత్రి గొట్టిపాటి రవి ను క్యాంప్ కార్యాలయం కలిసి దిబ్బపాలెం గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రతిపాదన చేయగా వెంటనే మంజూరు చేశారని ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ తెలిపారు.



## లంకెలపాలెం రహదారిపై లారీ బీభత్సం

వైపు నుంచి ఓ లారీ వస్తోంది. ఈ క్రమంలో డ్రైవర్ సిగ్నల్‌ను గమనించకుండా ముందుకు పోనిచ్చాడు. దీంతో సిగ్నల్ వద్ద ముందు ఆగి ఉన్న మూడు కార్లు, ఆరు ద్విచక్రహనాలను ఢీకొడుతూ దూసుకుపోయింది. ఇదే సమయంలో పరవాడ వైపు వెళ్తున్న కంటైనర్? ఢీకొని లారీ ఆగిపోయింది..వెనుక నుంచి లారీ దూసుకురావడంతో వాహనదారులు ఏం జరిగిందో తెలుసుకోలేక పోయారు. ఇంతలోనే జరగాల్సిన దారుణం జరిగిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల్లో ఇరుక్కుపోయిన మృతులను, గాయపడిన వారిని బయటకు తీయడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. మృతదేహాలను అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతులు అనకాపల్లి మండలం రేబాకకు చెందిన పచ్చికూర గాంధీ (52), అనకాపల్లిలోని రింగురోడ్డు ప్రాంతానికి చెందిన కొణతాల అచ్చయ్యనాయుడు (55), విశాఖపట్నం జిల్లా అగనంపూడికి చెందిన యర్రప్పడు (30)గా గుర్తించారు. గాయపడిన ఏడుగురు అనకాపల్లి ఆసుపత్రికి, మరో తొమ్మిదిమంది అగనంపూడి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదానికి కారణమైన లారీ విశాఖ పోర్టు నుంచి తెలంగాణలోని సిద్ధిపేటకు పప్పుల లోడుతో వెళ్తోంది. లారీ డ్రైవర్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తుంది..ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రమాదాలకు గురైన కె.రాము,టి పద్మనాభంను పరామర్శించిన భీమిలి ఇన్‌ఛార్జి చిన్న శ్రీను



**పద్మనాభం, జూన్ 24, ప్రభాతవార్త:**

ఇటీవల రోడ్డు ప్రమాదాలకు గురైన మండలంలో కోరాడ గ్రామానికి చెందిన మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు తమ్ముడు కె.రాము, పద్మనాభం గ్రామ సర్పంచ్ తాలాడ పాప భర్త పద్మనాభంను మంగళవారం భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్నశ్రీను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, నాయకులు సన్యాసినాయుడు, బంగారప్పడు సత్యన్నారాయణ, అప్పలరాజు, చైతన్య, శివరామకృష్ణలు పాల్గొన్నారు.

### రామకృష్ణాపురంలో ఘనంగా

## పైడిమాంబ అమ్మవారి పండుగ

### ముఖ్య అతిథిగా వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, జూన్ 24, ప్రభాతవార్త**

స్థానిక 13 వ వార్డు రామకృష్ణాపురం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ పైడిమాంబ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు, కాకర గోవింద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. వేకువజాము నుండే గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం కమిటీ ఆహ్వానం మేరకు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డ్ అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు తో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వీరిని పూలమాలలతో ఘన స్వాగతం పలికి సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్యదర్శి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, లక్ష్మణరావు, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పెందుర్తి పోలీసులు

## మానసిక అనారోగ్యంతో తిరుగుతున్న వృద్ధుడిని గుర్తించి సంరక్షణకు తరలించిన వైనం



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

పెందుర్తి పోలీసులు మానవత్వం చాటుకున్నారు.. మానసిక స్థితి లో అస్థిరంగా తిరుగుతున్న ఓ వృద్ధుడిని గుర్తించి తగిన సంరక్షణ కల్పించారు. వివరాల్లోకెళ్తే.. మానసిక అనారోగ్యంతో వృద్ధుడు వాయిలాడు శ్రీనివాసరావు (56 ) గత ఏడాదిగా పెందుర్తి ప్రాంతంలోని వీధులలో తిరుగుతూ, అసహజంగా ప్రవర్తిస్తున్నట్టు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ సమాచారాన్ని గ్రహించిన పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో, కానిస్టేబుల్ లెక్కల చంద్రశేఖర్ మానవతా దృష్టితో స్పందించి, అతనిని సురక్షితంగా పిలిచికొని, తక్షణమే పెందుర్తి లోయల ఓల్డ్ ఏజ్ హోమ్ (వృద్ధాశ్రమం) నందు చేర్పించారు. అనంతరంగా, అతని వివరాలను సేకరించి, కుటుంబ సభ్యుల కోసం పోలీస్ అధికారులు గాలింపు చేపట్టగా, అతనికి వాయిలాడు లక్ష్మి అనే సోదరి ఉన్నట్లు తెలుసుకొని, ఆమెకు సమాచారం అందించారు. ఈ మేరకు మంగళవారం పెందుర్తి పోలీసుల సమక్షంలో వృద్ధాశ్రమానికి వచ్చి తన అన్న వాయిలాడు శ్రీనివాసరావును స్వయంగా తీసుకెళ్లి సంరక్షణకు బాధ్యత వహించారు. ఈ ఘటనపై స్పందించిన ఆమె, తన అన్నను సురక్షితంగా సంరక్షించినందుకు, కుటుంబాన్ని సకాలంలో సమాచారంతో కలిపినందుకు పెందుర్తి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, చుట్టుపక్కల నివాసితులు పోలీసుల తక్షణ స్పందనను అభినందిస్తూ, సమాజంలో మానవతా విలువలను నిలబెట్టిన పోలీసు సిబ్బందికి ప్రశంసలు తెలియజేశారు.

## వైభవంగా ఇస్కాన్ జగన్నాథ స్వామి ఉత్సవాలు

### 27న భారీ రథయాత్ర అధ్యాత్మిక సాంస్కృతిక ప్రదర్శనలు

### విశాఖ శాఖ అధ్యక్షుడు సాంబదాస్




**విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త**

విశాఖలో ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ స్వామి ఉత్సవాల్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు సాంబదాస్ తెలిపారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్ నందు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాతాజీ నితాయ్ సేవినితో పాటు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్ తో కలిసి సాంబదాస్ మాట్లా డుతూ పూరీ తరహాలోనే అద్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తామని , ఈనెల 27న 18వ జగన్నాధ రథయాత్ర ఉంటుందన్నారు. వేరొక చిన్న రథంపై ఇస్కాన్ తరపున ఉత్సవ మూర్తిని పెడతామన్నారు. 37అడుగుల రథంపై స్వామి ని ఊరేగిస్తామని అన్నారు. 27శుక్రవారం సాయంత్రం 4గంటలకు పాత జైలు రోడ్ నుంచి రథం బయలుదేరి ఎల్ఐసీ భవనం జగదాంబ కూడలికి చేరుకుని వాల్తేరు మెయిన్ రోడ్డు గురజాడ కళాక్షత్రం వరకు రథయాత్ర చేరుకుని ముగిస్తామన్నారు. దారి పొడువునా పశ్చిమ బంగా, ఒడిశా, భక్తుల కీర్తనలుంటాయని కోలాటాలు మరింత శోభను తీసుకువస్తాయన్నారు. వివిధ విద్యా సంస్థల నుంచి సుమారు 500మంది విద్యార్థులు జగన్నాధ స్వామికి సేవలందిస్తారన్నారు. స్వామి వారి లీలా విశేశాల్ని నిర్వాహకులు భక్తులకు వివరించనున్నారు. అనంతరం భక్తులు ఆస్వాదించొచ్చన్నారు. 1008రకాల వంటకాల్ని భక్తులకు వితరణ చేస్తామని రాత్రి 8గంటలకు భోజనాలుంటాయన్నారు. ఈకార్యక్రమానికి కేంద్ర మంత్రి రామెెమ్మోహన్‌నాయుడుతో పాటు ఎంపీ శ్రీభరత్, టీడీపీ ఏపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే లు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్ లను ఆహ్వానించామన్నారు.




## అంబేరుపురం అమ్మాయికి ట్రిబుల్ ఐటీ సీటు

చోడవరం, జూన్ 24, ప్రభాతవార్త

చోడవరం మండలం అంబేరు పురం అమ్మాయికి ట్రిబుల్ ఐటీలో సీటు లభించింది. అంబేరు పురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పిల్ల గణేష్ కుమార్తె పిల్ల అమృత చోడవరం బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి 600కి 580 మార్కులు సంపాదించుకొని ఉత్తమ శ్రేణి గా నిలిచింది. ఈమె ట్రిబుల్ ఐటీకి దరఖాస్తు చేయగా సీటు లభించింది. దీంతో ఆమె తల్లిదండ్రులు గణేష్ హేమలతతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మరో ప్రక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కూడా అమృతకు ట్రిబుల్ ఐటీ సీట్ రావడం పట్ల అభినందనలు తెలిపారు. తండ్రి ఆటో డ్రైవర్ అయినప్పటికీ తన కుమార్తెను ఉన్నత స్థానంలో చూడాలన్న ఆలోచనకు అనుగుణంగా అమ్మాయి పట్టుదలతో ముందుకు సాగింది. తన తండ్రి ఆశయాలుకు అనుగుణంగా నేను ఉన్నత స్థానానికి చేరుకుంటానని అమ్మాయి అమృత పేర్కొంది.

## ఆరోవ రోజు కొనసాగిన అమలాపురం మత్స్యకారుల ఆందోళన!

నక్కపల్లి, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి సాగర మత్స్యకార సొసైటీ భూములను ప్రభుత్వం వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటులో భాగంగా బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటు కు సేకరిస్తున్న సొసైటీ భూములకు ప్రభుత్వం నష్టపరహార ఇవ్వాలని కోరుతూ చేపట్టిన ఆందోళన మంగళవారం నాటికి ఆరోజుకు చేరింది. పనులు జరుగుతున్న ప్రాంతంలో ఆందోళన చేపట్టి మా మా సొసైటీ భూములకు నష్టపరహారం చెల్లించే వరకు ఇక్కడ ఎటువంటి పనులు చేపట్టవద్దని, పనులు చేపడుతున్న గుత్తేదారు సూపర్వైజర్లకు మత్స్యకారులు తెలియజేశారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. నర్సీపట్నం ఆర్డిఓ, నక్కపల్లి తహసిల్దార్ సొసైటీ భూములకు నష్ట పరిహారం చెల్లిస్తామని రోడ్డు పనులు అడ్డుకోవద్దని మొదట్లో మాకు తెలియజేశారని, వారు మాటలు నమ్మి రోడ్డు పనులు చేపట్టిన మేము అడ్డుకోలేదని అయినా నెలలు గడుస్తున్నా మాకు నష్టపరిహారం చెల్లించకుండా మాట ఇచ్చిన నర్సీపట్నం ఆర్టీవో కానీ నక్కపల్లి తహసిల్దార్ కానీ నిలబెట్టుకోని కారణంగా గత్యంతరం లేని పరిస్థితిలో ఆందోళన చేపట్టడం జరుగుతుందని మత్స్యకారులు తెలిపారు. ఎన్ఏఓబి నిర్మాణంలో రాంబిల్లి మండలం వాడ నరసాపురం, కొత్తపట్నం, ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామాలలో మత్స్యకార సొసైటీకి నష్టపరహారం చెల్లించిన ప్రభుత్వం నక్కపల్లి మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో భాగంగా సేకరిస్తున్న మా సొసైటీ భూములకు ఎందుకు నష్ట పరిహారం చెల్లించారని ప్రశ్నించారు. ఇక్కడ పరిశ్రమలు అభివృద్ధి పేరు చెప్పి మా మత్స్యకారుల వేట చేసుకునే ఉప్పుటేరును సైతం ప్రభుత్వం స్వాధీనపరుచుకుంటుందని, సముద్రంలోకి వేటకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తుందని, ఆర్సిలర్ మిట్టల్, నిప్పును స్టీల్ ప్లాంట్‌కు డిఎల్ పురం నుంచి ఇరువైపులా మూడు కిలోమీటర్ల సముద్ర తీరం పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మూడవ తేదీన అనుమతి ఇచ్చిందని, దీని కారణంగా భవిష్యత్తులో మేము సముద్రతీరంలో వేట చేసే అవకాశం లేకుండా పోతుందని, దీని కారణంగా మేము ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు రోజులుగా మేము శాంతియుతంగా ఆందోళన చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు.వెంటనే మా సొసైటీ భూములకు నష్టపరహారం చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిసిడిఓ 'జమీమా'

నక్కపల్లి, జూన్ 24, ప్రభాతవార్త



కస్తూర్బా గాంధీ పాఠశాలను జిసిడిఓ జమీమా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు వచ్చిన ఆమె పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో వారి వసతుల విషయమై ముఖాముఖిగా మాట్లాడారు. సెలవులనుంచి ఇంకా ఎంతమంది విద్యార్థినులు రావాలి అనేది అడిగి తెలుసుకున్నారు.



అనంతరం భోజనశాల పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు పాఠశాల బోధ నేతల సిబ్బందితోపాటు మిగతా సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థినిలు విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడ ఎటువంటి పరిస్థితి ఎదురు కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. రికార్డులు పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. బోధనపై దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. కేజీబీవీ పాఠశాల నుంచి ట్రిపుల్ ఐఐటీకి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ సలీమా తో పాటు ఉపాధ్యాయులను అభినందించారు.

## వరి కొత్త వంగడాల విత్తనాలను రైతులు వినియోగించుకోవాలి

### కసింకోట వ్యవసాయ అధికారిణి స్వప్న

కసింకోట, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని రైతులు కొత్త వరి వంగడాలను వినియోగించుకోవాలని కసింకోట మండల వ్యవసాయ అధికారిని ఎం స్వప్న తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కొత్తపల్లి, తేగాడ, బుచ్చి పేట గ్రామాలలో పర్యటించి రైతులతో సమావేశం జరిపారు. స్వప్న రైతులతో మాట్లాడుతూ ఎం టి యు 12 24, ఆర్ జి ఎల్ 25 37, బి పి టి 52 04 సబ్సిడీ మీద వరి కొత్త వంగడాలు మండల వ్యవసాయ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని రైతులకు చెప్పారు. అవసరమైన రైతులు వరి కొత్త వంగడాల విత్తనాలను తీసుకోవాలన్నారు. రైతులందరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలాగే విత్తనాలను శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. సుడో మానస్ 500 గ్రాములు 75 రూపాయల సబ్సిడీ మీద రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలను కేజీకి 8 గ్రాములు చొప్పున శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. విత్తనాలు శుద్ధి చేయడం వలన పంటలకు పొట్ట తెగులు, ఆకు ముడతలను నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏ ఈ ఓ ఎం లైలా దేవి పాల్గొన్నారు.

## పులపర్తి, గుండ్రబిల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ..


ఎలమంచిలి, జూన్24, ప్రభాతవార్త



మండలంలోని పులపర్తి ,గుండ్రుబిల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా రైతులకి అన్నధాత సుఖీభవ విధి విధానాలు ఈ కేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతుల వివరాలు చదివి వినిపించడం లిస్ట్‌లో పేర్లు లేని వాళ్ళు వ్యవసాయ అధికారి కార్యాలయంలో లేదా రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలి అని, రాబోయే ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు ప్రాముఖ్యత, సుడోమోనస్ ఫ్లోరోసెన్స్ ద్వారా వరి విత్తన శుద్ధి వివరించారు. మట్టి నమూన సేకరించిన రైతులకు కార్డులు ఇచ్చి వాటి వినియోగం తెలిసేలా రైతులను ఉద్దేశించి పిడిఎంఎస్ కిట్లు వేసిన రైతుల పొలాలలో పరిశీలన చేయగా అన్ని రకముల విత్తనములు మొలక బాగా రావడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు తెలిపారు. భూసారం మెరుగు పరుచుకోవడానికి ప్రతి 3 పంటల కాల పరిమితికి ఒకసారి మట్టి నమూన తీసి భూసార పరీక్ష చేయించుకోవాలని వాటి ప్రకారం ఎరువులు వేసుకున్నట్లు అయితే మంచి దిగుబడులు రావడానికి అవకాశం ఉంది అని శాస్త్రవేత్త శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నూకరాజు వ్యవసాయ సహాయకులు బ్లెస్సీ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసు పుస్తకాలు కోరుతూ ఈదటం గ్రామస్థులు తహశీల్దారుకు వినతి

పాయకరావుపేట,జూన్ 24 ప్రభాతవార్త



ప్రభుత్వం తమకు కేటాయించిన భూములను పూర్తి స్థాయిలో సర్వే చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామస్థులు స్థానిక తహశీల్దారు జి.ఆనందరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈదటం రెవెన్యూ గ్రామం పరిధిలో గల సర్వే నెంబర్లు 284,285, 286లలో ప్రభుత్వం సుమారు 40 ఏళ్ల క్రితం పాల్మెన్ పేట, రాజయ్యపేట,కొర్లయ్య పేట గ్రామాల్లో అప్పటి ప్రభుత్వం తమకు ఈ భూములను కేటాయిస్తూ పట్టాదారు పసుపుస్తకాలు మంజూరు చేసిందన విషయాన్ని వినతిపత్రంలో పేర్కొన్నారు.తమకు రైతు భరోసా నిధులు కూడా తమ తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నట్లు కూడా తెలిపారు.అయితే తమలో కొందరికి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు కాకపోవడం వలన రైతు భరోసా పథకం నిధులు మంజూరు కావడంలేదన్నారు. ప్రస్తుతం తమ గ్రామంలో రెవెన్యూ అధికారులు భూముల రీ సర్వే కార్యక్రమం చేపట్టినందున అధికారులు తమ భూములను పూర్తి స్థాయిలో రీ సర్వే చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజురు చేయాలని తహశీల్దారు ఆనందరావును ఈదటం గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు గోగాడ జోగిబాబు,నేలపాటి గోపాలకృష్ణ, బోడపాటి రమేష్, గంపల రాంబాబు, గాతాడ పెద్దిరాజు, మేకా పెద్దింట్లు, గోగాడ నాగేశ్వరావు,గాతాడ సత్యనారాయణ,కోట అప్పలరాజు,మామిడి గొల్లబాబు,నడిపల్లి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురం చెరువులో మట్టితవ్వకాలను అడ్డుకున్న ఇన్ లాండ్ ఫిషరమేన్ కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులు

పాయకరావుపేట రూరల్, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరాంపురంలోని పెద్ద చెరువులో అక్రమంగా జరుగుతోన్న మట్టి తవ్వకాలను మంగళ వారం ఇన్ లాండ్ ఫిషరమేన్ కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులు అడ్డుకున్నారు. తహశీల్దారు, పాయకావుపేట సిఐ, ఇరిగేషన్, ఫిషరీస్ అధికారులకు లిఖితపూర్వకం గా ఫిర్యాదు చేశారు. ఎస్.నర్సాపురం గ్రామానికి చెందిన మంచాల గాంధీ భారీ జెసిబి, లారీలతో చెరువు ల్లోని మట్టిని తరలించుకు పోతున్నాడని ఫిర్యాదు చేశారు. ఈ చెరువుకు ప్రతీ ఏటా సుమారు 60 వేలు రూపాయలు ప్రభుత్వానికి లీజు సొమ్ము చెల్లిస్తున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై మంచాల గాంధీని ప్రశ్నిస్తే మట్టి తవ్వకాలకు తహశీల్దారు తమకు అనుమతులు మంజూరు చేశారని అబద్ధాలు చెప్పాడు. సంబందిత అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా మట్టి తవ్వుకుపోతోన్న మంచాల గాంధీపై చర్యలు తీసుకోవాలని కోరారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శిలు వాసంశెట్టి శేషారావు, మేడిశెట్టి పెంటారావు, సిపిఎం నాయకులు బత్తిన నాగేశ్వర రావు, చింతాకుల, ధార, తొలం వీరబాబు పాల్గొన్నారు.

## తూము రమణను పరామర్శించిన ధనిశెట్టి

పాయకరావుపేట రూరల్, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని అరట్లకోట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు తూము రమణ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు మంగళవారం తూము రమణను పరామర్శించారు. ధనిశెట్టి బాబూరావు వెంట వైసిపి పాయకరావుపేట టౌన్ నాయకులు ఫిరాది రాజు ఉన్నారు.

## సౌండ్ సిస్టమ్, స్కూల్ ఎలక్ట్రానిక్ బెల్ వితరణ..

అగనంపూడి, జూన్ 24, ప్రభాతవార్త



ఇష్టపడి, క్రమశిక్షణతో చదివితే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ ఉంటుందని వినియోగదారు హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ పట్టా రామ అప్పారావు, సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుదే సుశీలా గజేంద్రరావు అన్నారు. ప్రజా సంఘాల ప్రతినిధులు, దాతలు పట్టా రామ అప్పారావు, గుదే సుశీలా గజేంద్ర రావు, బలిరెడ్డి నాగేశ్వర రావు, విందుల వంశీ శ్రీనివాస్, నిమ్మకూరి రమేష్ సహకారంతో ఇస్లాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.30 వేల విలువైన సౌండ్ సిస్టమ్ (మైక్ సెట్) ఎలెక్ట్రానిక్ స్కూల్ బెల్ వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని జీ.ప్రమీలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి నడవడిక, క్రమ పద్ధతిలో మెసులుకుంటూ ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుంటూ బంగారు భవిష్యత్‌ను చేరుకోవాలన్నారు. ఉక్కు మాజీ అధికార్లు జామి గణేష్, మారా మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ చదువే జీవితాన్ని మలుపు తిప్పుతుందని కుటుంబంలో ఒక వ్యక్తి ఉన్నత చదువులు చదివితే ఆ కుటుంబ స్థితిగతుల్లో ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. పాఠశాల హెచ్ఎం జి.ప్రమీల మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకుంటే దాతలు అందించే సహాయానికి విలువ వుంటుందన్నారు. ఈ సందర్భంగా దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నిమ్మకూరు రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు ఆనంద్, ఫిజికల్ డైరెక్టర్లు అన్నాజీరావు, నిజాముద్దీన్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రవీందర్

అనకాపల్లి, జూన్ 24, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారిక సంస్థకు నూతన పాలకవర్గంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, దేవరపల్లికి చెందిన పేరం రవీంద్రనాథ్‌ని రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ సభ్యులుగా నియమించారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం, ప్రసాదం దేవస్థానం కమిటీ అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రవీందర్ దంపతులతో రాష్ట్ర ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ జీవీఎంసీ క్రీడా సహాయ సంచాలకులు కే ఎన్ వి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఈనెల 27న విజయవాడలో మా కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తుందని, అనంతరం రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారుల, క్రీడా మైదానాల అభివృద్ధి కొరకు మా కమిటీ కృషి చేస్తుందని, ఎంతో అనుభవం ఉన్న మా మిత్రులు కేఎన్ వి సత్యనారాయణ (పైసా మాస్టర్) లాంటి పెద్దల సూచనలతో ఈ కార్యక్రమాలన్నీ చేపడతామని అన్నారు.

## రంగురాళ్లు తవ్వకాలకు పాల్పడితే చర్యలు తప్పు

### నిషేధిత ప్రదేశాల్లో రంగురాళ్లు అక్రమ తవ్వకాలపై సిఐ రేవతమ్మ హెచ్చరిక

గొలుగొండ, జూన్ 24, ప్రభాతవార్త



కరక రంగురాళ్ల ప్రాంతంలో తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ హెచ్చరించారు. అటవీ శాఖ అధికారులతో కలిసి మండలంలో కరక గ్రామంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. అటవీ శాఖ పరిధిలో ఉన్న రంగురాళ్లు క్వారీలు పోలీస్ శాఖ నిగాల కూడా ఉన్నాయని రెండు శాఖలు సమన్వయంతో అక్రమ తవ్వకాలు అరికడుతున్నట్టు తెలిపారు. ప్రాంతంలో అక్రమంగా ప్రవేశించి తవ్వకాలకు పాల్పడి రాదని అటు సమాచారంపై ఎంతటి చర్యలు కైనా వెనకాడ బొమ్మని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలంతా సహకరించి నిషేధిత ప్రాంతాల్లో తిరగరాదన్నారు. పూర్తిగా రెండు శాఖల పరిధిలో నిఘా ఉంచామని ఎప్పటికప్పుడు గస్తీ కూడా నిర్వహిస్తున్నామని కరక కొండ ఇరువైపులకు ఎవరు వెళ్లరాదన్నారు. ఇటువంటి ఆజ్ఞలను ఉల్లంఘించి కేసుల్లో ఇరుక్కోవద్దని ధర్నా తర్వాత పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. అటవీ చట్టాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎస్సై పి.రామారావు, అటవీశాఖ అధికారులు, స్థానిక గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా.గోపికృష్ణ



అగనంపూడి, జూన్ 24, ప్రభాతవార్త

అగనంపూడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్‌గా డాక్టర్ పి గోపికృష్ణ నియమితులయ్యారు. జిల్లా వైద్య పరిషత్ కోఆర్డినేటర్ శంకర ప్రసాదు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గోపి కృష్ణ మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందిస్తామని, ఎవరికైనా ఎటువంటి ఇబ్బందుల్లో ఉన్ననాకు స్వయంగా ఫోన్ చేస్తే సమస్య పరిష్కరిస్తానన్నారు. హాస్పిటల్ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

## కృష్ణాదేవిపేట వైద్యాధికారిగా సిహెచ్ జ్యోతి బాధ్యతలు

గొలుగొండ, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలో కృష్ణదేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారినిగా సిహెచ్ జ్యోతి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా వంగర పి హెచ్‌సి నుండి బదిలీపై కృష్ణదేవపేట వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ హరి ప్రవీణ్ పీజీ ఉన్నత చదువులకు విశాఖపట్నం వెళ్లారని అన్నారు. గత మూడు నెలల నుండి రెండవ డాక్టరు లేక ఒక డాక్టర్ తోనే వైద్య సేవలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. దీంతో జిల్లా ఉన్నత వైద్యధికారులు రెండో డాక్టర్ కూడా నియమించి వైద్య సేవలకు ఆటంకం కలగకుండా భర్తీ చేశారన్నారు. వైద్య సేవలకు ఇకపై ఎటువంటి ఇబ్బందులు ఉండవని ప్రజలకు వైద్య సేవలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆటో బోల్తా

### 12 మందికి తీవ్ర గాయాలు

డుంబ్రిగుడ రూరల్, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని కురిడి పంచాయితీ పెద్ద వంతెన వద్ద మంగళవారం ఆటో బోల్తా పడడంతో 12 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో అరమ పంచాయతీ సంతవలస గ్రామానికి చెందిన వారు. పిల్లలను పాఠశాలలు తరలించిన నిమిత్తం అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. స్థానికుల సహాయంతో 108 వాహనానికి సంవత్సరం అందించడంతో అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో పాత్రికేయులు తోటి ప్రయాణికులు మరో వాటలో కుటుంబ సభ్యులతో కలిసి అరకులోయ ఏరియా ఆసుపత్రిలో తరలించడం జరిగింది. ఎవరికి ఎటువంటి ప్రాణహాని లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త



విజయవాడ అమరావతి క్యాంప్ కార్యాలయంలో న్యాయ శాఖామంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో కోర్టు భవన నిర్మాణాలు గురించి మంత్రితో సంప్రదించగా. త్వరలోనే మంజూరు చేస్తామని అన్నారు.

## నవధాన్యాల సాగుతో భూసారం పెంపు

చోడవరం,జూన్ 24, ప్రభాతవార్త



చోడవరం మండలం దామునాపల్లి గ్రామంలో మంగళవారం పొలం పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పిఎండిఎస్ 30 రకాల విత్తనాలు సాగు చేయడం వలన కలిగే ఉపయోగాలునీ ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జి ఎల్ సన్నీబాబు తెలియజేసారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్ర పరిశీలన జరిపారు. తొలకరి వర్షాలకు ముందు నవధాన్యాలు సాగు చేసి 365 రోజులు భూమిని కప్పి ఉంచడం వల్ల గాలిలో కలిసిపోతున్న కార్బన్ భూమిలో స్థిరీకరణ చేస్తుందని రైతుల వివరించారు. ఫలితంగా పంటల వైవిధ్యం వల్ల భూమిలో సూక్ష్మజీవులు వైవిధ్యం పెరిగి మొక్కలకు కావలసిన పోషకాలు అన్ని సమృద్ధిగా అందుతాయన్నారు. దీనివలన రైతు బయట నుంచి ఎటువంటి ఎరువులు ఇవ్వనవసరం లేదని 365 రోజులు భూమిని పచ్చగా ఉంచడం వలన భూమి ఆరోగ్యం తో పాటుగా రైతులకు అధిక దిగుబడిన ఇవ్వడం, వాతావరణ వాతావరణ కాలుష్యం నివారించ బడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్ పిబి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీ

చోడవరం, జూన్ 24, ప్రభాతవార్త



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో మంగళవారం మాదక ద్రవ్యాల నిరోధకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల డ్రగ్స్‌పై విద్యార్థులు అధ్యాపకుల చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.రత్నభారతి, బిచ్చమ్మ, డి.మాల్యాద్రి, వి.అప్పల నాయుడు, డా.నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, డా.రాధాకృష్ణ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ వాసు రాజు, డా.సంధ్య శ్రీ, డా.ఎస్ మల్లి బాబు, వెంకటేష్, హిస్టరీ రామలక్ష్మి, సరస్వతి, శ్రీనివాసరావు తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సర్వే ఆపండి.. భూములు ఇచ్చేది లేదు.. తేల్చి చెప్పిన రైతులు!

నక్కపల్లి,జూన్ 24, ప్రభాతవార్త



స్టీల్ ప్లాంట్ ఏర్పాటు విషయంలో ఏపిఐఐసి భూసేకరణలో భాగంగా నక్కపల్లి మండలంలోని వేంపాడు గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. స్టీల్‌ప్లాంట్‌లో భాగంగా స్మార్ట్ సిటీ కొరకు సుమారు 400 ఎకరాలు వేంపాడు పరిధిలో



భూములో సర్వే కొలతలు అవసరం కొరకు ఏర్పాటు చేసిన గ్రామసభలో ఏపీఐఐసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత, నక్కపల్లి తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తిలు కలసి వేంపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న రైతులతో సమా వేశం అయ్యారు. మా భూములు ఇవ్వడం జరగదని, చేతులెత్తి తెలిపారు. ఏ విధమైన సర్వేలు చేయడానికి వీలు లేదు మా భూములు స్టీల్ ప్లాంట్‌కు వారికి ఇస్తే మాకు జీవనోపాధి కోల్పోతామని అధికారులు ఎదుట స్పష్టం చేశారు. వేంపాడు సర్పంచ్ ఏడిద నూకరత్నం, గెద్దం బుజ్జి, మణిరాజు, అయినంపూడి అప్పలరాజు, వెంకటపతి రాజు, చింతామణి, గింజాల వెంకటరమణ, సూరకకాసుల గోవింద్ పాల్గొన్నారు.

## భూసేకరణ వ్యతిరేకించిన రైతులు

నక్కపల్లి,జూన్ 24, ప్రభాతవార్త



ఏపీఐఏసి స్టీల్ ప్లాంట్ కోసం సేకరించే భూములు విషయమై తహశీల్దార్ ఆర్.నరసింహ మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని నెల్లిపూడి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రాజకీయాలకు అతీతంగా రైతులందరూ కలిసి భూములు ఇచ్చేది లేదంటూ తేల్చి చెప్పారు. అనంతరం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర నాయకులు వీసం



రామకృష్ణ మాట్లాడుతూ ఈ భూములు మీదే ఆధారపడి ప్రాంతం రైతులు జీవిస్తున్నారని, అటువంటి భూములను పరిశ్రమల కోసం తీసుకోవడం దారుణమని, దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అనంతరం సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆయనతోపాటు ఆ ప్రాంతానికి చెందిన పలు రైతులు ఉన్నారు.

## స్టీల్ ప్లాంట్‌కి భూములు ఇచ్చే ప్రసక్తే లేదు..

### అధికారులు ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన రైతులు!

నక్కపల్లి,జూన్ 24, ప్రభాతవార్త



అర్సిలర్ మిట్టల్ స్టీల్‌ప్లాన్ టౌన్ షిప్‌కి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని వేంపాడు, నెల్లిపూడి గ్రామాల రైతులు తెలిపారు. మంగళవారం రెవెన్యూ ఏపీఐఐసీ అధికారులు గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ కోసం నెల్లిపూడి, వేంపాడు, కాగిత, డిఎల్ పురం గ్రామాల్లో 3265 ఎకరాలు సేకరిస్తున్నామన్నారు. భూములు ఇవ్వాలని కోరారు. దీనిపై రైతులు అన్ని పార్టీల నాయకులు వీసం రామకృష్ణ, అయినంపూడి మాణిరాజు, గెద్దం బుజ్జి, సూరకాసుల గోవింద్, కొలుకులూరి సురేష్ వర్మ, అయినంపూడి సురేష్ రాజులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇవే భూములు నమ్ముకుని జీవిస్తున్నామన్నారు. ఈ భూములు లాక్కొంటే కుదరదన్నారు. మండలం ఇప్పటికే ఆరు వేల ఎకరాలు తీసుకున్నారని మరో మూడు వేల ఎకరాలు ఎందుకని నీలాదీశారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనం కంటే కార్పొరేట్ శక్తుల ప్రయిజనం ముఖ్యమన్నారు భూములు జోలికి వస్తే ఒప్పుకోమని సర్వే అడ్డుకుంటామన్నారు. ఇప్పటికే సేకరించిన భూములకి నష్ట పరిహారం పాకెజ్ ఇవ్వలేదన్నారు. మళ్ళీ భూములు కావాలని ఎలా వస్తున్నారన్నారు. పోరాటం చేసైనా భూములు కాపాడు కుంటామన్నారు. భూములు ఇస్తే స్థానికులకి ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. ఇవే భూములపై ఆధార్ పడి ఉన్నామని ఇవి ఇచ్చేస్తే ఊది కోల్పోమన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. వీసం మాట్లాడుతూ ప్రభుత్వంకి నక్కపల్లి మండలంలో భూములు తప్పకుండ మిగిలిన మండలాల్లో కనిపించడం లేదా అన్నారు. ఓట్లు వేసిన వారికి అన్యాయం చేసి ఎన్నికల్లో పెట్టు బాడీ పెట్టిన వారికి ఉపకారం చేస్తున్నారన్నారు. రైతులు అప్పలరాజు, తిరుపతిరావు ఏడిద నూకరత్నం పాల్గొన్నారు.

## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలి

### సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు చిన్నయపడాల్

చింతపల్లి, జూన్ 24, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్లు రద్దు చేయాలని జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం కావాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. మంగళ వారం చింతపల్లి మండలంలో అంగన్వాడి కార్యకర్తల తో కలిసి సిఐటియు ముద్రించిన లేబర్ కోడ్ల పుస్తకాలను ఆవిష్కరించారు. చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు వలన కార్మికులకు తీవ్రమైన నష్టం చేకూరుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, రాష్ట్ర ఫెడరేషన్లు సంయుక్తంగా తలపెట్టిన జులై 9న సమ్మె జరుగుతుందని ప్రతి ఒక్క కార్మిక కర్షకుడు ఈ పోరాటంలో పాల్గొని తమ నిరసన తెలియజేయాలని కోరారు. అంగన్వాడి ప్రాజెక్టు సీనియర్ నాయకులుఅక్కమ్మ, ప్రాజెక్టు కార్యదర్శి రాములమ్మ, సత్యవతి, ప్రసన్న, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసి ట్రస్ట్ బాధితుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా
### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఎంవిఎస్ ప్రసాద్



చింతపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

ఆదివాసి ట్రస్ట్లో డబ్బులు కట్టి మోసపోయిన బాధితుల సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని తగు న్యాయం జరిగేటట్లు చూస్తానని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎంవిఎస్ ప్రసాద్ బాధితులకు ధైర్యం కల్పించారు. మంగళ వారం చింతపల్లి మండలం అంతర్లలో ఆదివాసి ట్రస్ట్కు డబ్బులు కట్టి మోసపోయిన వారితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కట్టిన డబ్బుల కు ఎటు వంటి ఆధారాలు లేవని అమాయకులైన గిరిజనులకు ట్రస్టు చైర్మన్ మోసం చేయడాన్ని తీవ్రంగా తప్పు పడుతున్నామన్నారు. గిరిజనులకు ఒక గిరిజనుడే మోసం చేయడమా అని అసహ నం వ్యక్తం చేశారు. జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆదివాసి గిరిజనులకు న్యాయం చేస్తానని మనో ధైర్యం కల్పించారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, పాంగి ధనుంజయ్, సాగిన చిరంజీవి, ఆదివాసి ట్రస్ట్ బాధితులు చైర్మన్ చిన్నబ్బాయి, కార్యదర్శి వందలం బాలయ్య, చిక్కుడు అశోక్, కడప విష్ణుమూర్తి, వందల మంది బాధితులు పాల్గొన్నారు.

## జూన్ 27న పాడేరు ఐటీడీఏ వద్ద ధర్నాను జయప్రదం చేయండి..
### జన్మ హౌసింగ్ బకాయి సొమ్ము రూ.21 కోట్ల 54 లక్షలు వెంటనే విడుదల చేయాలి -గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్

చింతపల్లి, జూన్ 24, ప్రభాతవార్త



జూన్ 27 పాడేరు ఐటీడీఏ వద్ద జన్మం హౌసింగ్ బకాయిల నిమిత్తం తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. మంగళవారం చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ పిసురు మామిడి గ్రామంలో పీఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులకు కరపత్రాలు పంచారు. ఆయన మాట్లాడుతూ పిఎం జన్మన్ స్కీం కింద 2023న భారత ప్రభుత్వం ఈ స్కీం ప్రారంభించిందని, అల్లూరి జిల్లాలో అత్యంత వెనుకబడిన పివిటిజి తెగల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడానికి పక్కా గృహాలు మంజూరు చేస్తూ ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది అన్నారు. ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బకాయి సొమ్ము రూ.21 కోట్ల 54 లక్షల బకాయి ఉందని వాటిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిల నిమిత్తం ఈనెల 27న పాడేరు ఐటిడిఏ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాకు పీఎం జన్మన్ లబ్ధిదారులందరూ తరలి రావాలని ఆయన కోరారు. ఆదివాసి పివిటిసి తగలకు కనీస సౌకర్యాలు అయిన విద్య వైద్యం రవాణా మార్గాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆదివాసి గిరిజన సంఘం పలుమార్లు నిర్వహించిన పోరాట ఫలితంగా పివిటిజి తగలకు పీఎం జన్మన్ స్కీంను ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ఇది ఆదివాసుల విజయంగా ఆయన పేర్కొన్నారు. 18,753 మంది లబ్ధిదారులకు 21 బకాయి సొమ్మును వెంటనే చెల్లించాలన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో సుమారు 28,570 మంది పివిటిజలకు బిల్లులు మంజూరు చేశారని, ఒక్కొక్కరి రూ.3.39 లక్షలను ప్రభుత్వమే కేటాయించిందని ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు పెంచకపోవడంతో పివిటిజి తెగలు తీవ్రమైన అప్పుల పాలయ్యారన్నారు. ఇల్లు నిర్మాణాల బకాయిలను చెల్లించకపోవడం వల్ల ఇంటిని నిర్మించుకోవడం పూర్తి కాలేదన్నారు. దీంతో చలికి, వర్షానికి, ఎండకు చిన్న పాటి గుడిసెల్లో నివాసం ఉంటున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఒక్కొక్క నిర్మాణానికి 10 లక్షల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. పీఎం జన్మ లబ్ధిదారుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అవినీతికి తెలలేపుతున్న హౌసింగ్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాంగి సత్తిబాబు, కోర్రా రవి, పాంగిఅప్పలమ్మ, వంతల మేరీ, పాంగిరాజు, పాంగి దేవరాజు, కోర్ర లింగరాజు, గేమిలి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26 నుండి 65 సం.లు పైబడిన వారికి ఇంటి వద్దకే రేషన్ : తహశీల్దార్ రామకృష్ణ



చింతపల్లి జూన్ 24, ప్రభాతవార్త

ఈ నెల 26వ తేదీ నుండి 65 సంవత్సరాల వయసు పైబడిన వారందరికీ వారి ఇంటి వద్దకే రేషన్ అందించడం జరుగుతుందని చింతపల్లి తహశీల్దార్ రామకృష్ణ అన్నారు. మంగళవారం వీఆర్వోలు, రేషన్ డీలర్స్తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుండి రేషన్ పంపిణీ 65 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఇంటి వద్దకే రేషన్ అందించడం జరుగుతుందని, వీరికి జూలై నెల కు సంబంధించిన రేషన్ ముందుగానే ఇస్తారని తెలిపారు. ఈ అవకాశం వయోవృద్ధులకు ఉపయోగకరంగా ఉండాలని పంపిణీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. వీఆర్వోలు, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్లు సూపర్వైజింగ్ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. మొత్తం పంపిణీ వీరి పర్యవేక్షణలోని జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాలరాజు, వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

## మల్లవరం గ్రామంలో మంచి నీటి బోరు

చింతపల్లి, జూన్ 24, ప్రభాతవార్త



జల జీవన్ మిషన్లో భాగంగా చింతపల్లి మేజర్ పంచాయితీ మల్లవరం గ్రామంలో మంచినీటి బోరును సర్పంచ్ దురియా పుష్పలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో వేసిన మంచినీటి బోరును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నీటిని వృధా చేయరాదన్నారు. అలాగే మంచినీటి బోరు ఊట గెడ్డలను ఆశ్రయించుచున్నారు. ఊట నీటిని త్రాగడం వల్ల అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందన్నారు. గ్రామంలో ఏర్పాటుచేసిన మంచినీటి బోరును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న డిఆర్ డిపోలను మరమ్మత్తులకు నిధులు కేటాయించాలి
### రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వినతి

పాడేరు,జూన్24,ప్రభాతవార్త



అమరావతి సచివాలయం సెక్రటరియేట్లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న జీసీసీ డిఆర్ డిపోలు శిథిలా వ్యవస్థలో ఉన్నాయని ప్రజలు రేషన్ బియ్యం కోసం ప్రతి ఒక్కరు డిఆర్ డిపోకు వస్తున్నారని డిఆర్ డిపోలకు మరమ్మతులు చేసి డిపోలు లేని చోట కొత్త డి ఆర్ డిపోలు మంజూరు చేసి తక్షణమే చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చూడాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించాలని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు మరియు గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్తో పాటు గిరిజన సహకార సంస్థ డైరెక్టర్లు రవి కుమార్, జీవుల నాయక్, స్వ నాయక్, అరుణ కుమారి, చెవుల అంజయ్య తదితరులు ఉన్నారు.

## చింతూరు ఐటిడిఏ పరిధిలో ఆధార్ మెగా క్యాంప్కు అనూహ్య స్పందన

చింతూరు, జూన్ 24, ప్రభాతవార్త



చింతూరు ఐటిడిఏ పరిధిలో మంగళవారం నుండి నిర్వహిస్తున్న ఆధార్ మెగా క్యాంపులకు పీవీటీజీ కమ్యూనిటీల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ తెలిపారు. ఈ క్యాంపుల ప్రధాన ఉద్దేశ్యం ప్రతి పీవీటీజీ వ్యక్తికి ఆధార్ కార్డు కల్పించడం మరియు అవసరమైన డొమెసైల్ సర్టిఫికెట్లు జారీ చేయడం అని, మంగళవారం మొత్తం 35 డొమెసైల్ సర్టిఫికెట్లు జారీ చేశామని, కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ మరియు ఆధార్ వివరాల మార్పు వంటి సేవలకు 70 మంది దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈ క్యాంపులు చింతూరు, యటపాక, కునవరం, వీ.ఆర్.పురం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సద్వినియోగం చేసుకున్నారు అని అన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న సచివాలయ సిబ్బందికి సమన్వయ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. క్యాంపులకు హాజరైన ప్రతి పీవీటీజీ లబ్ధిదారునికి డొమెసైల్ సర్టిఫికెట్ జారీ చేయబడిందన్నారు. ఇటీవల ప్రారంభమైన పీఎం జన్మన్, ఇతర గిరిజన అభివృద్ధి పథకాల కింద ఆధార్ తప్పనిసరి అయ్యిందని, ఇప్పటివరకు ఆధార్ లేకపోవడం వల్ల పలు పథకాల నుండి దూరంగా ఉన్న గిరిజన కుటుంబాలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ క్యాంపుల సమన్వయం, పర్యవేక్షణ బాధ్యతలను పిఎంయు సిబ్బంది నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కూడా తెలియజేశారు.

## 26న పాడేరులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

పాడేరు,జూన్24,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఈ నెల 26న మెగా రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గౌరీ శంకర్రావు బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ స్థాపించి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సంద ర్భంగా బాకూరు ఎట్ పాడేరు బ్రాంచ్ సౌజన్యం తో ఈ మెగారక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని డిప్యూటీ మేనేజర్ ఏ రవి కిరణ్, వి.శ్రీనివాస్ నాయుడు పాడేరు బ్యాంకు లోకల్ యూనియన్ సెక్రటరీ డిఎంఎన్ శ్రీనివాస్ తెలియజేశారు. అలాగే ఎస్బిఐ శాఖ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు గాను దేశవ్యాప్తంగా 70 వేల బ్లడ్ యూనిట్స్ ను సేకరించడానికి టార్గెట్గా తీసుకున్నామని అదే రోజు అరకు వ్యాలీలో కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నామని అనకాపల్లి యూనియన్ సెక్రటరీ పైలా ప్రసాద్ తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు బ్లడ్ డొనేషన్లో పాల్గొని మా ఈ రక్తదాన శిబిరమును జయప్రదం చేయడానికి పాల్గొన్న వారికి స్టేట్ బ్యాంక్ వారు గిఫ్ట్ కూపన్స్ కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ అందరూ కూడా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

## శ్రీ సింహాచలం దేవస్థానన్ని దర్శించుకున్న టీడీపీ డివిజన్ నాయకుడు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు,జూన్24, ప్రభాతవార్త



విశాఖపట్నంలో గల శ్రీ వరహాలక్ష్మి నరసింహ స్వామిని టీడీపీ డివిజన్ నాయకుడు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకడు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఆ వరహాలక్ష్మి నరసింహ స్వామి ఆసిస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని దైవ భక్తి వల్ల మనస్సుకు ప్రశాంతత మనస్సుకు ఉల్లాసం కలిగి ఆ దేవుణ్ణి ఆసిస్సులతో చేసే ప్రతి పని చేయడానికి ఉల్లాసన్ని కలిగిస్తాయని ఆ వరాహలక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాని టీడీపీ డివిజన్ నాయకుడు,దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నరు దారెలా సర్పంచ్ తో పాటు టీడీపీ యువ నాయకుడు తాంగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ర్యాలీ : ఎస్సై వీరబాబు



చింతపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ర్యాలీని నిర్వహిం చడం జరిగిందని అన్నవరం ఎస్సై వీరబాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలన కలిగి అనర్థాలపై అన్నవరం గ్రామంలో పోలీసులు మరియు గ్రామస్తులతో కలిపి ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలైన గంజాయి, సార, గుట్కాల వంటికి దూరంగా ఉండాలన్నారు. గంజాయి పండించిన, రవాణా చేసిన సమాచారం తెలపాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ బాగా చదువుకొని తల్లిదం డ్రులకు మంచి పేరును సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరు జీవించాలని ఆకాంక్షించారు. మాదకద్రవ్యాల జోలికి ఎవరు పోకూడదని ర్యాలీలో హెచ్చరించారు. మాదకద్రవ్యాల వలన జీవితాలు నాశనం అవుతాయన్నారు. హెడ్ కానిస్టేబుల్ కొండము దొర, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలనపై యువతతో అవగాహన ర్యాలీ

పాడేరు,జూన్24,ప్రభాతవార్త



అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం జూన్ 26 సందర్భంగా పాడేరు పోలీస్ స్టేషన్ పరిధిలో పాడేరు టౌన్ వద్ద స్థానికంగా ఉన్నటువంటి ఆటో యూనియన్ డ్రైవర్స్, జీప్ యూనియన్ డ్రైవర్లు మరియు సుమారు వందమంది యువకులు కలిసి పాడేరు మండలం అంబేద్కర్ కూడలి వద్ద నుంచి శతకం పట్టు వరకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ యువతతో ర్యాలీ నిర్వహించారు. పాడేరు స్టేషన్ పోలీస్ ఇన్స్పెక్టర్ డి.దీనబంధు, ఎస్ఐ ఎల్.సురేష్, ఎస్సై గోవిందరావు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ దీనబంధు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత గంజాయి రవాణా మరియు వినియోగంనకు దూరంగా ఉండాలని గంజాయి నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు.

## 26న అరకులోయలో ఎస్బిఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



అరకు రూరల్, జూన్ 24, ప్రభాతవార్త

అరకులోయలో ఈనెల 26వ తేదీ గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ కేంద్రం వద్ద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎస్బిఐ సెక్రెటరీ వంతల అరుణ్ కుమార్ తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అరకులోయ కమ్యూనిటీ హెల్త్ కేంద్రం వద్ద ఈనెల 26న ఎస్బిఐ 70వ వార్షికోత్సవ సందర్భంగా మెగా రక్తదాన ఈ శిబిరాన్ని నిర్వ హిస్తున్నామని, ఈ శిబిరాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులపై దృష్టి సారించాలి : జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత

పాడేరు, జూన్ 24, ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి దృష్టి సారించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి 22 మండ లాల తహశీల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. భూముల రీసర్వే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో స్వీరించిన ఫిర్యాదులు పరిష్కారం, నీటి పన్నులు, అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో గృహ నిర్మాణాల సర్వే, ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని వచ్చిన వినతులు పరిశీలన వంటి అంశాలపై సమీక్షించారు. గృహ నిర్మాణాలకు వచ్చిన వినతుల పరిశీలన చేసి నివేధించాలని అన్నారు. భూముల రీ సర్వేలో మారేడు మిల్లి, కొయ్యూరు, జి.కె.వీధి మండలాల్లో సర్వే సక్రమంగా జరగడం లేదని పేర్కొన్నారు. భూముల రీసర్వే వేగవంతం చేయాలన్నారు. మ్యూటేషన్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మ్యూటేషన్లు చేసే ముందు సంబంధిత గ్రామాలకు సమాచారం అందించి గ్రామ సభలు నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియలో పురోగతి సాధించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్వే సహాయ సంచాలకులు కె.దేవేంద్రుడు, 22 మండలాల తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పిఎంల పరిష్కారానికి దరఖాస్తు చేయండి : సర్వే సహాయ సంచాలకులు కె.దేవేంద్రుడు

పాడేరు, జూన్ 24, ప్రభాతవార్త

జాయింట్ కమతాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఈనెల 30వ తేదీలోగా సమీపంలో ఉన్న సచివా లయంలో దరఖాస్తు చేయాలని సర్వే సహాయ సంచాలకులు కె.దేవేంద్రుడు మంగళవారం తెలియజేసారు. భూముల విభజనకు చెల్లించవలసిన రుసుములో ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. గతంలో రూ. 550గా ఉన్న రుసుమును రూ.50గా నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలు, రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కలుగుతుందన్నారు.

## పెదబరడ పంచాయితీ చింతలూరు గ్రామంలో ధాత్రి ఆభజన జాతీయ ఉత్కర్ష అభియాన్ జన్మన్ కార్యక్రమం
### ఎంపీడీవో యుఎస్ వి.శ్రీనివాసరావు



చింతపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు ఈ నెల 15 నుండి 30 వరకు జరుగు ధాత్రి ఆభజన జాతీయ గ్రామ ఉద్కర్ష్ అభియాన్ పీఎం జన్మన్ గ్రామసభ కార్యక్రమాన్ని పెదబరడ పంచాయితీ చింతలూరు, బంధ బయలు, తమ్మింగుల గ్రామాలలో మంగళవారం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ క్యాంపులు ఆయా పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంపుల్లో భాగంగా ప్రతి గ్రామ సభలో ఆధార్ క్యాంప్, మెడికల్ క్యాంప్, రేషన్ కార్డు సర్వీస్ సేవలు, క్యాస్ట్ సర్టిఫికెట్, పిఎం కిసాన్ వంటి వాటిపై గ్రామసభల్లో అందించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ గ్రామసభల్లో నిర్వహించబడే క్యాంపుల్లో సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మాదక ద్రవ్యాల నివారణపై ర్యాలీ

రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త




రాజవొమ్మంగిలో మంగళవారం మాదక ద్రవ్యాలు నివారణపై సి.ఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఐ.సన్యాసినాయుడు మాట్లాడుతూ గంజాయి జోలికి ఎవ్వరూ వెళ్ళవద్దని అన్నారు. యువత, ప్రజలు మాదకద్రవ్యాలు జోలికి పోరాదని సూచించారు. ఈకార్యక్రమంలో సి.ఐ. సన్యాసినాయుడు, ఎస్.ఐలు నరసింహామూర్తి, చిన్నబాబు ప్రజలు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాయ ఉద్యోగుల సమస్యలపై ఎంపీడీవోకు వినతి



డుంబ్రిగుడ రూరల్, జూన్ 24, ప్రభాతవార్త

గ్రామ సచివాలయం ఉద్యోగుల బదిలీల కొరకు ఇచ్చిన జీవో నెంబర్ 05 ను సవరించాలని కోరుతూ మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సచి వాల ఉద్యోగులందరూ కలిసి ఎంపీడీవో ప్రేమ్ సాగర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేశారు. గ్రామ వార్డు సచివాలయ మండల అధ్యక్షులు శెట్టి త్రినాధరావు మాట్లాడుతూ సొంత మండలంలోని బదిలీలకు సొంత పంచాయతీ కాకుండా అవకాశం కల్పిం చాలని ప్రభుత్వం పునరాలచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సొంత మండలంలోని బదిలీలు చేయా లని జిఓ.05ను సవరించాలని ఉద్యోగులను సొంత మండలంలోని విధులు నిర్వహించుకునేలా జీవో నెం.7 అచ్చేంత వరకు పోరాటం చేస్తామని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు కూడా ఆందోళన చేస్తామని తక్షణమే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాల ఉద్యోగులు, పాల్గొన్నారు.

## కేజీబీవీ, గురుకులాల్లో సీట్లు సంఖ్య పెంచాలి
### గురుకుల సెక్రటరీకి వినతినిచ్చిన ట్రైకర్ డైరెక్టర్ కృష్ణారావు

కొయ్యూరు, జూన్ 24, ప్రభాతవార్త



ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఏజెన్సీలో కేజీబీవీ, గురుకులం, ఏకలవ్య పాఠశాలల్లో సీట్లు సంఖ్య పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గురుకులం సెక్రటరీ గౌతమిని కలిసిన ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు కేజీబీవీ, గురుకుల పాఠశాల, కళాశాలలో ఏకలవ్య పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు చదువుకోవడానికి సీట్లు పెంచాలని సెక్రటరీని కలిసి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు అరిమెల రాజు, యువమోర్చా బిజెపి జిల్లా కార్యదర్శి పొటుకూరి శ్రీనుబాబు పాల్గొన్నారు.

### ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్తా : ఎంపీపీ బడుగు రమేష్ బాబు

ఏజెన్సీలో ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కేజీబీవీ, గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల్లో సీట్లు సంఖ్య లేదని, ఈ విషయాన్ని ఐటీడీఏ పీవో, ఇతర సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యాభ్యాసానికై వారి ప్రోత్సాహం.. ఎంతో అభినందనీయం..!
### 'ఏకలవ్య'కు ఎంపికైన బాలికలకు బ్యాగ్లు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు



కొయ్యూరు, జూన్ 24, ప్రభాతవార్త

ఏకలవ్య బాలికల పాఠశాలకు గ్రామం నుంచి ఎంపికైన ఆరుగురు విద్యార్థినీలను ప్రోత్సాహించే క్రమంలో వారికి అదే గ్రామానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు సొంత ఖర్చుతో స్కూల్ బ్యాగ్లు, వాటర్ బాటిల్స్ అందించి తమ ఉదారతను, చాటుకోవడంతోపాటు, విద్యాభ్యాసం పట్ల తమ ప్రోత్సాహాన్ని తెలియజేసారు. మండలంలోని రావణాపల్లి సెగ్మెంట్ నుంచి ఇరవై మంది బాలికలు బాలారం (ప్రస్తుతం చింతపల్లి)లో ఉన్న ఏకలవ్య పాఠశాలలో ఇటీవల నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్షకు హాజరైయ్యారు. వీరిలో 6గురు బాలికలు ఎంపికైనట్లు సర్పంచ్ కాకూరు చంద్రరావు తెలిపారు. వీరిలో తోటలూరు, కొప్పుకొండ నుంచి 6గురు బాలికలు ఎంపికైన సందర్భంగా వీరిని ప్రోత్సహించే నేపథ్యంలో తోటలూరు కు చెందిన ఉపాధ్యాయులు శ్యామల వీర్రాజు, జంగం జ్యోతి లు వీరి సొంత నిధులతో స్కూల్ బ్యాగ్ లు, వాటర్ బాటిల్స్ ను స్థానిక సర్పంచ్ చంద్రరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఉన్నత విద్యలో మరింత రాణించి, భవిష్యత్లో ఉన్నత చదువులు పొందాలని ఆకాంక్షిస్తూ వారందరికీ సర్పంచ్ చంద్రరావు, ఉపాధ్యాయులు వీర్రాజు, జ్యోతిలు ఆయా బాలికలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొడుగు శ్రీను, నాగమణి, మహలక్ష్మీ పాల్గొన్నారు.

## అర్హులైన సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఇవ్వాలి
### ఎంపీడీవో జీడివి ప్రసాద్రావుకు గ్రామ సచివాలయ ఉద్యోగుల వినతి

కొయ్యూరు, జూన్ 24, ప్రభాతవార్త



అర్హులైన గ్రామ సచివాలయ ఉద్యోగులందరికీ ప్రమోషన్లు ఇచ్చిన తర్వాతే, బదిలీ ప్రక్రియ కొనసాగిం చాలని సచివాలయాల ఉద్యోగులు కోరుతున్నారు. మంగళవారం ఎంపీడీవో జీడివీ ప్రసాదరావుకు వినతి నందించారు. ఇప్పటికే ఐదు సంవత్సరాలు పూర్తి చేసు కున్న సచివాలయాల ఉద్యోగులందరికీ ప్రమోషన్లు ఇచ్చిన తర్వాతే, ట్రాన్స్ఫర్ చేయాలని, కొన్ని శాఖల ఉద్యో గులకు ఇప్పటికే సరైన ప్రమోషన్స్ ఛానల్ ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కోరారు. డిగ్రీ అర్హతతో ఉద్యోగాలు పొందిన తమకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు చేయాలని కోరారు. సమస్యలతో కూడిన వినతిని అధికారులకు అందించారు.

## గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల బదిలీలపై అల్లూరి జిల్లా జేఏసీ ప్రతినిధుల వినతి



పాడేరు, జూన్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర జేఏసి పిలుపుమేరకు, ప్రస్తుతం గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో, అల్లూరి సీతారామరాజు జిల్లా, గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి జేఏసి ప్రతినిధులు ఈ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్కు, స్థానిక ఎంపీడీఓకు వినతిపత్రలు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసిజిల్లా అధ్యక్షులు లకే నానిపాత్రుడు మాట్లాడుతూ జిఓ 5లో పొందుపరిచిన సొంత మండలంలో పని చేయకూడదు అనే నిబంధనను సవరించి, ఉద్యోగులు తమ స్వస్థలమైన మండలంలో లేదా మున్సిపాలిటీలో ఎక్కడైనా పనిచేసుకునే వీలును కల్పించాలని అంతర్-జిల్లా బదిలీలకు అవకాశం ఇవ్వాలని నోషనల్ ఇంక్రిమెంట్లు మరియు సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉద్యోగుల కెరీర్ అభివృద్ధికి దోహదపడేలా ప్రమోషన్ ఛానల్ కల్పించాలని ఆతర్వాతే రేషణలైజషన్, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప అధ్యక్షురాలు పూజారి సత్యవతి, కార్యదర్శి చంద్రశేఖర్, రవి కుమార్, సభ్యులు కిషోర్, దేవేష్, ఆదర్శిని, శ్రీలేఖ, రాజేష్, రామకృష్ణ, కొండబాబు, శివ, మహేష్, జయలక్ష్మి, సత్యనారాయణ, క్రిష్ణ, గోపాల్, ఉమా మహేష్, చాణక్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భగవాన్ భీర్స ముండా 150 వ జయంతి విజయవంతం చేయాలి
### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు, జూన్ 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల లాగ్గిసపల్లి గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ లకే పార్వతమ్మ ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ బిర్స్ ముండా చిత్ర పట్టానికి పూల వేసి, మొక్కలు నట్టించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులుగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల్ పాత్రుడు పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రజల ఆశ జ్యోతి దేశ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో దేశం మొత్తం 30 రాష్ట్రలు కేంద్ర పాలిత ప్రాంతలు అలాగే 63,843 గ్రామాలు కవర్ చేస్తూ 549జిల్లాలు 2911 గ్రామ పంచాయితీలు మెజారిటీ గిరిజన గ్రామలు కలుపుతూ పీఎం జన్మన్ అలాగే పీఎం జగా అభియాన్ ద్వారా గిరిజన గ్రామాల సామజిక అభివృద్ధి విద్య వైద్యం మౌలిక వసతులు కల్పన, గిరిజన ప్రాంతాలలోవుండే వసతి గృహల అభివృద్ధి ఇలా అనేక రకాలుగు దేశం మొత్తం 79 వేల కోట్లుతో పిఎం జుగా ధర్తి ఆభ( భూమి తండ్రి )అనే పథకం ద్వారా 5 కోట్ల మందికి వచ్చే 2026 నవంబర్ 15 భగవాన్ బీర్ష ముండా 151 జయంతి సందర్భంగా గిరిజన గ్రామ ప్రజలకు లబ్ది చేరానుదాని, పీఎంఓటూ ప్రతి జిల్లా కలెక్టర్ చైర్మన్గా వ్యవహరిస్తూ రాబోయే ఆరు నెలలు కాలంలో పూర్తి చేసే దిశగా వారి అధ్యర్యంలో ప్రస్తుతం పాడేరు మండల పరిధిలో 21 గ్రామ పంచాయితీ సభలు నిర్వహితున్న సందర్భంగా బుదవారం లగిశపల్లి గ్రామ పంచాయితి గ్రామ సభ నిర్వహించారు.అందరు అవగాహన చేసుకొని వినేయోగించుకోవాలని కోరడమైనది.ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు లకే అబ్బాయి దొర, కొండకించింగి అనంతయ్య, ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, పేసా ఉపాధ్యక్షులు లకే అయ్యప్ప పాత్రుడు, ఆరోగ్యం, ఆశ, అంగన్వాడీ, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మూడు నెలల రికవరీ లేని విఓఏ గౌరవ వేతనం నిలుపుదల

రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలో గల 59 గ్రామ సమాఖ్య పరిధిలోగల మూడు నెలలుగా అప్పులు రికవరీ లేని విఓల్లో పని చేస్తున్న విఓఏలు గౌరవ వేతనం నిలుపుదల చేయడం జరుగుతుందని మండల సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అన్నారు. మంగళవారం రాజవొమ్మం గి మండల మహిళ సమాఖ్య సమావేశం అధ్యక్షురాలు బాలమ్మ అధ్యక్షతన జరిగింది. మూడు నెలలుగా అప్పుల రికవరీ లేని వి.ఓ.ఎల గౌరవ వేతనాలు నిలుపుదలపై సమావేశంలో తీర్మానం చేశారు. జీవనోపాదుల సర్వేపై సమీక్షించారు. 2024-25. ఆడిట్ పై సిసి సుధాకర్ వివరించారు. ఈ సమావేశంలో మండల సమాఖ్య ప్రతినిధులు బాలమ్మ, సాగిన దేవి, కోసూరు లక్ష్మి, సిసిలు సుధాకర్, లక్ష్మీనారాయణ, లింగమ్మ, రామకృష్ణ, సత్యనారాయణ, చిలకమ్మ సిబ్బంది రాజశేఖర్ 50మంది విఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ నిర్లక్ష్యం

## ఉద్యోగ, ఉపాధ్యాయ బకాయిలు రూ.,20 కోట్లపై స్పష్టత ఇవ్వాలి : ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి



రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో కనీస సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలంలో గల బోర్నగూడెం, అమీనాబాద్, సింగంపల్లి, జడ్డంగి, రాజవొమ్మంగి ఆశ్రమ ఉన్నత పాఠశాలలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి తాను ఎమ్మెల్సీ గెలుపొందడానికి సహకరించిన యుటిఎఫ్ కార్యవర్గం, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజవొమ్మంగిలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఐక్యంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కడితే సమస్యలను పరిష్కరిస్తామన్న విద్యా మంత్రి లోకేష్ నేడు బకాయిలపై కనీసం మాట్లాడటం లేదని ఆరోపించారు. ఉపాధ్యాయులకు టీఏ,డీఏ, పీఆర్సీ, ఐఆర్ పై మాట్లాడటం లేదన్నారు. 12వ పిఆర్సీలోకి వచ్చినా నేటికీ కమిటీ వేయలేదని అన్నారు. నాలుగు డీఏ.లకు ఒక డిఏ ఇవ్వగా రూ.30 వేల కోట్లు రూ,, 11వేల కోట్లు చెల్లింపులు జరిగాయన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా 117 జీవో ఇస్తే దానిని రద్దు చేసి విద్యావ్యవస్థను కాపాడుతానని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు పెదవి విప్పడం లేదన్నారు. గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో ఏఎన్ఎమ్ల నియామకం, రెగ్యులర్ వార్డెన్ల ఏర్పాటు చేయలేదన్నారు. రాత్రిపూట వాచ్మెన్ లేరని, విద్యుత్ అంతరాయానికి ఇన్వెర్టర్లు లేవని, త్రాగునీటి ఆర్వో ప్లాంట్లు పనిచేయడం లేదన్నారు. విద్యార్థులకు శానిటరీ నాప్కిన్స్ కూడా లేవన్నారు. ఉపాధ్యాయులకు ఫేషియల్ యాప్స్ అంటూ అదనపు భారంతో విద్యాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. విద్యార్థులు సంక్షేమానికి తాను నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, ప్రసన్నకుమారి, ప్రమీల రాణి, ఆదిలక్ష్మి, దినకరన్, నాగసుశీల, శైలజ, సుబ్రహ్మణ్యేశ్వరి, యు.టి.ఎఫ్ నేతలు కానేం శ్రీను, తీగల బొజ్జియ్య, పొట్టబోయిన రమణ మిరియాల రమేష్ బాబు గొలగాని శ్రీను టిఎల్ఎన్ మూర్తి, దాసరి పైడిమల్లి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ కుటుంబీకులకు రూ.3 లక్షలు చెక్ అందించిన టీచర్స్ ఎమ్మెల్సీ

రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త



రాజవొమ్మంగి విద్యా శాఖ అధికారి కార్యాలయం వద్ద మంగళవారం మండల యూటీఎఫ్ సహాధ్యక్షులు గొల్లగాని శ్రీను అధ్యక్షతన మండల ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బుర్ర గోపిమూర్తి, ఎం.ఇ.ఓ సత్య నారాయణ దొర చేతుల మీదుగా స్వర్గీయ ఈక గోపి మాస్టారు కుటుంబ సభ్యులకు ది గోదావరి కుటుంబ సంక్షేమ పథకం ద్వారా రూ.3 లక్షలు చెక్ ను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ది గోదావరి కుటుంబ సంక్షేమ సహ అధ్యక్షులు దూడ మహేష్ జిల్లా కార్యదర్శిలు కారం సూరిబాబు, కోండ్ల ఆదిరెడ్డి, మిరియాల రమేష్ బాబు, జిల్లా పత్రిక కార్యదర్శి తీగల బొజ్జయ్య రంపచోడవరం మండల అధ్యక్షులు సనాతన బాబు, కుటుంబ సంక్షేమం బోర్డు డైరెక్టర్ దాసరి పైడిమల్లి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటలక్ష్మి మండల కుటుంబ సంక్షేమ పథక కార్యదర్శి, మహిళా సహ అధ్యక్షురాలు కోడూరి లావరాజు, మండల పత్రికా కార్యదర్శి టిఎల్ఎన్ మూర్తి, మండల మహిళా కార్యదర్శి ప్రసన్న,మండల ఆడిటర్ చంద్రశేఖర్ బాబు జిల్లా కౌన్సిలర్స్ పి.రమణ, రాధ, మండల యుటిఎఫ్ సభ్యులు సత్యవతి, విజయ కుమారి, ప్రధానోపాధ్యాయులు నాగ సుశీల, నీలాద్రి రాజబాబు, పుల్లి రామకృష్ణ, ఈక బాపూజీ కాయతి లక్ష్మణ్ బంది రాజబాబు లచ్చన్న, సింహాచలం, సత్యబాబు, చైతన్య, కొండ బాబు, గంగరాజు, పుల్లి రామకృష్ణ, చోడి రామకృష్ణ, బి.ఎస్.ఆర్ ప్రసాద్, పుల్లి సత్యనారాయణ, జాన్మిల్టన్ గోపి కుటుంబసభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల అధికారులకు వినతి పత్రాలను ఇచ్చిన సచివాలయ ఉద్యోగులు



రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త

గ్రామ సచివాలయ ఉద్యోగులను సొంత మండలం లోనే కొనసాగించాలని మంగళవారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కిషోర్, యూనియన్ నేతలు సంయుక్తంగా రాజవొమ్మంగి తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావుకు వినతిపత్రాలను ఇచ్చారు. ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి సమస్యను తీసుకొని వెళ్తామని ఇరువురు అధికారులు హామీని ఇచ్చారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కిషోర్, ఎడ్యుకేషన్ మెంబర్స్ సుధీర్, సింహాద్రి, లోవప్రసాద్, సచివాలయ యూనియన్ నాయకులు, వెంకటేష్, భరత్, ఏసుబాబు, లోవరాణి, విజయ కుమారి, పార్థు పాల్గొన్నారు.

# 5,193 మంది విద్యార్థులకు యూనిఫాం సిద్ధం.. ఎం.ఇ.ఓ కె.వి.వి. సత్యనారాయణదొర

రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త



ఈవిద్యా సంవత్సరంలో 5,193 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఒకొక్కరికి మూడు జతలు ఏకరూప దుస్తులు రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయానికి మంగళవారం వచ్చినట్లు మండల విద్యాధికారి కె.వి.వి. సత్యనారాయణదొర తెలిపారు. ప్రభుత్వాదేశాలతో ఆయన మాట్లాడుతూ జూలై ఐదో తేదీన మెగా పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మండలంలో. తొమ్మిది ఎంపిపి పాఠశాలల్లో ఏకోపాధ్యాయులను కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రతి రోజు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, యం.ఇ.ఓలు, సిఆర్పీలు, ఎం.ఎస్ కో ఆర్డినేటర్లు సెక్రటరీ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆన్ లైన్ కార్యక్రమాలకు హాజరు కావాలన్నారు. పెషియల్ యాప్ తప్పనిసరి అని వెల్లడించారు. ఎం.ఇ.ఓలు కె.వి.వి. సత్యనారాయణదొర, టి.సూర్యయ్యదొర, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, ఆదినారాయణరెడ్డి, సతీష్, మంగరాజు, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

# 75 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలో లబ్బర్తి పంచాయితీలో గల నాలుగు ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 75 మంది నిరుపేద విద్యార్థులకు మంగళవారం దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ప్రతినిధి, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. లబ్బర్తి గ్రామ ఎంపిపి, లాభరన్ ప్రాథమిక పాఠశాలలు, నెల్లిమెట్ల, నెల్లిమెట్ల కాలనీ ఎంపిపి పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఇవ్వడమైంది. ఈ కార్యక్రమంలో బొరగా రామకృష్ణ, ఈక శ్రీను, సుర్ల రమణ, అయ్యాలకుల నారాయణ, గోపి మాణిక్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఇబ్బందులు.. డ్రైనేజీ పనులు చేసుకొన్న గ్రామస్తులు

రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త



లాగరాయి గ్రామ రామాలయం క్రింద గల కోయ వీధిలో గిరిజనులు త్రాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మాజీ సర్పంచ్ బోడి అమరేష్ గాంధీ తెలిపారు. చేతిపంపు కూడా పనిచేయక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వృథా నీరు పోవడానికి ఏర్పాటు చేసుకొన్నామన్నారు. చేతిపంపు మరమ్మతులను చేయిస్తామని సర్పంచ్ గణలక్ష్మి అన్నారు. కొత్తగా డ్రైనేజీలు, రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు కావాల్సి ఉందని కార్యదర్శి సన్నీ వరయ్య అన్నారు. డ్రైనేజీలో నీరు నిల్వ లేకుండా చర్యలు చేపటాలని వరయ్య అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నక్కపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు సారిపల్లిపాలెంలో బుధవారం విద్యుత్ సరఫరా ఉండదని సంబంధిత శాఖ ఈఈ రాజశేఖర్ తెలిపారు. లైన్ మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు సరఫరా ఉండదన్నారు.

# నేర నియంత్రణకు పోలీస్ ఔట్ పోస్ట్లు దోహద పడతాయి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




నేర నియంత్రణకు పోలీస్ ఔట్ పోస్ట్లు ఎంతగానో దోహద పడతాయని వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి పృథ్వీ తేజ అన్నారు. జ్ఞానాపురం రైల్వే స్టేషన్ ఔట్ గేట్ ఆర్చ్ వద్ద కంచరపాలెం పోలీసులు ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్ పోస్ట్ మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వే స్టేషన్ పరిసరాల్లో నేరాలు నివారించేందుకు పోలీస్ ఔట్ పోస్ట్ ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. నిరంతరం సిబ్బంది వారిగా రాత్రి సమయాల్లో ఔట్ పోస్ట్ లో అందుబాటులో ఉంటారన్నారు. ఔట్ పోస్ట్ ద్వారా నేరాలను నివారించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించడం, సమీప ప్రాంతాల్లో ఫిర్యాదులపై తక్షణం స్పందించే విధంగా వీలుంటుందన్నారు. ఆయా ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ఔట్ పోస్ట్ ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ఆయన వెంట కంచరపాలెం సీఐ చంద్రశేఖర్, ఎస్ ఐ సమీర్, రవికుమార్, దివ్య భారతి తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళుతున్న ఇద్దరు ఉపాధ్యాయులకు సన్మానం

రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త



చికిలింత ఎంపిపి పాఠశాలలో 44ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించి బదిలీపై ప్రధానోపాధ్యాయులు మఠం చంద్ర శేఖర్ బాబు, పుల్లి రామకృష్ణలకు మంగళవారం పాఠశాల ఆవరణలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యా కమిటీ, తల్లిదండ్రులు, సచివాలయ ఉద్యోగులు సంయుక్తంగా పూలమాలలు వేసి సాలువాలను కప్పి సత్కరించారు. శేఖర్ బాబు కొమరాపురం, రామకృష్ణ కింద్ర ఎంపిపి పాఠశాలకు బదిలీలు జరిగాయి. ప్రాథమిక స్థాయిలో విద్యాభివృద్ధికి నిరంతరం పని చేసామని శేఖర్ బాబు, రామకృష్ణ అన్నారు. వీరిద్దరు స్థానంలో సాధనపల్లి అప్పలనరసయ్య, బచ్చలి లోవబాబు విలీనం మండలాలైన నెల్లిపాక, చింతూరు నుండి వచ్చి విధుల్లోకి చేరారు. ఈకార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ జనుమూరి లచ్చన్న, వైస్ చైర్మన్ జుర్రా రాజేశ్వరి సచివాలయ ఉద్యోగులు డి.శ్రీనివాస్, ఎం.నవీన్, డి. మౌనిక, ప్రియ, ఆర్.జోస్న, కుక్ జనుమూరి గంగ, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా బంగారమ్మ తల్లి పండుగ మహోత్సవం



సింహాచలం, జూన్ 24, ప్రభాతవార్త

అప్పన్న సోదరి,ఏడు గ్రామాల ప్రజల ఇలవేల్పు శ్రీ బంగారమ్మ తల్లి పండుగ మహోత్సవం మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా సాంప్రదాయబద్ధ ముగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది కూడా సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా జరిపించారు. తెల్లవారుజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేలుకొలిపి, ఆరాధన గావించారు. భక్తులకు. అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. అమ్మవారిని వార్డ్ కార్పొటర్ పిసిని వరహా నరసింహం, టీడీపీ నాయుకులు రౌతు రాంబాబు, అవినాష్, మురళి, వార్డ్ అధ్యక్షులు శ్రీనివాసరావు, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, గంట్ల శ్రీనుబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రము కార్పొరేటర్ ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్, దేవస్థానం ఆధ్వర్యంలో పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# కొన్ని వర్గాల పేదలకు అందని ద్రాక్షలా సంక్షేమ పథకాలు సీఎం దృష్టి సారించాలి : బీజేపీ నేత మూల వెంకటరావు

మాధవధార, జూన్ 24, ప్రభాతవార్త



సమాజంలో అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ పథకాలు అందించాలన్నది ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సంకల్పం. అయితే నిబంధనలు కారణంగా కొన్ని పేద వర్గాలకు సంక్షేమ పథకాలు సరిగా అందడం లేదని దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ దృష్టి సారించాలని బిజెపి బీసీ నేత మూల వెంకటరావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ, విద్యుత్ సబ్సిడీ పథకాలకు కొన్ని వర్గాల పేదలు అర్హులు కాకుండా పోయారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన ఆప్కాస్ కార్మికులకు కేవలం 15000 జీతం మాత్రమే వస్తుందని అటువంటి వారు సంక్షేమ పథకాలకు అర్హులు కాకుండా పోయారని ఆవేదన వెలిబుచ్చారు. 25 వేల కంటే తక్కువ ఆదాయం వచ్చే అన్ని కుటుంబాలను సంక్షేమ పథకాలకు అర్హులను చేయాలని, ఈ మేరకు నిబంధనలు సడలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని పీఎం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే అన్ని వర్గాల పిల్లలకు ఈ పథకాన్ని వర్తింప చేయాలన్నారు. వాస్తవానికి పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్య ప్రజలు విలవిల్లాడుతున్నారని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వారికి కొండంత అండగా ఉంటున్నాయని మూల వెంకటరావు పేర్కొన్నారు. ముఖ్యంగా సమాజంలో ఎక్కువ సంఖ్యలో ఉండే చిరు ఉద్యోగులకు ప్రభుత్వం అందించే సాయం వారి జీవితాలకు తప్పనిసరిగా మేలు చేస్తుందని మానవీయ కోణంలో ప్రభుత్వం ఈ విషయంపై ఆలోచించాలని కోరారు.

# యువతి అదృశ్యం.. కొద్ది గంటలలోనే ఆచూకీ కనిపెట్టి అప్పగించిన పోలీసులు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

నీట్ పరీక్షలో అనుకున్న ర్యాంకు సాధించలేనని మనస్థాపం చెంది ఇంటి నుంచి వెళ్లిపోయిన యువతిని పోలీసులు తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగరంలో అక్కయ్యపాలెంలో నివాసం ఉంటున్న గేదెల నందిని(19) ఇటీవల జరిగిన నీట్ పరీక్షలో అనుకున్న ర్యాంకును సాధించలేనని భావించి, మనస్థాపంతో ఇంటిని విడిచి వెళ్ళిపోయింది. దీంతో ఆమె కోసం కుటుంబ సభ్యులు పలు ప్రదేశాలలో గాలించగా, విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్నట్టు తెలిసింది. వెంటనే కుటుంబ సభ్యులు టూటౌన్ పోలీసులను ఆశ్రయించగా, కాంప్లెక్స్ పరిధిలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. యువతి నందిని విశాఖ నుంచి రాజమండ్రి వెళ్తున్నట్టు పోలీసులు గుర్తించారు. నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ వివిసీఎం ఎర్రంనాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుళు శివ, నవ్య రాజమండ్రి చేరుకొని సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నందినీని కొద్ది గంటల వ్యవధిలోనే పట్టుకొని విశాఖకు తీసుకువచ్చారు. ఈ మేరకు యువతి నందినిను కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు సీఐ ఎర్రం నాయుడు తెలిపారు. యువతి ఆచూకీ కనిపెట్టడంలో ప్రతిభ కనబరిచిన సీఐ ఎర్రం నాయుడు, ఎస్ఐ ఏ.మన్మథరావు, కానిస్టేబుళ్లు శివ, నవ్యలను సీపీ ఈ మేరకు ప్రత్యేకంగా అభినందించారు.

# కొవ్వాడ గ్రామంలో ఘనంగా ఇంటింటికి ప్రధాని మోడీ నమో భారత్



పద్మనాభం, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలో కొవ్వాడ గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షురాలు టి.నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి నమో భారత్ కార్యక్రమంను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, నాగమణి, నాయకులు ఇంటింటికి తిరిగి 11 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం దేశ పురోభివృద్ధికి, పేద ప్రజల అభివృద్ధికి అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే డిజిటల్ చెల్లింపులలో భారత్ మొదటి స్థానం సాధించిందని, మలేషియా, సింగపూర్, తదితర దేశాలకు ఆదర్శంగా నిలిచిందని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, సోమేశ్వరరావు,వెంకటరావు, పేర్రాజు, ఈశ్వరరావు, పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ .. 1.5 కేజీల గంజాయి స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పనోరమా హిల్స్లో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని గంజాయి విక్రయాలు, అమ్మకాలు జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు దృష్టి సారించారు. ఈ మేరకు గంజాయి విక్రయిస్తున్న వెస్ట్ బెంగాల్ చెందిన వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసుల సమాచార మేరకు సోమవారం సాయంత్రం సుమారు 4గంటల సమయంలో పనోరమహిల్స్ మెయిన్ గేటు ఎదురుగా రోడ్డుపైన వెస్ట్ బెంగాల్కు చెందిన అక్తర్ రషీద్ అనే వ్యక్తిని 1.5 కేజీల గంజాయితోపాటు పిఎంపాలెం పోలీసులు అదుపులో తీసుకున్నారు. అతనిని విచారించగా పనోరమహిల్స్లోని డీఎల్ 66 విల్లాలో అద్దెకు నివాసం ఉంటున్న ఆదిల్ ఆసిఫ్ అనే వ్యక్తి తన ద్వారా గంజాయి కొనడం అమ్మడం చేయిస్తున్నాడని నిందితుడు పోలీసులకు తెలిపాడు. ఈ మేరకు పీఎంపాలెం పోలీసులు అక్తర్ రషీద్ని అదుపులోకి తీసుకొని మంగళవారం రిమాండ్కి తరలించారు. ఆదిల్ ఆసిఫ్ అనే వ్యక్తి అరెస్టు చెయ్యవలసి ఉందని పీఎం పాలెం సీఐ బాలకృష్ణ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి



గాజువాక, జూన్ 24,ప్రభాతవార్త

పర్యా వరణ పరిశక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి అని జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 76వ వార్డు బాబు జగ జీవన్ రామ్ కాలనీలో యూత్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటేకార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా గంధం శ్రీనివాసరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఒక మొక్క నాటాలని అలా చేస్తే కాలుష్య సమస్యే ఉండదని అన్నారు. మొక్కలు నాటేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. పచ్చదనం పెంపొందించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెంటారావు, రమణ, రాము, రాము మాస్టర్ యూత్ కమిటీ సభ్యులు రాజేష్, మనోహర్, భోగి రాజు, సురేష్, అభి, రాము, కమిటీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవిడి పి.హెచ్.సి.విద్యాధికారిగా లీలాప్రసాదు బాధ్యతలు స్వీకరణ



పద్మనాభం, జూన్ 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండలం కె.జి.పురం పి.హెచ్.సి. నుండి బదిలీ అయిన కె.లీలాప్రసాద్ పద్మనాభం మండలం రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శిబిరాలు నిర్వాహణకు చర్యలు చేపడతారని ఆయన అన్నారు. అలాగే రేవిడిలో ఇంతవరకు పనిచేసిన వైద్యాధికారిణి సి.హెచ్.స్వప్న భీమిలి మండలం తాళ్లవలస పిహెచ్సి వైద్యాధికారిణిగా బదిలీ అయ్యారు.

# 27న టౌన్ కొత్త రోడ్డు శ్రీ జగన్నాథుని తొలి రథయాత్ర

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

విశాఖ పాత నగరం టౌన్ కొత్త రోడ్డులోని పురాతన శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం వార్షిక తొలి రథోత్సవం ఈ నెల 27వ తేదీ సాయంత్రం 4 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి టీ.రాజగోపాల్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం ఉదయం దేవస్థానం ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన రథయాత్ర ఉత్సవాల వివరాలు వెల్లడించారు. మంగళవారం జేష్ట చతుర్దశి ప్రతిష్ట ప్రారంభ సంకల్పం ఘనంగా జరిగిందని వచ్చేనెల 7న తిరుగు రథయాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. 27న జగన్నాథ స్వామి తొలి రథోత్సవంను విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని తెలిపారు. మంగళవారం దేవస్థానంలో రథోత్సవాల ప్రతిష్ట ప్రారంభ సంకల్ప పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. 25న ఉదయం జలాధి, క్షీరాధివాసములు, రాత్రి విశేష హెూమాలు,పంచశయ్యదివాసములు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. 26న ఆషాడ శుద్ధ పాడ్యమి రోజు ఉదయం పూర్ణాహుతి, జగన్నాథ స్వామికి నేత్రోత్సవం నిర్వహిస్తామని, ఆరోజు సాయంత్రం ధ్వజావరోహణం, ఆరున్నరకు ప్రతిష్టాంత సుభద్రాదేవి శాంతి కళ్యాణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 27న శుక్రవారం ఉదయం 9:20కి దేవాలయం దగ్గర జగన్నాథ స్వామి రథంపై కొలువవుతారని తెలిపారు. ఆరోజు సాయంత్రం 5 గంటలకు శ్రీ జగన్నాథ స్వామి వారి తొలి రథయాత్ర ఉత్సవం దేవస్థానం నుంచి టర్నర్ సత్రం వరకు మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, జగన్నాథ నామ స్మరణతో వేద పండితుల పారాయణాలతో అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. 28 నుంచి వచ్చేనెల జూలై 6 వరకు వరకు టర్నర్ సత్రం కళ్యాణమండపంలో జగన్నాథ స్వామి దశావతారాలతో భక్తులకు దర్శనం కలిగిస్తారని తెలిపారు. 28న మత్స్యావతారం, 29న కూర్మావతారం, 30న వరాహావతారం, జూలై 1న నృసింహావతారం శీల విరుపు మహోత్సవం, లక్ష్మీదేవి తిరువీధి ఉత్సవం నిర్వహిస్తామన్నారు.2న వామనవతారం, 3న పరశురామ అవతారం, 4న శ్రీ రామావతారం, 5న శ్రీకృష్ణావతారం, 6న శేషపాన్పు అవతారాలు ఉంటాయన్నారు. 7న జగన్నాథ స్వామి తిరుగు రథయాత్ర ఉత్సవం టర్నర్ సత్రం నుంచి కొత్త రోడ్డు జగన్నాథ స్వామి దేవస్థానం వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. అమ్మవారి సంవాదం కార్యక్రమం ముగిసిన తర్వాత జగన్నాథ స్వామిని ఆలయంలో ప్రవేశింప చేయడం జరుగుతుందన్నారు. ఆలయ అర్చకులు పాణంగిపల్లి జగన్నాధాచార్యులు, రంగనాధాచార్యులు, యేడిద సురేష్ బాబు, పాల్గొన్నారు.

# యువతకు ఉచిత శిక్షణ....ఉపాధి

గాజువాక, జూన్ 24, ప్రభాతవార్త

ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ విద్యార్హత అలాగే 18 నుంచి 28 ఏళ్ల వయో పరిమితి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా శిక్షణ అందించి అనంతరం ఉచితంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. జావా ఫుల్ స్టాక్, టైపింగ్ స్కిల్స్, ఎం ఎస్ ఆఫీస్, ఇంటర్ నెట్ కాన్సెప్ట్, కమ్యునికేటింగ్ ఇంగ్లీష్, హెచ్టీ ఎంఎల్, సిఎస్ఎఫ్, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, టెక్నాలజీ స్కిల్స్, బేసిక్ అకౌంటింగ్ స్కిల్స్ కోర్సుల్లో 3 నెలల ఉచిత శిక్షణ ఇచ్చి అనంతం ఉపాధి అవకాశాలు కలిపించనున్నారు. ఆసక్తి కలిగిన వారు వెంటనే 9154938478 ఫోన్ నెంబర్లో సంప్రదించాలని తెలిపారు.

# రూ.10 లక్షలు విలువైన బంగారం చోరీ చేసిన మహిళ అరెస్టు .. వెల్లడించిన క్రైమ్ ఏసిపి లక్ష్మణరావు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సుమారు రూ.10 లక్షలు విలువైన బంగారం చోరీ చేసిన మహిళను క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంవీపీ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను క్రైమ్ ఏసిపి లక్ష్మణరావు వెల్లడించారు. రెండు నెలల క్రితం సింహాద్రిపురంలో ఓ ఇంట్లో 10 లక్షలు విలువైన బంగారం చోరీకి గురైనట్టు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 4న సింహాద్రిపురంలో నివాసముంటున్న రామభక్త రామలక్ష్మి ఇంట్లో చోరీ జరిగింది. బంగార హారము, ఉంగరము, పాపిడి బింది మాయం అయ్యాయి. 24న రామలక్ష్మి ఓ శుభకార్యానికి వెళ్లేందుకు లాకర్ తెరిచి చూడగా బంగారం మాయం అయిందని గ్రహించింది. వెంటనే ఎంవిపి క్రైమ్ పిఎస్కు ఆమె ఫిర్యాదు చేశారు. క్రైమ్ సీఐ చక్రధర్ రావు నేతృతంలో ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా సింహాద్రిపురం స్టీల్ ప్లాంట్ కోటర్స్లో నివాసం ఉంటున్న ఓ మహిళను, ఇద్దరు మైనర్ బాలలను అదుపులో తీసుకొని విచారించగా చోరీ విషయం బయటపడింది. దీంతో చోరీకి పాల్పడిన మహిళను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా, మైనర్ బాలలను జువైనల్ హెూమ్కి పోలీసులు తరలించారు. సీఐ చక్రధర్ రావు నేతృత్వంలో ఎంపీపీ క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా శ్రీ రధాలమ్మా అమ్మవారి మహోత్సవం



గాజువాక,జూన్ 24,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డులో కణితి గ్రామ దేవత శ్రీ రధాలమ్మా తల్లి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన వేడుకలలో గాజువాక మొదట శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొని అమ్మవారికీ పసుపు కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. 87వ వార్డు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ప్రగధ వేణుబాబు, ఇల్లపు రాము, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, కర్రి నాగేశ్వరావు, గుంట్ల శ్రీను, ప్రగాధ రాము, వి.సన్యాసిరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పద్మనాభం మండలం నుండి త్రిబుల్ ఐటికి ఐదుగురు విద్యార్థుల ఎంపిక

పద్మనాభం, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలో బి.తాళ్లవలస, ఆర్.వి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి ఐదుగురు విద్యార్థులు శ్రీకాకుళం త్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు ఎంఈఓ పి.రమణ చెప్పారు. బి.తాళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బంగార్ మేఘన, కొండపల్లి సంధ్యన, పిన్నింటి వర్షితకుమార్, ఆర్.వి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పల్లా నందిని, సారిక గాయిత్రీలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

# గాజువాకలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘం కార్యవర్గ సమావేశం



గాజువాక, జూన్ 24, ప్రభాతవార్త

గాజువాక లయన్స్ క్లబ్లో రాష్ట్ర శిష్టకరణం సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు సూచనలు సలహాలు పాటిస్తూ ముందుకు సాగుదామని, మనలో ఉన్న పేదవాడి ఆరోగ్యం చదువు కోసం మనవంతు కృషి చేద్దామని రాష్ట్ర అధ్యక్షులు అక్కుమహంతి రాజా పిలుపునిచ్చారు. అనంతరం ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న ఉరిటి అనిల్ కుమార్కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 3 లక్షలు అందించినందుకు సిఎం చంద్రబాబుకి మంత్రి కొల్లు రవీంద్రకు రాజాం శాసనసభ్యులు కోండ్రు మురళికి అధ్యక్షులు అక్కుమహంతి రాజా సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు సంఘం తరుపున ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించడమైనది. పూర్తి కార్యవర్గం హాజరై సంఘం పటిష్టత కావాలని ఆకాంక్షిస్తూ మన కులానికి అండగా నిలబడాలని కోరారు. అసోసియేట్ ప్రెసిడెంట్ బద్రి మహంతి వెంకటరావు, ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, కోశాధికారి బెహరా రాదాకుమారి, అడ్వైజరీ కమిటీ చైర్మన్ డబ్బీరు సత్య ప్రసాద్ సబ్యులు నాగుమంత్రి వెంకటేశ్వర రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శేఖరమహంతి హేమ సుందర్, ఉపాధ్యక్షులు బలివాడ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.


# రేపటి డిజిటల్ ప్రపంచానికి సాంకేతిక విద్య బోధన.. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ

ఆరిలోవ జూన్ 24 ప్రభాతవార్త

రేపటి డిజిటల్ ప్రపంచానికి సాంకేతిక విద్యా బోధన న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ (బెంగళూరు) అందిస్తుందని స్కూల్ సహా- వ్యవస్థాపకుడు సిద్ధార్థ మహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరులో అధునాతన సాంకేతిక విద్యా బోధన కోసం కొత్త క్యాంపును ప్రారంభించారు. ఈ కొత్త క్యాంపస్లో 2500 మంది విద్యార్థులు చదువుకునే వీలు కల్పిస్తూ, వెయ్యి మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలు కూడా ఉంటాయని, ఆర్టిఫిషియల్, ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ టెక్స్ ఎంటర్ప్రైజ్ న్యూరో షిప్ వంటి ప్రత్యేక కోర్సులతో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యా విధానాన్ని రూపొందించారన్నారు. న్యూటన్ స్కూల్లో టెక్ పరిశ్రమను నేరుగా తరగతి గదిలోకి తీసుకువస్తూ విద్యార్థుల అభ్యాసం మరింత ఆచార్ణాత్మకంగా టెక్నాలజీ అనుగుణంగా ఉద్యోగులకు సిద్ధంగా ఉండే గ్రాడ్యుయేట్లను తయారు చేయడమే కాకుండా భవిష్యత్తు టెక్ నాయకులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని తెలిపారు. రేపటి డిజిటల్ ప్రపంచాన్ని తీర్చిదిద్దే యువతలో ప్రోత్సహించే సాంకేతిక విద్య బోధన న్యూట్రన్స్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అని తెలిపారు.

# మరో ఉపాధ్యాయుడిని నియమించాలి : ఎంపిపి కారం లక్ష్మి

వి.ఆర్.పురం, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని కుందులూరు గ్రామ పంచాయతీ పరిధిలోగల అతి మారుమూల కొండరెడ్ల గ్రామమైన టేకులూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మరో ఉపాధ్యాయుడిని నియమించాలని, ఎంపిపి కారం లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిపి లక్ష్మి సిపిఎం నాయకులతో కలిసి, టేకులూరు పాఠశాలను సందర్శించారు. ఎంపిపి పాఠశాల సందర్శించేందుకు వచ్చిన విషయం తెలుసుకున్న పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల స్థితి గతులను ఆమెకు వివరించారు. పాఠశాలలో వివిధ తరగతులకు చెందిన 40 మంది విద్యార్థులు ఉన్నారన్నాని, వారికి చదువు చెప్పేందుకు ఒకే ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని చెప్పారు. పాఠశాలలో ఇప్పటికే 40 మంది విద్యార్థులు ఉండగా, ఇంకా పాఠశాలలో చేరాల్సిన పిల్లలున్నారని వారు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన ఎంపిపి విషయాన్ని సంబంధిత ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, పాఠశాలలో మరో ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఆ పార్టీ సీనియర్ నాయకులు సోడి మల్లయ్య, జిల్లా కమిటి సభ్యులు సోయం చిన్నబాబు, మండల నాయకులు పొడియం శ్రీరామూర్తి, పంకు సత్తిబాబు, వడ్లాది రమేష్ పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

చీపురుపల్లి, జూన్ 24 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందజేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు కిమిడి మల్లిక్ నాయుడు అన్నారు. మంగళవారం నాడు చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి బాధితులకు 4.45 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పేద ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ



అండగా నిలుస్తుందని ఇదే నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అర్హులైన వారికి నిధులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మేరకు ముదుదాం మండలం గర్భం గ్రామానికి చెందిన తాటి ఉమాకు 35 వేల రూపాయలు, చీపురుపల్లి మండలం నిమ్మలవలస గ్రామానికి చెందిన పెద్ది సరస్వతికి 74,160 రూపాయలు, మెరకముడిదం మండలం గర్భం గ్రామానికి చెందిన తాడి దమయంతికి 40,900, గరివిడి గ్రామం మంత్రివర్సుకు చెందిన ఎల్ అండ్ టి ధనలక్ష్మికి 50వేల రూపాయలు, గరివిడి మండలం బొండపల్లి గ్రామానికి చెందిన ఉర్లాపు అన్నపూర్ణ దేవికి 45 వేల రూపాయలు, గరివిడి మండలం కొండసంమానికి చెందిన ముద్దుల పైడితల్లికి రెండు లక్షల రూపాయలు చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబాల్లో ఓటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు, దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, చీపురుపల్లి గరివిడి మేరకు ముదుదాం గొర్ల మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ కార్యక్రమాలే ప్రధాన లక్ష్యం

చీపురుపల్లి, జూన్ 24 ప్రభాతవార్త: వాసవి క్లబ్ ద్వారా ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలు చేయడమే ప్రధాన లక్ష్యమని వాసవి క్లబ్ వనిత ఎంటర్‌ప్రైజెస్ ప్రెసిడెంట్ సంతోషి అన్నారు. తమ సంస్థ పరిధిలో మంగళవారం నాడు




చీపురుపల్లిలోని జివిఆర్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా చెప్పులు కుట్టే వారికి చేయూతనందిస్తూ వారికి అవసరమైన నీడ కోసం గొడుగులను సంస్థ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి అమర శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

చీపురుపల్లి, జూన్ 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి జరుగుతుందని చీపురుపల్లి మండలం గొల్లల ములగాము గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గడే సన్యాస అప్పలనాయుడు అన్నారు. మంగళవారం నాడు గ్రామములోని సచివాలయం వద్ద రైతులకు అవసరమైన విత్తనాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రైతు భరోసాకి సంబంధించి అర్హులైన రైతులు అందరికీ కూటమి ప్రభుత్వం నిధులను అందజేస్తుందని ఈ సందర్భంగా వివరించారు. స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రైతు సంక్షేమం కోసం తామంతా కృషి జరుగుతుందన వివరించారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ సత్యనారాయణ, అలమండ నరసింహమూర్తి, గడే సత్యనారాయణ, గడే సీతంనాయుడు, కలిశెట్టి రామునాయుడు, మేకల సత్యం, గంట్యాడ అప్పలనాయుడు, శిరిపురపు సత్యనారాయణ, గొర్లె బోగియ్య, గడే అశిరప్పడు, శనపతి చిన్నంనాయుడు, గుణుపూరు ఆదినారాయణ, గంట్యాడ అప్పలస్వామి, రేగాన దుర్గారావు మరియు వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మానవహక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


గరివిడి, జూన్ 24 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ మానవ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జాతీయ మానవ హక్కుల సంఘ అధ్యక్షులు బొడ్డపాటి దాసు అన్నారు. హక్కులు, చట్టాలపై అవగాహన ద్వారా సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు. మానవ హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సుల్లో భాగంగా గరివిడి పోలీసు కార్యాలయం, శ్రీరాం నగర్ వికలాంగుల పాఠశాలల్లో మానవ హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. అలాగే



బాలకార్మిక వ్యవస్థ కు సంబంధించి మోర్ అల్లాయిస్ పరిశ్రమ యాజమాన్యంకి పలు సూచనలు చేశారు. పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న మోసాలు ఆయన ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో గరివిడి ఎస్సై బి.లోకేశ్వరరావు, మానవహక్కుల మహిళా విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోగాపురపు శ్రీదేవి, రాష్ట్ర మానవ హక్కుల సంఘ గౌరవాధ్యక్షులు బొడ్డపాటి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు వై.మోహనరావు, ఉపాధ్యక్షుడు బోడసింగి పోలీసు, చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బోర సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బుడా పరిధిలో లేఔట్లను గుర్తిస్తున్నాం


బొబ్బిలి, జూన్ 24 ప్రభాతవార్త: బొబ్బిలి పట్టణ అభివృద్ధి సంస్థ పరిధిలో 417 పంచాయతీలలో ఉన్న లేఔట్లను గుర్తిస్తున్నామని బుడా చైర్మన్ లక్ష్మినాయుడు అన్నారు. మంగళవారం స్థానిక బుడా కార్యాలయంలో సాలూరు ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ ప్లాట్లను ఫేజ్ టు డ్రా తీయడానికి విచ్చేసిన సందర్భంగా విలేకరులతో తెలియజేశారు. బుడా పరిధిలో 417 పంచాయతీలు ఉన్నాయని వీటిలో



ఉన్న లేఔట్ గుర్తిస్తున్నామని అన్నారు. ఇకనుంచి బుడా పరిధిలో ఉన్న పంచాయతీలు కార్యదర్శులు అనుమతి ఇవ్వవచ్చని వీటిపై మోనటరింగ్ చేసే ది బుడా ఉంటుందని అన్నారు. ఇకనుంచి అంతా ఆన్లైన్లోనే జరుగుతుందని ఫస్ట్ ఫేజ్‌లో 19 ప్లాట్లు సెకండ్ ఫేజ్‌లో 75 ప్లాట్లు దయ్యం 5000 నుంచి 4900 ఉంటుందని అన్నారు. వీటి అభివృద్ధికి ఫస్ట్ ఫేజ్‌లో 5.5 కోట్లు సెకండ్ ఫేజ్‌లో 3.56 కోట్లు నిధులు మంజూరయ్యాయని అన్నారు. వీటిని వేగవంతంగా తీర్చిదిద్ది లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. బుడా లోగోను స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే ఎస్ కే రంగారావు చేతులమీదుగా విడుదల చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవకుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

బొబ్బిలి జూన్ 24 ప్రభాతవార్త : స్థానిక ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కే రంగారావు, బేబీ నాయన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యకర్తలతో పాటు అభిమానులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని నాయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 100 కేజీల కేక్‌తో



నాయనకు శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటపాటలతో హోరెత్తించి నాయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి తదితర సేవా సంస్థల్లో కార్యకర్తలు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. 200 ప్యాకెట్లు పైచిలుకు రక్తదానం నిర్వహించి నాయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిఎ జెజియుఎ.. కార్యక్రమానికి విశేష స్పందన

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, జూన్ 24 ప్రభాతవార్త : ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డిఎ జెజియుఎ) కార్యక్రమం జిల్లాలో బాగా జరుగుతుందని, గిరిజన ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 15 నుంచి 30 వరకు డిఎ జుగా అవగాహన కార్యక్రమాలను నెరవేస్తున్నామని అన్నారు. గ్రామ/క్లస్టర్ స్థాయి శిబిరాల ద్వారా వివిధ సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో అందించేలా జిల్లా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ నెల 30 వరకు గిరిజనులకు



అవసరమయ్యే అన్ని రకాల కార్డులను, ధ్రువీకరణ పత్రాలను, జన్ ధన్ ఖాతా, పిఎం జెజెబివై, పిఎం ఎస్‌బివై బీమా కవరేజ్, సామాజిక భద్రత పింఛన్లు, ఉపాధిహామీ, పియం విశ్వకర్మ, ముద్ర తదితర జీవనోపాధి పథకాలు, పిఎం యంవివై, ఇమ్యునైజేషన్ తదితర స్త్రీ శిశు సంక్షేమ ప్రయోజనాలను గిరిజన ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. పివిటిజి గృహాలు, గిరిజన గ్రామాలను గుర్తించడం, గ్రామ/ క్లస్టర్ స్థాయి శిబిరాలను నిర్వహించడం, ఆరోగ్యం, ఆహారం, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, వ్యవసాయం, రెవెన్యూ ఇతర విభాగాల సమన్వయంతో కార్యకలాపాలు చేపట్టాలని అన్నారు. ఆధార్‌లో నమోదు కాని వారిని అంగన్వాడీ సిబ్బంది నమోదు చేయించాలని, గ్రామ స్థాయిలో ఈ కార్యక్రమం విజయవంతం కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

వేపాడ, జూన్ 24 ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ ఆదేశించారు. మంగళవారం ఆయన ఆతవ సచివాలయాన్ని సందర్శించి, సిబ్బంది



పనితీరు సమీక్షించి, హాజరు పట్టికను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న రైతు సేవా కేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్‌ను పరిశీలించారు. గ్రామసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## నిక్షయ్ దివాస్ డే రోజు టీబి పేషెంట్లకు పోషకాహారం

సాలూరు, జూన్ 24 ప్రభాతవార్త : సాలూరు ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నిక్షయ్ దివాస్ డే సందర్భంగా ప్రాణదాత ట్రస్ట్ ఇంకా శ్రీనివాస స్టోన్స్ వారు దత్తత తీసుకున్న టీబీ పేషెంట్లకు



పోషకాహారాన్ని అందించారు. ప్రధానమంత్రి టీబి ముక్త భారత్ అభినయ్ ప్రోగ్రాంలో భాగంగా ఒక వ్యక్తి ఒక టీబి పేషెంట్‌ను దత్తత తీసుకుని 6 నెలల నుండి 18 నెలలు పాటు ప్రతినెల పోషకాహారం అందించాలి. అలాగే జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో చాలామంది టీబి పేషెంట్లకు దాతలు ద్వారా పోషకాహారం అందుతుంది. అందులో భాగంగా ప్రభుత్వ వైద్యులు సిబ్బంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించారు. డాక్టర్ మీనాక్షి, సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ లేదు..! మాపోరాటం ఆగదు..!!

శృంగవరపుకోట, జూన్ 24 ప్రభాతవార్త: పరిశ్రమ ఏర్పాటు కాలేదని మాపోరాటం ఆగదని మాసమస్యలు పరిష్కారించకపోతే మాభూములను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని బొడ్డవర ప్రాంతంలో జిందాల్ భూనిర్వాసితులు భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మొదటి నుంచి భూనిర్వాసితుల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కారించాలని కోరుతూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అండగా ఉంటున్న విషయం అందరికీ తెలిసిందే. ఈమేరకు



భూనిర్వాసితులు రఘురాజు ఇంటి వద్ద ముందుగా సమావేశమయ్యారు. అనంతరం భారీ ర్యాలీతో జిందాల్ కార్యాలయం వద్దకు శాంతి యుతంగా నిరసన కార్యక్రమం చేపట్టేందుకు వెలుతుండగా ర్యాలీ నిరసన కార్యక్రమానికి అనుమతి కుదరదని మార్గ మధ్యలో పోలీసులు భారీ ఎత్తున మొహరించండతో ర్యాలీ నిలిపివేశారు. అనంతరం పలువురు భూనిర్వాసితులు మాట్లాడుతూ జిందాల్ పరిశ్రమకు 2007లో జరిగిన భూచట్టం సర్వే కార్యక్రమంలో పరిశ్రమను నిర్మిస్తాం అందరికీ ఉపాధి దొరుకుతుందని కంపెనీలలో వాటాలు ఉంటాయని, షేర్లు కల్పిస్తామని జిందాల్ యాజమాన్యం పలు రకాల హామీలు ఇచ్చారని బలవంతంగా మాభూములను లాక్కున్నారని ఆరోపించారు. ఇప్పుడు మాసమస్యలను పరిష్కారించకుండా మాభూముల్లో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు చేస్తామనడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. ముందు మాసమస్యలు పరిష్కారించాలని ఆతరువాత ఎంఎస్ఎంఇ అభివృద్ధికి మాసహయ సహకారాలు అందిస్తామని భూనిర్వాసితులు తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా మాభూములను మాకు అప్పగించాలని కోరుతూ భూనిర్వాసితులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూనిర్వాసితుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మపాలెం, బొడ్డవర, మెట్టపాలెం, ముషిడిపల్లి గ్రామాల భూనిర్వాసితులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముందుగా డబ్బులు కడితేనే సబ్సిడీ వరి విత్తనాలు

మెరకముడిదాం, జూన్ 24 ప్రభాతవార్త: మండలంలో ఉన్న అన్ని ఆర్‌బికె లో ముందుగా డబ్బులు కట్టి వేలిముద్రలు వేస్తేనే రైతులకి సబ్సిడీ వరి విత్తనాలు ఇస్తున్నారు. అలా కట్టని వారికి తరువాత లోడ్‌లో వరి విత్తనాలు వస్తే ఇస్తామని చెబుతుండడంతో రైతులు ఖంగు తిన్నారు. సన్నకారు, చిన్నకారు రైతులు దగ్గర ముందుగా డబ్బులు లేని పరిస్థితి. గత వైయస్సార్ ప్రభుత్వంలో సబ్సిడీ ధాన్యం ఇచ్చేటప్పుడు రైతులు డబ్బులు కట్టి సబ్సిడీ వరి విత్తనాలను



విడిపించుకునేవారు. అలాంటిది రైతులు ప్రభుత్వం అని చెప్పి ముందుగా డబ్బులు కట్టించుకోవడం ఏమిటని రైతాంగం ప్రశ్నిస్తున్నారు. కావున ప్రభుత్వం రైతులకు మేలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజానీకం ముక్తకంఠంగా కోరుకుంటున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన

జలుమూరు, జూన్ 24 ప్రభాతవార్త: మండలంలోని సంతల బయలు గ్రామములో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం అవగాహన సదస్సును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జలుమూరు వైద్యాధికారి జి.సుజాత ఆదేశాల మేరకు స్టాఫ్ దయేరియా క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. భోజనం ముందు మలవిసర్జన తరువాత చేతులు సబ్బుతో శుభ్రంగా



కడుక్కోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగమని, వేడివేడి పదార్థములు భుజించమని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని బావుల్లో క్లోరినేషన్ చేయడము జరిపారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతను పాటించమని, వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియజేశారు. ఇందులో భాగముగా వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ పద్మావతి, హెచ్‌వి లలితాంబ, హెచ్ ఎస్ చిన్నరాజులు, హెల్త్ అసిస్టెంట్ జె.చిన్నారావు, ఎం ఎల్ హెచ్ పి రూప, ఏఎన్ఎం గంగామణి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు



జలుమూరు, జూన్ 24 ప్రభాతవార్త: మండలంలోని శ్రీముఖలింగేశ్వర స్వామి హుండీని లెక్కించగా రూ.3,32,883ల ఆదాయము వచ్చినట్లు ఆలయ ఈవో మంగళవారం ప్రభాకర్ రావు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ అర్చకులు, సిబ్బంది, పోలీసు వారి సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా సంఘం కొమనాపల్లి వారి సహకారంతో నిర్వహించారు. ఆమదాలవలస ఆలయ ఈవో టి.రవి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం తేదీ 03/03/2025 నుండి 24/06/2025 మధ్యకాలములో 112 రోజులకు గాను స్వామివారి హుండీలో భక్తులు కానుకల రూపంలో సమర్పించుకున్నట్లు తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## చిరుధాన్యాల సాగుపై రైతులు ఆసక్తి కనపరచాలి

పాచిపెంట, జూన్ 24 ప్రభాతవార్త: రైతులు చిరుధాన్యాల సాగుపై రైతులు అధిక విస్తీర్ణాన్ని పెంచే విధంగా ప్రణాళికలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు సూచించారు. ప్రభుత్వం చోడి పంటకు మంచి మద్దతు ధర ప్రకటించిందని రైతులు దళారులను నమ్మి పంటలు వేయొద్దని గొట్టూరు సర్పంచ్ మాదల సింహాచలం అన్నారు. గొట్టూరు రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న పంట వైపు మళ్లుతున్నారని నీటి సదుపాయం లేని మొక్కజొన్న ఆర్థికంగా లాభదాయకంగా ఉండదని దాని స్థానంలో ఎలాంటి ఖర్చులు లేని చిరుధాన్యాలను సాగు చేసుకోవాలని కోరారు. రైతులు ఒకే పంట కాకుండా పలు పంటలు వేసుకోవాలని గట్లు మీద పండ్ల మొక్కలు కూరగాయలు సాగు చేసుకోవాలని



అంతర పంటలు అభివృద్ధి చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం వస్తుందని ప్రకృతి సేద్య పంటలకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని కాబట్టి రైతులు ప్రకృతి సేద్యం దిశగా మళ్లాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన రైతులకు 90శాతం రాయితీపై విత్తనాలు అందిస్తుందని అలాగే కంది పంట చిరు సంచులను ఉచితంగా అందజేస్తుందని కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులు మాట్లాడుతూ 20 మంది వరకు పిఎం కిసాన్ లబ్ధిదారులకు లబ్ధి చేకూరలేదని అలాగే ఈ సంవత్సరం ఉలవ పంటకు మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాలని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు గ్రామ వ్యవసాయ సహాయకులు భారతి కిరణ్ ప్రకృతి సేద్య ఉద్యోగులు సురేష్ అప్పన్న మరియు రైతులు పాల్గొన్నారు.

## 'కాలనీ జాడే లేదు.. స్థానికుల విమర్శ

సాలూరు, జూన్ 24 ప్రభాతవార్త : గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కాలనీలు కాదు ఊర్లు నిర్మిస్తున్నామని కబుర్లు చెప్పి నమ్మించి నట్టేట ముంచిందని జగనన్న కాలనీ నెలిపర్తి లేఔట్ 2 వద్ద 30 ఇళ్లు నిర్మించి ఉంటున్న ప్రజలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కనీసం కాలనీలోకి వెళ్లడానికి అడుగు పెట్టలేని పరిస్థితి అని వాపోతున్నారు. చిన్నపాటి వర్షం పడిన రహదారులు బురదమయం అవ్వడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కాలవలు అలాగే మంచినీటి సదుపాయం లేక కాలనీ లేదు గాడిద గుడ్డు లేదని విసుగుచెందుతున్నారు. ఇదిలా ఉంచితే పట్టాలు పొందిన కొంతమంది ఇక్కడ కొత్తగా ఇల్లు నిర్మించడం కోసం ప్రయత్నం చేసిన ఇల్లు నిర్మించేందుకు సిమెంట్ ఇసుక అలాగే ఇటుక అక్కడకు తేవడానికి వీలు లేకుండా రహదారులు అధ్వానంగా ఉండడంతో వెనుకంజ వేస్తున్నారు. దీనితో ప్రజాసంఘం నాయకులు అనేక సందర్భాల్లో మున్సిపల్ కమీషనర్ ఇంకా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాప్రతినిధులైనా మమ్మల్ని పట్టించుకుని మాకు ఒకదారి చూపెట్టాలని కాలనీ ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

## మత్తులో జీవితాలను చిత్తు చేసుకోవద్దు

చీపురుపల్లి, జూన్ 24 ప్రభాతవార్త : మత్తు పదార్థాలను వాడి ఏ ఒక్కరు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం నాడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా మాదక ద్రవ్యాలను సేవించి




వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు గురై కుటుంబానికి ప్రధాన ఆధారాలను కోల్పోతున్నారని దీని కారణంగా కుటుంబాలు వీధిన పడవలసిన దుస్థితి ఏర్పడుతుందని ఆయన అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడపకూడదని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానంగా ఆటో డ్రైవర్లు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి, సబ్ ఇన్‌స్పెక్టర్ జి.గిరీష్ మరియు సిబ్బంది తోపాటు స్థానిక ఆటో డ్రైవర్లు, ప్రజలు కూడా పాల్గొన్నారు.

## గొటివాడ గ్రామాన్ని సందర్శించిన తహశీల్దార్

కురుపాం, జూన్ 24 ప్రభాతవార్త: మండలంలో గొటివాడ గ్రామాన్ని తహశీల్దార్ జయ అకస్మాత్తుగా సందర్శించారు. మంగళవారం గొడివాడ గ్రామంలో గల 14వ నంబరు పోలింగ్ స్టేషన్, ప్రాథమిక పాఠశాలను, డిఆర్ డిపో సచివాలయంను సందర్శించి వాటి పనితీరు సమస్యలను తెలుసుకున్నారు.



డిఆర్ డిపో ద్వారా నిత్యావసర సరుకులు అందే తీరును ప్రజలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సచివాలయంలో ఉద్యోగుల పనితీరును, అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో డిటి సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి రూ.10వేలు జరిమానా

రామభద్రపురం, జూన్ 24 ప్రభాతవార్త: డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన చిన నేరేళ్లవలసకు చెందిన వ్యక్తికి సాలూరు మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి సోమవారం 10వేలు జరిమానా విధించినట్లు ఎస్సై ప్రసాదరావు తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు తప్పవని హెచ్చరించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

# మీ సేవతో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి ఇసుక

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఈగవర్నెన్స్‌వేదికైన మీసేవా, ఇసుక బుకింగ్ సేవలను ఆన్‌లైన్‌లో ప్రారంభించింది. ఈ కొత్త సేవ వినియోగదారులకు సౌలభ్యమైన, పారదర్శకమైన,సమర్థవంతమైన ఇసుక సరఫరా విధానాన్ని అందిస్తుంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సేవ, పౌరులు ఇంటి నుంచి లేదా కార్యాలయం నుంచి ఇసుకను బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తుంది.ఈ విధానం వ్యక్తిగత వినియోగదారులతో పాటు నిర్మాణ రంగానికి సరఫరా గొలుసును సులభతరం చేస్తుంది. మీసేవా ఇటీవల 20 కోట్ల సఫల లావాదేవీల మైలురాయిని అధిగమించిన సందర్భంలో ఈ కొత్త సేవ ప్రవేశపెట్టింది.ఈ కొత్తఆన్‌లైన్ విధానం ఇసుక బుకింగ్‌ను పూర్తిగా డిజిటలైజ్ చేసి, అక్రమాలు, జాప్యాన్నితగ్గిస్తుంది.ఈ సేవ ద్వారా పౌరులు వాహనం రకం,ఇసుక పరిమాణం, స్టాక్‌యార్డ్ (ఇసుక రీచ్)వినియోగ ప్రయోజనం, డెలివరీ తేదీని ఎంచుకోవచ్చు.ఆన్‌లైన్ చెల్లింపు ద్వారా బుకింగ్ పూర్తి చేసుకోవచ్చు, ఇసుక సరఫరా నేరుగా పేర్కొన్న చిరునామాకు చేరుతుంది.ఈసేవలను సద్వినియోగం చేసుకు నేందుకు వినియోగదారులు సమీపంలోని మీసేవా కేంద్రాన్ని సంప్రదించాలి.

అక్కడ గ్రామీణ స్థాయి వ్యాపారి(విఎల్ఈ) వినియోగదారుని మొబైల్ నంబర్‌తో అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేస్తా రు. నమోదు పూర్తయిన తర్వాత, వినియోగ దారుని డెలివరీ వివరాలు (చిరునామా, ల్యాండ్ మార్క్, జిల్లా, మండలం, గ్రామం లేదా సమీప కాలనీ, పిన్ కోడ్)అందించాలి. అనంతరం వాహనం రకం, ఇసుక పరిమాణం, స్టాక్‌యార్డ్, వినియోగ ప్రయోజనం, డెలివరీ తేదీని ఎంచుకుని, ఆన్‌లైన్ చెల్లింపుతో బుకింగ్‌పూర్తి చేయవచ్చు. వివిధ ప్రభుత్వ,యుటిలిటీ సేవలను అందిస్తూ ప్రజలకు సులభతరమైన సేవలను అందించే మీసేవా, ఇసుక బుకింగ్‌ను చేర్చడంతో తన పరిధిని మరింత విస్తరించింది. ఈ సేవ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్మాణ కార్యకలా పాల్లో నిమగ్నమైన వారికి ప్రత్యేకంగా ఈ ఆన్‌లైన్ సేవ ఉపయోగపడుతుంది.

# లక్షపైగా ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్

## చురుకుగా సాగుతున్న నిర్మాణాలు

## ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం

## రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఇప్పటి వరకు దాదాపు3 లక్షలఇండ్లు మంజూరు చేయగా ఇందులో 2.37లక్షల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందచేశామని,1.03 లక్షల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని వివిధ దశల్లో నిర్మాణ పనులు కొన సాగుతున్నాయన్నారు. మంగళవారం సచివాల యంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ నెల 23వతేదీ వరకు గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ ఎంసి) మినహా రాష్ట్రంలోని95 నియోజకవర్గాలకు గాను 88 నియోజకవర్గాలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ పూర్తైందని,వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని గ్రౌండింగైన ఇండ్లను వీలైనంత త్వరగా బేస్మెంట్ పనులు పూర్తి చేసుకునేలా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల మంజూరు,గ్రౌండింగ్‌లో సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, హనుమకొండ, వికారాబాద్, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మరింత మెరుగు పడాలని, తక్షణమే ఆయా జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని, అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఒక్కో ఇంటి కోసం 40మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తోందని,దీన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులు పొందే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నామన్నారు. బేస్‌మెంట్ పూర్తైయిన తర్వాత లక్షరూపాయలు,గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామన్నారు.ఇంటి స్థలాలులేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2బిహెచ్‌కె ఇండ్లను కేటాయించాలని, మొండిగోడలతో ఉన్న 2బిహెచ్‌కె ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రానిపక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకోవడానికి రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే అందిస్తుం దన్నారు. ప్రధానంగా 2బిహెచ్‌కె అసంపూర్తిగా ఉన్న జీహెచ్ఎంసి, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.

# నేటి నుంచి 29 వరకు

# చేతి వృత్తుల వస్తు ప్రదర్శన, అమ్మకం

## బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల ఉత్సవాల సందర్భంగా చేతివృత్తుల ప్రదర్శనను చేపట్టాలని బిసి సంక్షేమ శాఖ నిర్ణయించింది. నేటి(బుధవారం) నుంచి చేతివృత్తుల వస్తు ప్రదర్శన శాలను ఏర్పాటు చేయనున్నట్టు బిసి సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బోనాల ఉత్సవాల సంధర్బంగా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి 29 వరకు చేతివృత్తుల కళాకారులచే తయారుచేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, విక్రయాన్ని టాంక్ బండ్‌పై గల అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఉన్న గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టిపాత్రలు, గౌడన్నలచే నీరా స్టాల్, మేదరివారు తయారు చేసిన వెదురు వస్తువులు, హ్యాండ్ లూమ్స్ (పోచంపల్లి ఇక్కత్, గద్వాల్, నారాయణపేట్) పూసలవారి సామగ్రితోపాటు ఇతర బిసి వర్గాలచే తయారుచేసిన వస్తువులు దాంతోపాటు తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులచే చేప వంటకాలు, ఇతర భోజన స్టాల్స్ ప్రదర్శించబడనున్నాయి. ప్రదర్శనతోపాటు కొనుగోలుకు అందుబాటులో పెట్టనున్నారు. ప్రదర్శన, అమ్మకం ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు ఉంటుంది. ఇట్టి ప్రదర్శనకు ప్రజలకు ఉచిత ప్రవేశము కల్పించబడింది. రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ హితమైన చేతి వృత్తుల వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ చేయనున్నట్టు తెలిపారు. ఈ ప్రదర్శన విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# ఎమర్జెన్సీ విధించి 50యేళ్లు

## నేటి నుంచి రాజ్యాంగ హత్యా దివస్ అభియాన్: బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహార్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో మాయని మచ్చగా నిలిచిన ఎమర్జెన్సీ విధించి జూన్ 25వ తేదీకి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు జూన్ 25, 26, 27 తేదీల్లో రాజ్యాంగ హత్యా దివస్ అభియాన్‌ను ఘనంగా నిర్వహించనుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, పర్యావరణం ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమ కన్వీనర్ గంగిడి మనోహార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యార్థులు, యువతతో సమావేశాలు, ఎమర్జెన్సీ కాలంలో మీసా చట్టం, డిఐఆర్ కింద జైలు జీవితాన్ని గడిపిన పోరాటయోధులకు బిజెపి నాయకులు సన్మానం చేయనున్నారు. అదే విధంగా, ఎమర్జెన్సీ చీకటి రోజులను గుర్తుచేస్తూ చిత్రమాలిక (ఫోటో ఎగ్జిబిషన్), ప్రదర్శనల ఏర్పాటు జరగనుందని, అదేవిధంగా బిజెవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 మండలాల్లో విద్యార్థి, యువజన సమ్మేళనాలు నిర్వహించనున్నారని తెలిపారు. 1975 జూన్ 25 దేశ చరిత్రలో మరిచిపోలేని చీకటి రోజు అన్నారు. అలహాబాద్ హైకోర్టు ఒక న్యాయపూర్వక తీర్పు ద్వారా ఇందిరాగాంధీ ఎంపిగా అర్హత లేదని తేల్చగా, ఆ తీర్పును జీర్ణించుకోలేక తన పదవిని కాపాడుకోవడానికే, నాటి ప్రధాని ఇందిరాగాంధీ అత్యంత దారుణంగా దేశమంతటా ఎమర్జెన్సీ ని విధించారని తెలిపారు. ఈ నిర్ణయం ఒకవైపు వారి పదవిని కాపాడుకునేందుకు తీసుకున్న స్వార్థపూరిత రాజకీయ ఎత్తుగడగా నిలిచిందని, మరోవైపు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో అతి చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందన్నారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం జూన్ 25న రాజ్యాంగ హత్యా దినంగా పాటిస్తూ, చరిత్రను ప్రజలకు గుర్తుచేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా, అలాగే తెలంగాణలోనూ వివిధ కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా తెలంగాణలో బిజెపి ఆధ్వర్యంలో జరిగే సదస్సుల్లో నేతలు పాల్గొననున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ - హైదరాబాద్ జిల్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ - రంగారెడ్డి రూరల్ జిల్లా,బిజెపి మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ - హన్మకొండ, మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు - కరీంనగర్ జిల్లా, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ - నల్లగొండ జిల్లా, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ - రంగారెడ్డి అర్బన్ జిల్లా, ఎంపి ఈటల రాజేందర్ - ఖమ్మం జిల్లా, ఎంపి ధర్మ పురి అర్వింద్ - మహబూబ్ నగర్ జిల్లా, ఎంపి రఘునందన్ రావు - వికారాబాద్ జిల్లా, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి -మేడ్చల్ అర్బన్ జిల్లా, ఎంపి గోడెం నగేశ్ - పెద్దపల్లి జిల్లా, బిజెఎల్‌పి నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి - యాదాద్రి భువనగరి జిల్లా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ - సిద్దిపేట జిల్లా, ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి - సికింద్రాబాద్, ఎమ్మెల్యే రామారావు పాటిల్ - ఆసిఫాబాద్ జిల్లా, శాసనమండలి సభ్యులు మల్కకొమురయ్య - నిర్మల్ జిల్లా శాసనమండలి సభ్యులు ఏవిఎన్ రెడ్డి - నారాయణపేట్ జిల్లా, బిజెపి తమిళనాడు జాతీయ కో ఇంచార్జ్ పొం గులేటి సుధాకర్ రెడ్డి - రంగారెడ్డి రూరల్ జిల్లా, ఈ సందర్భంగా వివిధ జిల్లాల్లో ఈ నాయకులు పాల్గొని ఎగ్జిబిషన్ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. అదేవిధంగా ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధులను సన్మానించనున్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25, 26, 27 తేదీల్లో మూడు రోజుల పాటు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం కార్యక్రమాలను

# డిప్యూటీ ఇఎన్‌సి శ్రీనివాస్‌కు టెక్నికల్ జాయింట్ సెక్రెటరీగా అదనపు బాధ్యతలు

## నీటిపారుదలశాఖలో పలువురు ఇంజనీర్లకు అదనపు బాధ్యతలు

**హైదరాబాద్,జూన్24,ప్రభాతవార్త:** నీటిపారదలశాఖలో డిప్యూటీ ఇఎన్‌సిగా పనిచేస్తున్న కె.శ్రీనివాస్‌కు రాష్ట్రసచివాలయంలో టెక్నికల్ జాయింట్ సెక్రటరీగా అదనపు బాధ్యతలో పోస్టింగ్ ఇస్తూ నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు. నిజామాబాద్ సిఇగా పనిచేస్తున్న ఆర్ మధుసుధన్ రావుకు కరీంనగర్ నీటిపారుదలశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా,మహబూబ్‌నగర్ ఇరిగేషన్ సర్కిల్ సూపరిటెండెంట్ ఎల్ చక్రధర్‌కు మహబూబ్ నగర్ సిఇగా, భువనగిరి ఎస్ఇ వి.శ్రీనివాస్‌క గజ్వేల్ సిఇగా, ఇఎన్‌సి ఒ అండ్ ఎం కార్యాలయంలో పనిచేసేఆర్ వెంకటరమణకు గజ్వేల్ ఎస్ఇగా,సిద్దిపేట సర్కిల్ ఇఇ రవీందర్‌రెడ్డి, అక్కడే ఎస్ఇగా,వరంగల్ ఎస్ఇ మహబూబ్‌బాద్ ఎస్ఇగా,సంగారెడ్డి బివి రాజేంద్రప్రసద్ మెదక్ సర్కిల్ ఇంజనీర్‌గా భువగిరి డివిజన్9 ఇఇ గజ్వేల్ ఎస్ఇగా గజ్వేల్ డిప్యూటీ ఇఇ ఉమా మహేశ్వరావుకుడిప్యూటిసూపరిటెండెంట్ గజ్వేల్‌లో అదనపు బాధ్యతలుఇచ్చారు.విద్యా సుమన్(గజ్వేల్), చాకూర్(జగిత్యాల)నవికాంత్ (సూర్య పేట్)ఇఇలుగా అదనపు బాధ్యతలు ఇచ్చారు.

# 'కాళేశ్వరం'అతిపెద్ద కుంభకోణం

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు



**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలోనే కాళేశ్వరం ప్రాజెక్టు అతిపెద్ద కుంభకోణమని కాగ్ రిపోర్టు చెబుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ కేబినెట్ మీటింగ్ అట్టహాసంగా జరిగింది, కానీ వారం రోజుల పాటు సుదీర్ఘ ప్రిపరేషన్ తర్వాత జరిగిన ఆ సమావేశంలో తేల్చింది ఏమీలేదన్నారు. నిర్ణయాలు ఏవీ లేవని, అసలు ఆ కేబినెట్ మీటింగ్ ఎందుకు పెట్టారన్నదే సందేహంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దశదిశ కరువైందన్నారు. రైతుభరోసా పేరిట రైతుల ఖాతాల్లో మొత్తం డబ్బులు జమ చేశామని చెప్పుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుని సమావేశాన్ని ముగించారని మండిపడ్డారు. అసలు ఆరు గంటల పాటు చర్చించిన అంశాలు ఏమిటో ప్రజలకు చెప్పడం లేదని, రైతు భరోసా పైసలు గత మూడు విడతలు ఎగ్గొట్టారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కోర్టు మొట్టికాయలు వేస్తుందేమోననే భయంతో, పోటీకి అభ్యర్థులు దొరకరన్న ఆందోళనతో రైతు భరోసా పేరిట హడావుడిగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేశారని అన్నారు. గతంలో కెసిఆర్ రూ.10 లక్షల కోట్ల అప్పు చేశారని విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు సిఎం పదవిలోకి వచ్చాక అదే దారిలో కొనసాగుతూ, కెసిఆర్‌ను మించిపోయే స్థాయిలో ప్రజలపై అప్పుల భారం పెడతారేమోనన్న అనుమానం కనపడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి విషయంలో సిఎం రేవంత్ రెడ్డి సిబిఐ విచారణ ఎందుకు కోరడం లేదు? అని ప్రశ్నించారు. ఒకవైపు అవినీతి విచారణ కోసం ఘోష్ కమిషన్‌ను నియమించినట్టుగా పబ్లిక్‌కి చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, 18 నెలలు గడిచినా, ఆ కమిషన్‌కి ఆధారాలు ఇవ్వలేకపోయిన దురదృష్టకరమైన స్థితిలో ఉందన్నారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వ అధికారుల ఇళ్లలో ఎలాంటి అక్రమాస్తులు దొరికాయో ప్రజలందరికీ తెలిసిన విషయమే. ఒక అధికారి నూనె శ్రీధర్ వద్ద రూ.200 కోట్లు.. హరిరామ్ అనే ప్రాజెక్టు ఈఎన్‌సి వద్ద రూ.500 కోట్ల అక్రమాస్తులు బయటపడినప్పుడు, అధికారులే ఈ స్థాయిలో దోచుకున్నారంటే అటు అధికారుల నియామకానికి, ముఖ్యమైన నిర్ణయాలకు బాధ్యత వహించినవారు ఎంత దోచుకున్నారో ప్రజలు ఊహించుకోవచ్చు. బిఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు కాళేశ్వరంలో అవినీతి లేదు అని నిస్సిగ్గుగా తేల్చేస్తే, కాగ్ రిపోర్ట్ మాత్రం వారిని బొక్కబోర్లా పడేసిందన్నారు.

# కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలి

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టండి

## ఇకపై ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తా

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** ప్రజల జీవితాల్లో శాశ్వత ప్రభావం చూపేలా కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు కలెక్టర్‌లను కోరారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కలెక్టర్లు తమ జిల్లాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇకపై ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వన మహోత్సవం, ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం,ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ విస్తరణ, భూ భారతి, సీజనల్ వ్యాధులు , టిబి ముక్త్ భారత్, వైద్య కళాశాలల అవసరాలు మొదలైన వాటి పురోగతిని సమీక్షి ంచారు. రెవెన్యూ, గృహనిర్మాణం, ఆరోగ్యం, వ్యవసాయం, అటవీ శాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షి ంచి, మంజూరు ప్రక్రియను జారీ చేయాలని కలెక్టర్లను ప్రధాన కార్యదర్శి కోరారు. మంజూరు చేయబడిన అన్ని ఇళ్ల పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా, జిల్లా పర్యవేక్షణ సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని, సంబంధిత విభాగాలతో జిల్లాలో సమర్థవంతంగా సమీక్షి ంచా లని కలెక్టర్లకు సూచించారు. వనమహోత్సవంలో మంచి నాణ్యత గల మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉన్నాయా లేదా అనే విషయాలను నిర్ధారించుకోవాల్సిన అవసరాన్ని ఆయన తెలిపారు, ముఖ్యంగా పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని, మొక్కల మనుగడను పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్ని విభాగాలను కలుపుకుని మొక్కల పెంపకం చేపట్టడానికి లక్ష్య విధానాన్ని సూచించారని, జిల్లాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతూ, తగినంత పరిమాణంలో ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రత్యేక అధికారులు తమ జిల్లాల్లోని ఎరువుల షాపులను సందర్శించి పరిస్థితిని సమీక్షి ంచాలని ఆయన అన్నారు. ఆయిల్ పామ్ విషయంలో, ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని చేపట్టడానికి వారి జిల్లాల్లో పెద్ద ప్రాంతాలను గుర్తించాలని అలాగే రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్లను కోరారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన రెవెన్యూ సదస్సులో 8 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. దరఖాస్తులను వ్యక్తిగతంగా పర్యవేక్షి ంచి, మానవీయ దృక్పథంతో వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన సూచించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో వ్యాపించే వ్యాధులపై కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సిఎస్ కోరారు. టిబి ముక్త్ భారత్ అభియాన్‌పై, జిల్లా కలెక్టర్లు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, డిఎంహెచ్‌ఓలు, హాస్పిటల్ సూపరింటెండెంట్లు, రెడ్ క్రాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్లతో కూడిన కన్వర్జెన్స్ సమావేశాన్ని కూడా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సూచించారు. ముఖ్యంగా వైద్య కళాశాలల అవసరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి నదీమ్ అహ్మద్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జె చోంగ్తు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, పిసిసిఎఫ్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సిఓఇల్లో తాత్కాలిక పద్ధతిలో అధ్యాపకుల నియామకం

## 27, 28న ఇంటర్వ్యూలు: గురుకుల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న సీవోఈ బ్రాంచ్‌ల్లో ఐఐటీ-జెఇఇ, నీట్, సిఎంఏ-క్లాట్‌లో శిక్షణ ఇవ్వడానికి అర్హత, అనుభవం కలిగిన నిష్ణాతులైన అధ్యాపకుల నుండి తాత్కాలిక పద్ధతిలో పని చేయుటకు దరఖాస్తు లను స్వీకరించనున్నట్టు ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిణి మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. తగిన అర్హతలుగల అభ్యర్థులు ఈ నెల 27, 28తేదీల్లో ఆయా కాలేజీల యందు రాత పరీక్ష, డెమో, ఇంటర్వ్యూలకు తమ అర్హత పత్రాలతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సొసైటీ సెక్రటరీ సూచించారు. ఈ నెల 27న గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు గౌలిదొడ్డి, హైదరాబాద్ నందు 28న బాటనీ, జువాలజీ, సిఎంఏ, క్లాట్ సబ్జెక్టుల వారికి నార్సింగి, హైదరాబాద్ నందు రాత పరీక్ష డెమో, ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని తెలిపారు. ఎంపిక కాబడిన వారికి, వారి అను భవం ఆధారంగా గంటకు గరిష్టంగా రూ:650/వరకు గౌరవ వేతనం ఇవ్వబడుతుందని, ఎంపిక కాబడిన కాలేజీల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పని చేయవలసిఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు హెల్ప్‌లైన్ నంబర్ 040-23391598 లో సంప్రదించాలని సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి ప్రకటనలో పేర్కొన్నారు.

## చెరువులు.. నాలాలు కబ్జాకు గురైతే..

# 8712406899కు సమాచారమివ్వండి

## నగర ప్రజలకు హైడ్రా విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 24,ప్రభాతవార్త:** నగరంలో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెంట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) చర్యలు తీసుకుంటోంది. ఈక్రమంలో మొదటి విడతగా నగరంలోని 6చెరువుల పునరుద్ధరిస్తోంది. నగరానికి వరద ముప్పు తప్పించాలంటే గొలుసుకట్టు చెరువులు కీలక పాత్ర పోషిస్తాయి. మీ పరిధిలో చెరువులు, నాలాలు కబ్జాకు గురవుతుంటే ఆ సమాచారాన్ని హైడ్రా వాట్సాప్ నంబరు 8712406899కు పంపాలని విజ్ఞప్తి చేస్తోంది. ఫొటోలతో పాటు.. ప్రాం తాలను తెలియజేసే లొకేషన్ను షేర్ చేయమంటోంది. అలాగే కమిషనర్ హైడ్రా పేరిట ఉండే ట్విట్టర్(ఎక్స్),ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్లలో కూడా సమాచారం అం దజేయాలని కోరుతోంది. 7207923085 నంబరు ద్వారా నేరుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి కూడా సమాచారం పంపాలని విజ్ఞప్తి చేస్తోంది.



# నిర్మల్ జిల్లాలో ఎసిబికి చిక్కిన పంచాయితీ కార్యదర్శి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా గొడిశిరియాల గ్రామ పంచాయితి కార్యదర్శి మార్టి శివకృష్ణ మంగళవారం నాడు స్థానికంగా ఒక వ్యక్తి నుం చి 12 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కాడు. గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు, కొత్తగా కట్టిన ఇంటికి నంబర్ ఇచ్చేందుకు ఒక వ్యక్తిని శివకృష్ణ 12 వేల రూపాయలు లంచం అడగగా బాధితుడు దీనిపై ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన ఎసిబి అ ధికారులు మంగళవారం ఉదయం పక్కాగా వ్యవహరించి శివకృష్ణను పంచాయితీ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అ నంతరం నిందితుడిని అరెస్టు చేసి లంచం సొమ్మును జప్తు చేశారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.

# రాష్ట్రంలో అద్భుతమైన ప్రజాపాలన సాగుతోంది: మహేష్‌కుమార్ గౌడ్



మంగళవారం మహేష్‌కుమార్ గౌడ్ రచించిన వ్యాసాల సంకలాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం రేవంత్,డి.సిఎం భట్టి తదితరులు

**హైదరాబాద్, జూన్ 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అద్భుతమైన ప్రజా పాలన సాగుతోందని ఎఐసిసి మనకు ఇస్తున్న సూచనల మేరకు అనుజున్ లక్ష్యాల మేరకు పని చేస్తున్నామని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మహేష్‌కుమార్ వ్యాసాల సంకలనం విధ్వంసం నుంచి వికాసంవైపు పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ఉపమ్యుమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. టిపిసిసిచీఫ్ మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా ఉండే విదంగా పాలన సాగుతుందని అన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా చేస్తున్నాని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి వర్గం అబ్బుతమైన ఆలోచనలతో చేస్తున్నారని కొనియాడారు.ఎఐసిసి ఇచ్చిన జైబాపు జై భీమ్ సంవిధాన్, సంస్థాగత నిర్మాణం తదితర కార్యక్రమాలను రాష్ట్రంలో చాలా బాగా అవుతున్నాయని ఎఐసిసి నేతలు అభినందించారని గుర్తుచేశారు.మనం కూడా రాష్ట్రంలో సంస్థాగత నిర్మాణం పకడ్బందీగా చేపట్టాలని కోఆరు. అందుకు అందరూ పని చేయాలని సూచించారు.గ్రామాలలో ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేపట్టాలని అన్నారు రైతు భరోసా ఒక మంచి కార్యక్రమం ఇది గతంలో ఎన్నడూ లేని విదంగా 9 రోజులలో 9 వేల కోట్లు రైతులకు ఇవ్వ దం జరిగింది.ఈ రోజు అన్ని ప్రాంతాలలో పెద్దఎత్తున ఉత్సవాలు ఘనంగా చేయాలని అన్నారు,

# కాంగ్రెస్ పాలన భేష్: జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూన్24,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పాలన భేషుగ్గా ఉందంటూనే పాలనపై పలు సంచలనవ్యాఖ్యలు చేశారు పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ భేటీలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లా డారు. తెలంగాణలోకాంగ్రెస్ ప్రభుత్వ పాలన బీఆర్ఎస్‌పాలన కంటే గొప్పగాఉందనికొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలుసంతోషంగా ఉన్నారని, అయితే కార్యకర్తలు మాత్రం అసంతృప్తితో ఉన్నారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత ఏది?

## బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. ఎస్. ప్రకాష్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రాజకీయ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలపై ఏదైనా స్పష్టమైన ప్రకటన వస్తుందేమనని ఎదురు చూశారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కీలక అంశంపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరం అని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.ఎస్. ప్రకాష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో పాలనను నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం అని మరో సారి రుజువు చేసుకుందన్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల అంశం హైకోర్టు పరిధిలో విచారణలో ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం మరో నెల రోజుల గడువుకోరడం, ఎన్నికల కమిషన్ మాత్రం రెండు నెలలు కావాలని అభిప్రాయపడటం జరిగిందన్నారు. కానీ ఈ గడువులన్నింటి పట్ల ప్రజల్లో నమ్మకం పూర్తిగా పోయిందన్నారు. ఒక్క నెలైనా, రెండు నెలలైనా ఎంత గడువు ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ఎన్నికలు నిర్వహిస్తుందనే విశ్వాసం ప్రజల్లో లేదన్నది స్పష్టమైందని అన్నారు.

# చక్కెరతో ఎన్నో రకాల ఉపయోగాలు



నిత్య జీవితంలో చక్కెర పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే కేవలం ఆహార పదార్థాల్లోనే కాకుండా ఇతరత్రా వివిధ సందర్భాలలో చక్కెరను ఎన్నో రకాలుగా ఉపయోగించవచ్చు. తెలుసుకుందాం..

**మరకలు మాయం..** చేతులకు గ్రీజు అంటుకున్నప్పుడు ఒక్కోసారి ఎంత కడిగినా వదలదు. అలాంటప్పుడు లిక్విడ్ హ్యాండ్‌వాష్‌లో కాస్త చక్కెర వేసి ఆ మిశ్రమంతో చేతుల్ని శుభ్రం చేసుకుంటే నగ్రీజు మరకలు పోతాయి. ఇక మనం గార్డెన్‌లో పని చేస్తున్నప్పుడు దుస్తులకు మట్టిఅంటుకోవడం సహజం.దీన్ని సులభంగా వదిలించుకోవాలంటే గోరువెచ్చటి నీటిలో కాస్త చక్కెర వేసి పేస్ట్‌గా కలుపుకోవాలి. దీన్ని మరక ఉన్న చోట పూసి గంట పాటు పక్కన పెట్టాలి.ఆ తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుంది,



**వెండి వస్తువులు మెరవాలంటే....** ఉప్పు గాలి, నీరు కారణంగా వెండి వస్తువులు కొన్ని రోజులకు మెరుపును కోల్పోతాయి. మరి, అలాంటి వాటిని తిరిగి మెరిపించడానికి చక్కెర ఉపయోగపడుతుంది. ఇందుకోసం.. ఒక పాత్రలో మూడు టేబుల్ స్పూన్ల చక్కెర తీసుకొని అందులో టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ వేసి చక్కెర కరిగేంత వరకు బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని వెండి వస్తువులు కడగడానికి ఉపయోగిస్తే సరి. అవి తళతళా మెరిసిపోవడం ఖాయం.



**దుర్వాసనను పోగొట్టడానికి.....** మిక్సీ జార్లు, కాఫీ గ్రైండర్స్, ఇతర డబ్బాలు.. వంటివన్నీ ఎక్కువ రోజులు వాడకుండా మూతపెట్టి అలాగే ఉంచడం వల్ల కొన్ని రోజులకు వాటి నుంచి అదో రకమైన వాసన వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు ఆ వాసనను తొలగించడానికి చక్కెర బాగా ఉపయోగపడుతుంది. ఇందుకోసం కాఫీ గ్రైండర్స్, మిక్సీ .జార్ల.. వంటి వాటిలో పావు కప్పు చక్కెర వేసి కాసేపు గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల అందులోని వాసనను చక్కెర గ్రహిస్తుంది. ఇక ఇతర డబ్బాల విషయంలో అయితే ఒక టీస్పూన్ చక్కెరను వాటిలో వేసి మూత పెట్టాలి, తిరిగి ఆ బాక్సులను ఉపయోగించుకునే ముందు శుభ్రంగా కడిగితే వాటి నుంచి ఎలాంటి వాసన రాకుండా ఉంటుంది.

**తుప్పు వదలగొట్టండిలా..** సామాన్లకు పట్టిన తుప్పును వదలగొట్టే శక్తి చక్కెరకు ఉంది. ఒక నిమ్మకాయ రసాన్ని తీసుకొని అందులో మూడు టేబుల్‌స్పూన్ల చక్కెర వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తుప్పు పట్టిన వస్తువులపై వేసి కడిగితే అవి సులభంగా శుభ్రపడతాయి.

**ఫ్లోర్‌పై మరకలు పడ్డాయా?...** టైల్స్ పై ఏదైనా మరక పడితే అంత సులభంగా వదలదు. అలాంటప్పుడు ఆ మరకను చక్కెరతో శుభ్రపరిస్తే సరి. ఇందుకోసం ఒక గిన్నెలో నాలుగు టేబుల్‌స్పూన్ల వెనిగర్, కొద్దిగా చక్కెర తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమంలో దూదిని ముంచి, మరక ఉన్న చోట రుద్దాలి. అంతే మరక ఇట్టే వదిలిపోతుంది.

**మరిన్నీ...**
- ఉల్లిపాయలు కట్ చేసిన తర్వాత చేతులకు అంటుకున్న వాసన పోవాలంటే.. టేబుల్‌స్పూన్ చక్కెరకు టీస్పూన్ లిక్విడ్ హ్యాండ్‌వాష్ కలిపి ఆ మిశ్రమంతో చేతుల్ని రుద్దుకోవాలి. ఫలితంగా చేతుల నుంచి వాసన రాకుండా జాగ్రత్తపడచ్చు.
- మూడు టేబుల్ స్పూన్ల చక్కెరకు టేబుల్ స్పూన్ బేకింగ్ పౌడర్ కలిపి కొన్ని నీళ్ల పోసి చిక్కగా చేసుకోవలి. ఈ మిశ్రమంతో పాత్రలను శుభ్రం చేస్తే అవి మరింతగా శుభ్రపడతాయి. ఇది సహజసిద్ధమైన డిటర్జెంట్‌లా పనిచేసి వాటిని మెరిపిస్తుంది. ◻

# ఆమె టాటూలు దేశ, విదేశాల్లో..



టాటూ.. ఇది మనకు ట్రెండ్ కావచ్చు. కానీ మధ్యప్రదేశ్ లాల్పూర్ ప్రాంతంలో నివసించే బైగా ఆదివాసీ తెగలో ఇదొక సంప్రదాయం. అక్కడ ఎనిమిదేళ్ల దాటిన ప్రతి అమ్మాయీ ఈ పచ్చబొట్టు పొడిపించుకోవడం అనవాయితీ! అంతేకాదు.. దీన్ని తమ అందానికి ప్రతీకగా, విలువైన ఆభరణంగా భావిస్తుంటారు అక్కడి మహిళలు. అయితే ఇది ఒకప్పటి మాట.. ఇప్పుడు అదే గిరిజన గ్రామానికి వెళ్తే ఈ టాటూ వేయించుకునే అమ్మాయిలు చాలా అరుదుగా కనిపిస్తారు. అక్కడ ఈ సంప్రదాయ కళ క్రమంగా అంతరించిపోయింది. అయితే ఈ కార్యక్రమాన్ని జీర్ణించుకోలేకపోయింది టాటూ ఆర్టిస్ట్ మంగళ బాయ్. ఈ విధంగానే ఈ కళకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కంకణం కట్టుకున్న ఆమె.. తన టాటూ జాతీయ, అంతర్జాతీయ ఎగ్జిబిషన్లలో ప్రదర్శిస్తోంది. అలా ఇటీవలే 'సిడ్నీ యూనివర్సిటీ" లో జరిగిన ఓ గ్లోబల్ ఎగ్జిబిషన్‌లో వీటిని ప్రదర్శించి అంతర్జాతీయంగా పాపులారిటీ సంపాదించుకుంది మంగళ.

ఒకప్పుడు మధ్యప్రదేశ్‌లోని మారుమూల గిరిజన గ్రామమైన లాల్‌పూర్‌కు వెళ్తే.. 'బైగా టాటూ' వేయించుకున్న మహిళలు, బాలికలే కనిపించేవారు. అక్కడి మహిళలకు మాత్రమే అబ్బిన ఈ కళను తర్వాత తరాల వారు స్వీకరించేవారు. 'గోద్నా'గా పిలిచే ఈ టాటూ ఆర్ట్ వేయించుకోవడాన్ని అక్కడి వారు ఓ ఆచారంగా భావించే వారు. కానీ ప్రస్తుత పరిస్థితులు. అక్కడ కనిపించడం లేదు.

**అమ్మ స్ఫూర్తితో...** సాధారణంగా టాటూ అంటే మనకు తెలిసింది మోడ్రన్ ఆర్టే. పేర్లు అక్షరాలు, గుర్తులు, వివిధ తన ఇష్టాయిష్టాలు, అభిరులచుల్ని ఇది ప్రతిబింభిస్తుంది. అయితే బైగా టాటూ ఆర్ట్ ఇందుకు భిన్నం ఈ సంప్రదాయ పచ్చబొట్టులో ఆధునికతకు చోటు లేదు. అక్కడి సంప్రదాయాల్ని ప్రకృతిని ప్రతిబింబించేలా ఈ టాటూలు సంప్రదాయం ఈ క్రమంలో 10 ఏళ్ల మధ్య వయసున్న అమ్మాయిల నుదుటిపై వి-ఆకృతిలో తొలి పచ్చబొట్టు పచ్చిబొట్లు పొడిపించుకుంటారు. ఇది తాను బైగా తెగకు చెందిన అమ్మాయినన్న గుర్తుంపు తెచ్చిపెడుతుంది ఆపై వయసు పెరుగుతున్న కొద్దీ మెడ, చేతులు, కాళ్లు, వీపు, ఛాతీ.. ఇలా ఆయా శరీర భాగాల్ని ఈ టాటూ ఆర్ట్‌తో నింపేస్తుంటారు. అది కూడా పశుపక్ష్యాదులు జలచరాలు, చెట్లు ఇలా వాళ్ల వేయించు కునే డిజైన్లన్నీ ప్రకృతిని ప్రతిబింబించేలా ఉంటాయి ఇలా చిన్న వయసులోనే తన తల్లి శాంతి బాయ్ ఇక్కడి అమ్మాయిల మహిళల శరీరాలపై బైగా టాటూలు తీర్చదిద్దడం ఆసక్తిగా గమనించేది మంగళ కొన్నిసార్లు ఈ కల తన తల్లికి సహాయపడేదికూడా. తల్లీ స్ఫూర్తితో ఏడేళ్ల వయసులోనే ఈ కథతో ప్రేమలో పడిపోయిన ఆమె తాను కూడా బైగా టాటూల్ని వేయడం ప్రారంభించింది.



**పేపర్లు, కాన్వాస్లపైనా..!** సాధారణంగా బైగా టాటూలంటే శరీరం పైనే వేసుకుంటారు. కానీ వీటిని పేపర్లు పెద్ద పెద్ద కాన్వాస్‌లకూ విస్తరించింది మంగళ. 'అమ్మ మా గ్రామంలోని మహిళలు, బాలికలకు బైగా టాటూలు వేస్తుంటే ఆసక్తిగా గమనించేదాన్ని ఈ క్రమంలోనే నేనూ ఈ కళను నేర్చుకున్నా. ఏడేళ్లకే నేనూ నీడిల్ పట్టుకొని పచ్చబొట్టు పొడవడం ప్రారంభించా. నాకు పదకొండేళ్లున్నప్పుడు అమ్మ ఈ కళలో మరింత బిజీగా మారిపోయింది. స్థానికంగా జరిగే వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో ఈ కళను ప్రదర్శించాలంటూ అమ్మకు ఆహ్వానాలు అందేవి. అంతేకాదు. దేశవ్యాప్తంగా ఆయా మ్యూజియంలలోనూ తన ఆర్ట్‌ను ప్రదర్శించేది అమ్మ. ఈ క్రమంలో నేను అమ్మకు సహాయపడేదాన్ని. తను శరీరంపై వేసే టాటూ డిజైన్లను నేను పేపర్లు, కాన్వాస్‌లు, గోడలపై తీరిసచదిద్దేదాన్ని. అలా ఓ సారి పదిహేను అడుగుల పెద్ద కాన్వాస్‌పై నేను వేసిన టాటూ ఆర్ట్‌ని సిడ్నీ విశ్వవిద్యాయలంలో ప్రదర్శించా. దేశం దాటి వెళ్లడం అదే తొలిసారి కావడంతో కాస్త నెర్వస్‌గా ఫీలయ్యా. కానీ అక్కడ నా కళకు మంచి గుర్తింపొచ్చింది. దాంతో నాలో ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. అంటోన్న మంగళ. తాను టాటూల్ని దేశ, విదేశాల్లో జరిగే ఎగ్జిబిషన్లు, మ్యూజియంలలో ప్రదర్శిస్తూ ఈ కళ గొప్పతనాన్ని, బైగా తెగ సంస్కృతీ సంప్రదాయాల్ని విశ్వవ్యాప్తం చేస్తోంది. అంతేకాదు ఆమెతో బైగా టాటూ వేయించు కోవడానికి ఎంతోమంది విదేశీ మహిళలు ముచ్చటపడుతుంటారు. వాటికి సంబంధించిన ఫొటొలు, వీడియోల్నీ ఇన్‌స్టాలో పోస్టుంటుంది మంగళ. ఇటీవలే సిడ్నీ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన ఓ ఎగ్జిబిషన్‌లో తన బైగా టాటూ ఆర్ట్‌ని ప్రదర్శించి మరోసారి అందరి దృష్టినీ ఈ కళనే ఊపిరిగా భావించి తిరిగి దీనికి గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తోన్న ఈ టాటూ ఆర్టిస్ట్ ఈ ఏడాది 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా యంగ్ విమెన్ అఛీవర్ అవార్డును గెలుచుకుంది. ◻

# వర్షాకాలంలో వ్యాధులు రాకుండా !

తొలకరితో వాతావరణం కాస్త చల్లబడింది. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఈ కాలంలో గాలిలోని అధిక తేమ వల్ల హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఇది మన రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపి వివిధ రకాల వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.



**విటమిన్-డి' లోపం ..** ఎముకల దృఢత్వానికి విటమిన్ 'డి' చాలా అవసరం. మరి, ఈ విటమిన్ పొందాలంటే ఉదయాన్నే లేలేత ఎండలో కాసేపు నిలబడాలి. అయితే ఈ కాలంలో ఆకాశం మబ్బులు పట్టడం వల్ల ఉదయాన్నే ఎండ వచ్చే రోజులు తక్కువ. ఫలితంగా శరీరానికి సరిపడా విటమిన్ 'డి' అందకపోవడం వల్ల కూడా వివిధ రకాల వ్యాధులు దాడిచేయచ్చు. అందుకే ఈ కాలంలో సూర్యరశ్మి లేకపోయినా విటమిన్-డి కోసం ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకోవాలి. ఈ విటమిన్ అధికంగా లభించే చేపలు, గుడ్లలోని పచ్చసొన, పుట్టగొడుగులు, ఛీజ్, కమలాఫలం..వంటి ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. మరీ అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్స్ కూడా వాడచ్చు.



**దోమల నుంచి రక్షణకు ...** వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువ! వీటి కారణంగా మలేరియా, డెంగ్యూ, చికన్‌గునియా.. వంటి వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో వీటి బారిన పడకూడదంటే ఇంట్లో దోమల బెడద లేకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో ఇంట్లోని చెత్తను ఎప్పటిప్పుడు తొలగించడం, ఆరుబయట నీళ్ల నిలవకుండా జాగ్రత్తపడడం, ఇంటి చుట్టూ క్రిమిసంహారకాలను స్ప్రే చేయడం, తులసి-బంతి-లావెండర్.. వంటి మొక్కలను ఇంటి చుట్టూ కుండీల్లో పెంచుకోవడం, ఇంట్లో అక్కడక్కడా కొన్ని అత్యవసర నూనెలు, కర్పూరం, వంటివి ఏర్పాటుచేయడం వల్ల దోమల బెడదను తగ్గించుకోవచ్చు.



**ఆహారం విషయంలోనూ.!......** బయట వర్షం పడుతుంటే. వేడివేడి స్నాక్స్‌పైకి మనసు లాగడం సహజమే. అయితే వీటిని మరీ ఎక్కువగా తినడం, బయటతయారుచేసే వాటికి ప్రాధాన్యమివ్వడం.. వల్ల అజీర్తి, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటివి ఇంట్లోనే పరిశుభ్రంగా తయారుచేసుకొని తినడం మంచిది. అది కూడా మితంగానే! పైగా ఈ కాలంలో జీర్ణక్రియ నెమ్మదిగా సాగుతుంది కాబట్టి తేలిగ్గా జీర్ణమయ్యే కాయగూరలు, సూప్స్, బ్రెడ్, పెరుగన్నం.. వంటివి తీసుకోవడం మంచిది. వీటితో పాటు మరిగించి చల్లార్చిన నీళ్ల తాగడం, తాజా కాయగూరలు-పండ్లు, ఆకుకూరల్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. తద్వారా ఆరోగ్యంగా ఉండచ్చు.

**సీజనల్ అలర్జీలకు దూరంగా..!** వాతావరణంలోని మార్పుల వల్ల జలుబు, దగ్గు..వంటి సీజనల్ సమస్యలు తలెత్తడం సహజం. అయితే ఆస్తమా వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలున్న వారిలో ఇవి మరింత ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఒక్కోసారి ఇంట్లో ఉండే కంటికి కనిపించని క్రిమికీటకాలు కూడా ఇలాంటి సీజనల్ అలర్జీలకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. కాబట్టి వీటి బారిన పడకుండా ఉండేందుకు..ఇంట్లోని గాలిని శుద్ధి చేసే మొక్కల్ని పెంచుకోవాలి. మనీ ప్లాంట్, స్నేక్ ప్లాంట్, పీస్ లిల్లీ, స్పైడర్ ప్లాంట్.. వంటివి మేలు చేస్తాయి. అలాగే డాక్టర్ సలహా మేరకు ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవడం, రోగనిరోధక శక్తిని పెంచే డ్రైఫ్రూట్స్ 'సి' విటమిన్ ఎక్కువగా ఉండే పదార్థాలు, పెరుగు, ఆకుకూరలు, మొదలైనవి తీసుకోవడం, ఆవిరి పట్టడం..వంటివి క్రమం తప్పకుండా పాటించడం వల్ల ఇలాంటి సీజనల్ అలర్జీలకు దూరంగా ఉండచ్చు. వర్షాకాలంలో అంటేనే వ్యాధుల కాలం. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అప్పుడప్పుడూ పలు అనారోగ్యాలు తలెత్తుతూనే ఉంటాయి. అలాగని వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదిస్తే తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే ఆయా అనారోగ్యాల్ని నయం చేసుకోవచ్చు. ◻

# చిన్న వయసులోనే వార్ధక్యపు ఛాయలా?

మనం రోజూ తీసుకునే ఆహారంలో కొన్ని పదార్థాలు చర్మానికి చక్కని ప్రయోజనాలు చేకూరిస్తే.. మరికొన్ని మాత్రం హాని కలిగిస్తుంటాయి. ఫలితంగా చర్మం మీద సన్నని గీతలు ముడతలు ఏర్పడడం, పొడిబారిపోవడం, నిర్జీవంగా తయారవడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ క్రమంలో చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలంటే మనం తీసుకునే ఆహారం విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..



**చక్కెరలు తగ్గించాలి..** బయట దొరికే జ్యూస్‌లు, మిల్క్‌షేక్స్.. వంటి చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోవడం వల్ల హార్మోన్ల అసమతుల్యత, చర్మం ముడతలు పడటం వంటి సమస్యలు ఎదురవుతాయి. యవ్వనంలోనే వయసు పైబడిన ఛాయలు కనిపిస్తాయి. కాబట్టి బయట దొరికే వాటికి బదులు ఇంట్లోనే వీటిని ఆరోగ్యకరమైన రీతిలో తయారు చేసుకోవడం మంచిది.

**పాల సంబంధిత ఉత్పత్తులు...** పాలు, పాల సంబంధిత ఉత్పత్తుల నుంచి ప్రొటీన్లు బాగా అందుతాయి. కాబట్టి అవి ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ చీజ్, ఐస్‌క్రీమ్, మొదలైనవి కొందరిలో మొటిమలు రావడానికి కారణమవుతాయని అంటున్నారు నిపుణులు

- డీప్ ఫ్రై చేసిన పదార్థాలు, చిప్స్, జంక్‌ఫుడ్.. మొదలైన వాటికి పూర్తిగా దూరంగా ఉండడమే శ్రేయస్కరం.
- క్యాన్డ్ లేదా ప్యాకేజ్డ్ ఫుడ్స్ జోలికి అస్సలు పోకూడదు. ఒకవేళ తప్పనిసరిగా అటు వంటి పదార్థాలు తీసుకోవాల్సి వస్తే అందులో సోడియం స్థాయిలు తక్కువగా ఉండేలా చూసుకోవాలి. ◻

# నిద్రలేమికి వాల్‌నట్స్

వాల్ నట్స్ మనదేశంలో పండే పంట కాదు కనుక. ఇంగ్లీష్ పేరుతోనే ప్రసిద్ధం. మన నిఘంటువుల్లో కొండగోగు, జేలచెట్టు.. అన్నారు కానీ అలా చెబితే ఎవరికీ అర్థం కాదు. పేరు ఏదైతేనేం. ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. బాదం పప్పుల్లా వీటిలో పోషకాలు అధికం. వాల్ నట్స్‌లో సోడియం, పీచు, క్యాల్షియం, ఐరన్ పొటాషియం, విటమిన్లు, గుడ్ కొలెస్ట్రాల్..ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రక్తపోటు తగ్గుతుంది. టైప్-2 డయాబెటిస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. జీర్ణప్రక్రియ బాగుంటుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మతిమరుపు రాదు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. కురులు ఆరోగ్యంగా ఉంటాయి. అధిక బరువుతో బాధపడేవారికి ఇవి మంచి ఆహారం ఊబకాయం రాకుండా, తగినంత బరువు ఉండేలా సాయపడతాయి. శరీరంలో చేరిన హాని కలిగించే బ్యాక్టీరియాను నశింపచేసి, నారోగ్యాల పాలు కాకుండా కాపాడతాయి.క్యాన్సర్‌ను నిరోధిస్తాయి. చర్మం ముడతలు పడదు, నిగారిస్తుంది. వీటిలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె జబ్బులను నిరోధిస్తాయి. నిద్రలేమితో



# నేర్చుకుంటేనే గెలవగలం !

తమ కలల్ని నెరవేర్చుకుంటూ కోరుకున్న ఉద్యోగంలో కుదురుకున్నా.. పదోన్నతులు అందుకోవడంలో కొందరు వెనకబడుతుంటారు. ఇలాంటప్పుడు పనితీరుని సమీక్షించుకోవడం చాలా అవసరం అదెలాగంటే..

**లక్ష్యాలకు తగ్గ ప్రణాళిక:** ప్రతి ఒక్కరికీ కొన్నిన లక్ష్యాలు ఉండాలన్నది నిజమే అయినా.. వాటిని సాధించడానికి మీ దగ్గర సరైన ప్రణాళిక ఉందో లేదో చూసుకోండి. ఎందుకంటే విజయ తీరాలకు చేరిన వారందరికీ స్పష్టమైన ఆలోచన, ప్లాన్ తప్పనిసరిగా ఉంటాయి మరి. అదీ డాక్యుమెంటేషన్ అయి ఉండాలి. లేదంటే మీ ఆలోచనలన్నీ నీటి మీద రాతలే అవుతాయి.



**కాలంతో పోటీపడాలి:** ప్రణాళిక వేసుకోగానే విజయం మీ చెంతకి వచ్చేయదు. కాలంపై పట్టు, పనిపై అవగహన కూడా ఉండాలి. ఎంత కష్టమైనా సరే, అనుకున్న గడువు కంటే ముందు చేయగలగాలి. ఇది ఒక్కసారిగా అలవడకపోవచ్చు. కానీ, ప్రయత్నిస్తే సాధ్యమే. ఎందుకంటే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ కాలం కంటే వేగంగా పరుగెడితేనే గమ్యాన్ని చేరుకునేది.

**నేర్చుకోండి:** ఉద్యోగంలో చేరాం హమ్మయ్య అనకుని సరిపెట్టేసుకోకండి. ఎప్పటికప్పుడు మార్కెట్ పోకడల్ని తెలుసుకుంటూ నైపుణ్యాలను ఒంట పట్టించుకోవాలి. ప్రముఖ సంస్థలు అప్పుడప్పుడూ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంటాయి. అలాంటి వాటిని వినియోగించుకుని నైపుణ్యాలతో పాటు జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి.

**విశ్లేషించుకోండి..** చిన్న విజయానికే పొంగిపోవడం, వెనకబడినప్పుడు కుంగిపోవడం సరికాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. పొరపాటు జరిగితే కారణాలను నిశితంగా పరిశీలించుకోవాలి. విశ్లేషించుకుని.. మరోసారి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే పనిలో నైపుణ్యం సాధించడంతో పాటు

# కర్మ ఫలం

కౌండిన్య మహర్షి ఓసారి వైకుంఠానికి వెళ్లాడు. మార్గమధ్యంలో తాను చూపిన కొన్ని విచిత్ర దృశ్యాల గురించి శ్రీమహావిష్ణువు వద్ద ప్రస్తావించాడు. 'స్వామీ! ఒక మామిడిచెట్టు విరగ కాసింది. సమృద్ధిగా ఆకులు, ఫలాలున్నా దాని మీద ఒక్క పక్షీ లేదు. కొంత దూరం వచ్చాక ఓ ఆవు కనిపించింది. పచ్చని పొలంలో తిరుగాడుతూ కూడా.. అది గడ్డిని తినలేకపోతోంది. ఆ ఆశ్చర్యం నుంచి తేరుకోకముందే గంతులేస్తున్న ఏనుగు, నేలపై దొర్లుతున్న గాడిద కనిపించాయి. వీటి అంతరార్థమేంటో బోధపడలేదు! మీరైనా చెప్పండి అన్నాడు. అప్పుడు ఆ వైకుంఠధాముడు మందహాసంతో మునివర్యా తమరు చూసిన మామిడిచెట్టు గత జన్మలో వేదవిద్వాంసుడు. అతడు పాండిత్యాన్ని తన వరకూ పరిమితం చేసుకున్నాడు. తన జ్ఞానాన్ని ఎవరితోనూ పంచుకోలేదు. అందుకే ఈ జన్మలో పక్షులు వాలని చెట్టుగా మిగిలాడు. ఆ ఆవు పూర్వజన్మలో బీడుభూమి ఎవరికీ ఉపయోగపడని కారణంగా, ఈజన్మలో ఆకుపచ్చని గడ్డి కళ్లెదురుగా ఉన్నా తినలేని దైన్యస్థితిలో ఉంది. ఏనుగు, గాడిదలు గతించిన జన్మలో విశృంఖల జీవనాన్ని గడిపిన ఉద్వేగ స్వభావులు. వారి తుంటరితనం, దుడుకు ప్రవర్తనల వల్ల ఈ జన్మలో ఇలా గంతులేస్తూ, రంకెలేస్తూ బతికాల్సి వచ్చింది. పరులకు ఉపయోగపడని జీవమైనా, జడపదార్థమైనా కర్మఫలాల్ని అనుభవించాల్సిందే అని వివరించాడు. ◻



ఆధ్యాత్మికం

# వాటిని ఫ్రిజ్‌లోపెట్టేటప్పుడు..



ఫ్రిజ్‌లో పండ్లు, అన్నీ ఒకే చోట కూరగాయలు, మాంసం... అయితే అలా చేయడం ఆరోగ్యానికి చేటు చేస్తుందంటున్నారు నిపుణులు. అందుకే ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు. కూరగాయలను ఫ్రిజ్‌లో భద్రపరుస్తున్నప్పుడు ఒక్కో రకాన్ని ఒక్కో కాగితపు సంచిలో ప్యాక్ చేస్తే త్వరగా వడలిపోతుంది. పండ్లను ఓ అరలో, కూరగాయల్ని మరో దాంట్లో పెట్టడం మంచిది. పచ్చి మాంసాన్ని ఫ్రిజ్‌లో పెట్టాలనుకున్నప్పుడు మూత ఉన్న డబ్బాలో ఉంచాలి. వండని మాంసం, చేపలు వంటి వాటిని కూరగాయలు, పండ్లకు దూరంగా ఉండాలి. లేదంటే వాటిపై ఉండే పండ్లు, కూరగాయలు వ్యాపించి పలు అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉంది. పండ్లు, కూరగాయలు, మాంసాన్ని.. కట్ చేయడానికి, వండటానికి ఉపయోగించే చాకులు, పాత్రలు మంచివి. అలాగే వంట మొదలు పెట్టడా నికి ముందు చేతుల్ని సబ్బుతో కడుక్కోవడం అల వాటు చేసుకోవాలి. కూరగాయలు, ఆకుకూరలను ఉప్పు కలిపిన గోరువెచ్చని నీటిలో కడగడం మంచిది. ◻

# సీల్ చేయడం సులువిక !

కూరగాయలు లేదా తినుబండారాలను ఫ్రిజ్‌లో ఉంచినంతలో సరిపోదు. వాటిని గాలి చొరబడని కవర్‌లో భద్రం చేస్తేనే తాజాగా ఉంటాయి. అందుకు తగినట్లుగా కవరును సీల్ చేసేందుకు స్టేప్లర్‌లా కనిపించే మినీ సీలింగ్ మెషిన్ అందుబాటులోకి వచ్చింది. కూరగాయ ముక్కలు లేదా స్నాక్స్‌ను కవర్‌లో ఉంచిన తర్వాత ఈ చిన్న సాధనంతో సీల్ చేయొచ్చు. తర్వాత కవరు తెరిచేందుకు బ్లేడు కూడా ఇందులో ఉంది. రీచార్జబుల్ బ్యాటరీతో పనిచేస్తుంది. కానుక పర్యావరణం కూడా కలుషితం కాదు. ◻



# 'సయరా' నుంచి నాలుగో సింగిల్

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి దర్శకత్వంలో సయారా చిత్రం రూపు దిద్దుకుంటున్న సంగతి తెలిసిందే. అహాన్ పాండే, అనీత్ పద్దా జంటగా తెరకెక్కిన ఈ చిత్రం నుంచి ఇప్పటికే మోస్ట్ రొమాంటిక్ సాంగ్స్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. సయారా ఆల్బమ్‌లోని నాల్గవ పాట

సచెట్‌పరంపర పాడిన మరో రొమాంటిక్ పాటను రిలీజ్ చేశారు. మోహిత్ సూరి మొదటి సారిగా ఈ సంగీత ద్వయంతో కలిసి పని చేశారు. దీంతో ఈ పాట మీద సహజంగానే అంచనాలు పెరిగాయి. అహాన్, అనీత్‌ల కెమిస్ట్రీని చాటేలా సాచెట్‌పరంపర జంట అద్భుతంగా ఈ పాటను ఆలపించారు. ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు ఎలా ప్రేరేపించుకుని సంగీతం ఎలా తయారు చేసుకోవచ్చో చూడటానికి సాచెట్, పరంపర నిదర్శనంగా ఉంటారు. ఈ జంట పాడిన పాటతో అహాన్, అనీత్ కెమిస్ట్రీ కూడా మరింతగా ప్రొజెక్ట్ అయింది. సాచెట్, పరంపర మ్యూజిక్‌ను నిశితంగా పరిశీలించడానికి అహాన్, అనీత్ చాలా సమయం గడిపారు. సృజనాత్మక మనసులు ఎలా సహకరిస్తాయో, విభేదిస్తాయో, కలిసి అందమైన సంగీతాన్ని ఎలా సృష్టిస్తాయో నేర్చుకున్నారు. కాబట్టి ఈ చిత్రంలో అహాన్, అనీత్ గురించి మీరు చూసేది చాలా వరకు అది సాచెట్, పరంపర రిఫరెన్స్‌లానే ఉంటాయి. హమ్ సఫర్ మా ఆల్బమ్‌లో చాలా ప్రత్యేకమైన పాట. సరైన సహచరుడు ఎదురైనప్పుడు జీవితం ఎంతో గొప్పగా ఉంటుందని చెప్పే సందర్భంలో ఈ పాట వస్తుంది. హమ్‌సఫర్ అనేది మీరు మీ జీవితంలోని ప్రేమతో ఉన్నప్పుడు మీరు పొందే చాలా సంతృప్తికరమైన అనుభూతి గురించి చెబుతుంది. అక్కడ సమస్యలు ఉండవు.. ఒకరితో ఒకరు పూర్తిగా ఉన్నట్లు భావిస్తారు. సాచెట్, పరంపర ఇండియాలో టాప్ మోస్ట్ సింగర్లు, మ్యూజిక్ డైరెక్టర్లుగాదూసుకు పోతోన్నారు.



హమ్‌సఫర్‌ను తాజాగా విడుదల చేశారు. ఇప్పటివరకు ఈ చిత్రంలోని మూడు పాటలు విడుదల చేయగా అవన్నీ చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. సయారా టైటిల్ ట్రాక్, జుబిన్ నౌటియాల్ పాడిన బర్బాద్ సాంగ్, విశాల్ మిశ్రా ఆలపించిన తుమ్ హో తో పాటలు యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. ఇప్పుడు సంగీత ద్వయం

# 'కన్నప్ప'గా విష్ణు న్యాయం చేశారు

**విష్ణు మంచు** డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప జూన్ 27న రిలీజ్ కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో కన్నప్ప రూపొందింది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్లు, ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో చిత్రయూనిట్ ప్రమోషన్స్‌ను కూడా ఉవ్వెత్తున నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ మీడియాతో ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు. మహాభారతం సీరియల్ చాలా పెద్దది. అన్ని ఎపిసోడ్స్‌కి నేను దర్శకత్వం వహించలేదు. మరి కొంత మంది దర్శకులు కూడాఉన్నారు. విష్ణు టీం నుంచి నాకు ఓసారి కాల్ వచ్చింది. నాతో పాటు ఇంకా కొంత మంది కూడా ఆ సీరియల్‌కు డైరెక్ట్ చేశారు అని చెప్పాను. ఆ తరువాత చాలా రోజుల వరకు కాల్స్ ఏమీ రాలేదు. అనూప్ సింగ్ ఠాకూర్ ఆచారి అమెరికా యాత్ర సినిమాను చేశారు. ఆ టైంలో నా గురించి అనూప్, విష్ణుకి చర్చ జరిగింది. అలా నన్ను మళ్లీ అప్రోచ్ అయ్యారు. విష్ణు నన్ను హైదరాబాద్‌కు రమ్మన్నారు. ఇక్కడకు వచ్చినప్పుడు ఓ మూడు, నాలుగు గంటలు చర్చించుకున్నాం. అప్పటి వరకు నాకు కన్నప్ప గురించి అంత పెద్దగా తెలీదు. విష్ణు ఈ కథ గురించి చెప్పిన తరువాత చాలా రీసెర్చ్ చేశాను. మళ్లీ మోహన్ బాబు మరోసారి పిలిచారు. మహాభారతం సీరియల్ గురించి నాతోగంట మాట్లాడారు. అప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చించుకున్నాం. అలా నన్ను ఈ చిత్రానికి ఫైనల్ చేశారు. నేను ఇంత వరకు బుల్లితెరపై చేసినవన్నీ హై బడ్జెట్ ప్రాజెక్టులే. మహాభారతం సీరియల్‌ను రూ.200 కోట్లతో తీశాం. నాకు సినిమాలేమీ కొత్త కాదు. ఇది వరకు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఇంగ్లీష్‌చిత్రాల్ని నిర్మించాను. నేను బుల్లితెరకు పని చేసినా, వెండి తెరకు పని చేసినా ఒకే మైండ్ సెట్‌తో పని చేస్తాను.


ముఖేష్ కుమార్ సింగ్


నిధి అగర్వాల్ నయా లుక్

# '8 వసంతాలు' సక్సెస్ మీట్

పాన్ ఇండియా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్ లేటెస్ట్ హార్ట్ వార్మింగ్ బ్లాక్ బస్టర్ 8 వసంతాలు. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదలైన ఈ సినిమా అందరినీ ఆకట్టుకొని హార్ట్ వార్మింగ్ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. సక్సెస్ మీట్‌లో హీరోయిన్ అనంతిక సనీల్‌కుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాకి ఆడియన్స్ చాలా ప్రేమ ఇచ్చినందుకు ధన్యవాదాలు. సినిమాకి



అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. థియేటర్స్‌లో సినిమా చూస్తున్నప్పుడు చాలా గ్రేట్ ఫుల్‌గా అనిపించింది. ఇలాంటి మంచి టీంతో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు ఫణి గారికి, మైత్రీ మూవీ మేకర్స్‌కి థాంక్ యూ. ఈ సినిమాలో నా క్యారెక్టర్‌కి ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. చాలా కాంప్లిమెంట్స్ వస్తున్నాయి. ముఖ్యంగా ఫైట్ సీక్వెన్స్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. ఫైట్ సీక్వెన్స్ కోసం చాలా రిహార్సల్ చేశాం. ఈ పాత్ర నా పర్సనల్ లైఫ్ కూడా చాలా చోట్ల కనెక్ట్ అయ్యింది. సినిమాకి అందరూ చాలా అద్భుతంగా కనెక్ట్ అవుతున్నారు. సినిమాని తప్పకుండా థియేటర్స్‌లో చూడండి. మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. యాక్టర్ హను రెడ్డి మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇలాంటి మంచి టీంతో కలిసి పని చేయడం ఒక బ్లెస్సింగ్‌గా భావిస్తున్నాను. సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇది ఎప్పటికీ గర్వపడే సినిమా. ఇలాంటి సినిమాతో డెబ్యు చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. యాక్టర్ రవి మాట్లాడుతూ, అందరికినమస్కారం. ప్రీమియర్స్ నుంచి ఇప్పటిదాకా 6 షోస్ చూశాను. ఆడియన్స్ నుంచి ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మా డైరెక్టర్ ఈ సినిమాకి ప్రేక్షకుడిలా వెళ్లి ప్రేమికుల బయటకి వస్తారని చెప్పారు. అది ఈ రోజు జరిగింది. చాలా స్వచ్ఛమైన తెలుగు సినిమా చూసామని ఆడియన్స్ చెప్తుంటే చాలా హ్యాపీగా అనిపించింది. చూసినవాళ్ళు అందరూ చాలా బాగుందని చెప్తున్నారు. ఇంకా చూడాల్సిన వాళ్లు తప్పకుండా సినిమా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది. డైరెక్షన్, విజువల్. మ్యూజిక్, ప్రొడక్షన్ పరంగా ఇది చాలా పెద్ద సినిమా. ఈ సినిమా జర్నీ ఇప్పుడే మొదలైంది. ఈ సినిమా చాలా ఏళ్లు పాటు గుర్తుండిపోతుంది. ఒక స్త్రీ పాత్రను ఎంత అద్భుతంగా చూపించవచ్చో చెప్పడానికి ఈ సినిమా ఒక రిఫరెన్స్‌గా నిలుస్తుంది అన్నారు. డిఓపి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. గత రెండు రోజులుగా చాలా థియేటర్స్ తిరిగాను. అన్ని హౌస్ ఫుల్ ఉన్నాయి. దాదాపు 20 సంవత్సరాలు అయింది ఎలాంటి సినిమా చూసి అని ఆడియన్స్ చెప్పారు. అది చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. ఈ సినిమాకి వచ్చిన ప్రతి కాంప్లిమెంట్ చాలా ఆనందాన్నిచ్చింది. సినిమాని హై ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో తీశాము. మైత్రి మూవీ మేకర్స్ చాలా సపోర్ట్ చేశారు.

# 'పోలీస్ పవర్ 3' టైటిల్ లాంచ్

శివ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై శివ జొన్నలగడ్డ స్వీయ నిర్మాణంలో గొర్రె విక్రమ్ సహ నిర్మాతగా పోలీస్ పవర్ 3 చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. జులై 10 గురుపౌర్ణమి రోజున మా ఆనవాయితీ ప్రకారం సోమశీల సోమేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమంల జరుపుకుని అదే నెలలో ఫిలిం ఛాంబర్‌లో షూటింగ్ ప్రారంభం జరుగుతుంది. చిత్రమూలకథ గురించి చెపుతూ భూ కబ్జా





గాళ్లపై పోలీస్ పవర్ చూపించడం. ఈ చిత్రంలో 10 మాస్ ఫైట్స్ ఉంటాయి. టైటిల్ రోల్‌లో శివ జొన్నలగడ్డ, ముఖ్యమంత్రిపాత్రలో గూడ రామకృష్ణ, లేబర్ లీడర్‌గాతమటం రామచంద్ర గౌడ్ మిగతా పాత్రలు త్వరలో తెలియచేస్తాం.

# 'పరమపద సోపానం' టీజర్

అర్ధనారి, తెప్పసముద్రం, వెడ్డింగ్ డైరీస్ వంటి వైద్యమైన సినిమాలతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ అంబటి.. అటు తర్వాత బిగ్ బాస్ రియాలిటీ షో ఫ్యామిలీ ఆడియన్స్‌కి మరింత దగ్గరయ్యారు. అతను హీరోగా రూపొందిన లేటెస్ట్ మూవీ పరమపద సోపానం. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ కథానాయికగా నటించిన ఈ సినిమాని ఎస్.ఎస్.మీడియా సంస్థపై గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో గుడిమిట్ల శివ ప్రసాద్ నిర్మించారు. గుడిమిట్ల ఈశ్వర్ సహా నిర్మాత. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన నాగ శివ పరమపద సోపానం చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. మాస్ మహారాజ్ రవితేజ ఈగల్ వంటి భారీ బడ్జెట్ సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ప్రపంచవ్యాప్తంగా జూలై 11న గ్రాండ్ గా విడుదల కాబోతోంది పరమపద సోపానం. దీంతో ప్రమోషన్లను వేగవంతం చేసింది చిత్ర బృందం. ఇందులో భాగంగా విడుదల చేసిన చిన్ని చిన్ని తప్పులేవో భూమ్ భూమ్ వంటి లిరికల్ సాంగ్స్‌కి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా టీజర్ లాంచ్ వేడుకను కూడా గ్రాండ్‌గా నిర్వహించింది చిత్ర బృందం. అగ్ర నిర్మాత సి.కళ్యాణ్ ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేసి చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇందులో భాగంగా...



హీరో అర్జున్ అంబటి మాట్లాడుతూ, నేను ఒక ఫోటో షూట్లో ఉన్నప్పుడు శివ నాకు ఈ కథ చెప్పాడు. అతను చెబుతున్నప్పుడు.. హీరో ఎలివేషన్స్ ఏవైతే ఉన్నాయో.. అవి నాకు పూరి స్టైల్లో అనిపించేవి. అందుకే చాలా ఎక్సైట్ అయ్యాను. వెంటనే ఈ సినిమా చేయడానికి ఒప్పుకున్నాను. శివ చాలా కష్టపడి ఈ సినిమాని కంప్లీట్ చేసి మీ ముందుకు తీసుకొస్తున్నాడు. నిర్మాత శివ ప్రసాద్ కూడా అతనివిజన్‌కి సహకరించడం వల్లే ఔట్పుట్ బాగా వచ్చింది. కచ్చితంగా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అంటూ తెలిపారు. హీరోయిన్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నేను నేహా అనే పోలీస్ ఆఫీసర్ రోల్ పోషించాను. రెగ్యులర్ హీరోయిన్ టైపు రోల్ కాదిది. కచ్చితంగా అందరినీ ఆకట్టుకుంటుంది అనే నమ్మకంఉంది అంటూ తెలిపారు. దర్శకుడు నాగ శివ మాట్లాడుతూ, ఈ సినిమా ప్రయాణం ఒక కాఫీతో మొదలైంది. నేను నిర్మాత శివ ప్రసాద్ కాఫీ కోసం వెళ్లి చర్చించుకుంటున్న టైంలో పరమపద సోపానం ఐడియా చెప్పాను. అది ఆయనకి బాగా నచ్చింది.

# 'షోటైం' మూవీ ట్రైలర్ విడుదల

**అనిల్ సుంకర** ప్రౌడ్లీప్రెజెంట్.. స్కై లైన్ మూవీస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కిషోర్ గరికిపాటి నిర్మాతగా మదన్ దక్షిణామూర్తి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం షో టైం. ట్రయిలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరుపుకుంది. నవీన్ చంద్ర హీరోగా కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తున్న వినూత్నమైన థ్రిల్లర్ చిత్రం జూలై 4న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు రంగంసిద్ధమైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర ప్రజెంట్ చేస్తున్నారు. ట్రయిలర్ చాలా ఆసక్తికరంగా సాగుతోంది. ముఖ్యంగా ఒక మర్డర్ చుట్టు అల్లుకున్న కథ అని ట్రయిలర్ చూస్తే అర్థం అవుతుంది. ఈ చిత్రం థ్రిల్ ను పంచడంతో పాటు ఆద్యంతం కామెడీతో అలరించబోతుందని అర్థం అవుతుంది. ఇక కోర్ట్ రూమ్ డ్రామా, పోలీస్ ఇన్వెస్టిగేషన్ సీన్లతో ఊపిరి బిగపట్టి చూసే ఆసక్తికరమైన సన్నివేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రయిలర్ విడుదల కార్యక్రమంలో అతిథులు పాల్గొని మాట్లాడారు. శ్రీనివాస్ గవిరెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమాకు పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. షో టైం చాలా బాగా వచ్చింది. ప్రతీ యాక్టర్ అద్భుతంగా చేశారు అన్నారు. చాలా కొత్త పాయింట్‌తో చాలా ఫ్రెష్‌గా వచ్చింది అని, ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని చెప్పారు. రాజరవీంద్ర మాట్లాడుతూ, చిన్న సినిమా, పెద్ద సినిమా అని కాదు కాన్సెప్ట్ బాగుంటే సినిమా చాలా బాగా ఆడుతుంది అన్నారు. ఈ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ మదన్ దక్షిణామూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. దర్శకుడు మదన్ దక్షిణామూర్తి మాట్లాడుతూ, ఈ సినిమా నిర్మాత కిషోర్ గరికిపాటికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ సినిమాలో యాక్ట్ చేసిన అందరికి థాంక్స్ చెప్పారు. పరిశ్రమలో ఒక పెద్ద వ్యక్తి సినిమా చూసి ఇది రియల్ షో టైం అని చెప్పారు అని చెప్పారు. దాంతో సినిమా ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని నమ్మకం వచ్చిందని చెప్పారు. సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు. దాము మాట్లాడుతూ, మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర అద్భుతమైన టెక్నిషన్ అన్నారు. ఈ సినిమాకు కచ్చితంగా ప్రాణం పెట్టి పనిచేశారు అని చెప్పారు. నవీన్ చంద్ర గొప్ప నటుడు అని చెప్పారు. షో టైం తో ఇంకా మంచి పేరు రావాలని కోరారు. సినిమా జులై4న విడుదల అవుతుంది అందరూ ఆదరించాలని కోరారు. ఎవరు పైరసీని ప్రోత్సహించవద్దు అని కోరారు.



# 'మార్గన్' నుంచి లిరికల్ వీడియో సాంగ్

హీరోగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, పాటల రచయితగా, ఎడిటర్‌గా ఇలా మల్టీ టాలెంటెడ్ అయిన విజయ్ ఆంటోని మార్గన్ అంటూ జూన్ 27న ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. విజయ్ ఆంటోని నటిస్తూ, నిర్మించిన మార్గన్ చిత్రానికి లియో జాన్ పాల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్‌పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. జూన్ 27న ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏసియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా సోల్ ఆఫ్ మార్గన్ అంటూ ఓ పాటను రిలీజ్ చేశారు. చెప్పలేని ద్వేష ముందే జగతిపై అంటూ సాగే ఈ సోల్ ఆఫ్ మార్గన్‌ను చూస్తే సినిమాకు సంబంధించిన ఎన్నో హింట్స్‌ను ఇచ్చినట్టుగా కనిపిస్తోంది. భాష్య శ్రీ రచించిన ఈ పాటను అక్షర ఆలపించారు. విజయ్ ఆంటోనీ బాణీ వెంటాడేలా, సినిమా థీమ్‌ను చాటేలా ఉంది. ఈ చిత్రంలో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్



తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి యువ.ఎస్ సినిమాటోగ్రఫర్‌గా, విజయ్ ఆంటోని స్వయంగా సంగీతం సమకూర్చగా.. రాజా.ఎ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. తారాగణం: విజయ్ ఆంటోని, అజయ్ ధీషన్, సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి మరియు అంతగారం నటరాజన్ సాంకేతిక సిబ్బంది రచయిత, దర్శకుడు: లియో జాన్ పాల్, నిర్మాత: విజయ్ ఆంటోని ఫిల్మ్స్ కార్పొరేషన్, ప్రెజెంట్స్: సర్వాంత్ రామ్ క్రియేషన్స్, జె.రామాంజనేయులు.

# '3బిహెచ్‌కె' సెకండ్ సింగిల్ రిలీజ్

**సిద్ధార్థ్ హీరోగా** శ్రీ గణేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 3 బిహెచ్‌కె. బ్లాక్ బస్టర్ హిట్ మావీరన్ నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు తమిళ్‌లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ కలలన్నీ సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. తాజాగా సెకండ్ సింగిల్ ఆగిపోను



నేను రిలీజ్ చేశారు. అమృత్ రామ్‌నాథ్ సాంగ్‌ని ఇన్స్పైరింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. దేవా ఈ సాంగ్‌కు భావోద్వేగభరితమైన లిరిక్స్‌కు అందించడంతో పాటు డైనమిక్ ర్యాప్ పాడి అదరగొట్టారు. ఈ సాంగ్ పాత్రల పట్టుదల, ధైర్యానికి అద్దం పట్టినట్లుంది. డాన్సింగ్ నింజాస్ రూపొందించిన కొరియోగ్రఫీ ఆకట్టుకుంటుంది. వీడియోల్లో ఒక మధ్య తరగతి కుటుంబం ఎదుర్కొనే ప్రతిరోజూ కష్టాలు ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశారు. శరత్ కుమార్ ధైర్యవంతమైన తండ్రిగా, సిద్ధార్థ్ కుటుంబ ఆశల బరువును మోస్తూ మంచి భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న కొడుకుగా కనిపిస్తారు. ఇల్లు కొనాలన్న అతని కల ఈ పాటకు ప్రాణంగా నిలుస్తుంది. ఆగిపోను నేను సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి దినేష్ కృష్ణన్ బి, జితిన్ స్టానిస్లాస్ సినిమాటోగ్రఫీ అందించగా, స్క్రీన్‌ప్లేను గణేష్ శివ రాస్తున్నారు. డైలాగ్స్ రకేందు మోళి వినోత్ రాజ్‌కుమార్ ఎన్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆర్.సిబి మారప్పన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. తారాగణం: సిద్ధార్థ్, శరత్ కుమార్, దేవయాని, యోగి బాబు, మీటా రఘునాథ్, చైత్ర, సాంకేతిక సిబ్బంది: రచన దర్శకత్వం: శ్రీ గణేష్, నిర్మాత: అరుణ్ విశ్వ. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: దినేష్ కృష్ణన్ బి జితిన్ స్టానిస్లాస్, సంగీతం: అమృత్ రామ్‌నాథ్, ఎడిటర్: గణేష్ శివ, డైలాగ్స్: రాకేందు మోళి, ఆర్ట్ డైరెక్టర్: వినోద్ రాజ్ కుమార్ ఎన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్.సిబి మారప్పన్, పీఆర్వో: వంశీ శేఖర్.

# వింబుల్డన్‌లో.. సుమిత్ ఓటమి




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక వింబుల్డన్-2025 క్వాలిఫయర్స్‌లో అగ్రస్థానంలో ఉన్న భారత్‌సింగిల్స్ స్టార్ సుమిత్ నాగల్ టోర్నమెంట్ ప్రారంభ రౌండ లోనే ఓడిపోయాడు. లండన్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఇటలీకి చెందిన గియులియో జెప్పియేరి చేతిలో మూడు సెట్ల తేడాతో ఓడిపోవడంతో భారత సింగిల్స్ ప్రచారం ముందుగానే ముగిసింది. చివరి స్కోరు 2-6, 6-4, 2-6 తో ఎడమచేతి వాటం ఇటాలియన్ గెలిచి, ప్రపంచ ర్యాంక్‌లో ప్రస్తుతం 353వ స్థానం చేరుకున్నాడు. ప్రపంచ ర్యాంక్‌లో 294వ స్థానంలో ఉన్న నాగల్, పురుషుల సింగిల్స్ డ్రాలో భారతదేశానికి చివరి ఆశాకిరణంగా నిలిచాడు. అయితే అతని నిష్క్రమణతో ఈ సంవత్సరం గ్రాస్‌కోర్ట్ గ్రాండ్‌స్లామ్‌లో భారత్ యొక్క సింగిల్స్ సవాలు అర్హత సాధించిన మొదటి రోజే ముగిసింది. ఈ మ్యాచ్‌లో నాగల్ ప్రదర్శన నిరాశపరిచింది. జెప్పియేరి దూకుడుగా షాట్ మేకింగ్, బలమైన సర్వీస్ గేమ్‌లతో ముందుకు సాగి మొదటి సెట్‌ను 6-2తో కైవసం చేసుకున్నాడు. తన చురుకైన బేస్‌లైన్ ఆటకు పేరుగాంచిన నాగల్,రెండవ సెట్‌లో బాగా స్పందించాడు, జెప్పియేరిని ఒకసారి బ్రేక్ చేసి తన సొంతసర్వీస్‌ను నిలుపుకుని 6-4తో మ్యాచ్‌ను సమం చేశాడు. అయితే, నిర్ణయాత్మకమైన మూడవ సెట్‌లో,జోరుతిరిగి జెప్పియరీకి అనుకూలంగా మారింది. ఇటాలియన్ ఆటగాడు నాగల్‌ను ప్రారంభంలోనే బ్రేక్ చేసి, ఆధిక్యాన్ని కొనసాగించాడు, చివరికి సెట్‌ను 6-2తో ముగించి, క్వాలిఫైయింగ్‌లో రెండవ రౌండ్‌లోస్థానం సంపాదించాడు.నాగల్ సర్వ్‌లో స్థిరత్వ లోపంతో మొదటి సర్వ్‌లలో 61% మాత్రమే సాధించాడు. మరియు 10 బ్రేక్ పాయింట్లను ఎదుర్కొన్నాడు, వాటిలో అతను 5 బ్రేక్‌లను అంగీకరించాడు. జెప్పియరీ యొక్క అధిక ఫస్ట్‌సర్వ్ శాతం, కీలక పాయింట్లపై మెరుగైన నియంత్రణ కారణంగా నాగల్ ఓటమి చెంది 2025 వింబుల్డన్‌లో భారత సింగిల్స్ ప్రాతినిధ్యం అధికారికంగా ముగిసినట్లయింది.

# రిషబ్ పంత్‌కు షాక్




**న్యూఢిల్లీ:** అంపైర్ల పట్ల నిరక్ష్య ధోరణి ప్రదర్శించిన కారణంగా రిషబ్ పంత్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి అతన్ని మందలించింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు ఐసీసీ పేర్కొన్నది. శిక్షలో భాగంగా అతని ఖాతాలో ఓ డీమెరిట్ పాయింట్ జోడించారు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మూడవ రోజు రిషబ్ పంత్ అంపైర్లతో అనుచితంగా ప్రవర్తించారు. ఈ నేపథ్యంలో ఐసీసీ అతనిపై చర్యలు తీసుకున్నది. అంపైర్ల పట్ల నిరక్ష్య ధోరణి ప్రదర్శించిన కారణంగా అంతర్జాతీయ క్రికెట్ మండలి అతన్ని మందలించింది. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలతో చెలరేగిన పంత్ ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో సరైన రీతిలో ప్రవర్తించలేదని ఐసీసీ తెలిపింది. అంతర్జాతీయ మ్యాచుల్లో అంపైర్ల పట్ల సరైన ప్రవర్తన కలిగి ఉండకపోవడాన్ని లెవల్ 1 అఫెన్స్‌గా చూస్తారు. ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.8 ఉల్లంఘించినట్లు ఐసీసీ చెప్పింది. క్రమశిక్షణా చర్యల కింద పంత్‌కు ఓ డీమెరిట్ పాయింట్ జోడించారు. కాగా గడిచిన 24 నెలల్లో అతను తొలిసారి క్రమశిక్షణా కోడ్‌ను ఉల్లంఘించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 61వ ఓవర్‌లో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. బంతి కండీషన్‌పై ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో పంత్ చర్చించాడు. బాల్‌ను మార్చేందుకు అంపైర్లు నిరాకరించడంతో రిషబ్ పంత్ ఆగ్రహంతో తన చేతుల్లో ఉన్న బంతిని నేలకు కొట్టేశాడు. తప్పును ఒప్పుకొన్ని పంత్ ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రచర్డ్‌సన్ విధించిన ఆంక్షలను ఆమోదించాడు.




# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# రెండో రోజు భారత్ పతకాల జోరు

**న్యూఢిల్లీ:** 23వ జాతీయ జూనియర్ (అండర్20) ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 2వ రోజు రికార్డు స్థాయిలో అద్భుతమైన ప్రదర్శనలు జరిగాయి. మహిళల ఈవెంట్లలో రెండు సహా ఏడు కొత్త రికార్డులు నమోదయ్యాయి. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్, ఇందులో ముగ్గురు పోడియం ఫినిషర్లు 2021లో తేజస్ అశోక్ షిర్సే నెలకొల్పిన 13.74 సెకన్ల జాతీయ రికార్డును అధిగమించారు. తమిళనాడుకు చెందిన యువరాజ్ ఎస్ 13.69 సెకన్ల అద్భుతమైన సమయంతో స్వర్ణం సాధించగా, సందీప్ వి (రిలయన్స్) మరియు కిరణ్ కె (కేరళ) ఇద్దరూ 13.70 సెకన్ల సమయంతో స్వర్ణం సాధించారు. పురుషుల డిస్కస్ త్రోలో, ఉజ్వల్ చౌదరి 59.51 మీటర్లు విసిరి స్వర్ణం గెలుచుకున్న తన సొంత జాతీయ రికార్డును పెంచుకున్నాడు. ఒడిశాకు చెందిన ఆస్తిక్ ప్రధాన్ పురుషుల 400 మీటర్ల పరుగులో కొత్త మీట్ రికార్డును నెలకొల్పాడు, 46.58 సెకన్లలో మొదటిస్థానంలో నిలిచాడు, 2024లో జాపిహన్నా నెలకొల్పిన 46.90 సెకన్ల రికార్డునుఅధిగమించాడు. లాంగ్‌జంప్‌లో, యుపికిచెందిన షానవాజ్ ఖాన్ 7.90 మీటర్లకు దూకి, 2019 నుండి కొనసాగుతున్న 7.70 మీటర్ల మీట్ రికార్డును బద్దలు కొట్టాడు. తమిళనాడుకు చెందిన జితిన్ ఆర్ కూడా 7.83 మీటర్ల జంప్‌తో పాత రికార్డును అధిగమించి రజతం సాధించాడు. అంతకుముందు రోజు, నితిన్ గుప్తా (ఉత్తరప్రదేశ్) 10 కి.మీ రేస్ వాక్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు, 2021లో అమిత్ ఖత్రి 40:40.97 జాతీయ రికార్డును 39:46.78 సమయంలో సాధించి అధిగమించాడు. మహిళల విభాగంలో, రెండు మీట్ రికార్డులు కూడా తిరిగి లిఖించబడ్డాయి. వంశిక ఘంఘాస్ (బెంగళూరు) పోల్ వాల్ట్‌లో 3.90 మీటర్లు క్లియర్ చేసి, మునుపటి 3.70 మీటర్ల రికార్డును అధిగమించగా, రీట్ రాథోర్ (ఉత్తరప్రదేశ్) హైజంప్‌లో 1.81 మీటర్లు దూకి, మునుపటి మీట్ బెస్ట్ 1.78 మీటర్లను అధిగమించింది.

# ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో.. వికెట్ల హీరోలు

## అత్యధిక వికెట్లు తీసిన టాప్ 4 భారత్ బౌలర్లు




**న్యూఢిల్లీ:** బౌలర్లకు అత్యంత ప్రతిష్టాత్మకమైన మరియు ముఖ్యమైన ఫార్మాట్లలో ఇంగ్లండ్ సిరీస్ ఒకటిగా ఉంది. అసమాన బౌలింగ్ మరియు బ్యాటింగ్ స్పెల్‌ల దృష్టిని ఆకర్షించడంలో ఇది ముందుంది. టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ మ్యాచ్‌ల్లో టీమిండియాలో అనేకమంది బ్యాట్స్‌మెన్లు తమ సత్తా చూపించారు. అయితే కొంతమంది బౌలర్లు కూడా తమ అద్భుతమైన బౌలింగ్ స్పెల్‌కు అపారమైన ఖ్యాతినిసంపాదించారు. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 4 భారత బౌలర్లు రికార్డుకెక్కారు. క్రికెట్ చరిత్రలో గొప్ప లెగ్ స్పిన్నర్లలో ఒకరిగా భారత మాజీ క్రికెటర్ భగవత్ చంద్రశేఖర్ ఒకరు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 4భారత బౌలర్లజాబితాలో మొదటి స్థానంలో భగవత్ ఉన్నారు. 16 సంవత్సరాల పాటు సాగిన తన అద్భుతమైన టెస్ట్ క్రికెట్ కెరీర్‌లో, చంద్రశేఖర్ మొత్తం 58 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 29.74 సగటుతో రికార్డు స్థాయిలో 242 వికెట్లు పడగొట్టాడు. అంతేకాకుండా ఇంగ్లాండ్ జాతీయ క్రికెట్ జట్టుకు మొత్తం 35 వికెట్లు పడగొట్టి అత్యంత ప్రాణాంతకమైన బౌలర్లలో ఒకరిగా కూడా నిరూపించుకున్నాడు. ఇది ఇప్పటికీ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత్ క్రికెటర్‌గా నమోదైంది. ఇక ఇంగ్లాండ్ టెస్ట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండవ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నాడు. భారత్ జట్టుకు ప్లేయింగ్ ఎలెవెన్‌లో అత్యంత కీలకమైన సభ్యులలో ఒకరిగా ఉన్నాడు. తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో, బుమ్రా ఇంగ్లాండ్‌పై మొత్తం ఏడు టెస్టులు ఆడగా, వాటిల్లో 33 వికెట్లు పడగొట్టాడు. ఈ జాబితాలో మూడవ స్థానంలో, దిగ్గజ మాజీ భారత ప్రొఫెషనల్ క్రికెటర్ బిషన్ సింగ్ బేడి ఉన్నాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత బలీయమైన భారత బౌలర్లలో ఒకరిగా పేరుంది. అతను స్లో లెఫ్ట్‌ఆర్మ్ ఆర్థోడాక్స్ బౌలర్‌గా ఆడాడు. అంతేకాకుండా 1966 నుండి 1979 వరకు టెస్ట్ ఫార్మాట్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 67 టెస్ట్‌లు ఆడి వాటిల్లో 266 వికెట్లు తీసుకున్నాడు. తన కెరీర్‌లో బేడి ఇంగ్లాండ్‌తో 5 టెస్ట్ సిరీస్‌లు ఆడగా,25 వికెట్లుతీశాడు.ఇక నాల్గవస్థానంలో 38ఏళ్ల భారత ప్రొఫెషనల్ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఉన్నాడు. అతను అన్ని కాలాలలో అత్యంత ఫలవంతమైన స్పిన్నర్లలో ఒకరిగా ఉన్నాడు. 2011 క్రికెట్ ప్రపంచ కప్ మరియు 2013 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న భారత జాతీయ క్రికెట్ జట్టులో కీలక సభ్యుడు. ఇంగ్లాండ్‌పై రవిచంద్రన్ మొత్తం 24 వికెట్లు పడగొట్టాడు.




# సీషెల్స్ బాక్సింగ్‌లో అగ్రస్థానంలో భారత్

## 3 స్వర్ణాలు సహా 7 పతకాలతో బాక్సర్లు

**న్యూఢిల్లీ:** సీషెల్స్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఉత్కంఠ పోరులో ఏడుగురు భారతీయ బాక్సర్లు పతకాలను కైవసం చేసుకున్నారు. భారత బాక్సర్లు మూడు స్వర్ణాలు, మూడు రజతాలు, ఒక కాంస్య పతకాన్ని సాధించారు. దీంతో మారిషస్ కంటే ఒక స్వర్ణం ఎక్కువగా గెలుచుకుని పతకాల పట్టికలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. పారడైజ్ అరీనా, రోచె కేమాన్‌లో మంగళవారం జరిగిన బంగారు పతక పోటీలలో, హిమాన్షు శర్మ (50 కిలోలు) కు అద్భుత ప్రదర్శనతో వాకోవర్ లభించింది, ఆశిష్ ముద్వానియా (55 కిలోలు) అత్యుత్తమ ప్రతిభ చూపి 4:1 స్ప్లిట్ డెసిషన్‌ను సాధించాడు. గౌరవ్ చౌహాన్ (90+ కిలోలు) ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో తన ప్రత్యర్థిని ఓడించి, ఉత్కంఠ పోరులో 3:2 స్కోరుతో స్వర్ణాన్ని సాధించాడు. ఇక రజత పతక విజేతలు అన్మోల్ (60 కిలోలు), ఆదిత్య యాదవ్ (65 కిలోలు), మరియు నీరజ్ (75 కిలోలు) అందరూ తమ ఫైనల్స్‌లో ధైర్యంగా పోరాడి, 2:3 విభజనతో ఫైనల్స్‌లో ఓడి రెండో స్థానంలో ఉన్నారు. మరో బాక్సర్ కార్తీక్ దలాల్ (70 కిలోలు) కాంస్య పతకంతో భారతదేశం ఖాతాలో చేరింది. ఈ నెల ప్రారంభంలోనే, థాయిలాండ్ ఓపెన్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఎనిమిది పతకాల విజయాలతో భారత బాక్సర్లు రెండు బంగారు పతకాలను గెలుచుకున్నారు. కఠినమైన అంతర్జాతీయ ప్రత్యర్థులతో పోటీ పడుతున్నప్పటికీ, పరిమిత అనుభవం లేదా అనుభవం ఉన్నప్పటికీ, భారత బాక్సర్లు అద్భుతమైన ప్రదర్శన కనపరిచారు. పురుషుల 75 కిలోల విభాగంలో దీపక్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దురఖిమోవ్ జావోఖిర్‌పై 5:0 తేడాతో విజయం సాధించి స్వర్ణం సాధించగా, 90 కిలోల ఫైనల్‌లో నమన్ తన్వర్ చైనాకు చెందిన హాన్ జుయెజెన్‌పై 4:1 తేడాతో విజయం సాధించాడు. అలాగే ఏప్రిల్‌లో బ్రెజిల్‌లో జరిగిన ప్రపంచ బాక్సింగ్ కప్‌లో భారత బాక్సర్లు ఒక స్వర్ణంతో సహా ఆరు పతకాలు గెలుచుకున్నారు.

# వాణిజ్యం

# భారత్ ఆర్థికవృద్ధి 6.5 శాతమే

## ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ అంచనా

**న్యూఢిల్లీ, జూన్ 24:** భారత్ 2026 ఆర్థిక సంవత్సరంలో0.2శాతం పెరిగి 6.5శాతంగా ఉంటుందని స్టాండర్డ్ అండ్‌పూర్ గ్లోబల్ రేటింగ్స్ అంచనాలు వేసింది. సాధారణ రుతుపవనాలు, తక్కువ ముడిచమురు ధరలు, ఆదాయపు పన్ను రాయితీలు, ద్రవ్య సడలింపులు వంటి వాటితో ఆర్థిక లావాదేవీలు, వాణిజ్య కార్యకలాపాలు పెరగడం ద్వారా ఆర్థికవృద్ధికి దోహదం చేస్తుందని అంచనా వేసింది. 2026 ఆర్థిక సంవత్సరంలో ఖచ్చితంగా భారత్ ఆర్థికవృద్ధి అంటే జిడిపి వృద్ధిరేటు 6.5శాతంగా ఉంటుందని ఎస్అండ్‌పి ప్రకటించింది. ద్రవ్యోల్బణం ఆశించిన స్థాయిలోనే ఉంది. భౌగోళిక పరిస్థితులు దేశంలోని ద్రవ్యవిధానాన్ని నిరోధించే అవకాశాలు కూడా లేవు. ఆసియా పసిఫిక్ కేంద్ర బ్యాంకులు విధాన రేట్లను కూడా కొంతమేర తగ్గించే సూచనలున్నట్లు ఎస్అండ్‌పి అంచనా వేసింది. 2025లో జిడిపి వృద్ధిలో కొంతమందగమనం ఉంది. దేశీయమైన డిమాండ్ క్రమేపీ పెరుగుతుండటంతో ఎగుమతి ఆధారిత ఆర్థికవ్యవస్థల్లో నామమాత్రంగానే ఉంటుందని ఎస్అండ్‌పి గ్లోబల్‌రేటింగ్ విశ్లేషించింది. ఇక భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, భారత కరెన్సీ రూపాయి, ద్రవ్యోల్బణంపై ఎంతమాత్రం ఒత్తిడిని తీసుకురాలేవని రేటింగ్స్ వెల్లడించింది. రక్షణాత్మక కార్యాచరణతో భారత వాణిజ్యం సుంకాలు కూడా కొంతమేర సానుకూలస్థితిలోనే ఉంటాయని అంచనా. 2026 అమెరికా చమురు ఉత్పత్తి తగ్గుతుందని, తద్వారా భారత్‌కు అమెరికానుంచి వచ్చే దిగుమతిప్రణాళికలు కూడా కొంతమేర క్షీణిస్తాయని వెల్లడించింది. మార్కెట్లు, స్టాక్ మార్కెట్లు, ఆర్థిక రంగాలు, మ్యూచువల్ ఫండ్‌రంగాలు వృద్ధిలోకి రాగలవని అంచనా. ఇక మార్నింగ్‌స్టార్ డిబిఆర్ఎస్ భారత్ రేటింగ్స్‌ను స్థిరంగానే కొనసాగించాయి. ట్రిపుల్‌బికి అప్‌గ్రేడ్‌చేసాయి. భారత్ పాకిస్థాన్ శత్రుత్వం రెండు దేశాల పరపతి ప్రమాదాలను కొంతమేర పెంచుతుందని కూడా ఎస్అండ్‌పి వెల్లడించింది.




ఇక 2025లో మాత్రం 0.2శాతం పాయింట్లు తగ్గి ఆర్థికవృద్ధి 6.3శాతంగా ఉంటుందని వెల్లడించింది. మధ్యప్రాచ్యదేశాల్లో రాజకీయ వివాదాలు, ఉద్రిక్తతలు కూడా చమురు ధరలు పెరిగేందుకు దోహదం చేస్తున్నట్లు ఎస్అండ్‌పి వివరించింది. కాగా ఈనెల 10వ తేదీనే ప్రపంచ బ్యాంకు తన ప్రపంచ ఆర్థిక ముఖచిత్ర నివేదిక 2025-26 సంవత్సరానికిగాను భారత జిడిపి వృద్ధి అంచనాను 6.3శాతంగా వెల్లడించింది. పెరుగుతున్న వాణిజ్యపరమైన అవరోధాలు, బయటిమార్కెట్లనుంచి వచ్చే డిమాండ్‌ను బలహీనపరుస్తున్నట్లు తేల్చింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి కూడా భారత ఆర్థికవృద్ధి అంచనాను 30 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.2శాతంగా వెల్లడించింది. పెరుగుతున్న వాణిజ్య, భౌగోళిక ఉద్రిక్తతలే ఇందుకు కీలకమని ఐఎంఎఫ్ నివేదించింది.

# రూ.5లక్షలకు ఇపిఎఫ్ఒ సెటిల్‌మెంట్ లిమిట్ పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఉద్యోగ భవిష్య నిధి సంస్థ చందా దారులకు గుడ్‌న్యూస్ చెప్పింది. ముందస్తు ఉపసంహారణలకు సంబంధించి ఆటో సెటిల్‌మెంట్ పరిధిని ఇపిఎఫ్ఒ సవరించింది. ప్రస్తుతం రూ.లక్షగా ఉన్న మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచింది. అంటే రూ.5 లక్షల వరకు క్లెయిమ్‌లు త్వరితగతిన సెటిల్ కానున్నాయన్నమాట. అత్యవసర సమయాల్లో క్లెయిమ్స్ చేసే ఈపీఎఫ్ఒ సభ్యులకు దీనివల్ల లబ్ధి చేకూరనుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ప్రకటించారు. కొవిడ్ సమయంలో ఆటోసెటిల్‌మెంట్ విధానాన్ని తొలిసారి ఇపిఎఫ్ఒ తీసుకొచ్చింది. సాధారణ క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ను వేగవంతం చేసేందుకు ఆటో ప్రాసెసింగ్‌ను ఇపిఎఫ్ఒ తీసుకొచ్చింది. మానవ ప్రమేయం లేకుండా క్లెయిమ్‌లను పరిష్కరించడమే ఈ ఆటో సెటిల్‌మెంట్ ముఖ్య ఉద్దేశం. వివాహం, ఉన్నత విద్య, ఇంటి కొనుగోలు చేయడం కోసం ఈపీఎఫ్ ఆటో సెటిల్‌మెంట్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. దీని సాయంతో ఇకపై రూ.5 లక్షల వరకు మానవ ప్రమేయం లేకుండా వేగంగా క్లెయిమ్ పొందొచ్చు. ఆటో సెటిల్‌మెంట్ అనేది ఐటీ వ్యవస్థతో పని చేస్తుంది. అర్హత ఉండి.. కేవైసీ, బ్యాంక్ వ్యాలిడేషన్ పూర్తయినట్లయితే ఐటీ టూల్స్ పేమెంట్‌ను ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేస్తాయి. దీనివల్ల క్లెయిమ్ సెటిల్ మెంట్ సమయం అనేది 10 రోజుల నుంచి 34 రోజులకు తగ్గతుంది. ఆటో సెటిల్‌మెంట్ల కారణంగా క్లెయిమ్ సెటిల్‌మెంట్లలో వేగం పుంజుకుంటుంది. ఇపిఎఫ్ చందాదారులు తమ వ్యక్తిగత లేదా కుటుంబసభ్యుల వైద్య ఖర్చుల నిమిత్తం రూల్68జె కింద ఇపిఎఫ్ఒలో కొంతభాగాన్నివిత్‌డ్రా చేసుకునే వెసులుబాటు ఉంది. ఇందుకోసం అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. రూల్ 68జె కింద కచ్చితంగా ఇన్ని సంవత్సరాల తర్వాతనే నగదు ఉపసంహరించుకోవాలనే నియమేమీ లేదు. ఉద్యోగి ఆరు నెలల బేసిక్ ప్లస్ డీఏ లేదా జమ అయిన మొత్తంలో ఉద్యోగి వాటా (వడ్డీ సహా).. ఈ రెండింటిలో ఏది తక్కువైతే అంతవరకు మాత్రమే విత్‌డ్రా చేసుకోవడానికి వీలుంటుంది.




# కాల్పుల విరమణతో సూచీలకు లాభాలు

**ముంబై, జూన్ 24:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంతో ఉదయం భారీ లాభాల్లో దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్ సూచీలు.. చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మిస్సైల్స్‌తో దాడులు చేస్తోందంటూ ఇజ్రాయెల్ ఆరోపించడంతో ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర పతనమైంది. దీంతో నిఫ్టీ 25,050 దిగువకు చేరింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 82,534.61 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,896.79) భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,018.16 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత లాభాల స్వీకరణ కనిపించింది. దీంతో ఓ దశలో 81,900.12 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 158.32 పాయింట్ల లాభంతో 82,055.11 వద్ద ముగిసింది. నిఫ్టీ 72.45 పాయింట్ల లాభంతో 25,044.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ దాదాపు 81 పైసలు బలపడి 85.97గా ఉంది.



సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, ట్రెంట్, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.39 డాలర్లు, బంగారం ఔన్సు 3,334 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

# కెపిఐ గ్రీన్ ఎనర్జీ నుంచి ఎమ్వీకి రూ.1500కోట్ల ఆర్డర్

**ముంబై, జూన్ 24:** గుజరాత్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం టాప్‌కాన్ బైఫేషియల్ సోలార్ మాడ్యూల్స్‌ను సరఫరా చేయడానికి కెపిఐ గ్రీన్ ఎనర్జీ నుంచి దాదాపు రూ.1,500 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందినట్లు ఎమ్వీ (మంగళవారం) తెలిపింది. సోలార్ మాడ్యూల్, సెల్ తయారీదారుల్లో ప్రముఖ సంస్థ అయిన ఎమ్మీ అధిక సామర్థ్యం గల టాప్‌కాన్ బైఫేషియల్ సోలార్ మాడ్యూల్స్‌ను కర్ణాటకలో తయారు చేస్తుంది. సుమారు 7.80 జిడబ్ల్యూపి మాడ్యూల్ ఉత్పత్తి సామర్థ్యం, దాదాపు 2.94 జిడబ్ల్యూపి సెల్ ఉత్పత్తి సామర్థ్యంతో, ఎమ్వీ దేశీయంగానే కాక, ప్రపంచవ్యాప్తంగా కూడా తన ఉనికిని కలిగి ఉంది. భారత్‌ను స్వచ్ఛమైన ఇంధన తయారీ కేంద్రంగా మార్చడానికి ఎమ్వీ తన వంతు కృషి చేస్తూ, తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. బెంగళూరులో ప్రధాన కార్యాలయం కలిగిన ఉన్న ఎమ్వీ, ఆసియా, యూరప్, ఆఫ్రికా, ఉత్తర అమెరికా అంతటా వినియోగదారులకు తన సేవలు అందిస్తోంది.




# వొడాఫోన్ ఐడియాకు ఊరటనిచ్చే దిశగా కేంద్రం!

**ముంబై, జూన్ 24:** టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియాకు కొంతమేర ప్రభుత్వపరంగా ఉపశమనం కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వొడాఫోన్ ఐడియా కేంద్రానికి చెల్లించాల్సిన బకాయిలు రూ.84వేలకోట్లు వరకూ ఉన్నాయి. దీనివల్ల కంపెనీ బహుశా దివాలా ప్రకటించే అవకాశం ఉందని ఇందుకు బదులుగా కంపెనీకి కొంత ఆర్థికపరంగా ఉపశమనం కల్పించాలన్న యోచనలో సర్కారు ఉంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల కాలపరిమితి గడువును 20 ఏళ్లకు పెంచితే కొంతమేర భారం తగ్గుతుందని, అలాగే వడ్డీని సరళీకృతంచేయాలని, పీనల్ వడ్డీలు లేకుండా బకాయి మొత్తంపై వాస్తవ వడ్డీని మాత్రమే విధించాలనియోచిస్తోంది. ఏడాదికి వొడాఫోన్ ఐడియా వెయ్యినుంచి 1500 కోట్లు చెల్లించేవిధంగా కొన్ని సడలింపులు ఇస్తే కంపెనీ కోలుకుంటుందని కూడా చెపుతున్నారు. ఈ రెండు ప్రధాన ప్రతి పాదనలకు తోడు ఇతర పరిష్కార మార్గాలుకూడా చూస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఏకమొత్తంలో ఉపశమనం కల్పించేందుకు చట్టపరమైన వెసులుబాటును కూడా ఉన్నతస్థాయిలో పరిశీలిస్తున్నట్లు చూచాయగా కంపెనీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం వాటా ఈ కంపెనీలో 49శాతం ఉన్నందున కంపెనీని ఎట్టిపరిస్థితుల్లోను మూతపడకుండాచూడాలన్న లక్ష్యంతో కేంద్రం పని చేస్తోంది. కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ దేశ టెలికాం రంగంలో పోటీ ఉండాలని కేవలం ఒకటి రెండు సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం రుణభారంతో ఉన్న టెల్కోలకు ఉపశమనం కల్పించేయోచనతో ఉన్నట్లు చెప్పారు. ఈ వార్తలు బయటికిరావడంతో మంగళవారం వొడాఫోన్ షేర్లు ఒక్కసారిగా 5.9శాతంపెరిగి 6.92 రూపాయల వద్ద బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి. కేంద్రం నుంచి ఈక్విటీ నిధులకింద 26 వేలు కోట్లు, అలాగే




ఈక్విటీ బదలీ కింద 36,950 కోట్లు వచ్చినా బ్యాంకుల నుంచి తగుమాత్రంలో సాయం అందడంలేదని ఈదశలో కంపెనీ దివాలాకు వెళ్లకతప్పదని హెచ్చరించింది. ఇటీవలే సుప్రీంకోర్టు ఎజిఆర్ బకాయిలు రద్దుకు తిరస్కరించిన దరిమిలా కంపెనీ కేంద్రానికి సంకేతాలివ్వడంతో వొడాఫోన్‌కు ప్రత్యేక ఉపశమనం కల్పించేందుకు కేంద్రం ముందుకు వస్తోంది.

# క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం

**ముంబై, జూన్ 24:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్ ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్‌ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణు స్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హార్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీని వల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళ్తున్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.